# అథ ద్వావింశోఽధ్యాయః

## శఙ్కరకథిన శ్రీనివాసావిర్భావహేతూపోద్ఘాతః

ఋషయః :-
తతః కిమకరోదమ్బా కుమారే వృషశైలగే ।
సా పుత్రవత్సలా నూనం భవానీ శివసంయుతా ॥ 1

నారదః -
తపసోఽర్థే ప్రయాతే తు స్కన్దే కాఞ్చనతేజసి ।
దేవసేనాసమాయుక్తే ధనుఃశక్తిధరే ద్విజాః ॥ 2

భర్తారం భక్తినమ్రాఽథ పుత్రవాత్సల్యచోదితా ।
పప్రచ్ఛ పార్వతీ శమ్భుం హరం చన్ద్రార్ధశేఖరమ్ ॥ 3

కిం కరిష్యతి పుత్రో మే తత్ర బాలస్త్రిలోచన! ।
కథం ద్రక్ష్యతి తం దేవం అచిన్త్యో బ్రహ్మణాఽపి యః ॥ 4

ఇతి పృష్టః స తాం ప్రాహ సోత్ప్రాసం పరమేశ్వరః ।
శృణు దేవి పరం గుహ్యం భవిష్యత్తే మయోచ్యతే ॥ 5

సర్వే చ మునయస్తస్మిన్ ఆగమిష్యన్తి పర్వతే ।
ద్రష్టుకామాః పరం బ్రహ్మ తపస్తప్తుమనుత్తమమ్ ॥ 46

దేవాః మనుష్యాః పితరో గన్ధర్వా యక్షరాక్షసాః ।
సిద్ధాః సాధ్యాశ్చ గరుడాః పన్నగా ఋషయస్తథా ॥ 7

చరిష్యన్తి తపస్తస్మిన్ గిరౌ గిరివరాత్మజే! ।
ప్రత్యక్షం పరమాత్మానం ద్రష్టుకామాః సనాతనమ్ ॥ 8

అర్చయిష్యన్తి మాం కేచిత్ కేచిత్ బ్రహ్మాణమేవ చ ।
కేచిత్ స్కన్దం మహాత్మానం శక్రం కేచిత్ తథాఽపరే ॥ 9







# ఇరువది రెండవ అధ్యాయము

## శంకరుడు శ్రీనివాసునియవతార కారణమును పార్వతికి తెలుపుట

నారదుడిట్లు తెలిపినంతనే వాల్మీకాదిమహర్షులు నారద మునీంద్రా! కుమారస్వామి వృషాద్రికేగగా పుత్రుని యందు వాత్సల్యముగల పార్వతి శంకరునితో గూడి యేమి చేసెనో తెలుపమని యడుగగా నారదుడు మరల నిట్లు చెప్పుట కారంభించెను. 1

నారదః -
ఓ బ్రాహ్మణులారా! బంగారురంగు కలిగిన కుమారస్వామి దేవసేనలతో గూడి ధనుస్సును. శక్తిని ధరించి తపమునకై బయలు వెడలగా 2

పుత్రుని యందలి వాత్సల్యముచే ప్రేరేపింపబడిన పార్వతి తన భర్తయగు చంద్రకళాధరునితో 3

నాథా! నాచిన్నవయస్సుగల పుత్రుడచ్చట ఏమిచేయునో కదా! బ్రహ్మకై నను చింతింపశక్యము కాని ఆ పరాత్పరుని నెట్లు దర్శించునోకదా ! 4

అని యడుగగా నీశ్వరుడు నగుముఖముతో 'దేవీ! మిక్కిలి రహస్యమైనదియు, జరుగబోవునదియునగు దానిని తెలిపెదను వినుము. 5

అనేక మంది మునీంద్రులు శ్రీమన్నారాయణు దర్శింపగోరి ఘోరతపమాచరించుట కాపర్వతమునకు విచ్చేయుదురు. 6

దేవతలు, మనుష్యులు, పితృదేవతలు, గంధర్వులు, యక్ష రాక్షసులు, సిద్ధులు,సాధ్యులు, గరుడులు, నాగులు, ఋషులు 7

ఆ పర్వతమునందు ఆపరమాత్మను కండ్లతో చూడగోరి తపము నాచరింతురు.

పార్వతీ! నన్ను కొందరు, బ్రహ్మను కొందరు, సుబ్రహ్మణ్యుని కొందరును, మిగిలిన మరి కొందరింద్రుని యర్చింతురు. 9

యోద్ధుకామా స్తథా కేచిత్ అమరైరమరారయః ।
ఉగ్రం తపః కరిష్యన్తి ప్రీణయన్తశ్చ నః పరమ్ ॥ 10

ఆవాం తత్ర గమిష్యావః కాలేన మహతా ప్రియే ।
ద్రష్టుం తత్పరమం బ్రహ్మ తత్త్వం నారాయణం పరమ్॥ 11

శ్రీవేఙ్కటాచలే పుణ్యే యత్తు ప్రాదుర్భవిష్యతి ।
తత్ప్రాదుర్భావహేతోర్వై కర్తుఞ్చాపి మహత్తపః ॥ 12

## సుదర్శనస్య శఙ్కరసమీపప్రాప్తిక్రమః

ఆవాభ్యామపి గన్తవ్యం తథాఽన్యైః దైవతర్షిభిః।
యత్కాలాఖ్యఞ్చ తచ్చక్రం కరిష్యతి తపో మహత్ ॥ 13

మదర్థం హిమవత్పుత్రి! మద్వియోగైకదుఃఖితమ్ ।
విష్ణునైవాభ్యనుజ్ఞాతం చక్రతీర్థే వసిష్యతి ॥ 14

నారదః -
శ్రుత్వైతత్పార్వతీ దేవీ వాక్యం శఙ్కరమబ్రవీత్ ।
ఆశ్చర్యముక్తం భవతా విష్ణుచక్రం ప్రతీశ్వర! ॥ 15

తత్పవిత్రం కరే విష్ణోః వసత్యేవ సదా ప్రభో! ।
త్వన్నిమిత్తం కిమర్థం తత్ తపస్తప్స్యతి శఙ్కర ॥ 16

త్వయి స్నేహశ్చ కస్తస్య బ్రూహ్యేతన్మే మహాద్భుతమ్।
నారదః
ఏతచ్ఛ్రుత్వా ఽమ్బికాం ప్రాహ శఙ్కరో లోకశఙ్కరః ॥ 17

అనాదినిధనం దివ్యం అప్రమేయపరాక్రమమ్ ।
సహస్రారసమాయుక్తం! కోటిసూర్యసమప్రభమ్ ॥ 18

సుదర్శనాఖ్యం తచ్చక్రం విష్ణోరేవ తు పార్వతి ।
ధర్తుమన్యైర్న శక్యం తత్ తం వినా పురుషోత్తమమ్ ॥ 19







దేవతలతో పోరాడుటకై కొందరు రాక్షసులును మమ్ములను సంతోషపరచుచు ఘోరతపము నాచరింతురు. 10

మన మిరువురము పరంబ్రహ్మ పరతత్త్వమునగు శ్రీమన్నారాయణుని జూచుటకై చాలా కాలమునకచటి కేగెదము. 11

శ్రీ వేంకటాచలమున నవతరింపబోవు శ్రీమన్నారాయణుని యవతారమునకై గొప్ప తపము నాచరింతము. 12

## సుదర్శన చక్రము శంకరుని వద్దకు వచ్చుట

మన మిరువురమును మిగిలిన దేవర్షులందరు గూడ కాలమను పేరు గల చక్రము నాకొఱకై తపమాచరించు స్థలమునకు పోవలసియున్నది. 13

చక్రము నా వియోగమువలన మిక్కిలి దుఃఖించుచు విష్ణునిచే నాజ్ఞాపింపబడి చక్రతీర్థమున నివసించును. 14

అని శంకరుడు తెలిపినంతనే పార్వతి ఈశ్వరా! విష్ణు చక్రమును గూర్చి ఆశ్చర్యకరమైన సంగతిని తెలిపితిరి. 15

ఆ పవిత్రమగు చక్రమెల్లవేళలయందు నారాయణుని చేతిలోనే యుండును కదా! నీకొఱకై యదియేల తపమొనరించును. 16

దానికి నీయందలి స్నేహమెట్టిది ? ఈ యాశ్చర్యములు తెలుపుమని యడిగెను. లోకమున కంతకును సుఖమునొసంగు శంకరుడు ఆమెకిట్లు తెలిపెను. 17

ఆద్యంతములు లేనట్టియు, దివ్యమైనవాడును, ఊహింప శక్యము గాని పరాక్రమవంతుడును, వేయి యంచులతో గూడిన కోటిమంది సూర్యులతో సమానమగు కాంతిగలిగి 18

సుదర్శనమను పేరుగల నాచక్రము శ్రీమన్నారాయణునిదే. శ్రీమన్నారాయణుడు తప్ప యితరులు దానిని ధరింప జాలరు. 19

తేన చక్రేణ దివ్యేన దగ్ధా వారాణసీ పురీ ।
సా రాజధాని మే దివ్యా కృత్యాహేతోః వినాశితా ॥ 20

కస్మింశ్చిదథ కాలే తు మయి ప్రీతో జనార్దనః ।
కిమిచ్ఛసీతి మాం ప్రాహ వరదానసముద్యతః ॥ 21

ఏవముక్తే మయా తస్మాత్ యాచితం వరముత్తమమ్ ।
యేన చక్రేణ మే దగ్ధా పురీ వారాణసీ హరే! ॥ 22

తద్యథా మద్వశం యాయాత్ మమ ప్రేష్యశ్చ మాధవ।
తథా కురు మయి ప్రీతో నాన్యం వరమహం వృణే ॥ 23

ఏవం విజ్ఞాపితో దేవః ప్రహస్య మధుసూదనః ।
హస్తేన మమ హస్తాగ్రం గృహీత్వేదమువాచ హ ॥ 24

"కథం సూర్యం పరిత్యజ్య ప్రభా ఉన్యస్య భవిష్యతి ।
ఏవం శ్రీః కౌస్తుభం చక్రం గరుడః శార్ఙ్గమేవ చ ॥ 25

ఏవమాదీని వస్తూని నిత్యసిద్ధాని శఙ్కర ।
నైతేషాం జన్మవిలయౌ నాన్యస్తేషాం వ్యపాశ్రయః ॥ 26

అశక్యమిదమత్యర్థం యాచితం ప్రమథాధిప! ।
న చాహమనృతం వక్ష్యే తథైవాస్తు యథేప్సితమ్ ॥ 27

ఏతత్సుదర్శనం దివ్యం కుతశ్చిత్కారణాన్తరాత్ ।
బ్రహ్మణా నిర్మితం భూత్వా లేశేనావతరిష్యతి ॥ 28

అవతీర్ణన్తు తచ్చక్రం త్వత్ప్రేష్యత్వం గమిష్యతి ।
దివ్యం వర్షసహస్రం తు త్వత్సమీపే వసిష్యతి ॥ 29

త్వయా ప్రత్యర్పితం పశ్చాత్ స్వం భావముపయాస్యతి।
ఏవం విష్ణుప్రసాదేన వరదానసమాగతమ్ ॥ 30





నారాజధానియగు నా కాశీపట్టణము భూతబాధచే చక్రముచే దహింపజేయబడినది. 20

కొంతకాలము పిమ్మట శ్రీమన్నారాయణుడు నాయందను గ్రహము కలిగి నాకువరము నొసంగవలెనని నుత్సహించి నీకేమికావలయున'ని యడిగెను. 21

నేనంతట 'శ్రీమన్నారాయణా! ఏ చక్రము నాకాశికా పట్టణమును దగ్ధమొనరించెనో 22

ఆ చక్రము నావశమున నుండి నా భృత్యుడుగా నుండు నటుల నాకు వరమునిమ్ము. నేను మరియొక వరమును కోరజాలన'ని 23

విన్నవించుకొనగా శ్రీమన్నారాయణుడు నవ్వి నా చేతిని తనచేతితో పట్టుకొని యిట్లనెను. 24

కాంత సూర్యునివిడచి యితరులననుసరించి యుండునా? అట్లే శ్రీదేవియు, కౌస్తుభమణియు, చక్రమును, గరుడు దును, శార్ఙ్గము, ధనువు. మొదలగు వస్తువులు 25

నిత్యము సహజముగా నావద్దనుండునవి, వీటికి పుట్టుక వినాశము నన్ను విడచియితరుల నాశ్రయించి యుండుట యనునది సంభవింపనేరదు. 26

శక్యముకాని దానిని నీవు కోరితివి, నేనెన్నడు నసత్యమాడి యెఱుగను; కావున నీకోర్కెయట్లే సిద్ధించునుగాక! 27

ఈ నా సుదర్శన మేదియోయొకకారణమున బ్రహ్మచే నిర్మింపబడి యల్పమగు చక్రంశమున నవతరించును. 28

అట్లవతరించిన చక్రము నీయధీనమున నుండును. వేయి సంవత్సరములు నీ సమీపముననే యుండును. 29

నీవు మరల నాకర్పించునపుడు తన మునుపటిరూపమునే పొందును. ఇట్లు శ్రీమన్నారాయణానుగ్రహమున వరము లభింపగా 30

దేవి చక్రం మమైతద్ధి సహస్రరవిసన్నిభమ్ ।
విష్ణవే చ పురా దత్తం మయా పురవిమర్దనే ॥ 31

మన్త్రోపదేష్ట్రే కాలాఖ్యం దక్షిణార్థం హి పార్వతి! ।
చిరం మయా ధృతం చక్రం బ్రహ్మణా నిర్మితం పురా ॥ 32

రక్షణాయ చ దేవానాం నాశార్థం సురవైరిణామ్ ।
మయా విహీనం యచ్చక్రం మదర్థంచైవ తప్యతి ॥ 33

నారదః :-
శ్రుత్వైతత్పార్వతీ ప్రీతా పునః పప్రచ్ఛ శఙ్కరమ్ ।
చక్రతీర్థమితి ప్రోక్తం త్వయా శఙ్కర! కుత్ర తత్ ॥ 34

బ్రూహి మే విస్తరాత్ శమ్భో! పావనం తీర్థముత్తమమ్ ।
ఇతి పృష్టస్తు పార్వత్యా ప్రాహైనాం శఙ్కరః పునః ॥ 35

వృషాద్రేః దక్షిణే పార్శ్వే బహుప్రస్రవణే తటే ।
సన్త్యాశ్రమాః సప్తదశ చక్రాదీనాం మహాత్మనామ్ ॥ 36

తావన్తి చైవ తీర్థాని తేషు పుణ్యతమాని వై ।
తత్రాద్యం చక్రతీర్థం యత్ వజ్రతీర్థాదధఃస్థితమ్ ॥ 37

కాలచక్రతపఃస్థానం కపిలోద్గమజం సరః ।
తత్ర స్నానేన నశ్యన్తి సర్వపాపాని వై నృణామ్ ॥ 38

ఇతి శ్రీవామన పురాణే క్షేత్రఖణ్డే వేంకటాచలమాహాత్మ్యే స్కన్ద కృతతపః
ప్రకారాది వర్ణనం నామ ద్వావింశోఽధ్యాయః





వేయిమంది సూర్యుల కాంతిని బోలిన నాకొసంగబడిన యాచక్రమును త్రిపుర
సంహార సమయమున నేను తిరిగి 31

మంత్రము నుపదేశించిన శ్రీమన్నారాయణునకు కాలమనెడు ఆచక్రమును దక్షిణగా
నొసంగితిని. బ్రహ్మచే నిర్మించ బడినదైన యా "కాల" మను పేరు గల చక్రమును
నేను చాలాకాలము 32

దేవతలను రక్షించుటకును, రాక్షసులను ద్రుంచుటకును ధరించితిని. ఇపుడు
నావియోగము నోర్వజాలక నాకొఱకై తపము నాచరించుచున్నది. 33

**నారదుడు :-**
అని శంకరుడు తెలుపగా పార్వతి సంతసించి 'నాథా! మీరు చెప్పిన
చక్రతీర్థమెచ్చటనున్నది? 34

పవిత్రమగు దానిని గూర్చి విస్తారముగా తెలుపుమని యడుగగా శంకరుడిట్లు
తెలిపెను. 35

వృషాచలమునకు దక్షిణ దిక్కున బహుప్రస్రవణ నదీతీరమున చక్రాదుల
ఆశ్రమములు పదునేడు కలవు. 36

పదునేడు తీర్థములచ్చట చాల పవిత్రమైనవి. అందు మొదటిది చక్రతీర్థము. అది
వజ్రతీర్థము క్రిందుగా నుండును. 37

అచ్చట కాలచక్రము తపము నాచరించెను. అచ్చటనే కపిలుడు త్రాగి విడచిన
సరస్సు కలదు, అందు స్నానమాచరించిన మనుజుల పాపములన్నియు వెంటనే
నశించును. 38

ఇది శ్రీ వామన పురాణమున క్షేత్రఖండమున
శ్రీ వేంకటాచలమాహాత్మ్యమునకుమారస్వామి చేసిన తపస్సును వర్ణించు
ఇరువదిరెండవఅధ్యాయము

# అథ త్రయోవింశోఽధ్యాయః

## సువర్చలాయాం శ్రీవిష్వక్సేనోత్పత్తిక్రమః

నారదః :-

శ్రుత్వా చిత్రాం కథాం దేవీ పునః ప్రీతాఽఽహ శఙ్కరమ్।
విష్వక్సేనశ్చ కో వాఽసౌ కిమర్థఞ్చ తపోఽచరత్ ॥ 1

కిం లేభే కుత్ర చాఽస్తేఽసౌ బ్రూహి మే తత్త్వదర్శన ।
శ్రుత్వాఽథ పార్వతీవాక్యం ప్రీతః ప్రాహ మహేశ్వరః ॥ 2

'పురా కృతయుగే దేవీ కున్తలా నామ చాప్సరాః ।
దుర్వాససాఽఽశ్రమం ప్రాప్య రమ్యమిన్ద్రేణ చోదితా॥ 3

సా లాస్యమకరోద్బాలా మహర్షేః భావితాఽత్మనః ।
అగ్రతో రుచిరాం దృష్ట్వా సోఽశపత్ కోపనో మునిః ॥ 4

కిరాతీ భవ దుర్బుద్ధే కున్తలే నీలకున్తలే ।
సా శప్తా కున్తలా భీతా ప్రాఞ్జలిః ప్రణతాఽవదత్ ॥ 5

స్వాధీనా నాస్మి భగవన్ క్షమస్వ మమ దుర్నయమ్ ।
ప్రాఞ్జలిం ప్రణతా దృష్ట్వా దుర్వాసా వాక్యమబ్రవీత్॥ 6

నానృతా వాక్ చ మే బాలే శాపమోక్షం వదామి తే ।
భీరు! పుత్రముఖం దృష్ట్వా పునః స్వర్గం గమిష్యసి ॥ 7

ఇత్యుక్త్వా సా పునః ప్రాహ 'పుత్రం విష్ణుపరాక్రమమ్ ।
దీర్ఘాయుషం తపోనిష్ఠం సూతాఽస్మి తవ వైభవాత్' ॥ 8

ఇతి నమ్రాం పునస్తాం తు తథాఽస్త్వి త్యబ్రవీన్మునిః ।
వీరబాహోః కిరాతస్య పత్న్యాం జజ్ఞే సువర్చలా ॥ 9

పుత్రీ హ్యపుత్రిణస్తస్య వవృధే ప్రీతివర్ధని ।
వరా సా రూపలావణ్య గుణైః నారీగణేష్వభూత్ ॥ 10







# ఇరువది మూడవ అధ్యాయము

## సువర్చలకు శ్రీవిష్వక్సేనుడు పుట్టినవిధమును వర్ణించుట

నారదుడు :-

పార్వతి శివుడు తెలిపిన కథనువిని "విష్వక్సేనుడెవరు? అతడు తపమేలయాచరించెను? 1

ఏమి వరమును పొందెను. ఎచ్చట నుండెను? నాకు తెలియజేయమని ప్రార్థించెను. ఆ మాటను విని సంతసించి ఈశ్వరుడిట్లు చెప్పుచున్నాడు. 2

పార్వతీ! పూర్వము కృతయుగమున కుంతలయను అప్సర సుందరమగు దుర్వాసునియాశ్రమమునకు ఇంద్రుని ప్రేరేపణచే నేగి 3

నిర్మలాంతఃకరణుడగు దుర్వాసుకెదురుగా నాట్యము నొనరించెను. తన కెదురుగానున్న సుందరినిగాంచి మిక్కిలి కోపిష్ఠియగు దుర్వాసుడామెను 4

దుష్టతలంపుగలదానా! నల్లని ముంగురులు కలిగిన కుంతలా! నీవు కిరాతివగుమ'ని శపించెను. కుంతలయు భయపడి చేతులు జోడించి నమస్కరించి 5

మహర్షీ! నేనొకరియధీనమున నున్నదానను. నా అవినీతిని క్షమింపుమని చేతులు జోడించి ప్రార్థింపగా మహర్షి 6

"నామాట యెన్నడునసత్యము కాజాలదు. నీకు శాప విమోచనమును చెప్పెదను వినుము. నీకు పుత్రుడు కలిగినంతనే స్వర్గమునకు పోగలవ'ని

పలుకగా నామె 'మీయనుగ్రహము వలన విష్ణువువంటి పరాక్రమముకలిగి దీర్ఘాయుష్మంతుడై తపోనిధియగు పుత్రుని మీ మహత్యమువలన బయడజాలుదున'ని నంతనే 8

దుర్వాసుడట్లేయగుగాక! యని వరమునొసంగెను. 9

సంతానములేని వీరబాహువనుకిరాతునకు సువర్చల యను పుత్రికగా నవతరించి వారికి సంతసమునొన గూర్చుచు వృద్ధిపొందెను. ఆమె సౌందర్య సౌకుమార్యము లందును సద్గుణములయందును స్త్రీజనరత్నమై విరాజిల్లెను. 10

ధర్మపుత్రాయ భద్రాయ తాం పితా ప్రదదౌ తదా ।
పీనోన్నతస్తనీ శ్యామా సా బాలా తనుమధ్యమా ॥ 11

కదాచిత్ ఫాల్గుణే మాసి శుక్లపక్షే శుభే దినే ।
ఋతుస్నాతా నర్మదాయాం స్థితా ఋక్షవతస్తటే ॥ 12

అపశ్యత్తాం తు వరుణః సఙ్గమ్య హ్యవదచ్చతామ్ ।
ప్రీతోఽహం సుభగే! సుభ్రు! వృణీష్వ వరమీప్సితమ్ ॥ 13

సువర్చలా :-
ప్రీతో యది భవాన్ దద్యాత్ దేవ! మే పుత్రముత్తమమ్।
వరుణస్త్వాహ కల్యాణి! సుపుత్రా త్వం భవిష్యసి ॥ 14

ఇతి దత్త్వా వరం తస్యై యయౌ జలపతిస్తతః ।
తచ్ఛ్రుత్వా వచనం తస్య ప్రీతా సాఽభూత్ సువర్చలా ॥ 15

సాఽసూత పుత్రం తపనీయగాత్రం పూర్ణేన్దువక్త్రం జలజాభనేత్రమ్ ।
శఙ్ఖాసిబాణాసనకుమ్భరేఖా సముజ్జ్వలద్రక్తకరాఙ్ఘ్రియుగ్మమ్ ॥ 16

దేవదుందుభయో నేదుః పుష్పవృష్టిశ్చ ఖాచ్చ్యుతా ।
వవౌ వాయుః సుఖస్పర్శః తజ్జన్మదివసే తదా ॥ 17

పుష్యర్క్షే కర్కటే జాతః సువర్చలసుతో బలీ ।
వవృధే వీర్యవాంస్తత్ర శుక్లపక్ష ఇవోడురాట్ ॥ 18

పుత్రస్య దశమే వర్షే కాలధర్మం యయౌ చ సా ।
తతస్త్యక్తశ్చ పిత్రాఽసౌ కాశ్యపస్యాశ్రమం యయౌ ॥ 19

ఆయాన్తం తం మునిర్దృష్ట్వా జ్ఞాత్వా తం వరుణాత్మజమ్।
రాజపుత్రం మహాత్మానం రూపలావణ్యసంయుతమ్ ॥ 20







తండ్రి యామెను ధర్ముని పుత్రుడగు భద్రునికిచ్చి పరిణయ మొనరించెను. ఆ సుందరాంగి యవ్వనమధ్యస్థయై బలసిన ఎత్తైన స్తనములు కలిగి సన్నని నడుము కలదై యుండెను. 11

ఒకప్పుడు ఫాల్గుణమాసమున శుక్లపక్షమున శుభతిథిలో నర్మదానదిలో ముట్టునీళ్ళు పోసికొని కొండచరియ యందు నిలువగా 12

వరుణుడామెతో సంగమించి సుందరీ! నేను సంతసించి తిని. నీకిష్టమైన వరమును కోరుకొమ్మ'ని యనగా 13

**సువర్చల :-**
దేవా! నీవు సంతసించిన నాకుత్తమపుత్రునొసంగుమని కోరగా అట్లేయగుగాకయని వరుణుడు వరము నొసంగెను. 14

వరుణుని వలన వరమును బడసి సువర్చల సంతసించెను. 15

కొన్ని దినముల పిమ్మట సువర్చల మేలిమిబంగారు శరీరముగలవాడును. పూర్ణచంద్రుని బోలినముఖము కల వాడును. పద్మపత్ర నేత్రుడును. శంఖచక్రగదను రేఖలచే నొప్పుచున్న యెఱ్ఱని పాణిపాదములు కల పుత్రునిగనెను. 16

ఆతడు పుట్టిన సమయమున దేవదుందుభులు మ్రోగెను. ఆకసము నుండి పుష్పవర్షము కురిసెను. వాయువు సుఖకరముగా చల్లగా వీచెను. 17

ఆ బాలుడు పుష్యనక్షత్రమున పుట్టి పరాక్రమశాలియై శుక్లపక్ష చంద్రుని వలె వృద్ధిపొందెను. 18

సువర్చల పుత్రునకు పదియవ సంవత్సరమురాగానే చని పోయెను. తండ్రియు నాబాలునివదలి వెడలి పోయెను. అంతట నాబాలుడు కశ్యపుని యాశ్రమమును సమీపింపగా 19

వచ్చుచున్న బాలునిగాంచి కశ్యపమహర్షి సౌందర్య సౌకుమార్యములుగల యాబాలుని వరుణుని పుత్రుడనియు, రాజపుత్రుడనియు తెలిసికొని 20

ప్రీతో జగ్రాహ తం శిష్యం మన్త్రం ప్రాదాన్మహామునిః ।
లబ్ధ్వా మన్త్రం మునివరాత్ వేదాన్ సాఙ్గానధీత్య చ ॥ 21

అనుజ్ఞాతో యయౌ తేన తపసే వృషభాచలమ్ ।
తపస్తప్త్వా చిరం కాలం తైస్తైశ్చనియమైస్సహ ॥ 22

సమ్పూర్ణే ద్వాదశే వర్షే మాసి చాశ్వయుజే శుభే ।
పూర్వాషాఢే చ పుణ్యర్క్షే వరం లబ్ధ్వా జనార్దనాత్ ॥ 23

సారూప్యం శ్రీపతేస్తస్య సైనాపత్యమవాప్య చ ।
శఙ్ఖచక్రగదాపాణిః విష్ణ్వాజ్ఞాపరిపాలకః ॥ 24

పఞ్చాయుధాశ్రమాధఃస్థాత్ యయౌ స్వాశ్రమతస్తటమ్।
నారాయణాద్రేర్గిరిజే గన్ధర్వైః పరివారితః ॥ 25

చతుర్దశానాం జగతామధీశ్వరైః మహాబలైః భూతగణైః మహాస్వనైః ।
జ్వలచ్ఛిఖైః ఉజ్జ్వలహేతిభిర్వృతో నైఋత్యకోణే త్వవసద్గిరేస్తటమ్ ॥ 26

విష్వక్సేనస్య యదిదం జన్మ ప్రోక్తం మయా తవ।
ఆశ్రమాణాం ప్రసఙ్గేన న తత్కర్మనిబన్ధనమ్ ॥ 27

అవతీర్ణస్తు దేవోఽసౌ దేవైరభ్యర్థితః పురా।
విష్ణోరాజ్ఞాం పురస్కృత్య విష్ణుతుల్యపరాక్రమః ॥ 28

## చక్రాదిసప్తదశతీర్థమాహాత్మ్యమ్

విష్వక్సేనాశ్రమాదూర్ధ్వం సరస్యః పఞ్చ చోజ్జ్వలాః ।
పఞ్చాయుధైః భగవతో దేవి నిత్యముపాశ్రితాః ॥ 29

త త్ర దాకారయుక్తా స్తాః దృశ్యన్తేఽద్యాపి పర్వతే ।
తాసామూర్ధ్వం జాతవేదాః తపస్తేపే సరోవరే ॥ 30







ప్రీతితో తన శిష్యునిగా నంగీకరించి గాయత్రీ మంత్రోప దేశమునొనర్చెను (ఉపనయనము గావించెను) 21

ఆ మహర్షివలన గాయత్రీ మంత్రోపదేశమును పొంది (ఉపనీతుడై) శిక్షావ్యాకరణాద్యంగములతో వేదములను నేర్చి ఆ మహర్షిచే ననుమతింపబడి తపమొనరించుటకై వృషాద్రికేగెను. ఆయా నియమములతో చాలా కాలము తపమాచరించి 22

పండ్రెండవ సంవత్సరము నిండగా ఆశ్వయుజ మాసమున పూర్వాషాఢ నక్షత్రమున శ్రీమన్నారాయణుని వలన వరమును పొంది 23

శ్రీమన్నారాయణుని సారూప్యమును సేనాతిత్వమును పొంది శంఖచక్రగదాధారియై శ్రీమన్నారాయణుని యాజ్ఞను పాలించుచు 24

చక్రాయుధ పంచాయుధముల ఆశ్రమముల క్రిందనుండి తనయాశ్రమ సమీపమునుండి నారాయణాద్రి చరియకేగి గంధర్వులతోను, 25

పదునాల్గు లోకముల పరిపాలకులతోను, పరాక్రమ వంతులతోను, మిక్కిలి యరచుచు భూతగణములలో మండుచున్న మొనలుకలిగి ప్రకాశించు ఆయుధములతో గూడి నైరుతిదిక్కున పర్వత చరియయందు నివసించెను. 26

సేనాశ్రమములను గూర్చి తెలుపుచు మధ్యలో తెలిపిన విష్వక్సేనజన్మ కర్మవశమున వచ్చినది కాదు. 27

మున్ను దేవతలు ప్రార్థింపగా విష్వక్సేనుడు శ్రీమన్నారాయ ణుని యాజ్ఞను మన్నించి శ్రీమన్నారాయణునితో సమానమగు పరాక్రమము కలిగి యవతరించెను. 28

## చక్రము మున్నగు పదునేడు తీర్థముల మహాత్మ్యము

విష్వక్సేనుని ఆశ్రమమునకు మీదుగా దివ్యములగు ఐదు సరస్సులు కలవు. ఆ సరస్సులు నిత్యము శ్రీమన్నారాయ ణుని పంచాయుధములచే ఆశ్రయించబడి యుండును. 29

ఆయా ఆకారములతో పర్వతమున నేటికిని కనుపించుచున్నవి. ఆ సరస్సులపైనున్న సరోవరమున అగ్నిహోత్రుడు తపమునాచరించెను. 30

తత్సరస్తు దురారోహం అగాధం పాపనాశనమ్ ।
ఆగ్నేయమితి విఖ్యాతం తీర్థానాముత్తమోత్తమమ్ ॥ 31

బ్రాహ్మం సరస్తతశ్చోర్ధ్వం పావనం పరికీర్తితమ్ ।
సప్తర్షీణాం తతశ్చోర్ధ్వం ఆశ్రమాశ్చ సరాంసి చ ॥ 32

ఏషాం సప్తదశానాఞ్చ హ్యేకైకం పాపనాశనమ్ ।
దర్శనాత్ కీర్తనాచ్చాపి స్నానాత్ పానాచ్చ పార్వతి ॥ 33

నారదః :-
శ్రుత్వైతత్ పార్వతీ ప్రాహ భర్తారం భక్తవత్సలమ్ ।
ఆదితః సరసామేషాం మాహాత్మ్యం వద శఙ్కర ॥ 34

సర్వలోకహితార్థాయ పావనం పుణ్యవర్ధనమ్ ।
శఙ్కరః ప్రాహ పద్మాక్షి శృణు దుర్వాససే పురా ॥ 35

బ్రహ్మణా పృచ్ఛతే ప్రోక్తం కాపిలం లిఙ్గముత్తమమ్ ।
ఋషిణా కపిలాఖ్యేన పాతాలే పూజితం సదా ॥ 36

క్షీరాభిషిక్తం సురభేః ఉద్భిద్య భువముద్గతమ్ ।
కుపితా సురభిస్తస్య మూర్ధ్న్యాధాయాన్వశాత్ ఖురమ్ ॥ 37

మా వర్ధస్వేతి లిఙ్గన్తు నావర్ధత ఖురాఙ్కితమ్ ।
ఆదౌ రజతవర్ణఞ్చ మధ్యే స్వర్ణప్రభం మహత్ ॥ 38

అగ్రేఽరుణాభం సమ్భూతం పఞ్చవక్త్రం త్రియమ్బకమ్।
పఞ్చవర్ణం మహాభీమం పాతాలాధిష్ఠితం సదా ॥ 39

మహర్షిణా కృతే పూర్వం కపిలేన ప్రపూజితమ్ ।
'కపిలేశ్వర' ఇత్యేతత్ కృతే ఖ్యాతం యుగే పురా ॥ 40

త్రేతాయామగ్నినా పశ్చాత్ 'ఆగ్నేయ' మితి కీర్తితమ్ ।
అనాద్యన్తం మహాలిఙ్గం ద్వాపరే చక్రపూజితమ్ ॥ 41







ఆ సరస్సు ఎక్కుటకశక్యమై మిక్కిలి లోతుగానుండి, పాపములను నశింపజేయునదై యుండి ఆగ్నేయసరస్సని ఖ్యాతిగాంచి మిక్కిలి గొప్పదై విరాజిల్లుచున్నది. 31

దానిపై బ్రహ్మ సరస్సు పవిత్రమైనదని పేరెన్నికగని యున్నది. దానిపై సప్తర్షుల ఆశ్రమములు సరస్సులు విలసిల్లుచున్నవి. 32

ఈ పదునేడు తీర్థములలో నొక్కొక్కటి పాపపరిహారము నొనరించునదై యున్నది. ఈ తీర్థములు దర్శించినను, స్తుతించినను, స్నానమునాచరించినను, త్రాగినను పాపములను నశింపజేయునదైయున్నది. 33

నారదః :-
ఇట్లు శంకరుడు తెలిపినంతనే పార్వతి భక్తులయందు ప్రేమగలభర్తతో 'శంకరా! ఈ సరస్సుల మాహాత్మ్యమును మొదటి నుండియు తెలుపుము. 34

వీటి మాహాత్మ్యము సకలలోకములకు మేలు నొనగూర్చు నదై పవిత్రమై పుణ్యమును వృద్ధిపొందించునదైయున్నది యని యడుగగా శంకరుడిట్లు తెలిపెను. "పార్వతీ! మున్ను 35

దుర్వాసుడడుగగా బ్రహ్మచెప్పిన దానిని చెప్పెదను వినుము. పాతాళలోకమున కపిలమహర్షిచే పూజింపబడు కపిలలింగము 36

కామధేనువు పాలచే నభిషేకింపబడి భూమిని భేదించు కొని బయటకురాగా కామధేనువుకోపించి తన డెక్క నాలింగము తలపై నుంచి 37

"నీవు పెరుగవలద'ని ఆజ్ఞాపింపగా డెక్కచేననగ ద్రొక్కబడు టచే పెరుగలేదు. ఆ లింగము పై భాగమున వెండిరంగును మధ్యలో బంగారుకాంతియు38

అగ్రభాగమున నెరుపురంగును కలిగి అయిదు ముఖములును మూడు నేత్రములు కలదై అయిదురంగులు కలిగి మహాభయంకరమై నిరంతరము పాతాళమున నుండి

కపిలమహర్షి పూజించుటచే 'కపిలేశ్వర'మని కృతయుగ మునను 40

త్రేతాయుగమున నగ్నిచే పూజింపబడు 'ఆగ్నేయ'మనియు, కీర్తింపబడినది. ఆదియంతములులేని ఆ లింగము ద్వాపరయుగమున చక్రముచేతను, 41

కలౌ యుగే భవిష్యం తత్ కపిలాపూజితం శివమ్ ।
అగ్రే కాపిలలిఙ్గస్య సరోవరమనుత్తమమ్ ॥ 42

పాతాలాదుద్గతస్యాస్య కపిలస్య మహాత్మనః ।
మార్గో హి తద్బిలం గుహ్యం కాపిలం పరికీర్తితమ్ ॥ 43

జలాభిపూరితం తత్తు సరోవరమనుత్తమమ్ ।
దర్శనా దేవ తత్తీర్థం సర్వాఘౌఘవినాశనమ్ ॥ 44

దర్శనాత్ స్వర్గదం పుంసాం స్త్రీణామపి చ పార్వతి ।
స్నానే పానే కృతే తస్మిన్ జరామరణ నాశనమ్ ॥ 45

సకృత్స్నాతస్య తు ఫలం జనస్య శ్రుణు పార్వతి ।
వాజపేయాశ్వమేధానాం పుష్కలం ఫలమశ్నుతే ॥ 46

వాజపేయాత్పునర్జన్మ సకృత్స్నాతస్య న చ్యుతిః ।
తదూర్ధ్వసరసి స్నాత వజ్రతీర్థమితి స్మృతే ॥ 47

దశాధికఫలం లబ్ధ్వా శక్రలోకం స గచ్ఛతి ।
వజ్రతీర్థోర్ధ్వతః కుణ్డే 'విష్వక్సేన' సరోవరే ॥ 48

## కాపిలాఖ్య చక్రతీర్థస్నానకాల నిర్ణయాదిః

స్నాతస్తు యస్తస్య ఫలం శతాధికమితీరితమ్ ।
ఏవం సప్తదశానాం తు తీర్థానామధికం ఫలమ్ ॥ 49

త్రైలోక్యే సర్వతీర్థాని కార్తికే మాసి పర్వణి ।
మధ్యాహ్నే కాపిలే తీర్థే సాన్నిధ్యం యాన్తి పార్వతి ॥ 50

తిష్ఠన్తి ప్రాణిరక్షార్థం మధ్యాహ్నే దశనాడికాః ।
తత్ర స్నాతాస్తు యే పాపాః పురుషా యోషితోఽమలే॥ 51

సర్వపాపవినిర్ముక్తాః బ్రహ్మలోకం ప్రయాన్తి వై ।
తత్ర దానాని కుర్వన్తి । యే నరా స్తీర్థసన్నిధౌ ॥ 52







కలియుగమున కపిలమహర్షి పూజితమై మంగళకరమై ఒప్పారును. ఆ కపిల లింగమున కెదురుగా గొప్ప పుష్కరిణి కలదు. 42

పాతాళమునుండి బయటకువచ్చిన కపిలమహర్షి కాపిల ద్వారము రహస్య మార్గముగానుండుటచే 'కాపిలమ'ని పిలువబడుచున్నది. 43

జలముచే నిండియుండు నా సరోవరము సేవించిన మాత్రముననే సకలపాపములను పోగొట్టును. 44

పురుషులకుగాని స్త్రీలకుగాని చూచినమాత్రముననే స్వర్గము నొసంగును, స్నానమొనర్చినను త్రాగినను ముసలితనము మృత్యువు నశించిపోవును. 45

ఒకేమారు స్నానమునొనరించిన వాని ఫలమును వినుము. వాజపేయ, అశ్వమేధయాగముల పరిపూర్ణఫలమును పొందును. 46

వాజపేయ మొనరించిన వానికి పునర్జన్మము కలుగును గాని యొకమారు స్నానమొనరించిన వారికి పునర్జన్మమే కలుగదు. దానికి పైనున్న వజ్రతీర్థమున స్నానమా చరించిన 47

పదిరెట్లుగా ఫలితమునంది దేవేంద్ర లోకమునకేగును. వజ్రతీర్థమునకు పైనున్న విష్వక్సేనకుండమున 48

## కాపిలమను చక్రతీర్థస్నానకాల నిర్ణయము

వందకంటే నెక్కువరెట్లుగా ఫలము సిద్ధించును. ఇట్లు పదునేడు తీర్థములకు గొప్ప ఫలితము కలదు. 49

కార్తీకమాసమున మధ్యాహ్న సమయమున ముల్లోకముల లోని సకల తీర్థములును 50

ప్రాణులను రక్షించుటకై పదిగడియల కాలము కపిల తీర్థమున సంగమందుచున్నవి. అందు స్నానమాచరించిన పురుషులుగాని స్త్రీలుగాని 51

సకలపాపదూరులై బ్రహ్మలోకమునకేగుదురు. ఆ తీర్థ సన్నిధానమున 52

తిలమాత్రహిరణ్యస్తు దత్తం మేరుసమం భవేత్ ।
భిక్షామాత్రం తథాఽన్నస్య దానం కాపిలసన్నిధౌ ॥ 53

కుర్వన్తి యే నరా దేవి సోమలోకం వ్రజన్తి తే ।
కన్యా గోభూప్రదాతారో విద్యామన్త్రోపదేశకాః ॥ 54

స్వర్గకైలాసవైకుణ్ఠ బ్రహ్మలోకాన్ వ్రజన్తి తే ।
వర్షే వర్షే తు కార్తిక్యాం పౌర్ణమాస్యాం మహాతిథౌ ॥ 55

ఆయాన్తి సర్వతీర్థాని మధ్యాహ్నే కాపిలం సరః ।
ఇమం మన్త్రం సముచ్చార్య స్నాతస్తత్ఫలమాప్నుయాత్॥ 56

స్నానం తు దుర్లభం తత్ర తద్విష్ణోః పరమం పదమ్ ।
ఇతి తే కథితం సర్వ తీర్థ మాహాత్మ్య ముత్తమమ్ ।
అతః పరం ప్రవక్ష్యామి పవనస్య తపోమహత్ ॥ 57

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
చక్రాదిసప్తదశతీర్థ మాహాత్మ్యవర్ణనం నామ త్రయోవింశోఽధ్యాయః





నూవుగింజంత బంగారును దానమొనరించిన అది మేరు పర్వతసమానమై ఫలితమునొసంగును. కపిలతీర్థ సమీపమున దానమొనరించిన పిడికెడన్నమైనను

సోమలోకమును (చంద్ర) పొందించును, కన్యాదానమును, గోదానమును, భూదానమును, విద్యాదానమును, మంత్రోపదేశము నొనరించువారికి 54

స్వర్గ, కైలాస, వైకుంఠ, బ్రహ్మలోకములు సిద్ధించును. "ప్రతిసంవత్సరమునను కార్తీకమాసమున పౌర్ణమి తిథియందు 55

మధ్యాహ్నమున సకలతీర్థములు కపిలతీర్థమున సంగమందును. అను నీ మంత్రము నుచ్చరించి స్నానమా చరించిన పైన తెలిపిన ఫలమును పొందుదురు. 56

ఆ నదీస్నానమును శ్రీమన్నారాయణుని పరమపదమును మిక్కిలి దుర్లభమైనవి. పార్వతీ! ఇంతవరకును నీకు లభించిన పరమపదము కరతలామలకమే ఉత్తమమైన ఈ తీర్థ మాహాత్మ్యమును తెలిపితిని. ఇకపై వాయుదేవుని తపమును గూర్చి తెలిపెదన'ని యీశ్వరుడు తెలిపెను. 57

ఇది వామన పురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
చక్రము మున్నగు పదునేడు తీర్థమాహాత్మ్యములను వర్ణించుటయనెడు
ఇరువదిమూడవ అధ్యాయము సంపూర్ణము

# అథ చతుర్వింశోఽధ్యాయః

## భగవన్తముద్దిశ్య వాయ్వాదికృతతపఃప్రకారః

శంకరః :-

వాయోస్తపః ప్రభావన్తు శృణు దేవి తతః ప్రియే ।
గ్రీష్మే పఞ్చతపా వాయుః వర్షాసు భువి తిష్ఠతి ॥ 1

హేమన్తే శిశిరే చాపి శేతే స్వామిసరోజలే ।
ఏవం వర్షసహస్రాన్తే దేవదేవో జనార్దనః ॥ 2

ప్రాదుర్భవిష్యతి హరిః వాయోః ప్రియచికీర్షయా ।
తతః పశ్చాత్తు శఙ్ఖస్య రాజ్ఞః ప్రియచికీర్షయా ॥ 3

విశ్వవిఖ్యాతసుమహా ప్రాదుర్భావం కరిష్యతి ।
సర్వలోకహితాయైవ శఙ్ఖవ్యాజేన వై హరిః ॥ 4

శ్రీవేఙ్కటాచలే పుణ్యే ప్రాదుర్భావం గమిష్యతి ।
తస్య హేతోస్తతః పూర్వం కర్తుఇచ్ఛ సుమహత్తపః ॥ 5

ఆవాం తత్ర గమిష్యావః చిరకాలాదనన్తరమ్ ।
గమిష్యన్తి సురా స్సర్వే సహ సర్వైః మహర్షిభిః ॥ 6

తదా కుమారం ద్రక్ష్యావో విష్ణుభక్తిపరాయణమ్ ।
ఇత్యుక్త్వా శఙ్కరేణాఽథ విరరామ తదా సతీ ॥ 7

తతః కాలేన మహతా శఙ్కరో గమనోన్ముఖః ।
బభాషే పార్వతీం దేవీం పుత్రదర్శనలాలసామ్ ॥ 8

శంకరః :-

అయం సకాలః సమ్ప్రాప్తో యః పురా తే మయోదితః ।
శ్రీవేఙ్కటాహ్వయం గన్తుం మహాపుణ్యం నగోత్తమమ్॥ 9







# ఇరువది నాల్గవ అధ్యాయము

## భగవంతుని గూర్చి వాయుదేవుడు మున్నగువారు తపమొనరించిన విధము

శంకరుడు :-

ఈశ్వరుడిట్లు తెలుపుచుండెను. పార్వతీ! వాయుదేవుని తపస్సు యొక్క ప్రభావమునువినుము. ఎండకాలమున పంచాగ్నిమధ్య నిలచియు, వర్షకాలమున భూమిపై నిలచియు 1

హేమంత ఋతువులోను శిశిరఋతువులోను స్వామి పుష్కరిణియందును పవళించి తపమొనరించును. ఇట్లు వేయి సంవత్సరములు గడువగనే శ్రీమన్నారాయణుడు 2

వాయుదేవునకు ప్రియము నొనరింపగోరి అవతరించును. అటు పిమ్మట శంఖుడను రాజునకు ప్రియమునొనరింప గోరి 3

ఈ శంఖమహారాజు నెపమున సకలలోక హితార్థమై నారాయణుడు ప్రపంచమున నెల్లెడల ప్రసిద్ధమైన మహత్తరమగు నవతారముగ 4

పవిత్రమగు వెంకటాచలమున నవతరించును. అతని కొఱకై గొప్పతపమును చేయుటకై 5

మనమిరువురము ముందుగ నచటికేగెదము. తరువాత చాలకాలము పిమ్మట దేవతలందరును మహర్షులందరితో వెళ్ళగలరు. 6

అచ్చట మనము విష్ణుభక్తి యందాసక్తి కల కుమార స్వామిని జూచెదమ'ని శంకరుడు పలుకగా పార్వతి మిన్నకుండెను. 7

అంత చాల కాలము గడచిన పిమ్మట శంకరుడచ్చటికి వెళ్ళగోరుచు పుత్రుని చూడగోరుచున్న పార్వతిని 8

శంకరుడు :-

పార్వతీ! నేను మున్ను చెప్పిన పరమపావనమైన వెంకటా చలమునకేగు సమయమిపుడాసన్నమైనద'ని 9

ఇతి సంస్మారితా దేవీ తదా పప్రచ్ఛ శఙ్కరమ్ ।
**పార్వతీ :-**
కిం ను వాయోస్తపఃపూర్ణం? ప్రాదుర్భూతః కిమీశ్వరః?॥ 10

కథం ప్రత్యక్షతాం యాతో వాయోః నారాయణో హరిః।
కిం ను తస్మై వరం ప్రాదాత్ ? తత్సర్వం శంస మేవిభో॥ 11

ఇతి పృష్టో మహాదేవః పార్వతీమబ్రవీత్తదా ।
**శంకరః :-**
చచార ఖలు వై వాయుః దారుణం సుమహత్తపః ॥ 12

## ప్రాదుర్భూతం భగవన్తముద్దిశ్య వాయుకృతవిశ్వరూపస్తుతిః

తతో వర్షసహస్రాన్తే దేవదేవో జనార్దనః ।
ప్రాదుర్బభూవ భగవాన్ పరమాత్మా సనాతనః ॥ 13

శ్రీభూమిసహితో దేవో గరుడోపరి సంస్థితః ।
సశేషః శఙ్ఖచక్రాభ్యాం అన్వితః శార్ఙ్గబాణధృక్ ॥ 14

తం దృష్ట్వా విస్మితో భూత్వా వాయుః సర్వాత్మగోచరః ।
ఆసనాదుదతిష్ఠత్స మత్తోన్మత్త ఇవ భ్రమన్ ॥ 15

సమ్పతన్నుత్పతన్ హర్షాత్ ఉద్భ్రమన్ విభ్రమన్నపి ।
అద్భుతం కిమిదం దృష్టం వృషభాద్రౌ మయాఽద్య వై॥ 16

ఇత్యున్మాదాత్ విసంజ్ఞోఽభూత్ ముహూర్తం పరమేశ్వరి।
ఉదతిష్ఠత్ససంజ్ఞోఽథ దదర్శ హరిమఞ్జసా ॥ 17

యో వేదైశ్చ తపోభిశ్చ యోగిభిః మునిభిస్తథా ।
ద్రష్టుం శక్యో న దేవస్తు తమపశ్యత్సనాతనమ్ ॥ 18

ప్రణనామ పునశ్చాపి సాష్టాఙ్గం పురుషోత్తమమ్ ।
వాయుస్తుష్టావ గిరిజే భగవన్తం జనార్దనమ్ ।
తత్త్వార్థయుక్తయా వాచా వేదవేద్యం సనాతనమ్ ॥ 19





చెప్పగనే పార్వతి ''వాయువుయొక్క తపము పరిపూర్తి నొందినదా? శ్రీమన్నారాయణుడవతరించెనా? 10

వాయువునకు శ్రీమన్నారాయణుడెట్లు ప్రత్యక్షమాయెను? వాయువునకేమని వరమునొసంగెను? ఆ సంగతినంతను తెలుపుమ'ని యడుగగా 11

పార్వతితో శంకరుడిట్లు చెప్పెను. వాయుదేవుడు ఘోర తపము నాచరించెను కదా! 12

## అవతరించిన భగవంతుని విశ్వరూపమును వాయువు వర్ణించుట

అట్లు వేయి సంవత్సరములు గడువగనే దేవాదిదేవుడును దుష్టజన శిక్షకుడును, అనాదియైన శ్రీమన్నారాయణుడు 13

శ్రీభూదేవులతో గరుత్మంతునిపై నధిష్ఠించి, శేషునితోను, శంఖచక్రములతోను కూడి, శార్ఙ్గమను బాణములను ధరించి ప్రత్యక్షమాయెను. 14

సకల ప్రాణులయందు సంచరించు వాయువాతనిని గాంచి యాశ్చర్యమును చెంది ఆసనమునుండి లేచి పిచ్చివానివలె తిరుగుచు 15

సంతోషముతో పడుచు నెగురుచు, పైకి ఎగురుచు, గిరగిర తిరుగుచు, వృషాచలముననేనెట్టియద్భుతమును గాంచితిని? 16

అని మతిభ్రమణముతో చైతన్యరహితుడై క్షణకాలముండి పిమ్మట చైతన్యమునొంది శ్రీమన్నారాయణునిగాంచెను. 17

వేదములచేతను, తపములచేతను యోగులచేతను మునులచేతను గాంచనలవికాని అనాదియగు శ్రీమన్నారాయణునిగాంచి 18

ఓ పార్వతీ! సాష్టాంగముగా మాటిమాటికి నమస్కరించి వేదాంతసారముతో గూడిన వాక్కులతో వేదములచే నెఱుంగదగిన శ్రీమన్నారాయణుని 19

నమస్తే దేవదేవేశ పురాణపురుషోత్తమ ।
శ్రీధరా!ఽనన్త! గోవింద! జిష్ణవే విష్ణవే నమః ॥ 20

ఏకస్త్వం పురుషస్సాక్షాత్ ఆదౌ మాయాసమన్వితః ।
జగదేకార్ణవీకృత్య శేషే సాగరసంప్లవే ॥ 21

త్వన్నాభిపఙ్కజోద్భూతో బ్రహ్మా బ్రహ్మవిదాం వరః ।
యేనేదం జగదుత్సృష్టం చరాచరసమన్వితమ్ ॥ 22

రజోగుణం సమాశ్రిత్య జగత్సృష్టం త్వయా విభో ।
సత్త్వం గుణం సమాశ్రిత్య రక్ష్యతే హ్యఖిలం జగత్ ॥ 23

తమోగుణం సమాశ్రిత్య హ్రియతే చ పునస్త్వయా ।
జాతాస్త్వయి బ్రహ్మరూపే తే ప్రజాపతయో నవ ॥ 24

యేభ్యః సమ్భూతమేతత్తు దేవమానుషరాక్షసమ్ ।
మధుకైటభ హన్తా త్వం సమ్ప్రాప్తే బ్రహ్మసఙ్కటే ॥ 25

తతోఽసురం సోమకాఖ్యం హత్వా వేదఞ్చ తత్కరాత్ ।
గృహీత్వా బ్రహ్మణే ప్రాదాత్ మీనరూపీ మహేశ్వరః ॥ 26

నిరాధారే జగత్యస్మిన్ నిరాలమ్బే చరాచరే ।
ఆధారః కూర్మరూపీ త్వం పురుషోత్తమ! తిష్ఠసి ॥ 27

గతాముద్ధృత్య పాతాలం భువం సగిరికాననామ్ ।
వోఢాఽసి పోత్రిరూపేణ త్వం మహాత్మా సనాతనః ॥ 28

పునః కృతయుగాదౌ తు హిరణ్యాఖ్యేఽసురే సతి ।
సైంహీం ప్రహ్లాదరక్షార్థం నరార్ధతనుముద్వహన్ ॥ 29

స్తమ్భాత్ కాలాయసాజ్ఞాతో విదార్యాఽథ మహాసురమ్।
లక్ష్మీమాలిఙ్గ్య భగవన్! రక్షితా త్వం జగత్త్రయమ్ ॥ 30

అథ కాలాన్తరే విష్ణో! యాగే వైరోచనేర్విభో!
త్వమిన్ద్రచోదితో దేవ వామనో వాగ్మినాం వరః ॥ 31







దేవాదిదేవా! పురాణపురుష శ్రేష్ఠా! శ్రియఃపతీ! ఆద్యంత రహితా! గోవిందా! జయశీలా! సర్వవ్యాపీ! 20

సృష్ట్యారంభమున నీవొకడవే పురుషుడవు. జగత్తునంతను నీటిమయముగా నొనరించి ఆ సాగరమున పవ్వళించి యుందువు. 21

చరాచరములతో గూడిన జగత్తంతను సృజించినవాడును బ్రహ్మవేత్తలలో అగ్రగణ్యుడగు బ్రహ్మ నీ నాభికమలము నుండి పుట్టినవాడు. 22

నీవు రజోగుణముతో జగత్తునంతను సృజించితివి. సత్వగుణముతో రక్షించు చున్నావు. 23

తమోగుణముతో సంహరించుచున్నావు. బ్రహ్మరూపుడ వగు నీ నుండి తొమ్మిదిమంది ప్రజాపతులుద్భవించిరి. 24

వారినుండియే దేవతలు, మనుజులు, రాక్షసులు ఉద్భవించిరి. బ్రహ్మకాపద వాటిల్లినపుడు నీవు మధుకైటభులను సంహరించినవాడవు. 25

మత్స్యావతారుడవై సోమకాసురుని జంపి ఆతని చేతినుండివేదములను తీసికొని బ్రహ్మకొసంగితివి. 26

ఈ జగత్తాధారములేని ఆశ్రయములేకయున్న సమయ మున నీవు కూర్మావతారుడవై యాధారమును కల్పించితివి. 27

పర్వతములతో అడవులతో కూడిన భూమిని పాతాళ లోకము నుండి బయటకు తీసి వరాహరూపుడవై ధరించిన మహాత్ముడవు నీవే. 28

కృతయుగమునకు ఆరంభమున హిరణ్యాసురుడను రాక్షసుని ద్రుంచి ప్రహ్లాదుని రక్షించుటకే సింహము వంటి తలను సగము శరీరము మనిషిగను ధరించి శ్రీదేవి సహితుండవై 29

ఇనుపస్తంభమునుండి అవతరించిన ఆతనిని సంహరించి లక్ష్మీదేవితో కలసి యుండి ముల్లోకములను రక్షించితివి. 30

మరియొక కాలమున బలిచక్రవర్తి యొనరించు యాగమున సాంద్రప్రేరణచే వాక్చతురులలో శ్రేష్ఠుడగు వామనుడవై 31

పదాని త్రీణి యాచిత్వా ప్రతిగృహ్యా మహాబలేః ।
ఆక్రమ్య భూర్భువోలోకాన్ దత్త్వేన్ద్రాయ జగత్రయమ్ ॥ 32

చన్ద్రమణ్డలమాసాద్య పద్మాసనగతో విభో ।
అమృతాఽన్నాధిపో విష్ణో జగత్పాసి చరాచరమ్ ॥ 33

జామదగ్న్యో మహాబాహో రాక్షసాన్ రాజరూపిణః ।
హత్వా తద్రక్తకుణ్డేషు కృత్వా పితృజలక్రియామ్ ॥ 34

మహీం నిఃక్షత్రియాం కృత్వా యజ్ఞం కృత్వాఽశ్వమేధికమ్।
దక్షిణార్థం మహీం దత్త్వా కాశ్యపాయ జగత్ప్రభో ॥ 35

గత్వా మహోదధిం తత్ర సముద్రేణ కృతాలయః ।
సహ్యాద్రౌ రమణీయే త్వం తపశ్చరసి భార్గవః ॥ 36

రావణే రాక్షసే దేవ! సమ్భూతే దేవకణ్టకే ।
తతస్త్రేతాయుగే జిష్ణో! రామో దాశరథిః స్వయమ్ ॥ 37

లక్ష్మణానుచరో భూత్వా భార్యాహర్తారమాహవే ।
సపుత్రపౌత్రం సగణం సామాత్యం సంహరిష్యసి ॥ 38

బలభద్రోఽథ కృష్ణస్త్వం వాసుదేవస్సనాతనః ।
కల్యన్తే కల్కిరూపీ చ భవితాఽసి త్రిలోకధృక్ ॥ 39

ఆదిత్యానాం చ విష్ణుస్త్వం జ్యోతిషాం త్వం ప్రభాకరః ।
వసూనాం పావకశ్చ త్వం రుద్రాణాం శమ్భురుత్తమః ॥ 40

గ్రహాణాఞ్చ బుధోఽసి త్వం దేవానాం బలభిత్ భవాన్।
సిద్ధానాం కపిలోఽసి త్వం దేవర్షీణాఞ్చ నారదః ॥ 41

యజ్ఞానాం జపయజ్ఞోఽసి తపశ్చాసి తపస్వినామ్ ।
యక్షాణాఞ్చ ధనేశ స్త్వం యమ స్సంయమతాం భవాన్॥ 42

మత్స్యానామకరోఽసి త్వం వరుణోయాదసాం పతిః ।
ఆపగానాఞ్చ గఙ్గా త్వం సరసాం సాగరో భవాన్ ॥ 43







బలినుండి మూడడుగుల స్థలము నీయమని యాచించి తీసికొని భూలోక భువర్లోకముల నాక్రమించి యింద్రునకు ముల్లోకముల నొసంగితివి. 32

చంద్రమండలమునకేగి పద్మాసనముగా కూర్చుండి అమృతాన్నమున కధిపతివై, చరాచర ప్రపంచమును కాపాడుచుందువు. 33

పరశురాముడవై రాజవేషమున నున్న రాక్షసులను జంపి ఆ రక్తపుమడుగులలో పితృదేవతలకు తర్పణములనొసంగి 34

భూమిలో రాజవంశము లేకుండునట్లొనర్చి యశ్వమేధ యాగము నొనరించి కాశ్యపునకు దక్షిణగా భూమిని దానమొనరించి 35

మహాసముద్రమునకేగి సముద్రముచే చుట్టబడిన సుందర సహ్యాపర్వతముపై తపమాచరించువాడవు. 36

రాక్షసుడగు రావణుడు దేవతలను బాధించుచుండగా త్రేతాయుగమున దశరథ పుత్రుడవగు రామచంద్రుడవై 37

లక్ష్మణునితో గూడి భార్యనపహరించిన రావణుని పుత్రపౌత్రపరిజన మంత్రివర్గము లతో యుద్ధమున సంహరింతువు. 38

బలరాముడవు. వసుదేవుని పుత్రుడగు కృష్ణుడవునీవే. కలియుగాంతమున కల్కిరూపుడవు నీవే. 39

అదితిపుత్రులలో విష్ణువును, తేజశ్శాలులలో సూర్యుడవు. వసువులలో పావకుడవు. రుద్రులలో శంకరుడవు. 40

గ్రహములలో బుధుడవును, దేవతలలో ఇంద్రుడవు, సిద్ధులలో కపిలుడవు, దేవర్షులలో నారదుడవు, 41

యజ్ఞములలో జపయజ్ఞము, తపశ్శాలురలో తపస్సును, యక్షులలో కుబేరుడవును, నియమించు (దండించు) వారలలో యముడవును. 42

చేపలలో మొసలియు సముద్రములలోని ప్రాణులకు ప్రభువగు వరుణుడవును, నదులలో గంగానదియు, సరస్సులలో సముద్రమును 43

వాయూనాం ప్రాణవాయుస్త్వం విధాతౄణాం చతుర్ముఖః।
వర్ణానాం బ్రాహ్మణశ్చ త్వం ఆశ్రమాణాం గృహీ భవాన్। 44

తారకాణాఞ్చ చన్ద్రస్త్వం ఇన్ద్రియాణాం మనో భవాన్ ।
సింహోఽసి త్వం మృగాణాఞ్చ గజేన్ద్రోఽసి చతుష్పదామ్॥ 45

ద్విపదాం బ్రాహ్మణశ్చాసి పక్షిణాం గరుడో భవాన్ ।
వాసుకిస్త్వంతు సర్పాణాం విషాణాం కాలకూటకమ్ ॥ 46

నాగానాం త్వమనన్తోఽసి మేరుస్త్వం కులభూభృతామ్।
గిరీణాం హిమవాంశ్చ త్వం వేదానాం సామరూపధృక్॥ 47

ఛన్దసామపి గాయత్రీ మన్త్రాణాం ప్రణవో భవాన్ ।
పశూనాం సురభిశ్చ త్వం హుతభుక్ యజ్ఞభోజినామ్॥ 48

అచరాణాం గిరిశ్చ త్వం వృక్షాణాం పిప్పలో భవాన్ ।
సేనానీనాం భవాన్ స్కన్దః క్షమా శౌర్యవతాం భవాన్ ॥ 49

బీజానామఙ్కురశ్చాసి ప్రాణినాం ప్రాణధృక్ భవాన్ ।
బ్రహ్మర్షీణాం వసిష్ఠస్త్వం చరతాం పవనో భవాన్ ॥ 50

మహర్షీణాం భృగుశ్చ త్వం వ్యాసో వేదవిదాం భవాన్।
వాల్మీకిశ్చ కవీనాం త్వం జనానాం త్వం జనేశ్వరః ॥ 51

యత్సత్త్వం సర్వలోకేషు తేజోబలసమన్వితమ్ ।
తద్భవానితి విజ్ఞేయ మితి బ్రహ్మవిదో విదుః ॥ 52

సహస్రశిరసే తుభ్యం పురుషాయ నమో నమః ।
భుజాసహస్రయుక్తాయ తే సహస్రపదే నమః ॥ 53

నానావిధాని దేవ త్వ దాయుధాని సహస్రశః ।
దీప్యమానాని సర్వాణి ద్యోతయన్తి దిశో దశ ॥ 54

వక్త్రాణి తవ తీవ్రాణి దంష్ట్రాప్రతిభయాని చ ।
బాలార్కమణ్డలాకార కుణ్డలాభ్యాం విభాన్తి వై ॥ 55







వాయువులలో ప్రాణవాయువును, బ్రహ్మలలో (సృష్టికర్త లలో) చతుర్ముఖ బ్రహ్మయు, జాతులలో బ్రాహ్మణుడ వును, ఆశ్రమములలో గృహస్థాశ్రమస్థుడవును నీవే. 44

నక్షత్రములలో చంద్రుడవును, ఇంద్రియములలో మనస్సును, మృగములలో సింహమును, నాల్గుకాళ్ళ జంతువులలో ఏనుగును, 45

రెండుపాదములు కలవారలలో బ్రాహ్మణుడవును, పక్షులలో గరుత్మంతుడవును, సర్పములలో వాసుకియు, విషములలో కాలకూటవిషమును, 46

అనేక తలలుగల పాములలో ఆదిశేషుడవును, కులపర్వతములలో మేరు పర్వతమును, పర్వతములలో హిమవంతుడవును, వేదములలో సామవేదమును 47

ఛందస్సులలో గాయత్రియు, మంత్రములలో ప్రణవమును (ఓంకారమును) పశువులలో కామధేనువును, యజ్ఞభోక్తలలో అగ్నిదేవుడును, 48

స్థిరమైన పదార్థములలో పర్వతమును, వృక్షములలో రావిచెట్టును, సేనానాయకులలో కుమారస్వామియు, పరాక్రమవంతులలో నోర్పును నీవే,

బీజములలో (వృక్షమునకు కారణమగు గింజలలో) మొలకలును, ప్రాణులలో ప్రాణవాయువును, బ్రహ్మర్షు లలో వసిష్ఠుడవును, తిరుగువారలలో వాయువును, 50

మహర్షులలో భృగుమహర్షియు వేదవేత్తలలో వ్యాసుడవును, కవులలో వాల్మీకియు, ప్రజలలో రాజువును నీవే. 51

సకలలోకములలో తేజస్సు, బలములలో గూడిన భూత సమూహము నీవేయని తెలియవలయునని తత్త్వవేత్తలు వచింతురు. 52

వేయి శిరములుగల పరబ్రహ్మవగు నీకు నమస్కారము. వేయిభుజములు, వేయిపాదములుగల నీకు నమస్కారము. 53

దేవా! నీ యాయుధములనేకవిధములై ప్రకాశించుచు తమ ప్రకాశముచే పదిదిక్కులను ప్రకాశింపజేయు చుండును. 54

నీ ముఖములుగ్రములై నీ కోరలతిభయంకరములై లేత సూర్యమండలమును బోలిన కాంతిగల కుండలములచే విరాజిల్లుచున్నవి. 55

త్వత్పాదామ్భోరుహైరేతైః సహస్రైర్భాతి తే పదమ్ ।
బాలార్కద్యుతిసమ్భిన్న రక్తామ్భోజైరివాఞ్చితమ్ ॥ 56

పృథివీ పూరితా పద్భిః ఆకాశం మూర్ధభిస్తవ ।
బాహుభిశ్చ దిశో వ్యాప్తా మహావిష్ణో నమోஉస్తుతే ॥ 57

వేదాస్తవైవ నిశ్వాసాః చన్ద్రసూర్యౌ తవాక్షిణీ ।
జ్యోతిష్కణాశ్చ తారాణి జగద్రూప! నమోஉస్తు తే ॥ 58

కలాకాష్ఠామూహూర్తాది దినరాత్రిశరీరిణే ।
చతుర్యుగాయ కాలాయ నమోஉనన్తాయ తే విభో ॥ 59

కాలదృక్ కాలరూపీ చ కాలాత్మా కాలకారణమ్ ।
కాలవిద్భిరవేద్యస్త్వం విశ్వమూర్తే నమోஉస్తు తే ॥ 60

అనాదీని చ భూతాని మహాన్తి మధుసూదన ।
తవ మూర్తాని రూపాణి భూతభావన తే! నమః ॥ 61

ప్రాణాత్మా ప్రాణధృక్ ప్రాణీ సాక్షీ త్వం సర్వకర్మణామ్ ।
నిత్యః సర్వగతః స్థాణుః అచలస్తే నమో నమః ॥ 62

శరీరభృత్ శరీరీ త్వం శరీరాత్మా శరీరగః ।
శారీరకర్మణా స్పృష్టః శుద్ధమూర్తే నమోஉస్తు తే ॥ 63

అణీయసామణీయాంస్త్వం మహీయాంశ్చ మహీయసామ్।
బృహతాఞ్చ బృహచ్చ త్వం విశ్వమూర్తే నమోஉస్తు తే॥ 64







నీ స్థానము నీ వేయి పాదపద్మములతో లేతసూర్య కిరణ కాంతిచే వికసించిన యెఱ్ఱని పద్మములతో నలంకరింప బడినది. 56

నీ పాదములచే భూమియు, శిరస్సులచే నాకాశమును, బాహువులచే దిక్కులును నిండియున్నవి. శ్రీమన్నారాయణా! నీకు నమస్కారము. 57

వేదములు నీవు విడిచిన నిట్టూర్పులు, చంద్రసూర్యులు నీ కనులు, కాంతి కణములు నీ కనుగుడ్లు. జగచ్ఛరీరా! నమస్కారము. 58

పదునెనిమిది ఱెప్పపాట్లకాలము ఒక "కాష్ఠ" అని చెప్ప బడును. అట్టి ముప్పది కాష్టలకాలము ఒక "కలా"యని చెప్పబడును. అట్టి కలా, కాష్ఠా, క్షణకాలముతో కూడినదియు; పగలు రాత్రి కలదియు, కృత, త్రేత, ద్వాపర, కలియుగములతో కూడిన కాలము శరీరముగా కలిగిన పురాణ పురుషుడవగు నీకు నమస్కారము.

కాలమును ధరించువాడవు, కాలస్వరూపుడవు, కాలమునందు వ్యాపించి యుండువాడవు. కాలమునకు కారణము, కాలమెఱింగినవారికిని, తెలియ రానివాడవు, విశ్వరూపుడవగు నీకు నమస్కారములు. 60

అనాది కాలమునుండియు, స్థిరముగా నుండిన ప్రాణుల న్నియు నీ శరీరమును దాల్చిన రూపములు. సకల భూతములను ధారకపోషక భోగ్యంబులనిచ్చి వృద్ధి గావించువాడా! నీకు నమస్కారము, 61

ప్రాణరూపుడవు. ప్రాణమునకు ధారకమగువాడవు. ప్రాణమునిచ్చువాడవు. సకల కర్మలకు సాక్షివి. నిత్యమైన వాడవు. అన్నిటియందు వ్యాపించి యుండువాడవు. అవి కారుడవు, దేనికిని చలించనివాడవగు నీకు నమస్కారము. 62

శరీరమును భరించువాడవు. సత్వశరీరివి, శరీరము నందుండువాడవు. శరీరముతో చేయబడిన పుణ్యపాప కర్మల సంబంధము లేనివాడవు. అప్రాకృతదివ్యదేహా! నీకు వందనము. 63

అణు పరిమాణము గలవాటిలో అణురూపుడవును, పెద్ద పరిమాణముగల వాటిలో గొప్పవాడవును. మిక్కిలి పెద్ద వాటిలో పెద్దవాడవును, ప్రపంచమందంతటను వ్యాపించిన రూపముగల నీకు నమస్కారము. 64

ఖష్ఠస్త్వం ఖగుణశ్చాపి ఖగుణాతీత ఏవ చ ।
ఖమూర్తిః ఖగతిశ్చాసి ఖగేశారూఢ! తే నమః ॥ 65

జ్ఞానాత్మా జ్ఞానదృక్ జ్ఞానీ జ్ఞానం జ్ఞానవతాం భవాన్ ।
జ్ఞానవిద్భిరవిజ్ఞేయః తుభ్యం జ్ఞేయాఽఽత్మనే నమః ॥ 66

వేదాత్మా వేదవిత్ వేద్యో వైద్యో వేదవిదాం వరః ।
వేదాన్తవేద్యరూపాయ బ్రహ్మరూపాయ తే నమః ॥ 67

అక్షరాయ క్షరాద్యాయ హ్యక్షరాకారధారిణే ।
క్షరాక్షరవిభక్తౌ ద్వౌ అతీతాయ చ తే నమః ॥ 68

నమో నిరన్తరానన్ద మూలకన్దాయ జిష్ణవే ।
ఉష్ణత్వమగ్నౌ శైత్యఞ్చ జలే పృథ్వ్యాంచ గన్ధితా ॥ 69

స్పర్శిత్వఞ్చ భవాన్ వాయౌ నైర్మల్యం ఖే నమోఽస్తు తే।
ఘనాః కేశేషు నద్యస్తే భగవన్! సర్వసన్ధిషు ॥ 70

కుక్షౌ చ సిన్ధవః సప్త నమస్తే జలమూర్తయే ।
స్తోత్రైః స్తుతాయ స్తోత్రాయ స్తోత్రకృత్ప్రియకారిణే ॥ 71

స్తోత్రజ్ఞేయాయ స్తుత్యాయ స్తోత్రరూపాయ తే నమః ।
అద్భుతాకారరూపాయ నమస్తే శార్ఙ్గపాణయే ॥ 72

భక్తప్రియాయ శాన్తాయ భక్తచిత్తానువర్తినే ।
భక్తపాపవినాశాయ నమస్తే శార్ఙ్గపాణయే ॥ 73







నీవు పరమాకాశమగు పరమపదవాసివి. ఆకాశగుణమగు శబ్దమయ వేదవేద్యుడవు, ఆకాశగుణమగు ప్రాకృతశబ్దముల కందనివాడవు. ఆకాశశరీరుడవు అపరిచ్ఛిన్న ప్రాప్యస్థానమైనవాడవు. గరుడవాహనా! నీకు వందనము. 65

జ్ఞానస్వరూపుడవు, జ్ఞాననేత్రుడవు, జ్ఞానముకలవాడవు, జ్ఞానముకలవారలలో జ్ఞానివి నీవే. జ్ఞానము కలవారిచేనైనను స్వప్రయత్నము తెలియబడరాని వాడవు.

వేదస్వరూపుడవు, వేదమును తెలిసినవాడవు, సుఖముగా వేదము నెఱుంగ దగినవాడవు, సంసారమును పోగొట్టు మందైన విద్యనెఱుంగువాడవు. వేదవేత్తలలో అగ్రగణ్యుడవు. వేదాంతముచే నెఱుంగదగినవాడవు. పరబ్రహ్మ రూపుడవగు నీకు నమస్కారము. 67

నాశరహితుడవు, నశ్వరపదార్థములన్నిటికిని కారణమైన వాడవు. నిత్యదివ్యదేహ ధారివి. చేతనాచేతనశరీరివి, గతించిన వస్తుస్వరూపుడవును నీవే. అట్టి నీకు వందనము. 68

అవిచ్ఛిన్నానందము నొసంగు మూలకారణ భూతుడవగు నీకు నమస్కారము జయశీలా! నీకు వందనము. అగ్నియందలి వేడియు, నీటియందలి చల్లతనమును, భూమియందలి పరిమళమును, 69

వాయువునందలి స్పర్శయు, ఆకాశమునందలి నిర్మలత్వమును నీవే, నీ కేశములయందు మేఘములను, సకలావయవ సందులయందును నదులును 70

గర్భమున ఏడు సముద్రములు కలిగియున్న నీ జల రూపమునకు నమస్కారము. స్తోత్రములచే స్తుతింప బడువాడవు. స్తుతించువారికి ప్రియము నొనగూర్చువాడవు. 71

స్తోత్రములచే తెలియబడువాడవు, స్తుతింపదగినవాడవు. స్తోత్రరూపుడవు, అద్భుతమగు ఆకారము కలవాడవు. శార్ఙ్గమును ధరించిన వాడవునగు నీకు నమస్కారము. 72

భక్తులకు ప్రియము నొనగూర్చువాడవు. శాంతరూపుడవు, (ఊర్మిషట్క రహితుడవు) భక్తుల మనస్సుననుసరించి నడుచుకొనువాడవు, భక్తులపాపములను నశింపజేయు శార్ఙ్గపాణివగు నీకు నమస్కారము. 73

రక్షాకరాయ జగతాం రక్షోఘ్నే రాక్షసారయే ।
శ్రీవత్సవక్షసే తుభ్యం శార్ఙ్గపాణే నమో నమః ॥ 74

శ్రియా సరోజకరయా సరోజాన్తరవర్ణయా ।
దివ్యాభరణవిద్యోతి దేహయా దివ్యవేషయా ॥ 75

పలాశశ్యామయా దేవ్యా ధరిణ్యోత్పలహస్తయా ।
సంశ్రితోభయపార్శ్వాయ నమస్తే శార్ఙ్గపాణయే ॥ 76

చరాచరాణి భూతాని భీతాని చలితాని వై ।
లభన్తే న స్థితిం దేవ! భీమరూప! నమోఽస్తు తే ॥ 77

యుగాన్తకాలానలకోటితుల్య ప్రభాభిరాపూరితలోకజాల।
రత్నాఙ్గదాలఙ్కృతబాహుదణ్డ నమో నమస్తేఽస్తు సహస్రబాహో ॥ 78

నమోఽస్తు దేవా అపి లోకపాలా భూతావిశేషేణ విరూపనేత్ర ।
విమానగాస్తే ప్రణమన్తి చైతే ప్రసీద దేవేశ! జగన్నివాస॥ 79

పశ్యామి దేవేశ! తవైవ దేహే చరాచరాణీ హ గతాగతాని।
భూతాని చైతాని చ భూతవాస తపః ప్రభావాచ్చ భవత్ప్రసాదాత్ ॥ 80

అనేకరత్నాన్వితభూషణానాం ప్రభాభిరాదీపితలోకజాల।
తడిద్గుణాలఙ్కృతమేఘకాన్తే ప్రసీద దేవేశ! జగన్నివాస॥ 81

త్వదీయవక్త్రాణి మహాద్యుతీని కల్పాన్తసూర్యానలసన్నిభాని।
దంష్ట్రాకరాలాని మహాస్వనాని బిభేమి పశ్యన్ భగవన్! ప్రసీద ॥ 82

బ్రహ్మత్రినేత్రప్రముఖాంశ్చ దేవాన్ సయక్షగన్ధర్వమహోరగాంశ్చ ।
పశ్యామి సర్వాంస్తవ దేవ దేహే ప్రసీద దేవేశ జగన్నివాస!॥ 83

దిశో న జానే న లభే చ శర్మ!సీదామ్యహో!దేవవర ప్రసీద।
భక్తానుకమ్పిన్!పరమార్థరూప।ప్రసీద విష్ణో!భగవన్! ప్రసీద॥ 84







ప్రపంచమును పాలించువాడవు, రాక్షసులను ద్రుంచు వాడవు, రాక్షసులకు శత్రువైనవాడవు, శ్రీవత్సమను పుట్టుమచ్చ కలవాడునగు నీకు నమస్కారము.

పద్మము చేతియందు కలదై పద్మములోపలనుండు రంగు వంటి రంగుకలదై దివ్యాభరణములతో ప్రకాశించుచున్న దేహముకలదై సుందరరూపముకలదైన లక్ష్మితోను 75

మోదుగవలె నల్లని శరీరము గలిగి కలువను చేత ధరించిన భూదేవితో నిరుపార్శ్వములయందు నాశ్రయింపబడిన నీకు నమస్కారము. 76

చరాచరములన్నియు నీ భయంకరరూపమును గాంచి భయపడి యిటునటు సంచరించుచు నిలవజాలక యున్నవి. 77

ప్రళయకాలమునందలి కోటియగ్నిహోత్రములవంటి కాంతులతో నిండిన లోకములు కలవాడా! రత్నములచే చేయబడిన భుజకీర్తులచే నలంకరింపబడిన భుజములు కలవాడా! వేయిభుజములు కలవాడా! నీకు నమస్కారము. 78

దేవతలును, లోకపాలురును, భూతములును విమానమునందుండి భయంకర నేత్రుడవగు నీకు నమస్కరించుచున్నారు. జగదీశా! అనుగ్రహింపుము. 79

నీయనుగ్రహముచేత నీ శరీరమున నా తపః ప్రభావము చేతను వచ్చుచు పోవుచున్న చరాచర ప్రాణులను గాంచుచున్నాను. 80

బహురత్న ఖచిత భూషణ కాంతులచే లోకములను ప్రకాశింపజేయువాడా! మెరుపులచే సుందరమగు నీలమేఘమువంటి కాంతిగల స్వామీ! నీకు నమస్కారము. 81

మిక్కిలి కాంతిగలిగి ప్రళయకాల సూర్యాగ్నులవలె ప్రకాశించుచు కోరలచే భయంకరములై మిక్కిలి గర్జించు చున్నవై విరాజిల్లు నీ ముఖములను గాంచిభయపడుచున్నాను, అనుగ్రహింపుము. 82

నీ శరీరమున బ్రహ్మరుద్రాది దేవతలను, యక్ష గంధర్వులను, నాగులను గాంచుచున్నాను, అనుగ్రహింపుము. 83

నాకు దిక్కులు తెలియకున్నవి. సుఖములేకున్నది. నా అవయవములు శిథిల మగుచున్నవి. దేవాదిదేవా! అనుగ్రహింపుము. భక్తులయందు దయగలవాడా! పరబ్రహ్మస్వరూపా! అనుగ్రహింపుమ'ని 84

శంకరః :-
'ప్రసీదే'తి నమస్కృత్య వాయుః ప్రాఞ్జలిరాస వై ।
ప్రీతోఽథ భగవాన్ విష్ణుః శఙ్ఖచక్రగదాధరః ॥ 85

శ్రీభూమి సహితో దేవో వరదో వాయుమబ్రవీత్ ।
వరం వృణీష్వ భద్రం తే వాయో యన్మనసేచ్ఛసి ॥ 86

వాయుః :-
వరం న యాచే దేవేశ! శ్రీనాథ! పరమేశ్వర!
త్వత్సాన్నిధ్యం మమైవేదం నిత్యమస్తు రమాపతే ॥ 87

### వాయుం ప్రతి భగవత్కృతానవరత స్వసాన్నిధ్య వర ప్రదానమ్

శంకరః :-
ఏతచ్ఛ్రుత్వా హరిః ప్రాహ దేవతానాఞ్చ సన్నిధౌ ।
శ్రీభగవాన్ :-
చతుఃషష్టిం త్వయోక్తానాం శ్లోకానాం యః పఠేన్నరః ॥ 88

భుక్తిం ముక్తిం స లభతే మత్ప్రసాదాత్ న సంశయః ।
త్రిసన్ధ్యం యః పఠేత్ భక్త్యా పూజయన్ మా మనన్యధీః ॥ 89

షణ్మాసాన్మమ సాన్నిధ్యం లభతే స న సంశయః ।
తవాస్తు యద్యదిష్టం తత్ దేవానామపి దుర్లభమ్ ॥ 90

అస్య స్కన్దకుమారస్య పూజనం మమ నిత్యశః ।
ఆకల్పాన్తం మయా దత్తం తథా సాన్నిధ్యమత్ర వై ॥ 91

శంకరః :-
వాయుర్లబ్ధ్వా వరాన్ విష్ణోః యయావథ సురాఽలయమ్।
ఆస్తే వృషాచలే దేవః శ్రీభూమిసహితోఽనఘః ॥ 92

అప్రత్యక్షాలయో దృశ్యో విహరన్ గిరిమూర్ధని ।
నానాద్రుమలతాకీర్ణే సర్వర్తుగణసంయుతే ॥ 93







శంకరుడు :-
నమస్కరించి వాయువు చేతులు జోడించి నిలవగా శంఖ చక్రగదలను ధరించి 85

శ్రీభూదేవులతో గూడిన శ్రీమన్నారాయణుడు సంతసించి వాయువుతో నీ యభీష్టమును కోరుకొనుము. నీకు మంగళమగుగాక! యని తెలుపగా 86

వాయువు :-
శ్రియఃపతీ! నేను వరమునుకోరను. నేనెల్లప్పుడును నీ సన్నిధానమున నుందునటుల ననుగ్రహింపుమ'ని ప్రార్థించెను. 87

### వాయువునకు శ్రీమన్నారాయణుడెల్లపుడు నాతడు తనవద్దనే యుండునటుల వరమొసంగుట

శంకరుడు :-
ఈ మాటలను విని శ్రీమన్నారాయణుడు దేవతలందరు వినుచుండగా

శ్రీభగవానుడు :-
నీవిపుడు స్తుతించిన ఈ ఆరువదినాలుగు శ్లోకములను పఠించు మనుజుడు 88

ఇహపరలోక సుఖములను నా అనుగ్రహముచే పొందు ననుటలో సందియము లేదు. నిశ్చలమైన మనస్సుతో మూడు వేళలయందును భక్తితో 89

ఆరునెలలవరకు పఠించినవారికి నా సాన్నిధ్యము తప్పక లభించును. దేవతలకును పొందనశక్యమగు నీ మనోభీష్టములు సిద్ధించును. 90

ఈ సుబ్రహ్మణ్యుడు కలియుగాంతము వరకు నెల్లవేళల నన్ను పూజించు నటుల నా వద్ద నుండునటుల వరము నొసంగితిని. 91

అని యిట్లు పార్వతీ! వాయువు శ్రీమన్నారాయణుని వలన వరమును పొంది స్వర్గమున కేగెను. శ్రీమన్నారాయణుడు శ్రీభూదేవులతో 92

తన మందిరముగాని తానుగాని కాన్పింపకుండ వెంకటాచలమున విహరించుచు అనేక వృక్షములచే నిబిడమై ఆరు ఋతువులతోను గూడిన 93

స్వామివాపీసమీపే తు కోటికన్దర్పరూపవాన్ ।
ఆస్తే లక్ష్మ్యా చ ధరయా రమన్ షోడశవార్షికః ॥ 94

దృష్ట్వా గుహోఽపి తం దేవం చైత్రమాసి శుభే తిథౌ ।
ఆరాధయం స్త్రిసన్ధ్యం వై దేవగన్ధర్వకిన్నరైః ॥ 95

నృత్యైరప్సరసాఞ్చైవ గీతవాదిత్రనిఃస్వనైః ।
రమయంశ్చ రమానాథం ఉత్తరే గహ్వరే గిరేః ॥ 96

కుమారధారికా నామ తత్ర నిర్ఝరిణీ శుభా ।
మయూరవాహకో దేవి! తస్యాస్తీరే వసత్యహో ॥ 97

బ్రహ్మహత్యా తు యా తస్య దుఃసహా ఘోరరూపిణీ !
సా వృషాచలశృఙ్గాగ్రే దృష్టమాత్రే బహిః స్థితా ॥ 98

స కామయానః శేషాద్రౌ నిత్యసేవాం హరేరసౌ ।
పునరాగమనం దేవి షణ్ముఖో నాభివాఞ్ఛతి ॥ 99

అథ కాలే గతే దేవి బహువర్షగణాయుతే ।
గరుత్మాంస్తు వృషాద్రిం తం కాఞ్చనం రత్నమణ్డితమ్॥ 100

ఉద్ధృత్య 'అహం విష్ణులోకం గమిష్యామీ'త్యచిన్తయత్ ।
తత్ జ్ఞాత్వా భగవాన్విష్ణుః గరుడం త్వాహ సుస్మితః ॥ 101

శ్రీభగవాన్ :-
పక్షిరాజ! మహాసత్త్వ! శృణు కారణముత్తమమ్ ।
గరుత్మన్నిహ సర్వే వై వసామ గిరిమూర్ధని ॥ 102

త్వం గిరేర్దక్షిణం సానుం ఆసాద్య వస నిత్యశః ।
శేషా ఽఽగచ్ఛ వసేహ త్వం తార్క్ష్యాధః శైలరూపధృక్॥ 103

తావన్నిత్యం మమ ప్రీత్యై శైలమాశ్రిత్య సర్వతః ।
ఆకల్పాన్తం వసామీహ జగత్పాలనకారణాత్ ॥ 104







స్వామి సరోవరసమీపమున కోటిమన్మథులను బోలిన సౌందర్యము కలిగి లక్ష్మీదేవితోను భూదేవితోను పదునారు సంవత్సరములవాడై విహరించుచుండును.

కుమారస్వామి ఆ దేవుని దర్శించి చైత్రమాసమున శుభతిథియందు మూడువేళల దేవ గంధర్వ కిన్నరులతో గూడి ఆరాధించుచు 95

అప్సరసల నృత్యములతోను, గీతావాద్య ధ్వనులతోను, శ్రియఃపతి నారాధించుచు వెంకటాద్రి కుత్తరబిలమున 96

"కుమారధారికా" అను పుష్కరిణీ తీరమున మన నెమలి వాహనుడగు కుమారుడు నివసించుచున్నాడు సుమా! 97

సహింపరాని భయంకర రూపముగల బ్రహ్మహత్య శ్రీవెంకటాచల శిఖరాగ్రమును జూచినంతనే ఆతనిని విడచి దూరముగా వెడలిపోయెను. 98

కుమారస్వామి శేషాచలమున శ్రీనివాసుని సాన్నిధ్యముననే నిత్యసేవ నభిలషించుచు తిరిగి వచ్చివేయ దలంచ కుండెను. 99

అనేక సంవత్సరకాలము గడచిన పిమ్మట గరుత్మంతుడు బంగారముతోను రత్నములతో నలంకరింపబడిన 100

శ్రీవెంకటాచలము నెత్తుకొని వైకుంఠమునకు గొనిపోయె దన'ని తలంచగా దానిని శ్రియఃపతి తెలిసికొని చిరునవ్వు నవ్వుచు గరుడునితో 101

**శ్రీ భగవానుడు :-**
పక్షిరాజా! నేనొక కారణమును తెలిపెదను వినుము. మనమందరమీ పర్వతముననే నివసింతుము. 102

నీవు పర్వత దక్షిణ చరియయందెల్లపుడును నివసించి యుండుము. శేషా! నీవు గరుత్మంతుని క్రిందుగా పర్వత రూపమును ధరించి నివసింపుము 130.

నేను ప్రళయకాలము సాంతమగువరకు జగత్తును రక్షించుటకై యిచ్చట నివసించి యుందును. కావున నీవు నంతవరకు నా సంతోషమునకై పర్వతమునాశ్రయించి యుండుము. 104

యుగే యుగే గిరిరయం నామాని వివిధాని వై ।
గమిష్యతి వరాణ్యేవ వరదోఽయం వృషాచలః ॥ 105

కృతే వృషాద్రిం వక్ష్యన్తి త్రేతాయాం గరుడాచలమ్ ।
ద్వాపరే శేషశైలఞ్చ వేఙ్కటాద్రిం కలౌ యుగే ॥ 106

వేఙ్కారోఽమృతబీజన్తు కటమైశ్వర్యముచ్యతే ।
అమృతైశ్వర్యసఙ్ఘత్వాత్ వేఙ్కటాద్రి రితి స్మృతః ॥ 107

వివిధా మునయశ్చైవ మనుష్యాశ్చ యుగే యుగే ।
నారాయణాద్రిం వక్ష్యన్తి నామభిః వివిధైరముమ్ ॥ 108

ఇత్యాజ్ఞాప్య చ తౌ దేవో రమయా విహరన్ సదా ।
ఆస్తే సురాసురైర్వన్ద్యః స్వామిపుష్కరిణీతటే ॥ 109

ఆవాం గచ్ఛావ తం శైలం గిరిజే! గణసంయుతౌ ।
నిత్యం వసావ తత్రైవ పశ్యన్తౌ గుహమవ్యయమ్ ॥
దేవసేనాపులిన్దాభ్యాం విహరన్తం వృషాచలే ॥ 110

## దేవ్యా సహాగతస్య శమ్భోః శేషాచలాగ్నేయదిగవస్థానమ్

నారదః :-

ఇత్యుక్త్వా వృషమారూఢః పార్వత్యా సహ శఙ్కరః ।
సగణశ్చ యయౌ స్కన్దం ద్రష్టుం తం వృషభాచలమ్ ॥ 111

ఉషిత్వా వసతీస్తిస్రో మార్గే పర్వతమూర్ధసు ।
ఆరాధితస్తదా తత్ర దేవైస్సోమో వృషధ్వజః ॥ 112

స జగామాస్థికూటాఖ్యం వృషభాద్రౌ సరోవరమ్ ।
మృతానామస్థికూటాని ప్రక్షిప్తాని సరోవరే ॥ 113





ప్రతియుగమునని పర్వతము శ్రేష్ఠములగు పలురకముల నామములను తానొసంగు వరముల మూలముగా పొందుచుండును. 105

కృతయుగమున నీ పర్వతమునకు వృషాద్రియనియు, త్రేతాయుగమున గరుడాచలమనియు, ద్వాపరయుగమున శేషాద్రియనియు, కలియుగమున వేంకటాచలమనియు నామములు కలవు. 106

"వేం" అను అక్షరమమృతబీజమైయున్నది. 'కట' మనగా నైశ్వర్యమని అర్థము. అమృత ఐశ్వరముల కూడిక అగుటచే ఈ పర్వతము 'వేంకటాచల'మను సార్థక నామము కలిగియున్నది. 107

అనేకమంది మునీంద్రులును, మనుజులును, ప్రతి యుగమునను నీ నారాయణపర్వతమును పలు విధముల పేరులతోను, నారాయణాద్రియనియు వ్యవహరింతురు. 108

అని ఆదిశేషుని గరుత్మంతుని ఆజ్ఞాపించి శ్రీనివాసుడు శ్రీదేవితో, దేవరాక్షసులచే నమస్కరింపబడుచు పుష్కరిణి తీరమున విహరించుచుండెను. 109

పార్వతీ! మనమిరువురము సత్వగుణ సంపన్నులమై దేవసేనలతో బోయవారితో విహరించు (నులి) కుమార స్వామిని వీక్షించుచు నెల్లపుడు నచటనే నివసింతుము.

## ఈశ్వరుడు పార్వతీదేవితో శేషాద్రికి ఆగ్నేయ దిక్కున నివసించుట

నారదుడు :-

అని పలికి వృషభవాహనారూఢుడై పార్వతీదేవితోను, ప్రమథగణములతోను కుమార స్వామినిచూచుటకై శేషాద్రి కేగుచు 111

మార్గమధ్యమున పర్వత శిఖరములపై మూడు రాత్రులు నివసించుచునచట దేవతలచే పార్వతీదేవితో సహా నారాధింపబడి 112

వృషభాద్రియందలి 'అస్థికూట' మను సరోవరమును సమీపించెను. చనిపోయిన వారి ఎముకలాసరోవరమున 113

యేషాన్తు పూర్వరూపాస్తే సముద్గచ్ఛన్తి తజ్జలాత్ ।
తస్మాత్ తదస్తికూటాఖ్యం ఆగచ్ఛత్ సర ఉత్తమమ్ ॥ 114

అవరుహ్య చ తత్తీరే వృషభాదుమయా సహ ।
స్నాత్వా తీర్థే మహాదేవః పార్వత్యా సహ శూలభృత్ ॥ 115

నత్వా శ్రీశం వృషాద్రీశం దృష్ట్వా స్కన్దం తతః పరమ్ ।
మయూరవాహనం బాలం సోమః సోమకలాధరః ॥ 116

ఆససాద సరో ముఖ్యం శివః స్వామిసరస్తతః ।
స్నాత్వా శ్రీశాభ్యనుజ్ఞాతః పూర్వదక్షిణతో గిరేః ॥ 117

కపిలస్య సరస్తీరే కాపిలం లిఙ్గముత్తమమ్ ।
అపశ్యద్వృషభారూఢః చక్రపూజితమత్ర వై ॥ 118

## చక్రతీర్థే తపస్యన్తం సుదర్శనం ప్రతి శంకరవచనమ్

ప్రాదూర్బభూవ సగణః సుదర్శనపురః శివః ।
దృష్ట్వా సుదర్శనో దేవో నత్వా బద్ధాఞ్జలిః స్థితః ॥ 119

ప్రీతోఽథ భగవానాహ సుదర్శనముమాపతిః ।
ప్రీతస్తే తపసా చక్ర! యదభీష్టం వృణీష్వ తే ॥ 120

దదామి దేవైరపి యత్ ప్రార్థితం దుర్లభఞ్చ తత్ ।
సుదర్శనో వరం వవ్రే జ్ఞాత్వా ప్రీతఞ్చ శఙ్కరమ్ ॥ 121

యది ప్రీతో గిరిశ! త్వం అన్తరాత్మని మే వస ।
నిత్యం భీమశ్చ సౌమ్యశ్చ వరదో మృత్యుహా భవ ॥ 122







వేసినంతనే వారు మరల జీవించి పూర్వరూపమును పొంది ఆ నీటినుండి బయటకువచ్చుటచే నా పుష్కరిణికి 'అస్థికూట' మను పేరు కలిగెను. దానియొద్దకు ఈశ్వరుడు పార్వతితోనేగి 114

ఈ తీరమున వృషభమునుండి దిగి పార్వతీదేవితో స్నానమా చరించి 115

వెంకటాచలపతికి నమస్కరించి నెమలివాహనారూఢుడగు బాలుడునగు కుమారస్వామిని రుద్రుడు పార్వతితో గాంచెను. 116

అటు పిమ్మట స్వామిసరోవరమున స్నానమాచరించి శ్రీనివాసుని అనుమతిని బడసి వెంకటాచలమునకు ఆగ్నేయముగా 117

కపిలతీర్థ తీరమున చక్రముచే నారాధింపబడినదియు కలియుగమున కపిల మహర్షిచే పూజింపబడినదియునగు లింగము తిలకించెను. సుదర్శనమున కెదురుగా ప్రత్యక్షమై నిలచెను. 118

## చక్రతీర్థమున తపమాచరించుచున్న సుదర్శనముతో శంకరుని సంభాషణ

సుదర్శన చక్రమట్లు ప్రత్యక్షమైన శివునిగాంచి నమస్కరించి చేతులు జోడించి నిలవగా 119

ఈశ్వరుడు సంతసించి ఆతనితో సుదర్శనమా! సంతసించి తిని. నీకిష్టమగు వరమును కోరుకొనుము. 120

దేవతలకు కూడ నన్నెంత ప్రార్థించినను పొందశక్యము కాని వరమునైనను నీవు కోరుకొనుమ'ని యాదేశింపగా చక్రము శంకరుడు తనకు ప్రసన్నుడాయెనని తెలిసికొని 121

శంకరా! నీవు నాయందు ప్రసన్నుడవైతివేని నా మనస్సులో స్థిరముగా నుండి సమయాసమయముల నెఱింగి భయం కరుడవుగను, శాంతరూపుడవుగను, వరముల నొసంగు వాడవుగను, మృత్యువును జయించినవాడవుగా విరా జిల్లుమ'ని కోరెను. 122

నారదః :-

గిరీశః ప్రాహ సుప్రీతః కాలచక్రమనుత్తమమ్ ।
హేతిరాజ! మహాబాహో! పర్యాప్తం తపసా తవ ॥ 123

విష్ణోః వరప్రసాదేన స్నేహో మయి తవాధికః ।
ప్రాగేవ దర్శితః సమ్యక్ శౌర్యం తత్ర న కిఞ్చన ॥ 124

దృష్టవానహమద్య త్వాం మాం ప్రీణయసి కింపునః ।
తదలం తపసా దేవ నాఽవయోర్విద్యతేఽన్తరమ్ ॥ 125

అన్తరాత్మని తే వాసః ప్రార్థితో యస్త్వయాఽనఘ ।
తదశక్యం మహాచక్ర విష్ణోరన్యస్య కస్యచిత్ ॥ 126

అన్తరాత్మా హి సర్వేషాం ఏకో నారాయణః ప్రభుః ।
స్నేహాతిశయతస్త్వేవం భవానాహేతి మే మతిః ॥ 127

దక్షిణార్థం తు దత్తస్త్వం చిరమాకాఙ్క్షితోఽపి యత్ ।
తత్రైవాశఙ్కమానేన హరిణా త్వముదీరితః ॥ 128

ప్రసాదయ పున శ్శమ్భుం ఇత్యాహూయ మహాత్మనా ।
తదేతద్విదితం సర్వం మయా యోగబలేన వై ॥ 129

ఉపాయశ్చాత్ర దృష్టో మే త్వయి వాసో మమేప్సితః ।
మమాపి హి మతం తావత్ త్వయా నిర్వర్త్యతాం సఖే ॥ 130

శుద్ధసత్త్వస్య తద్విష్ణోః సర్వయజ్ఞమయం వపుః ।
సాక్షాత్ స్ప్రష్టుమహం భీతః తమోగుణసమాశ్రయః ॥ 131

వస్తవ్యఞ్చ మయా విష్ణోః దివ్యమఙ్గలవిగ్రహే ।
త్వామేవ తదహం నిత్యం విష్ణోః నిత్యానపాయినమ్ ॥ 132







నారదుడు :-

శంకరుడు మిక్కిలి సంతసించి సర్వోత్తమమగు చక్రముతో నో బాహుబల సంపన్నువైన సుదర్శనా! నీ తపమింక చాలును. 123

శ్రీమన్నారాయణుడు నా కోరికప్రకారము నాకు వరముగా నిన్నొసంగుటచే నీకు నాయందు మిక్కిలి స్నేహము కలదు. నీవిదివరలో నాపురమును కాల్చివేసి దాని ప్రభువును చంపి చూపిన దౌర్జన్యమును నేనిపుడు లెక్కచేయను. 124

ఇప్పుడు నీవు నన్ను మిక్కిలి ప్రేమించుచున్నావని నేను కళ్ళార చూచితినిగదా! ఇకనేమి? నీ తపమిక చాలును. మనలో భేదభావము లేదు. 125

సుదర్శనరాజమా! నీ మనమున నన్నుండమని ప్రార్థించితివి అది నారాయణునకే తగును. శ్రీమన్నారాయణుడేకాని యితరులెవరు నెవరిలో ఆత్మగా నుండజాలరు.

శ్రీమన్నారాయణుడొకడే సర్వాంతర్యామియై విరాజిల్ల సమర్థుడు. నీవు నాయందు నీకుగల స్నేహాధిక్యతచే ఇట్లు వరమును కోరితివని నా యభిప్రాయము. 127

నీవు చాలకాలమునుండి నాచే కోరబడినవాడవైనను త్రిపురసంహార సమయము శ్రీమన్నారాయణుడు నాకొసంగిన మంత్రోపదేశమునకు దక్షిణగా నిన్ను నేనాతని కొసంగివేసితిని. అందులకు సందేహించుచు శ్రీమన్నారాయణుడు నీలో నీవు

మరల ఈశ్వరుని యనుగ్రహింప జేసికొనుము'ని నన్నాజ్ఞాపించెను. (అందువల్లనే నీ తపస్సు) దీనినంతను నేను నా యోగశక్తిచే నెఱింగితిని. 129

నీకంతరాత్మగ నుండుట నాకు అభీష్టమే. దీనికొక ఉపాయమును ఆలోచించితిని. నా అభిప్రాయమును నీవు నిర్వర్తింపుము. 130

శుద్ధ సత్వగుణ స్వరూపుడగు శ్రీమన్నారాయణుని సకల యజ్ఞరూపమగు శరీరమును తమోగుణ ప్రధానుడవగు నేను తాకుటకు భయపడుచున్నాను. 131

నాకు శ్రీమన్నారాయణుని దివ్యమంగళ విగ్రహమున నివసింపవలెనని యున్నది. కావున శ్రీమన్నారాయణుని ఎల్లవేళలయందు విడువక యుండు 132

అనుప్రవిశ్య త్వద్దేహే వసిష్యామి సుదర్శన ।
ఏవంసతి మమాభీష్టం ప్రార్థితం చ తవాద్భుతమ్ ॥ 133

ఉభయం ప్రార్థ్యతే తస్మాత్ కురుష్వ వచనం మమ ।
జ్వాలామాలావృతో నిత్యం వహ మాం హృదయే స్థితమ్॥ 134

సువర్ణాభం శతభుజం అష్టావింశతిహస్తకమ్ ।
అథవా షోడశభుజం అష్టబాహుం చతుర్భుజమ్ ॥ 135

జ్వాలాకేశం త్రినయనం బ్రహ్మవిష్ణుశివాత్మకమ్ ।
అర్చయిష్యన్తి మాం లోకే వసన్తం త్వయి నిత్యశః ॥ 136

ఉపచారైః తథా సాఙ్గైః పీఠే శైవే చ వైష్ణవే ।
పురుషా వా స్త్రియో వాఽపి భవన్తు ఫలభాగినః ॥ 137

ఇతి దత్త్వా వరం తస్మై వరదో వృషభధ్వజః ।
ఆస్తే తత్రేశ్వరో నిత్యం అదృశ్యః సగణస్తటే ॥ 138

వరం లబ్ధ్వాఽథ చక్రోఽపి పఞ్చాయుధసరో యయౌ।
ఆసాద్య స్వం సరోఽదృశ్యః తపశ్చరతి నిత్యశః ॥ 139

**శతానన్దః :-**

శ్రుత్వైతన్మునయః ప్రీతా ఆఖ్యానం నారదేరితమ్ ।
సార్ధం వాల్మీకినా సర్వే జగ్ముస్తం వృషభాచలమ్ ॥ 140

అహం తైరభ్యనుజ్ఞాతో మిథిలామాగతో నృప ।
ఇతి తే కథితం సర్వం ఆఖ్యానం తు యథాశ్రుతమ్ ॥ 141







నీ దేహమున నేను ప్రవేశించియుందును. నాకోరికనే నీ కోరికగా నన్ను ప్రార్థించితివి. చాల ఆశ్చర్యము. 133

మన మిరువురికోరిక ఒకటిగనున్నది. (నేను నీయందుండ వలెనని నీ కోరిక. నేను నారాయణునియందుండవలెనని నా కోరిక)గాని నీవు నా యాజ్ఞను నిర్వర్తింపుము. నీవు(నీ ద్వారా నాకు నారాయణుని దేహవాసము ప్రాప్తించుము) మంటలనెడు మాలికలతో గూడి నీ హృదయములోనున్న నన్ను వహింపుము. 134

నీయందు నేను నిత్యముగా నుండుటవలన లోకమున ప్రజలు నన్ను బంగారుకాంతి కలవాడననియు, నూరు భుజములు కలవాడననికాని, ఇరువది యెనిమిది భుజములు కలవాడనని, పదునారు బాహువులు కలవాడ ననికాని, ఎనిమిది భుజములు కలవాడననికాని, నాల్గు భుజములు మాత్రమే కలవాడననికాని, 135

జ్వాలలవంటి తలవెంట్రుకలు కలవాడననికాని, ముక్కంటి ననికాని, బ్రహ్మవిష్ణు మహేశ్వర రూపుడనికాని నీయందున్న నన్ను జనులు 136

అంగములతో కూడిన ఉపచారములతో పూజింతురు. శైవులుకాని, వైష్ణవులుకాని పురుషులుకాని, స్త్రీలుకాని ఎవరైనను ఫలమును అనుభవింప అర్హులే. 137

అని వరమునొసంగి యెవరికిని ప్రత్యక్షము కాకుండ ప్రమథగణములతో నచ్చటనే నివసించుచున్నాడు. 138

సుదర్శన చక్రము అట్లు వరములు పొంది పంచాయుధ తీర్థమునకు వెడలిపోయెను. అచట నెవరికి కానరాకుండ నెల్లపుడును తపమాచరించుచుండును. 139

**శతానందుడు :-**

జనకమహారాజా! నారదుడిట్లు తెలుపగా వాల్మీకి మున్నగు మహర్షులందరును చాల సంతసించి వేంకటాచలమున కేగిరి. 140

నేను వారిచే అనుమతింపబడి మిథిలానగరికి వచ్చితినని దానినంతటిని నీకు తెలిపితిన'ని శతానందుడు తెలిపెను. 141

వ్యాసః :-
శ్రుత్వా సవిస్తరం వాక్యం అద్భుతం రోమహర్షణమ్ ।
పునః ప్రీతోఽభవద్రాజా శతానన్దం పురోధసమ్ ॥ 142

శృణ్వతస్తే కథాం బ్రహ్మన్! తృప్తిర్మే నోపజాయతే ।
భూయః కథయ మే బ్రహ్మన్ వేఙ్కటాద్రీశ్వరం ప్రతి ॥ 143

శతానన్దః పునః ప్రాహ జనకం మిథిలాపతిమ్ ।
వక్ష్యామి విస్తరేణాఽహం సావధానమనాః శృణు ॥ 144

వామదేవేన మునినా కథితాం జనకాయ వై ।
నిమిపుత్రాయ చ పురా కథాం యజ్ఞాన్తరే నృప ॥ 145

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే వాయుం ప్రతి భగవత్సాన్నిధ్యవర ప్రదానాదివర్ణనం నామ చతుర్వింశోఽధ్యాయః*

# అథ పఞ్చవింశోఽధ్యాయః

## జనకం ప్రతి శతానన్దోక్తభగవదావిర్భావకథోపోద్ఘాతః

శతానన్దః :-
పురా తు జాహ్నవీతీరే జనకం శంసితవ్రతమ్ ।
అశ్వమేధే మహాయజ్ఞే దీక్షితం మునయోఽభ్యయుః ॥ 1

తానభ్యర్చ్య మునీన్ సర్వాన్ రాజా స ఋషిసత్తమాన్ ।
జనకః ప్రీతిసంహృష్టో వాక్యమేతదువాచ హ ॥ 2

అద్య మే సఫలం జన్మ సుతప్తఞ్చ మహత్తపః ।
సఙ్గమ్య యూయమస్మాకం యజ్ఞవాటమిహాగతాః ॥ 3

తేనైవ మునయ స్సర్వే సంహృష్టాః పరమాం ముదమ్ ।
యయుస్తత్ర నిశామేకాం అవసన్ మునిసత్తమాః ॥ 4







వ్యాసుడు :-
నారదా! ఇట్లు గగుర్పాటును కలిగించు చరితమును సమగ్రముగ విని జనక మహారాజు ప్రసన్నుడై తిరిగి తన పురోహితుడగు శతానందునితో 142

పూజనీయా! నీవు తెలుపుచున్న చరితమును వినుచున్న నాకు తృప్తి కలుగుటలేదు. మరల నాకు శ్రీ శ్రీనివాసుని గూర్చి తెలుపుమ'ని యడుగగా 143

రాజా! మరల విస్తరించి తెలిపెదను. నిర్మలచిత్తుడవై వినుము. 144

మున్ను నిమిపుత్రుడగు జనకమహారాజునకు వామదేవుడు యజ్ఞము ముగిసిన పిమ్మట తెలిపిన చరిత్రమును తెలిపెదన'ని శతానందుడు మరల చెప్పుటకు ఆరంభించె నని వ్యాసుడు భృగుమహర్షికి తెలిపెను. 145

*ఇది శ్రీవామన పురాణమున క్షేత్ర ఖండమున శ్రీవేంకటాచల మహాత్మ్యమున వాయువునకు భగవత్సాన్నిధ్య వరము లభించుట యనెడు ఇరువదినాల్గవ అధ్యాయము*

# ఇరువది అయిదవ అధ్యాయము

## జనకునకు శతానందుడు భగవదవతార కథను చెప్పుట

శతానందుడు :-
పూర్వము గంగానదీ తీర్థమున వ్రతశాంతి నొనర్చుకొని అశ్వమేధయాగమున దీక్షబూనిన జనకుని వద్దకు మునీంద్రులందరును విచ్చేసిరి. 1

రాజు వారినందరను పూజించి మిక్కిలి సంతసించి 2

మీరు మా యజ్ఞశాలకేతెంచుటచే నేడే నా జన్మ సఫలమైనది. నేనొనరించిన తపము సార్థకమైనద'ని సవినయముగా పలుకగా 3

నా మాటలచేతనే మునీంద్రులందరును చాల సంతసించి ఆ యజ్ఞశాలలో ఒకరాత్రి నివసించిరి. 4

బహు సమ్భాషమాణానాం అన్యోన్యం వై మహాత్మనామ్।
పర్యస్తా రజనీ చాపి ప్రాతఃకాలో హ్యవర్తత ॥ 5

కృత్వా ప్రాతస్తనీం సన్ధ్యాం మునయశ్చ సమాగతాః ।
యజ్ఞవాటం మహాత్మానో జనకో యత్ర తిష్ఠతి ॥ 6

నారాయణకథా శ్చాపి కథయన్తః పరస్పరమ్ ।
ఆసీనాస్తత్ర తే సర్వే జనకేన మహాత్మనా ॥ 7

తస్మిన్కాలే మహాతేజాః పర్యటన్ పృథివీమిమామ్ ।
బ్రహ్మర్షిః వామదేవస్తు సజ్గతో మునిసత్తమః ॥ 8

అభ్యుత్థితాస్తతస్సర్వే ఋషయో వేదపారగాః ।
పప్రచ్ఛుః సజ్గతా స్సర్వే వామదేవం ద్విజోత్తమమ్ ॥ 9

భూరియం వామదేవాఽద్య పరిక్రాన్తా త్వయా విభో ।
శ్రోతుమిచ్ఛామహే త్వత్తో నారాయణకథాం శుభామ్ ॥ 10

క్వ వా వసతి దేవేశః శ్రీనివాసో జగత్పతిః ।
ఉత్కణ్ఠా విద్యతే చాఽస్య జనకస్య మహాత్మనః ॥ 11

ఇతి తైః పరిపృష్టస్తు వామదేవస్తదాఽబ్రవీత్ ।
నారాయణగిరిర్నామ భూధరేన్ద్రో ద్విజోత్తమాః ॥ 12

ఇతో దక్షిణతశ్చాపి ద్విశతే యోజనే పునః ।
తత్ర దేవాః సగన్ధర్వా సిద్ధాశ్చ పరమర్షయః ॥ 13

వసన్తి నియతాఽఽహారాః వేఙ్కటాహ్వయభూధరే ।
అహమప్యాగతస్తత్ర భూధరేన్ద్రే ద్విజోత్తమాః ॥ 14

అగస్త్యం నారదఞ్చైవ పులస్త్యం పులహం తథా ।
క్రతు మాఙ్గిరసఞ్చైవ దక్షం జాబాలిమేవ చ ॥ 15





మహాత్ములందరును తమలో తాము సంభాషించు కొనుచుండగా రాత్రి గడచి తెల్లవారెను. 5

అనంతరము వారందరును ప్రాతఃకాల సంధ్యావందన మును ఆచరించి జనకమహారాజు కూర్చునియున్న యజ్ఞశాలకు వచ్చిరి. 6

అచ్చట వారందరును జనకునితో గూడ శ్రీవిష్ణుకథలను చెప్పుకొనుచు కూర్చునియుండిరి. 7

ఆ సమయమున తేజస్సంపన్నుడగు వామదేవుడు భూప్రదక్షిణమాచరించుచు అచ్చటికి వచ్చెను. 8

మునీంద్రులందరును అతనిని గాంచినంతనే లేచి నిలబడి యాతనితో 9

వామదేవా! నీవీ భూమియందంతటను సంచరించితివి. నీవలన శ్రీమన్నారాయణుని దివ్య చరితము వినగోరుచున్నాము. 10

జగత్ప్రభువగు శ్రీనివాసుడెచ్చట వేంచేసియున్నాడోయని మహాత్ముడగు జనకునకు తహతహగానున్నద'ని యడుగగా 11

వామదేవుడు వారితో “విప్రవరులారా! నారాయణాద్రి యను మరియొక పేరు గలిగి 12

ఇచ్చట నుండి దక్షిణదిక్కున రెండు వందల యోజనముల దూరమున వేంకటాచల మున్నది. దేవతలు గంధర్వులు సిద్ధులు, మహర్షులు, 13

ఆ వేంకటాద్రియందు ఆహారనియమము కలిగి నివసించు చున్నారు. నేను నా పర్వతమునకేగితిని. 14

ఆ పర్వతమున అగస్త్యుడు, నారదుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, అంగిరస పుత్రుడు, దక్షుడు, జాబాలి 15

యోగాభ్యాసరతాంస్తాంస్తు దృష్ట్వాఽహం పునరబ్రువమ్।
కిమత్ర సఙ్గతా యూయం ఆసీనా పర్వతే ద్విజాః ॥ 16

ఇతి పృష్టాస్తు తే సర్వే ప్రత్యూచుర్మే న కిఞ్చన ।
అగస్త్యః పరమర్షిస్తు మామాహూయ మహాయశాః ॥ 17

ఉవాచ మునిశార్దూలో నివాసే తత్ర కారణమ్ ।
భగవన్తముపాసీనో నారదో యోగవిత్తమః ॥ 18

వసన్ గోదావరీతీరే న దదర్శ శ్రియఃపతిమ్ ।
వైకుణ్ఠే తు పరే లోకే తేనోద్విగ్నమనా మునిః ॥ 19

బ్రహ్మాణం సముపాగమ్య పర్యపృచ్ఛత్ సనాతనమ్ ।
నివాసః సర్వభూతానాం పరమాత్మా సనాతనః ॥ 20

క్వ ప్రయాతః పరో దేవః తన్మే బ్రూహి పితామహ ।
ఇతి పృష్టస్తదా తేన బ్రహ్మా లోకపితామహః ॥ 21

ధ్యాత్వా చిరమువాచేదం నారదం ప్రాఞ్జలిం స్థితమ్ ।
నారాయణగిరిర్నామ భూమౌ క్వాపి మహామునే ॥ 22

తస్మిన్ హి రమయా సార్ధం రమతే పురుషోత్తమః ।
ప్రీతిః సుమహతీ జాతా తస్మింస్తు గిరిమూర్ధని ॥ 23

గచ్ఛ నారద! సర్వేశం ద్రష్టుమిచ్ఛసిచేత్ప్రభుమ్ ।
ఇతి తేన సమాదిష్టో నారదో మునిసత్తమః ॥ 24

తతస్తస్మాదపాక్రమ్య సశైలేన్ద్రముపాగమత్ ।
ఆగచ్ఛన్తం వయం సర్వే సఙ్గతాః పథి నారదమ్ ॥ 25

అస్మాభిస్సహ సఙ్గత్య పర్వతేన్ద్రముపాగమత్ ।
తతశ్చతుర్ముఖశ్చాపి దేవై స్సహ సమాగతః ॥ 26





మున్నగు యోగాభ్యాస పరాయణులగు మహర్షులను గాంచి మీరందరెందులకీ పర్వతమున కూడితిరని యడిగితిని. 16

కాని వారందరును నాకు సమాధానము నీయక మిన్న కుండగా అగస్త్యుడు నన్ను పిలచి 17

మేమిచ్చట నుండుటకు కారణమును వినుము. యోగి వరుడగు నారదుడు శ్రీమన్నారాయణునుపాసించుచు 18

గోదావరీ తీరమున నివసించి పరమపదమున శ్రియఃపతిని గానక 19

బ్రహ్మవద్దకుజని సకల ప్రాణుల హృదయాంతర్వర్తియై ధరించినవాడును తానట్లుండియు తనకు వేరొకయాత్మ లేనివాడును నగు శ్రీమన్నారాయణుడు

ఎచ్చటకేగెనో నాకు తెలుపుమ'ని యడుగగా బ్రహ్మ 21

చాల తడవాలోచించి చేతులు జోడించి నిలచిన నారదునితో భూలోకమున నారాయణాద్రియను పర్వతమొక చోటనున్నది. 22

శ్రియఃపతి శ్రీదేవితో నా పర్వతమున విహరించవలెనను కోర్కెతో క్రీడించుచున్నాడు. 23

నీవాతనిని చూడగోరినచో నచటకి వెళ్ళుమ'ని ఆజ్ఞాపింపగా నారదుడు 24

అటనుండి నారాయణాద్రికి వచ్చుచుండగా మార్గమున మేమందరమాతనితో గూడితిమి. 25

అట్లు మాతో గుమిగూడి వేంకటాచలమునకు వచ్చినంతనే చతురాననుడును దేవతలతో విచ్చేసెను. 26

అస్మాభిః సహితః పూర్వం తస్మిన్పర్వతసత్తమే ।
చచార భగవాన్ బ్రహ్మా పరమాత్మానమవ్యయమ్ ॥ 27

అదృష్ట్వా నారదం చాస్మాన్ ఇత్యువాచ పితామహః ।
యావత్యః సరితశ్చాస్మిన్ సరాంసి చ మహామునే ॥ 28

యాశ్చ సన్తి మహాపుణ్యాః పుష్కరిణ్యః శుభోదకాః ।
తటాకాన్యుదపానాని తథా ప్రస్రవణాని చ ॥ 29

వాప్యశ్చ సర్వదా పుణ్యా హ్రదాశ్చ మునిసేవితాః ।
యాని సన్త్యేవమాదీని పుణ్యేఽస్మిన్ పర్వతోత్తమే ॥ 30

తాని సర్వాణి విప్రేన్ద్ర సేవమానః సమన్తతః ।
కుర్వన్ ప్రదక్షిణఞ్చైవ విచరస్వ మహీధరమ్ ॥ 31

యావతా భగవాన్ దేవః కాలేన ద్రక్ష్యతే హరిః ।
తావత్కాలమిహైవ త్వం విచరస్వ మహామునే ॥ 32

ఇత్యుక్త్వా భగవాన్ దేవో బ్రహ్మా లోకపితామహః ।
స్వానుగైః సహ దేవైశ్చ తత్రైవాన్తరధీయత ॥ 33

**వామదేవః :-**

అగస్త్యోఽథ మహీపాల తైరేవ మునిభి స్సహ ।
ప్రణమ్య తస్మై దేవాయ బ్రహ్మణేఽవ్యక్తజన్మనే ॥ 34

చిన్తయన్ వాసుదేవాఖ్యం పరబ్రహ్మస్వరూపిణమ్ ।
ద్రష్టుకామశ్చ తం దేవం వృషభాద్రినివాసినమ్ ॥ 35

## అగస్త్యస్య శేషాచలవాయవ్యదిశి మహాభూతవిలోకనమ్

అతీత్య పశ్చిమం భాగం పర్వతస్య మహీయసః ।
ఉదీచీం దిశమభ్యాయాత్ తపసా చ సమన్వితః ॥ 36





బ్రహ్మ మాయందరితో గూడి శ్రీమన్నారాయణుని వెదకుచు సంచరించి 27

ఆతనిని గానక నారదునితోను మాతోను ఈ పర్వత రాజముననెన్ని నదులున్నవో, సరస్సులు కలవో 28

పవిత్రములై నిర్మలజలోపేతములై ఎన్ని పుష్కరిణులు కలవో చెరువులు కలవో, బావులు కలవో, సెలయేరులు కలవో 29

దిగుడు బావులు కలవో మునిజనముచే సేవింపబడు పావనకరములగు మడుగులు కలవో 30

వాటినన్నిటిని సేవించుకొనుచు ప్రదక్షిణ మాచరించుచు పర్వతము నందంతటను సంచరించుచు 31

భగవంతుడు కనుపించునంత వరకు నిచ్చటనే విహరింపు' మని 32

తెలిపి తన సహచరులతోను దేవతలతోను నచ్చటనే యంతర్ధానమునందెను. 33

**వామదేవుడు :-**

జనకమహారాజా! అగస్త్యుడంతట మునీంద్రులతో బ్రహ్మకు నమస్కరించి 34

శ్రీమన్నారాయణుని గూర్చి చింతించుచు వేంకటాచల నివాసియగు నాతనిని చూడగోరుచు 35

## అగస్త్యుడు శేషాద్రియొక్క వాయవ్య దిగ్భాగమున మహాభూతమును గాంచుట

పర్వతరాజముయొక్క పడమటి భాగమును దాటి ఉత్తర దిక్కునకేగి తపము నొనరించుచు 36

చిన్తయన్ దేవదేవేశం భూపాల! హరి మీశ్వరమ్ ।
సంస్మరన్ బ్రహ్మణో! వాక్యం విచచార తతస్తతః ॥ 37

ఋషిభిః సహితః సర్వైః తపసా భావితాత్మభిః ।
ఆదిత్యకల్పతేజోభిః జటామణ్డలధారిభిః ॥ 38

సంయుక్తో విచరంస్తత్ర భూపతే పర్వతోత్తమే ।
వాయవ్యాం దిశి చాద్రాక్షీత్ ఇదమాశ్చర్యముత్తమమ్ ॥ 39

శుద్ధస్ఫటికసఙ్కాశా తత్రాఽసీన్మహతీ శిలా ।
దర్శనీయతమా స్నిగ్ధా విస్తీర్ణా విమలా శుభా ॥ 40

తస్యాం శిలాయామాస్తే స్మ సముచ్ఛ్రితతనుః పుమాన్ ।
దీప్యమానః స్వవపుషా పర్వతేన్ద్ర ఇవాపరః ॥ 41

మహాబాహుః విశాలాక్షో మహాదంష్ట్రో మహాహనుః ।
రక్తమాల్యాంబరధరో రక్తగన్ధానులేపనః ॥ 42

బిభ్ర ద్రక్తే తథా దివ్య కుణ్డలే రత్నభూషితే ।
బిభ్రచ్చన్ద్రప్రతీకాశం స్నిగ్ధహేమవిభూషితమ్ ॥ 43

అనేకరత్నసఙ్ఛన్నైః భూషణై స్సువిభూషితమ్ ।
శ్యామం నానావిధైః రత్నైః శోభమానకిరీటకమ్ ॥ 44

తముపేత్య మహాకాయం మహావీర్యం మహాభుజమ్ ।
అగస్త్యో విస్మయాఽవిష్టో భూయో భూయోఽన్వవైక్షత॥ 45

తతస్తమృషిశార్దూలః ప్రాహ చైవం వచో నృప ।
ప్రణమ్య తస్మై దేవాయ జ్వలద్భాస్కరతేజసే ॥ 46

*అగస్త్యః :-*
కో భవాన్ సుమహావీర్య కస్య వా ప్రియదర్శన ।
ఏతన్న స్త్వం తు తత్త్వేన పృచ్ఛతాం బ్రూహి నానృతమ్॥ 47





శ్రియఃపతినే ధ్యానించుచు చతురాననుని పలుకులను తలంచుచు నచ్చటచ్చట తపస్సుచే నిర్మలాంతఃకరణులును, సూర్యసమానకాంతి సముపేతులును. జడలను ధరించినవారునునగు మునీంద్రులతో 38

గూడి సంచరించుచు ఆ పర్వతమున ఒక సర్వోత్తమాశ్చర్యమును గాంచెను. 39

తెల్లని పాలరాతినిబోలి, చూడముచ్చట గొలుపుచు, మిక్కిలి నున్ననై విశాలమై స్వచ్ఛమై సుందరముగనుండు ఒక పెద్ద రాతిని గాంచెను. 40

ఆ రాతిపై మిక్కిలి పొడవగు శరీరము కలిగి, దానిచే మరియొక పర్వతరాజమువలె కన్పట్టుచు (ప్రకాశించుచు) 41

గొప్ప భుజములును, విశాలమైన వక్షస్థలమును, భయంకరమగు కోరలును, ఎత్తగు భుజస్కంధములును కలిగి ఎఱ్ఱని మాలికలు వస్త్రములను ధరించి ఎఱ్ఱని చందనమును పూసికొని 42

ఎఱ్ఱని మెరయుచున్న రత్నస్థగిత కుండలములను చంద్రవంకవలె అందమైన నిగనిగలాడుచున్న బంగరు నగను ఒకదానిని ధరించి 43

పలువిధ రత్నములచే కప్పబడిన ఆభరణములచే లెస్సగ అలంకరింపబడి, సుందరమై రత్నజటితమగు కిరీటమును దాల్చి 44

మిగుల పరాక్రమవంతుడై, గొప్పభుజములు కల పురుషుని గాంచి ఆశ్చర్యమును చెంది మరల మరలగాంచెను. 45

ప్రకాశించు సూర్యుని బోలిన కాంతిగల ఆ పురుషునకు నమస్కరించి అగస్త్యుడాతనిని 46

*అగస్త్యుడు:-*
మహాత్మా! నీవెవరు? ఎవరి పుత్రుడవు? మాకు నీ వృత్తాంతమును సత్యముగా నెఱింగింపుము. అసత్యమాడవలద'ని ప్రార్థించెను. 47

**వామదేవః :-**
ఏవముక్తే తతస్తేన నరేన్ద్ర మునినా తదా ।
శృణ్వతాం ప్రీతిదాయిన్యా వాచా మధురయా గిరా ॥ 48

మహౌజసం మునీన్ద్రం తం న కిఞ్చిత్ప్రత్యభాషత ।
స్తువన్తఞ్చ తదాఽగస్త్య ముదైక్షత పునః పునః ॥ 49

పశ్యతాఞ్చైవ సర్వేషాం మునీన్ద్రాణాం మహాత్మనామ్ ।
అన్తర్దధే మహాతేజాః తదద్భుతమివాభవత్ ॥ 50

తత స్తే మునయస్సర్వే విస్మయోత్ఫుల్లలోచనాః ।
అహో దృష్ట మహో దృష్ట మాశ్చర్య మితి చాబ్రువన్ ॥ 51

దర్శయిత్వా మహాశ్చర్యం రూపం భాస్కరసన్నిభమ్ ।
మాయయా మోహయిత్వాఽస్మాన్ సద్యో హ్యన్తరధీయత॥ 52

ఇతి బ్రువన్తస్తే సర్వే మునయోఽద్భుతతేజసః ।
ప్రణమ్య తస్మై దేవాయ వ్యచరంస్తం మహీధరమ్ ॥ 53

సంవృతో మునిభి స్సర్వైః అగస్త్యో భగవాంస్తదా ।
తమేవ దేవదేవేశం ద్రష్టుకామోఽనపాయినమ్ ॥ 54

భాగం పరిత్యజ్య నరేన్ద్ర! పశ్చాత్ నారాయణాద్రేః విమలం విశాలమ్ ।
ద్విజేన్ద్రవర్యాః సహసా మహాత్మా తస్యోత్తరం భాగమథ ప్రపేదే ॥ 55

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే*
*భగవదావిర్భావోపోద్ఘాతో నామ పఞ్చవింశోఽధ్యాయః*







**వామదేవుడు :-**
అట్లు మునిచే నడుగబడినవాడై వినువారలకు ప్రీతినొనరించు మధురవాక్కులతో నిట్లు ప్రార్థించుచు 48

స్తుతించుచున్న తేజశ్శాలియగు ఆ అగస్త్యమహర్షి నా పురుషుడు మాటి మాటికిని చూచుచుండెనే గాని యేమియు ప్రతివచన మీయకుండెను. 49

మరియు ఆ మహర్షులందరును ఆశ్చర్యచకిత నేత్రులై ఆశ్చర్యమును గాంచితిమాశ్చర్యముగా నుండెను. 50

అంత మునీంద్రులందరు నాశ్చర్య చకిత నేత్రులై ఆశ్చర్యమును గాంచితిమి. 51

సూర్యునివంటి మహదాశ్చర్యకర రూపమును చూపించి మమ్ములను మాయచే మోహింపజేసి వెంటనే అదృశ్యమాయెన'ని పలుకజొచ్చిరి. 52

అంతట మునులందరు ఆ పురుషునకు నమస్కరించి ఆ పర్వతముపై సంచరించుచుండిరి. 53

అగస్త్యుడు మునీంద్రులందరతో కూడి ఆ దేవాదిదేవుడగు శ్రియఃపతిని జూచు వేడ్కతో 54

నారాయణాద్రి యొక్క నిర్మలము, విశాలమగు పడమటి దిక్కును విడచి ఉత్తరదిక్కునకేగెను. 55

*ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున*
*భగవదవతార ప్రారంభమును ఇరువది అయిదవ అధ్యాయము*

# అథ షడ్వింశోఽధ్యాయః

## శేషాచలోత్తరదిశి అగస్త్యాదికృతభగవదన్వేషణప్రకారః

**వామదేవః :-**

తతస్తస్మిన్ మహాతేజాః విచరన్ పర్వతోత్తమే ।
ఉత్తరం భాగమాశ్చర్యం దదర్శాద్భుతదర్శనమ్ ॥ 1

లమ్బమానమహాశాఖైః జమ్బూవృక్షైశ్చ పాణ్డురైః ।
శుద్ధస్ఫటికసఙ్కాశైః ఫలవద్భిః సుశోభితమ్ ॥ 2

సరితః పుణ్యదాస్తత్ర దదర్శ విమలోదకాః ।
సర్వపాపహరా శ్శుద్ధాః శతశః శుభదర్శనాః ॥ 3

సర్వాసు తాసు పుణ్యాసు సరిత్సు విమలాసు చ ।
మునీన్ద్రో మునిభిస్సార్ధం కృతశౌచో యథావిధి ॥ 4

స్నానం చక్రే ప్రయత్నేన ప్రయతః సుసమాహితః ।
చిన్తయన్ వాసుదేవాఖ్యం హృది నారాయణం హరిమ్॥ 5

కృత్వా స్నానక్రియా స్సర్వాః అర్చయామాస కేశవమ్ ।
అర్చయిత్వా జగన్నాథం జగామ సుసమాహితః ॥ 6

నరేన్ద్ర! మునిభిస్సార్ధం ద్రష్టుకామః సురేశ్వరమ్ ।
విచరన్ సర్వశస్తత్ర మునీంద్రః పర్వతోత్తమే ॥ 7

దదర్శ చోత్తరం భాగం శోభితం వివిధైర్ద్రుమైః ।
మేఘైః శైలనిభైశ్చాపి శోభితం శుభదర్శనమ్ ॥ 8

మృగసర్పమహావ్యాళ ద్విజసఙ్ఘనిషేవితమ్ ।
బహుపుష్పలతాభిశ్చ సుసఞ్ఛన్నమహీతలమ్ ॥ 9

సుఖవాతానుచరితం శీతోదకతటాకకమ్ ।
భ్రమరైః గీయమానఞ్చ పిబద్భిః పుష్పజం మధు ॥ 10







# ఇరువది ఆరవ అధ్యాయము

## శేషాద్రికి ఉత్తరదిక్కున అగస్త్యాదులు భగవంతుని వెదకిన విధము

**వామదేవుడు :-**

అగస్త్యుడు మునీంద్రులందరితో పర్వతరాజమున సంచరించుచు ఉత్తరదిక్కున నొక యద్భుతమును గాంచెను. 1

పెద్ద కొమ్మలు వ్రేలాడుచున్నట్టి స్వచ్ఛమగు పాలరాతివలె తెల్లనగు నేరేడువృక్షములు ఫలించిప్రకాశించు చున్నట్టియు 2

పుణ్యము నొసంగునవై స్వచ్ఛమగు నీరు గలిగి సకలపాపపరిహారకములై పవిత్రములైన అనేక విధముల శుభకరములగు నదులను గాంచెను. 3

ఆ పుణ్య నిర్మల నదులలో అగస్త్యుడు శౌచాది కృత్యములను యథాశాస్త్రముగా నిర్వహించి 4

ప్రయత్నపూర్వకముగా విధివిధానముతో స్నానమొనరించి నిర్మలాంతఃకరణుడై మనస్సున వామదేవుడను పేరుగల శ్రీమన్నారాయణుని ధ్యానించుచు 5

స్నానాద్యనుష్ఠానములనాచరించి శ్రీ మహావిష్ణువుని పూజించి 6

శ్రియఃపతిని జూచు వేడ్కతో వెడలివచ్చి పర్వతమునందన్ని ప్రదేశముల యందును సంచరించుచుండెను. 7

అందుత్తరదిక్కున పలురకముల వృక్షములతో ప్రకాశించు చున్నట్టియు పర్వతములవంటి మేఘములతో కూడి చూచుటకింపగునట్టియు 8

మృగములు, పాములు, నాగుపాములు పక్షిగణములతో కూడినట్టియు, అనేక పుష్పములతో అందముగా కప్పబడిన భూప్రదేశము కలదియు 9

హాయిని గొల్పునట్లు వాయువు వీచుచున్నట్టియు, చల్లని నీటితో గూడిన చెరువులు కలిగినట్టియు, పువ్వులలోని తేనెనారగించుచు పాడుచున్న తుమ్మెదలు కలిగినట్టియు 10

శైలకన్దరనిస్రాన్తైః కోకిలైః మధురస్వనైః ।
సుస్వరైర్గీయమానైశ్చ గన్ధర్వైశ్చ నిషేవితమ్ ॥ 11

నృత్యద్భిశ్చ మహాపక్షైః మయూరైరుపశోభితమ్ ।
అశ్వత్థప్లక్షబిల్వైశ్చ శోభితం బహుశాఖిభిః ॥ 12

తిలకైః పుష్పితైశ్చాపి కృతమాలైశ్చ పుష్పితైః ।
కరఞ్జైః కోవిదారైశ్చ పాటలైశ్చాపి పుష్పితైః ॥ 13

అఙ్కోలైః మాతులుఙ్గైశ్చ శోభితం చిత్రశాఖిభిః ।
శిరీషశింశుపోత్తాల హిన్తాలపనసైస్తథా ॥ 14

తిమిశైః నక్తమాలైశ్చ స్యన్దనైః చన్దనైస్తథా ।
వకులైః పుష్పితైశ్చాపి రాజద్భిః రక్తచన్దనైః ॥ 15

ఏవం బహువిధైర్వృక్షైః నానాశాఖోపశోభితైః ।
శోభితం శుభగన్ధాఢ్యం నానాధాతుసమన్వితమ్ ॥ 16

పర్వతస్యోత్తరం భాగం మణిప్రవరసేవితమ్ ।
దదర్శ నృపతే ధీమాన్ మునిభిర్భగవాంస్తదా ॥ 17

అథ తైః మునిభిస్సార్ధం విచరన్ గిరిమూర్ధని ।
దదర్శ దివ్యామాశ్చర్యాత్ పద్మినీం పద్మశోభితామ్ ॥ 18

ఉత్ఫుల్లైరుత్పలైశ్చాపి ప్రఫుల్లైః కుసుమైస్తథా ।
శోభితాం శుభగన్ధాఢ్యాం ప్రసన్నసలిలాం శుభామ్ ॥ 19

ఇన్దుస్ఫటికసఙ్కాశాం రాజహంసనిషేవితామ్ ।
సింహవ్యాఘ్రమృగైశ్చాపి నినదద్భిర్నిషేవితామ్ ॥ 20

జలార్థిభిశ్చ మాతఙ్గైః శోభితాం శుభదంష్ట్రిభిః ।
క్రౌఞ్చైః ప్లవఙ్గైః వారాహైః శోభితాం శుభదర్శనైః ॥ 21







కొండగుహల నుండి బయటకు వచ్చి తీయగా కూయుచున్న కోకిలలు కలిగినట్టియు, చక్కగా పాడుచున్న గంధర్వులచే సేవింపబడుచున్నట్టియు 11

పెద్ద ఱెక్కలను విప్పి నాట్యమాడుచున్న నెమళ్ళచే నొప్పునదియు, చాల కొమ్మలుగల రావి జువ్వి మారేడు వృక్షములతో ప్రకాశించుచున్నట్టియు 12

చక్కగా పూచిన బొట్టుగుచెట్లతోను, ఱేలచెట్లతోను, పులిగోరుచెట్లతోను, కొండగోగు వృక్షములతోను, పాటలీ వృక్షములతోను (కలిగొట్టు చెట్టు) 13

చిత్రములగు కొమ్మలుగల ఊడుగు చెట్లతోను, మాదీ ఫలవృక్షములతోను, దిరిసెన, ఇరుగుడు, మిక్కిలి యెత్తగు గిరకతాడి, పనస వృక్షములతోను 14

నెమ్మిచెట్లు, కానుగ, తినాస, చందన, బొగడ, ఎఱ్ఱచందన, వృక్షములతోను 15

పలుతెరగుల వృక్షరాజములతోను ప్రకాశించుచు చక్కని పరిమళములను వ్యాపింపజేయుచు, అనేక గైరికాధాతు సమ్మిళితమై 16

మణులచే ప్రకాశించు నుత్తర భాగమును మునులందరితో కలసి అగస్త్య మహర్షి 17

మరియు నా మునీంద్రులందరితోను తిరుగుచు పర్వతముపై దివ్యమై, అద్భుతమై, తామరపువ్వులతో రాజిల్లు పుష్కరిణిగాంచెను. 18

చక్కగా వికసించిన కలువలతోను పూర్తిగా విడచిన పుష్పములతోను, చక్కని పరిమళము గలిగి నిర్మలమగు నీటితో రాజిల్లుచు 19

చంద్రకాంతమణులను బోలిన రంగుకలదై, రాజహంసలచే సేవింపబడుచు ధ్వనించుచున్న సింహములతోను, పులులతోను, జింకలతోను కూడినదై 20

నీటికై వచ్చిన తెల్లని దంతములుగల ఏనుగులచే విరాజిల్లుచున్నదై, క్రౌంచపక్షులు, కోతులు, పందులు మొదలగు పక్షిజంతు సమూహములు కలదై 21

అధికం శోభమానాం తాం కూజద్భిశ్చ విహఙ్గమైః ।
సేవితాం దేవగన్ధర్వ యక్షవిద్యాధరాదిభిః ॥ 22

ఏవమత్యద్భుతాం తాం తు సర్వదుఃఖప్రణాశినీమ్ ।
దృష్ట్వా స విస్మయావిష్టో మునీన్ద్రః ప్రాహ తాన్ మునీన్॥ 23

అగస్త్యః :-
అస్యాం స్నాత్వాఽథ గచ్ఛామో దిశం ప్రాచీం మహాగిరేః॥
లోకేఽస్మిన్ శ్రూయతే చైషా పాపహానిప్రదేతి వై ॥ 24

సర్వపాపహరా శుద్ధా పద్మినీ లోకవిశ్రుతా ।
సర్వదుఃఖహరా చాపి సర్వతీర్థఫలప్రదా ॥ 25

ఏవముక్త్వా తు తైస్సార్ధం ఋషిభిః భావితాత్మభిః ।
నివేశ్యహృది దేవేశం మమజ్జ సహసా జలే ॥ 26

స్నానం కృత్వాఽథ దేవేశం ప్రణమ్యాఽత్మని తం ప్రతి॥
అభ్యర్చ్య చ హృషీకేశం వాసుదేవం సనాతనమ్ ।
విచచార యథాపూర్వం ఋషిభిః సహితో మునిః ॥ 27

## అగస్త్యాదీనాం సనత్కుమారవిలోకనపూర్వకం పూర్వదిగ్గమనమ్

తస్యా ఏవోత్తరే తీరే వృక్షమూలం సమాశ్రితాన్ ।
సమాహితాన్ సమాసీనాన్ పద్మిన్యాః సుమహౌజసః ॥ 28

దక్షిణాభిముఖాన్ భూప యోగీన్ద్రాన్ స దదర్శ హ ।
సనత్కుమారప్రముఖాన్ భగవన్న్యస్తమానసాన్ ॥ 29

భక్త్యా పరమయా యుక్తాన్ నిమీలితవిలోచనాన్ ।
తాన్ దృష్ట్వా సహసా హృష్టో యోగీన్ద్రాన్ యోగపారగాన్॥ 30

తేషాం సమీపమభ్యాగాత్ అగస్త్యోఽథ మహామునిః ।
తమాయాన్తం తతో దృష్ట్వా మునీన్ద్రం మునిభి స్సహ ॥ 31

సనత్కుమారప్రముఖాః యోగీన్ద్రాః తమపూజయన్ ।
సఙ్గమ్య సహితా స్సర్వైః యోగీన్ద్రైః మునిపుఙ్గవైః ॥ 32







ధ్వని చేయుచున్న పక్షులతో నింపొసగునదై దేవ గంధర్వ యక్ష విద్యాధర సుసేవితమై 22

సకల దుఃఖోపనోదియై పద్మములచేరాజిల్లు పద్మసరోవరమునుగాంచి ఆశ్చర్యముతో తనచెంతనున్న మౌనీంద్రులతో 23

అగస్త్యుడు :-
మన మీతటాకమున స్నానమాచరించి తూర్పుదిక్కున కేగెదము. లోకమున ఈ సరస్సు పాపములను పరిహరించునద'ని ప్రసిద్ధికెక్కి యున్నది. 24

ఈ పుష్కరిణి సకల పాపపరిహారకమై నిర్మలమై, సకలదుఃఖములను పోగొట్టునదై, సకలతీర్థ స్నానఫలప్రదమైనది. 25

అని తెలిపి ఆ మునీంద్రులతో మనమున శ్రీమన్నారాయణుని ధ్యానించుచు ఆ నదిలో మునింగి 26

స్నానమాచరించి తన మనమున ఆతనికి నమస్కారమునొనరించి పూజించి మునీంద్రులతో గూడ మునుపటి వలెనే విహరింపసాగెను. 27

## అగస్త్యాది మౌనీంద్రులు సనత్కుమారుని దర్శించి తూర్పుదిశ కేగుట

అగస్త్యుడంతట ఆ పద్మసరోవరమునకుత్తర తీరమునందలి వృక్షము మొదట స్వస్థచిత్తులై ధ్యానమగ్నులై తేజోవంతులై 28

దక్షిణ దిక్కుగా ముఖము నుంచి భగవంతుని యందు లగ్నచిత్తులై 29

భక్త్యతిశయము కలవారై కనులు మూసికొని కూర్చుని యున్న యోగపారంగతులైన సనత్కుమారాది యోగీంద్రులను గాంచి మిక్కిలి సంతసించి 30

వారివద్ద కేగెను. మునీంద్రులతో వచ్చుచున్న అగస్త్యుని 31

సనత్కుమారాది మౌనీంద్రులుగాంచి పూజించిరి. మననశీలులగు యోగీంద్రులందరిని కలసి, వారిచేత 32

సమ్పూజితో యథాన్యాయం తతస్తైః మిథిలేశ్వర।
అథ తాన్ మధురం వాక్యం ఉవాచేదం మహామునిః॥ 33

అగస్త్యః :-
కిమత్ర దృష్టమాశ్చర్యం కో వాఽత్ర వసతే పుమాన్ ।
యుష్మాభిశ్చిన్త్యమానః కః కిం వా యూయం సమాగతాః॥ 34

ఏతదిచ్ఛామ్యహం శ్రోతుం ఏతన్మే శంసతాఽమలాః ।
ఏవం పృష్టాస్తదా తేన మునినా భావితాత్మనా ॥ 35

సనత్కుమారప్రముఖాః యోగీన్ద్రాః తమథాబ్రువన్ ।
సర్వాత్మా భగవాన్విష్ణుః వసత్యస్మిన్ మహాగిరౌ ॥ 36

చిన్తనీయః స ఏవైకో మునీన్ద్ర! పురుషోత్తమః ।
తమచిన్త్యం విధాతారం చిన్తయామోఽనపాయినమ్ ॥ 37

నాన్యం వయం జగన్నాథాత్ చిన్తయామో జనార్దనాత్।
ద్రక్ష్యసే తం మహాత్మానం త్వం చాపి పురుషోత్తమమ్॥ 38

అచిరేణైవ కాలేన బ్రహ్మభూతం సనాతనమ్ ।
నారాయణం హరిం విష్ణుం సర్వలోకపరాయణమ్ ॥ 39

దృష్టవన్తో వయం చాపి సకృత్తమమరార్చితమ్ ।
వేఙ్కటాఖ్యగిరావస్మిన్ పూర్వం పుణ్యప్రదాయిని ॥ 40

అస్త్యన్యాదృష్టమాశ్చర్యం ప్రాచ్యాం దిశి మహామునే ।
పర్వతస్యాస్య దివ్యస్య శృణు తద్వదతాం వర ॥ 41

శక్రశ్చ సహితో దేవైః సాక్షాత్ వజ్రధర స్స్వయమ్ ।
ద్రష్టుకామో గిరావస్మిన్ వసత్యవ్యక్తరూపిణమ్ ॥ 42

త్వం చాపి సురలోకేశం ద్రక్ష్యసే తం శచీపతిమ్ ।
ఏతైస్సార్ధం మునీన్ద్రైస్త్వం ప్రాచీం గచ్ఛ శుభాం దిశమ్॥ 43







యథాశాస్త్రముగా పూజింపబడి వారిలో అగస్త్యమహాముని మృదుమధుర శ్రీసూక్తులతో 33

మీరిచ్చట నేమి ఆశ్చర్యమును గాంచితిరి? ఇచ్చట నివసించు భగవంతుడెవరు? మీరెవనిని గూర్చి ధ్యానించు చున్నారు? మీరెందులకిచట గుమిగూడియున్నారు? 34

ఈ సంగతి నాకు వినవలయుననియున్నది. దీనిని నాకు తెలుపుడ'ని యడిగెను. నిర్మలాంతఃకరణుడై నిరంతర భగవధ్యానముచే పవిత్రహృదయము గల నగస్త్యుడట్లడుగగనే 35

సనత్కుమారాది యోగీంద్రులాతనితో 'మౌనీంద్రా ! ఈ కొండపై సర్వాంతర్యామి యగు శ్రీమహావిష్ణువు నివసించు చున్నాడు. 36

అతడొక్కడే ధ్యానింపతగినవాడు. అట్టి యూహాతీతుడును సర్వజగత్స్రష్టయు నిత్యుడునునగు శ్రీమన్నారాయణునే మేము ధ్యానించుచున్నాము. 37

మేము జగత్ప్రభువగు నాతనిని దక్కనింకనెవరిని ధ్యానింపము. నీవును పురుషోత్తముడును 38

పరాత్పరుడును పురాణపురుషుడును సకల లోకరక్షణ తత్పరుడు నగు శ్రీమన్నారాయణుని కొలది కాలములోనే గాంచగలవు. 39

మేమును దేవపూజ్యుడగు శ్రీమన్నారాయణునొక పర్యాయము గాంచితిమి. పుణ్యమొసంగు వెంకటాద్రియందితరు 40

లెవ్వరును గాంచని ఆశ్చర్యము తూర్పు దిశయందు కలదు. ఈ దివ్యమగు పర్వతమును గూర్చి తెలిపెదను వినుము. 41

వజ్రాయుధమును ధరించి దేవేంద్రుడు తెలియబడజాలని స్వరూపముగల శ్రీమన్నారాయణుని చూడవలెనని దేవతలతో గూడ నివసించుచున్నాడు. 42

నీ వీ మునీంద్రులతో గూడి తూర్పు దిశకేగినచో నీవును దేవలోక ప్రభువగు నింద్రుని చూడగలవ'ని తెలిపి. 43

వామదేవః :-
ఇత్యుక్త్వాఽన్తర్హి తాస్సర్వే మునీన్ద్రాస్తం మహౌజసః ।
సనత్కుమారప్రముఖాః తదద్భుతమివాభవత్ ॥ 44

అన్తర్హితేషు సర్వేషు యోగీన్ద్రేషు మహాత్మసు ।
అగస్త్యో మునిభి స్సార్ధం సర్వైస్తైః మునిసత్తమః ॥ 45

పరాజితాయామద్రాక్షిత్ ఆశ్చర్యం దిశి భూపతే ।
తస్యాం దిశి మహావృక్షః ఇన్ద్రకేతురివోచ్ఛ్రితః ॥ 46

లమ్బమానమహాశాఖః పుష్పభారనిపీడితః ।
ఆసీదాచ్ఛాదయన్ సర్వం భూధరం ఛాయయా నృప ॥ 47

తన్మూలే తు సమాసీనాః ఆదిత్యసమతేజసః ।
సప్తర్షయో మహాత్మానో భగవన్న్యస్తమానసాః ॥ 48

తాన్ దృష్ట్వా స మునిస్తేషాం సమీపమగమన్ నృప।
అగస్త్యోమునిభిః సార్ధం తపసా భావితాత్మభిః ॥ 49

తమాయాన్తం తతో దృష్ట్వా మునయో యమినాం వరమ్।
స్నేహాన్వితా యథాన్యాయం మహాత్మానమపూజయన్॥ 50

తతోఽబ్రవీన్మహాతేజాః అభివాద్య చ తాన్ మునీన్ ।
అర్థవన్మధురం వాక్యం ప్రశ్రయాన్మృదులాక్షరమ్ ॥ 51

అగస్త్యః :-
కిమర్థమాగతా యూయం దివ్యేఽస్మిన్ పర్వతోత్తమే? ।
కో వాధ్యేయో మహాదేవో యుష్మాకం మునిసత్తమాః ॥ 52

ఏతదాఖ్యాత మే యూయం సర్వం సత్యేన పృచ్ఛతః ।
పృచ్ఛామి శ్రోతుకామోఽహం కౌతూహలసమన్వితమ్ ॥ 53







వామదేవుడు :-
తేజోవంతులగు మౌనీంద్రులందరును అదృశ్యులైరి. అది మిక్కిలి యాశ్చర్యమాయెను. 44

మహాత్ములగు యోగివరులందరు అట్లదృశ్యులుకాగా అగస్త్యుడు మునీంద్రులందరితో 45

తూర్పుదిక్కున మిక్కిలి ఆశ్చర్యమును గొలుపు ఇంద్రుని పతాకమువలె యెత్తుగా నున్నదై 46

పెద్ద పెద్ద కొమ్మలు వ్రేలాడుచున్నదై పువ్వుల భారముచే వంచబడుచున్నదై తననీడచే పర్వతమును కప్పివేయు చున్న ఒక గొప్ప వృక్షమును గాంచెను. 47

దాని మొదట సూర్యుని బోలిన తేజము కలవారై, భగవంతుని యందు లగ్నమగు మనస్సు కలిగి సప్తమహర్షులు కూర్చుని యుండిరి. 48

వారిని గాంచి యగస్త్యుడు తపస్సుచే నిర్మలాంతఃకరణులగు మునీంద్రులతో వారివద్దకు వచ్చుచుండగా 49

వారాతనినిగాంచి స్నేహముతో శాస్త్రోక్తముగా పూజించిరి. 50

అంత మహాతేజశ్శాలియగు అగస్త్యుడర్థవంతములై వినయముచే మృదుమధురమగు వాక్కులతో 51

అగస్త్యుడు :-
మునీంద్రులారా! మీరీదివ్యమగు పర్వత రాజమునకెందు లకు వచ్చితిరి? మీరు ధ్యానించు భగవంతుడెవరు? 52

తెలుసుకొనగోరి నిజముగ నడుగుచున్న నాకు మీరు తెలుపుడు. నాక వినకుతూహలమగుచున్నద'ని యడిగెను. 53

**వామదేవః :-**

ఏవం పృష్టస్తదా తేన మునినా మునిపుఙ్గవాః ।
ఇదం ప్రోచుర్మహాత్మానం 'వక్ష్యామః శ్రూయతా'మితి ॥ 54

**ఋషయః :-**

వయ మత్రాగతా బ్రహ్మన్ ద్రష్టుం దేవం జనార్ధనమ్ ।
నారాయణం విశాలాక్షం జగత్త్రాతారమీశ్వరమ్ ॥ 55

స ఏవ దేవః సర్వాత్మా ధ్యేయో నః పురుషోత్తమః ।
న చాన్యో విద్యతే ధ్యేయః తమృతే జగతాం పతిమ్ ॥ 56

తమజం సర్వలోకేశం కృష్ణమచ్యుతమీశ్వరమ్ ।
పూజ్యం వరేణ్యం వరదం చిన్తయిష్యామహే వయమ్ ॥ 57

త్వం చాపి సర్వలోకేశం ద్రష్టాఽసి కమలేక్షణమ్ ।
సింహాఖ్యే పర్వతే హ్యస్మిన్ గచ్ఛ ప్రాచీం దిశం మునే ॥ 58

**వామదేవః :-**

ఏవముక్తో మునిశ్రేష్ఠైః నృపశ్రేష్ఠ! మహామునిః ।
అభ్యనుజ్ఞాయ తాన్ సర్వాన్ జగామ మునిసత్తమః ॥ 59

చిన్తయన్ మనసా దేవం విశ్వకర్తారమీశ్వరమ్ ।
చిన్తయన్ మనసా వాక్యం పితామహసమీరితమ్ ।
జగామ సహసా దివ్యాం దిశం ప్రాచీం గిరేస్తతః ॥ 60

నృపేన్ద్ర! దృష్ట్వా భగవానగస్త్యః తస్యోత్తరం భాగమదృష్టపూర్వమ్ ।
తత్రాఽప్యదృష్ట్వా భగవన్తమాద్యం ద్రష్టుం తదా పూర్వమథ ప్రపేదే ॥ 61

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే అగస్త్యాదీనాం సనత్కుమారాది దర్శనపూర్వకం భగవదన్వేషణప్రకారాదివర్ణనం నామ షడ్వింశోఽధ్యాయః*







**వామదేవుడు :-**

ఇట్లగస్త్యుడడుగగనే మునీంద్రులు చెప్పెదము. వినుమని యిట్లు చెప్పుటకారంభించిరి. 54

**ఋషులు :-**

పూజ్యుడా! మేము పద్మపత్రాయతేక్షణుడును జగద్రక్ష కుడును జగత్ప్రభువునగు శ్రీమన్నారాయణుని సేవింప వలెనని ఇచ్చటకు వచ్చియున్నాము. 55

ఆ పురుషోత్తముడే సర్వవ్యాప్తియు ధ్యానింపతగినవాడునై యున్నాడు. ఆ జగత్ప్రభుకంటే ధ్యానింపతగినవారు లేరు 56

పుట్టుకలేనివాడును, సర్వజగదీశ్వరుడును, నిర్భరానంద కందమును తన భక్తులను సంసారమున పడనీయని వాడును. ప్రభువును, పూజ్యుడును, పురుషోత్తముడును వరముల నొసంగువాడునగు నా శ్రీమన్నారాయణునే ధ్యానించుచున్నాము. 57

నీవును సకలలోక నాథుడగు శ్రీమన్నారాయణుని దర్శింప గలవు. ఈ సింహాద్రిపై తూర్పుదిక్కుగా వెళ్ళుమ'నితెలుపగా 58

**వామదేవుడు :-**

అగస్త్యుడు వారిని వీడ్కొని 59

మనస్సులో జగత్కర్తయగు శ్రీమన్నారాయణుని ధ్యానించుచు చతుర్ముఖుడు తెలిసిన దానిని మనమున తలపోయుచు నటనుండి యా పర్వతమునకు తూర్పుదిశగా వెళ్ళెను. 60

జనకమహారాజా! అగస్త్యుడట్లు జని ఆ పర్వతమున కుత్తరముననున్న మునుపెన్నడును కనని స్థలమునుగాంచి యచ్చటను పురాణపురుషుని గానక మరల తూర్పు దిక్కునకే వచ్చెను. 61

**ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున అగస్త్యాది మహర్షులు సనత్కుమారాది యోగీంద్రులను దర్శించి ఆపై భగవంతుని వెదకు విధమును వర్ణించుట అనెడు ఇరువదియారవ అధ్యాయము.**

# అథ సప్తవింశోఽధ్యాయః

## శేషాచలపూర్వదిశి అగస్త్యాదీనాం అద్భుతవస్తుదర్శనమ్

వామదేవః :-

అథ పూర్వాం సమాసాద్య దిశం తాం మునిభి స్సహ।
నారాయణగిరేస్తస్య ద్రుమమణ్డలభూషితామ్ ॥ 1

విచచార యథాపూర్వం సహితస్తైర్మహాత్మభిః ।
జ్వలద్భాస్కరతేజోభిః మునిభిః భావితాత్మభిః ॥ 2

సోఽపశ్యద్గిరిశృఙ్గాభాన్ వృక్షాన్ పుష్పఫలాన్వితాన్।
లమ్బమానమహాశాఖాన్ మృదుపల్లవశోభితాన్ ॥ 3

సమదాన్ వారణాంశ్చాపి సుదంష్ట్రాన్ సమ్యగుచ్ఛ్రితాన్ ।
నదతశ్చ మహాసింహాన్ వరాహాంశ్చాపి ధావతః ॥ 4

గుహ్యకిన్నరగన్ధర్వాన్ యక్షాద్యాంశ్చ సహస్రశః ।
ఏవమాద్యైస్తథాఽన్యైశ్చ శోభితం పర్వతోత్తమమ్ ॥ 5

పశ్యన్ సమన్తాత్ సోఽగస్త్యో విచచార మహామునిః।
విచరన్ స దదర్శాథ మునిప్రవరసేవితమ్ ॥ 6

మహాభాగం మహాపుణ్యం మృగయూథపసేవితమ్।
నిత్యపుష్పఫలోపేతైః ద్రుమైర్నానావిధైర్యుతమ్ ॥ 7

మత్తద్విపానుచరితం మత్తకోకిలనాదితమ్ ।
మహద్భిరుచ్ఛ్రితైశ్శృఙ్గైః శోభనీయైశ్చ శోభితమ్ ॥ 8

భయఙ్కరమహానాగం మహాసానుం శుభావహమ్ ।
ఉచ్ఛ్రితామలకైశ్చాపి ఫలద్భి శ్చ శోభితమ్ ॥ 9





# ఇరువది ఏడవ అధ్యాయము

## శేషాద్రిపై తూర్పుదిక్కున అగస్త్యాది మహర్షులు అమృత వస్తువును గాంచుట

వామదేవుడు:

అంతట అగస్త్యుడు నారాయణాద్రికి తూర్పు దిక్కుగా జని వృక్షసముదాయములచే అలంకరింపబడిన ఆ దిక్కున 1

ప్రకాశించు సూర్యునివంటి తేజస్సు కలిగి నిర్మలాంతఃకరణులై భగవధ్యాన తత్పరులగు మునీంద్రులతో విహరించుచు 2

పర్వతశిఖరములను బోలి పుష్పఫలభరితములై, వ్రేలాడు చున్న పెద్ద పెద్ద కొమ్మలుగలవై, చిగురులతో ప్రకాశించు చున్నవై విరాజిల్లు వృక్షములను 3

మదజలము స్రవించుచుంట చక్కని దంతములు కలిగి, మిక్కిలి ఎత్తుగనున్న యేనుగులను, గర్జించుచున్న సింహములను, పరుగులిడుచున్న వరాహములను 4

సిద్ధ, కిన్నర, గంధర్వ, వేలకొలది యక్షులు మొదలగు దేవతలనేకులచే ప్రకాశించు పర్వతోత్తమును గాంచెను. 5

అట్లు చూచుచు పర్వతముననంతట సంచరించుచు మునీంద్రులచే సేవింపబడుచున్నదియు, 6

పరమపూజ్యమును, అతిపవిత్రమును, జంతుసముదాయముచే సేవింపబడునదియు, నిత్యమును పువ్వులతోను ఫలములతోను గూడిన వృక్షములచే విలసిల్లునదియు, 7

మదపుటేనుగులు గలదియు, మత్తెక్కిన కోయిలధ్వనులచే ప్రతిధ్వనించు నదియు, సుందరములై యెత్తగు శిఖరములచే ప్రకాశించునదియు, 8

భయమును గొల్పు పెద్ద సర్పములు కలదియు, గొప్ప కొండచరియలు కలదియు, శుభముల నొనగూర్చునదియు, మిక్కిలి ఎత్తుగానుండి పండిన ఉసిరికాయలచే నొప్పారు వృక్షములు కలదియు, 9

ఏవంభూతం మహాశ్చర్యం మహాభోగం మహాగిరిమ్।
అగస్త్యో భగవాన్ పూర్వాం దిశం దృష్ట్వా మహాగిరేః ॥ 10

దృష్ట్వాఽథ విచచారాశు మునిభిస్తైః సమావృతః ।
తత్రాద్భుతమథాపశ్యత్ అగస్త్యః పర్వతోత్తమే ॥ 11

బిలం పాతాళసఙ్కాశం పశ్యతాం భయదాయకమ్ ।
మహాన్తం భైరవం దుర్గం అదృష్టం మానుషైర్నృప॥ 12

నిపతేయుర్హి పశ్యన్తో నరా యస్మిన్ విమోహితాః ।
తద్బిలం సముపాగమ్య మునీన్ద్రో మునిభిస్సహ ॥ 13

పునః పునర్నిరీ క్ష్యేదం వచః ప్రోవాచ ధర్మవిత్ ।
అగస్త్యః :-
దృష్ట్వా చైవం విధం సర్వే నిపతిష్యన్తి మోహితాః ॥ 14

మానవా ద్రష్టుకామా యే సమారూఢా మహీధరమ్।
తస్మాదేతన్న చైవాస్మిన్ భవేదితి మతిర్మమ ॥ 15

బిలన్తు భైరవం ఘోరం మృత్యువక్త్రసమం గిరౌ ।
వామదేవః :-
ఇత్యుక్తో మునినా తేన సద్యశ్చాన్తర్హితం బిలమ్ ॥ 16

అగస్త్యస్య ప్రభావేణ తదద్భుతమివాభవత్ ।
అన్తర్హితే తతస్తస్మిన్ విచచార మహామునిః ॥ 17

తస్మి న్నేవ మహాపుణ్యే వేఙ్కటాఖ్యే మహాగిరౌ ।
దదర్శాఽథ చిరం తత్ర శతశాఖసముచ్ఛ్రితమ్ ॥ 18

సాలం మహాద్భుతాకారం మృదుపల్లవశోభితమ్ ।
మహాన్తం మహాదాశ్చర్యం అదృష్టం భువి మానుషైః ॥ 19

తం దృష్ట్వా శీఘ్రమభ్యాయాత్ అగస్త్యోఽథ మహామునిః ।
తత్సమీపే మహాతేజాః విస్మయావిష్టచేతనః ॥ 20







గొప్ప శిఖరము గలిగి యాశ్చర్యదాయకమగు పర్వత రాజమును యా పర్వతము యొక్క తూర్పు భాగమును తిలకించెను. 10

ఆ పర్వతముపై మౌనీంద్రులతో సంచరించుచు అచ్చట ఒక ఆశ్చర్యమును చూచెను. 11

పాతాళలోక సదృశమై చూపరులకు భీతినొసంగునదై మనుజులెన్నడును కనియుండనిదై 12

చూచినంతనే మనుజులు అందు మూర్ఛిల్లిపడునట్టి భయంకర బిలమును సమీపించి మునీశ్వరులతో కూడ. 13

మరల మరల దానిని గాంచి ధర్మజ్ఞుడగు అగస్త్యుడు 14

ఈ బిలమును చూడవలెనను కోరికతో నీ పర్వతముపై నెక్కిన వారందరును మూర్ఛనొంది పడిపోవుదురుగాన ఈ బిలమిటనుండరాదు. 15

ఈ భయంకరమగు బిలము మృత్యువు నోరుతెరచి ఎదురు చూచుచున్నట్లున్నద'ని పలికెను. ఇట్లగస్త్యుడు పలికినంతనే ఆ బిలమగస్త్యుని ప్రభావముచే మాయ మయ్యెను. 16

అది చాల ఆశ్చర్యమాయెను. ఆ బిలమట్లదృశ్యమైన పిమ్మట అగస్త్యుడు 17

వెంకటాచలమను పేరుగల పవిత్ర పర్వతోత్తమమున సంచరించుచునొక స్థలమున అనేక కొమ్మలు కలిగి మిక్కిలి ఎత్తుగానుండి 18

మిక్కిలి ఆశ్చర్యకరమగు ఆకారము కలిగి లేతచిగుళ్ళచే ప్రకాశించుచు భూలోకమునందలి మనుజులచే చూడబడనిదియునగు మద్దివృక్షమును వీక్షించెను. 19

దానినిగాంచి ఆశ్చర్యమును చెందిన మనస్సు కలవాడై అగస్త్యుడు దానిని సమీపింపగా ఆ వృక్షమూలమున 20

### భగవతః సాక్షాత్కారాయ తపః కుర్వన్తం ఇన్ద్రం ప్రతి అగస్త్యోక్తిః

తముపేత్య మహాసాలం మునీన్ద్రో మునిభి స్సహ।
దదర్శ శక్రమాసీనం దేవం సాక్షాత్ శచీపతిమ్ ॥ 21

సాలస్కన్ధప్రతీకాశ బాహుశాఖం శతక్రతుమ్ ।
రత్నజాలోపసంపన్న మకుటేన విరాజితమ్ ॥ 22

వైఢూర్యమణిరత్నాఢ్య కుణ్డలాభ్యామలఙ్కృతమ్ ।
వజ్రపాణిం విశాలాక్షం నారాయణమివాపరమ్ ॥ 23

సూర్యాగ్నియమవస్వశ్వి కుబేరవరుణై స్తథా ।
గన్ధర్వకిన్నరేన్ద్రైశ్చ శుభకుణ్డలధారిభిః ॥ 24

దివ్యామ్బరధరైరారాత్ సర్వైః సముపసేవితమ్ ।
తం దృష్ట్వా నృపతే! దేవం దేవజన్మా మహామునిః ॥ 25

తత్సమీపం మహాతేజాః సహసా వ్యగమత్తదా ।
సంవృతం దేవదేవేశం త్రైలోక్యాధిపతిం ద్విజః ॥ 26

మునిభిః సహిత స్సర్వైః అపూజయదరిన్దమమ్ ।
దేవాశ్చ సహ శక్రేణ మునీన్ద్రానాగతాంస్తథా ॥ 27

అపూజయన్ యథాన్యాయం స్థితాః సార్థం మహాత్మనా।
తానువాచ సశక్రాంస్తు తతోఽగస్త్యః సురోత్తమాన్॥ 28

శ్రూయతా మితి చాభాష్య ప్రహసన్నివ విస్మితః ।
కిమర్థమాగతా యూయం కిం వా చిన్తయతాఽమరాః॥ 29

ఆశ్చర్యఞ్చాపి కిం దృష్టం అస్మిన్ పుణ్యే నగోత్తమే?।
ఏతత్ సత్యేన మే సర్వం ఆఖ్యేయం త్రిదశేశ్వరాః ॥ 30

శ్రోతుమిచ్ఛామ్యహం త్వేతత్ యుష్మాభి స్సముదీరితమ్।
వామదేవః :-
అగస్త్యేనైవముక్తాస్తే సర్వ ఏవ తత స్సురాః ॥ 31







### భగవంతుని సాక్షాత్కారమునకై తపమొనరించుచున్న ఇంద్రునితో అగస్త్యుడు సంభాషించుట

తపమొనరించుచున్న శచీదేవి భర్తయు, 21

మద్దివృక్షపు కొమ్మలవలె స్థూలములైన బాహువులు కల వాడును, రత్నకాంతులను విరజిమ్ముచున్న కిరీటముచే ప్రకాశించువాడును. 22

వైఢూర్యమణులచేతను రత్నములచేతను గొప్పవగు కుండలములచే ప్రకాశించువాడును, మరియొక శ్రీమన్నారాయణునివలె విరాజిల్లువాడును వజ్రాయుధమును ధరించినవాడును, విశాలనేత్రములు కలవాడును, 23

చక్కని కుండలములను ధరించిన సూర్య, అగ్ని, యమ, వసు, అశ్వనీ దేవతలు, కుబేర, వరుణ, గంధర్వ, కిన్నర పుంగవులచే 24

దివ్యాంబరములను ధరించి దగ్గరలో సేవింపబడువాడునునగు ఇంద్రునిగాంచెను. వెంటనే దేవతాంశసంభూతుడగు అగస్త్యుడు 25

మహాతేజశ్శాలియు ముల్లోకాధిపతియునగు దేవేంద్రుని సమీపించి 26

మునీంద్రులతో గూడ ఆతనిని ఇంద్రునితో గూడ దేవతలందరును వచ్చియున్న మునీంద్రులను 27

యథాశాస్త్రముగా పూజింపగా అగస్త్యుడు చిరునవ్వుతోను, ఆశ్చర్యముతోను వారిని గాంచుచు 28

'దేవతలారా! వినుడు, మీరిచ్చటి కేలవచ్చితిరి? దేనిని గురించి ధ్యానించుచున్నారు? 29

ఈ పవిత్రపర్వతరాజమున నేమాశ్చర్యమును గాంచితిరి? దీనినంతను యదార్థముగా నెఱింగింపుడు. 30

నేను దీనిని మీరు తెలుపగా వినగోరుచున్నాన'ని యడిగెను. దేవతలిట్లు తెలిపిరి. 31

ఏవమూచుః మునిశ్రేష్ఠం నృపశ్రేష్ఠాఽసురార్దనాః ।
ద్రష్టుకామా వయం దేవం పద్మపత్రనిభేక్షణమ్ ॥ 32

నారాయణం హృషీకేశం శఙ్ఖచక్రగదాధరమ్ ।
ప్రణతార్తిహరం విష్ణుం బ్రహ్మభూతం సనాతనమ్ ॥ 33

సమాగమ్య మునిశ్రేష్ఠ! సింహాఖ్యేఽస్మిన్ నగోత్తమే।
జయం దేవజిదాదీనాం దైత్యేన్ద్రాణాం మహౌజసామ్॥ 34

ప్రార్థయామో వయం బ్రహ్మన్ దేవదేవాత్ జనార్దనాత్।
తం ద్రష్టుమజరం దేవం సమాసీనం మహౌజసమ్॥ 35

చిన్తయన్తస్తమేవేశం సృష్టిస్థిత్యన్తకారణమ్ ।
ఏవమూచుర్మునిశ్రేష్ఠం నృప శ్రేష్ఠాఽసురార్దనాః ॥ 36

స ఏవ భగవాన్ దేవో ధ్యేయోఽస్మాభిఃసనాతనః ।
నాన్యో ధ్యేయః పుమాన్ యస్మాత్ విద్యతే న చ దృశ్యతే॥ 37

దృష్టం చా పి మహాశ్చర్యం పర్వతేఽస్మిన్ మహామునే।
శుభే తు దక్షిణే భాగే గిరే రస్య మహీయసః ॥

## ఇన్ద్రోక్త్యా అగస్త్యస్య శఙ్కరదర్శనాయ ఆగ్నేయదిగ్గమనమ్

ఆశ్చర్యభూతో భగవాన్ వసతీశః సదా హరః ।
పినాకపాణిః సర్వాత్మా సర్వశక్తిః మహేశ్వరః ॥ 39

స్వైరేవ సంవృతో భూతైః కిన్నరోరగరాక్షసైః ।
తత్ర గత్వా చ దేవేశం ద్రష్టాఽసి భువనేశ్వరమ్ ॥ 40

ఋషిం దుర్వాససఞ్చాపి నన్దికేశ్వరమేవ చ ।
యే చాప్యనుచరాస్తత్ర తాంశ్చాపి ద్రక్ష్యసే మునే ॥ 41

ఇతో గచ్ఛ హితం దేశం యత్రాఽస్తే భగవాన్ హరః ।
ఏభిర్మునివరైస్సార్ధం మా విలమ్బితుమర్హసి ॥ 42







అగస్త్య మహర్షీ! పద్మపత్ర విశాల నేత్రుడును 32

ఇంద్రియ జయము కలవాడును శంఖచక్రగదలను ధరించినవాడును, శరణాగతులను బ్రోచువాడును, సకలలోక వ్యాపియు కల్యాణములచే తన సర్వరూపము చేతను తాను బలిసిన పరబ్రహ్మ స్వరూపుడై 33

ప్రకాశించువాడును, పురాణపురుషుడును అగు శ్రీమన్నారాయణుని జూడగోరి ఈ సింహాద్రి యందు వచ్చియుండి మహాతేజోపేతులును దేవజిత్తు మొదలగు 34

రాక్షసులయొక్క జయము మాకు చేకూరవలెనని జరాదిభావవికారములు లేనట్టియు, బ్రహ్మాండములతో క్రీడించునట్టియు, గొప్ప తేజోవంతుడై విరాజిల్లు 35

సృష్టిస్థితిలయ కారణుడగు నా దేవాధిదేవుడైన నారాయ ణునే ధ్యానించుచున్నా'మని పలికి మరలనిట్లు తెలిపిరి. 36

ఆ శ్రీమన్నారాయణుడే మాకు ధ్యానింప తగినవాడు. ఆతనికంటె ధ్యానింప తగిన పురుషుడు లేడు. ఎందును కానరాడు. 37

మహామునీ! ఈ పూజనీయమైన పర్వతమున పవిత్రమగు దక్షిణభాగమున నొక మహాశ్చర్యము కలదు. 38

## ఇంద్రుడు తెలుపగా అగస్త్యుడు శంకరుని చూచుటకై ఆగ్నేయ దిశకు వెళ్ళుట

ఆశ్చర్యకరుడును, త్రిశూలధారియు, పాపములనశింప జేయువాడును, సర్వవ్యాపియు, సర్వశక్త్యుపేతుడును, మహేశ్వరుడునగు శంకరుడు 39

తన ప్రమథ గణములతో గూడి కిన్నర, నాగ, రాక్షసులతో విరాజిల్లుచున్నాడు. అచ్చటకు పోయి యా దేవదేవుని దర్శింపుము. 40

అచ్చటనే దుర్వాస మహర్షిని, నందికేశ్వరుని, మిగిలిన పరివారమును చూడగలవు. 41

నీవు మునీంద్రులతో గూడ వెంటనే ఆ స్థలమున కిచ్చట నుండియేగుము ఆలసింపవలద'ని తెలిపినంతనే 42

**వామదేవః :-**

ఏవముక్తః సురైస్సర్వైః అభ్యనుజ్ఞాయ తాన్ సురాన్।
పూర్వభాగం విహాయాథ భూధరస్య మహీయసః ॥ 43

అభ్యగాత్ దక్షిణం భాగం తైరేవ మునిభిస్సహ ।
స పశ్యన్ దక్షిణం భాగం అగస్త్యోఽథ మహామునిః ॥ 44

ఆగ్నేయ్యాం దిశి చాద్రాక్షీత్ ఇదమాశ్చర్యముత్తమమ్।
శఙ్ఖచక్రగదాశార్ఙ్గ శక్తిలాఙ్గలనన్దకాన్ ॥ 45

స్వైఃస్వైః రూపైః సమాసీనాన్ భ్రాజయద్భిః దిశో దశ।
దివ్యాభరణమాలాభిః భ్రాజితాన్ శుభదర్శనాన్ ॥ 46

రక్తచన్దనదిగ్ధాఙ్గాన్ దివ్యమాల్యోపశోభితాన్ ।
శుభనూపురకేయూర కటకాదివిభూషితాన్ ॥ 47

అథ తాన్ సహసా దృష్ట్వా మునీన్ద్రః పురుషర్షభాన్ ।
తేషాం సమీపమాగమ్య సహర్షో మునిభి స్సహ ॥ 48

అగస్త్యశ్చ తతస్తేభ్యః ప్రణామమకరోత్తదా ।
ప్రణమ్య ప్రాఞ్జలిర్భూత్వా ప్రస్తూయ చ మహాద్యుతిః ॥ 49

కృత్వా ప్రదక్షిణఞ్చాపి దక్షిణాం దిశమభ్యగాత్ ।
అత్యన్తం విస్మయాఽవిష్టో మునిభిస్సహితో నృప ॥ 50

ఆదిదేవం మహాదేవం ద్రష్టుకామో జనార్దనమ్ ।
ఆశ్చర్యరూపమారుహ్య ప్రేక్షమాణో మహాగిరిమ్ ॥ 51

పరీత్య తస్యైవ నగోత్తమస్య ప్రాచీం దిశం దేవగణాభిజుష్టామ్ ।
అవాప్య తస్యైవ గిరేర్మహాత్మా తం దక్షిణం భాగమసౌ ప్రపదే ॥ 52

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే అగస్త్యస్య శేషాచలవాసీన్ద్రాదితపః ప్రకారభగవద్దివ్యాయుధదర్శనాదివర్ణనం నామ సప్తవింశోఽధ్యాయః*







**వామదేవుడు :-**

అగస్త్యుడు వారందరును వీడ్కొని పర్వతము యొక్క తూర్పు భాగమును వీడి 43

ఆ మునీంద్రులతో దక్షిణ ప్రాంతమునకు జని ఆ స్థలమునంతను చూచుచు 44

ఆగ్నేయ దిక్కున మహాదాశ్చర్యమును గాంచెను. అచ్చట శంఖ, చక్ర, గద, శార్ఙ్గ, నాగలి, ఖడ్గములు, 45

తమ తమ స్వస్వరూపములతో కూర్చుని పది దిక్కులను ప్రకాశింపజేయుచు, దివ్యములగు నాభరణములతో విరాజిల్లుచు చూచుటకింపగు రూపములు కలిగి 46

రక్తచందనమును శరీరమునందంతటను పూసికొని దివ్యమైన పుష్పమాలలతో విరాజిల్లు అందెలు భుజకీర్తులు మొలనూళ్ళచే నలంకరింపబడి దర్శనమొసంగిరి. 47

అట్టి శ్రేష్ఠులగు వారిని హఠాత్తుగా గాంచి అగస్త్యుడు వారి చెంతకు సంతోషముతో జని 48

వారికి నమస్కరించి చేతులు జోడించి చక్కగా స్తుతించి 49

మిక్కిలి ఆశ్చర్యమును చెందుచు మునులతో గూడ వానికి ప్రదక్షిణమాచరించి 50

ఆదిదేవుడును సంహారకర్తయునగు శంకరుని జూచు వేడ్కతో నా పర్వతరాజమునెక్కి అంతటను దర్శించుచు ఆ పర్వతమునకు ప్రదక్షిణము నాచరించి 51

దేవతాసమూహములచే సేవింపబడు తూర్పు దిక్కునకు పోయి పిమ్మట దక్షిణభాగమున జేరెను. 52

*ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున అగస్త్యుడు శేషాద్రియందు నివసించుచున్న ఇంద్రాదుల తపోవిధానమును, భగవంతుని దివ్యాయుధములను దర్శించుటయనెడు ఇరువది ఏడవ అధ్యాయము.*

# అథ అష్టావింశోఽధ్యాయః

## అగస్త్యకృత శేషాచల దక్షిణభాగస్థ శఙ్కరసేవాక్రమః

వామదేవః :-

తస్యాథ దక్షిణం భాగం భూధరస్య మహీయసః ।
అవాప పరయా ప్రీత్యా మునీన్ద్రో మేఘసన్నిభమ్ ॥ 1

శుభగుల్మలతాగూఢం నానాపాదపసఙ్కులమ్ ।
మార్జారైః వానరైశ్చాపి గోపుచ్ఛైశ్చ నిషేవితమ్ ॥ 2

ఫలవద్రుమఖణ్డైశ్చ పుష్పభారనిపీడితైః ।
దర్శనీయతమైః దివ్యైః శోభితం శుభశాఖిభిః ॥ 3

భిన్నాఞ్జనచయాకారం శిలాభిరుపశోభితమ్ ।
హంససారసగృధ్రైశ్చ శతపత్రైశ్చ శోభితమ్ ॥ 4

శోభితం రమణీయైశ్చ చక్రవాకైః మహాస్వనైః ।
నానాధాతుసమాకీర్ణం నానాప్రస్రవణాకులమ్ ॥ 5

గుహ్యవిద్యాధరాద్యైశ్చ సభార్యైః శుభదర్శనైః ।
శోభితం శుభగన్ధాఢ్యం శుభమారుతసేవితమ్ ॥ 6

గాయద్భిః కిన్నరైశ్చాపి గన్ధర్వైశ్చ నిషేవితమ్ ।
ప్రసాదయద్భిః దేవేశం కృష్ణమక్లిష్టకారిణమ్ ॥ 7

ఏవమత్యద్భుతం దివ్యం దక్షిణం భాగమాత్మవాన్ ।
దదర్శ మునిశార్దూలః పర్వతస్య మహీయసః ॥ 8

తత్రాపి నృపతేఽద్రాక్షీత్ పుష్పితం బహుశాఖినమ్ ।
అత్యుచ్ఛ్రితం మహాశ్చర్యం దర్శనీయతమం నృప! ॥ 9

అతీవ శుభగన్ధాఢ్యం మృదుపల్లవశోభితమ్ ।
వృక్షం మహాద్భుతం దివ్యం యో న దృష్టః పురాతనైః ॥ 10







# ఇరువది ఎనిమిదవ అధ్యాయము

## శేషాద్రియందుదక్షిణదిశలోనున్న శంకరునకగస్త్యుడు సేవలనొనరించుట

**వాయదేవుడు:**

ఇట్లు మిక్కిలి ప్రీతితో నా పర్వత దక్షిణ భాగమునకేగి అగస్త్యమహర్షి మేఘమువలె నల్లనై 1

పొదలతోను, లతలోను కప్పబడినట్టియు అనేక వృక్షములచే నిబిడమైనదియు, పిల్లులు, కోతులు, కొండముచ్చులచే కూడినదియు 2

చక్కగా ఫలించిన పండ్లతోను, పువ్వులతోను వంగియున్న ట్టియు, దివ్యములగు కొమ్మలచే విరాజిల్లు వృక్షసముదాయ ములు కలదియు 3

కాటుకసముదాయము చెదరిపడినటులుండు రాళ్ళచే విలసిల్లునదియు, హంసలు, బెగ్గురు పక్షులు, గ్రద్దలు, వడ్రంగి పిట్టలతో ప్రకాశించునదియు 4

చక్కగా కూయుచున్న సుందర చక్రవాకములచే రాజిల్లు నదియు, అనేక గైరికాదిధాతువులతోను, సెలయేళ్ళతో ఇంపగునదియు 5

తమతమ భార్యలతో దేవతా విశేషములు విద్యాధరులు నివసించుట కనువైనదియు, చక్కని పరిమళమును వెదజల్లునదియు, మలయమారుత పరివేష్టితమును 6

దుష్కర కృత్యములనైనను సుకరములుగా నొనరింపజాలు కృష్ణుని పాటలచేననుగ్రహింపజేసుకొనగల కిన్నర, గంధర్వులతో కూడినదియు 7

నగు గొప్ప పర్వతపు దక్షిణదిక్కును తిలకించెను. 8

ఆ దిక్కున పుష్పించి పెక్కుశాఖలు కలిగి మిక్కిలి ఎత్తుగా నుండి యాశ్చర్యావహమై 9

పరిమళభరితమై, లేతచిగురులచే అలరారునదై పూర్వులచేనైననెన్నడును చూడరానిదైయుండునొక వృక్షమును గాంచెను. 10

తం దృష్ట్వా సహసాఽగస్త్యో యయౌ శీఘ్రతరం మునిః
మునీన్ద్రైః సహిత స్సర్వైః నరేన్ద్రః సోఽతివిస్మితః ॥ 11

తత్సమీపం సమాగమ్య కౌతూహలసమన్వితః ।
ఉదైక్షత మహాతేజాః తం వృక్షం బహుశాఖినమ్ ॥ 12

తత్రాఽఽసీనం తతోఽపశ్యత్ భగవన్తముమాపతిమ్।
నేత్రైః రక్తైః సమాయుక్తం త్రిభిస్త్రిభిరివాగ్నిభిః ॥ 13

ఉదఙ్ముఖం మహాశ్చర్య జటామణ్డలధారిణమ్ ।
చతుర్భుజం మహాదేవం నీలకణ్ఠం పినాకినమ్ ॥ 14

తరుణాదిత్యసఙ్కాశం జ్వలన్తం స్వేన తేజసా ।
స్వేనైవం తేజసా దేవం భాసయన్తం దిశో దశ ॥ 15

కపిలాక్షం విశాలాక్షం చార్వోష్ఠం చారువక్షసమ్ ।
సమున్నతతనుం సౌమ్యం సర్వలోకనమస్కృతమ్ ॥ 16

నానామణిగణచ్ఛన్న జ్వలత్కుణ్డలధారిణమ్ ।
తైస్తైరనుచరైశ్చాపి నానారూపధరైస్తథా ॥ 17

అనేకబాహుసాహస్రైః బలవద్భిః నిషేవితమ్ ।
నన్దికేశ్వరదుర్వాసో బాణాద్యైశ్చ నిషేవితమ్ ॥ 18

యక్షకిన్నరగన్ధర్వైః దేవైశ్చాపి నిషేవితమ్ ।
హాహాహూహూభ్యాఞ్చ తథా గన్ధర్వాభ్యాం నిషేవితమ్॥ 19

తైస్తైరభిష్టుతఞ్చైవ మహాదేవం మహాద్యుతిమ్ ।
దృష్ట్వా శమ్భుం తదాఽగస్త్యో ననామ శిరసా భువి ॥ 20

ప్రణేముః మునయశ్చాపి భగవన్తం మహేశ్వరమ్ ।
బ్రువన్తో దేవదేవేశం 'ప్రసీదే' తి పునః పునః ॥ 21

ప్రస్తూయ తం మహాదేవం భగవన్తం మహేశ్వరమ్ ।
ఉవాచ చ తదాఽగస్త్యః సమాసీనం మహౌజసమ్ ॥ 22







ఓ రాజా! దానిని జూచి యగస్త్యుడు వెంటనే మునీంద్రుల సమీపించి 11

కుతూహలముతో మిక్కిలి కొమ్మలుగల ఆ చెట్టును పరికించుచు 12

ఆ వృక్షమూలముననున్నట్టియు భగవంతుడును, మూడు అగ్నిహోత్రములవలె ఎఱ్ఱగా ప్రకాశించుచున్న మూడు నేత్రములు కలిగి 13

ఉత్తరాభిముఖుడై జడలను ధరించి నాలుగు భుజములు కలిగి నల్లనికంఠమును కలిగి పినాకమను ఆయుధమును (ధనస్సును) ధరించి 14

మధ్యందిన మార్తాండునివలె తన తేజముతో ప్రకాశించుచు తన తేజముతోనే పది దిక్కులను ప్రకాశింపజేయువాడును, 15

ఎఱ్ఱని విశాలమగు కనులు గలిగినవాడును, సుందరమగు అధరోష్ఠమును, మిక్కిలి ఎత్తగుశరీరము కలవాడును (పొడ వైనవాడును) శాంతరూపుడును సకలలోకవంద్యుడును. 16

అనేక మణుల సముదాయముచే కప్పబడి మెరయుచున్న కుండలముల ధరించినవాడును పలువిధరూపములను ధరించినట్టియు 17

అనేకవేల చేతులు కలిగి పరాక్రవంతులగు పరిజనులచే సేవింపబడువాడును, నందికేశ్వర, దుర్వాస, బాణాసురాదులచే వందనీయుడును 18

యక్ష, కిన్నర, గంధర్వ, దేవసంసేవితుడును హాహా హూహూలను గంధర్వులచే సేవింపబడువాడును. 19

ఇంకను ఇతరులచే స్తుతింపబడు ఆశ్చర్యగుణచేష్టితుడగు శంకరుని గాంచి సాష్టాంగముగా నమస్కరించెను. 20

మునులందరును 'ప్రభూ! అనుగ్రహింపుమను గ్రహింపుమ'ని పలుకుచు శంకరునకు నమస్కరించిరి. 21

అంత అగస్త్యుడు మహాతేజశ్శాలియై గొప్పదగు తేజస్సు బలములతో విరాజిల్లుచు విచ్చేసి యున్నట్టియు, 22

నానారత్నవిచిత్రైశ్చ వలయైశ్చ విభూషితమ్ ।
జామ్బూనదమయైశ్చాపి కేయూరై స్సమలఙ్కృతమ్ ।
వరదం సర్వభూతానాం సర్వదేవనమస్కృతమ్ ॥ 23

కిం న మాం భాషసే దేవ త్వత్సమీపమిహాగతమ్ ।
కో వా ధ్యేయః త్వయా దేవః కోఽస్మిన్ వా నివసత్యహో॥ 24

## సేవాకాంక్షిణమగస్త్యం ప్రతి శఙ్కరోక్తిః

వామదేవః :-
ఏవముక్తో మహాతేజా మహాదేవో మహామునిమ్ ।
జలదస్వనగమ్భీర వచసా వాక్యమబ్రవీత్ ॥ 25

శంకరః :-
పరావరపతిర్దేవో విశ్వయోనిః జనార్దనః ।
మయా చాన్యైశ్చ సర్వాఽత్మా ధ్యేయో నారాయణో హరిః॥ 26

నాన్యో ధ్యేయః పుమాన్ లోకే దృశ్యతే న చ విద్యతే ।
తమృతే జగతాం నాథం సర్వవ్యాపినమీశ్వరమ్ ॥ 27

నారాయణగిరావస్మిన్ వసత్యేష సనాతనః ।
నారాయణో జగద్యోనిః భగవాన్ పురుషోత్తమః ॥ 28

అస్మిన్ న్యస్తం మనో యస్మాత్ మయా సర్వేశ్వరే హరౌ।
తస్మాత్ సమాగతం త్వాఽహం నాభిభాషే న చాన్యథా॥ 29

త్వఞ్చాపి తం విశాలాక్షం జనానామీశ్వరేశ్వరమ్ ।
శరణ్యం సర్వభూతానాం అనాదినిధనం హరిమ్ ॥ 30

జ్వలన్మకుటకేయూర కటకాదివిభూషితమ్ ।
మాలయా దివ్యయా చాపి వైజయన్త్యా విరాజితమ్ ॥ 31

పతత్రిరాజమారూఢం ద్రక్ష్యసే విశ్వరూపిణమ్ ।
బ్రహ్మణాఽపి మయా చాత్ర ప్రోక్తమేతత్తవానఘ!॥ 32

ద్రష్టాఽసీతి జగన్నాథం భవత్యేతత్ న సంశయః ।
అచిరేణైవ కాలేన భగవాన్ పురుషోత్తమః ॥ 33







అనేక రత్నములచే విచిత్రముగానున్న కంకణములచే అలంకరింప బడినవాడును బంగారు భుజకీర్తులచే గొప్పవాడును సకల భూతములకు వరములనొసంగు వాడును, సకల దేవవంద్యుడునునగు శంకరుని స్తుతించి 23

“దేవా! నీ సమీపమునకు వచ్చిన నన్ను పలుకరింపవేల? నీవెవరినిగూర్చి ధ్యానించుచున్నావు? ఈ స్థలమున నుండు భగవంతుడెవర'ని ప్రార్థించెను. 24

## సేవచేయగోరుచున్న అగస్త్యునకు శంకరుడు తెలుపుట

**వామదేవుడు:**
అగస్త్యుడిట్లు ప్రార్థింపగనే శంకరుడు మేఘగర్జనమును బోలినమాటలతో నిట్లు పలికెను. 25

బ్రహ్మాది పిపీలికాపర్యంతమందలి ప్రాణులచేతను నాచేతను ఇతరులచేతను సర్వాంతర్యామియు జగత్కర్తయు ఉత్కృష్ట సకల ప్రాణులకును ప్రభువును, జనులచే ప్రార్థింపబడు వాడునగు శ్రీమన్నారాయణు డొక్కడే ధ్యానింపదగినవాడు. 26

ఇతరులెవరును లోకమున ధ్యానమునకర్హులు. లేనేలేరు. అంతటను వ్యాపించియుండు పరాత్పరుడును జగత్ప్రభువునగు నారాయణునికంటె ధ్యానింపతగిన వానిని కనజాలము. 27

అట్టి జగత్కర్తయు పురుషోత్తముడగు శ్రీమన్నారాయణుడే యీ నారాయణాద్రియందు నివసించుచున్నారు. 28

నేను శ్రీమన్నారాయణునియందు మనస్సును లగ్నము చేసి యుండుటచే నీవు సమీపించియున్నను పలుకరింప జాలకపోయితినిగాని వేరొండుకాదు. 29

విశాలమైన కనులుకలవాడును ప్రాణికోటికంతకును ప్రభువును, సర్వలోకరక్షకుడును, ఆద్యంతములు లేని వాడును, ఆశ్రితులపాపహరుడును30

మెరయుచున్న కిరీటము, భుజకీర్తులు, మురుగులచే ప్రకాశించువాడును దివ్యమైన వైజయంతిమాలచే అలంకరింపబడినవాడును, 31

గరుత్మంతునిపై అధిరోహించినవాడును, విశ్వరూపుడగు శ్రీమన్నారాయణుని దర్శింపగలవు. బ్రహ్మయు నేనును నీకీవిషయమునే చెప్పితిని. 32

ఇందు సందియములేదు. కొలదికాలములోనే శ్రీమన్నారాయణుడు33

కరిష్యతి స విశ్వాత్మా సాన్నిధ్యం తవ కేశవః ।
విచరస్వ యథాపూర్వం పర్వతేఽస్మిన్ మహామునే ॥ 34

మా విషాదం కృథా బ్రహ్మన్ తస్మిన్ న్యస్తమనా భవ ।
ఏవముక్తస్తు దేవేన శమ్భునా పరమేష్ఠినా ॥ 35

పునః పునః ప్రణమ్యేశం తస్మాన్నైవాభ్యయాన్మునిః ।
స్నేహాన్వితో మునిశ్రేష్ఠః తస్మిన్ దేవే పినాకిని ॥ 36

పశ్యతాన్తు మునీన్ద్రాణాం అగస్త్యస్య తు పశ్యతః ।
సానుగః సహసా శమ్భుః తత్రైవాన్తరధీయత ॥ 37

మునయశ్చాపి తం దేవం సంస్తూయ పరమేశ్వరమ్।
ప్రణమ్య చ మునీన్ద్రేణ సహ తేఽభ్యగమస్తదా ॥ 38

ఏవమేతన్మహాశ్చర్యం సంవాదం శమ్భునా సహ ।
ఋషిభిర్విస్తృతం లోకే హ్యగస్త్యస్య మహాత్మనః ॥ 39

అఖ్యాతం తే మయా చాపి మిథిలేశ ! మహాద్భుతమ్ ।
సర్వపాపప్రశమనం కిమన్యత్ శ్రోతుమిచ్ఛసి ॥ 40

జనకః :-
ఆశ్చర్యమిదమాఖ్యానం కథితం మే మహామునే ।
శ్రుతఞ్చాపి మయా సమ్యక్ ప్రహృష్టేనాన్తరాత్మనా ॥ 41

తతః పరం మునీన్ద్రోఽసౌ అకరోత్ కిం మహాద్యుతిః ।
ఏతదాచక్ష్వ మే బ్రహ్మన్ శ్రోతుమిచ్ఛా ప్రవర్తతే ॥ 42

అగస్త్యోఽథ మహాతేజాః ప్రణిపత్య మహేశ్వరమ్ ।
త్యక్త్వాఽథ దక్షిణం భాగం నైరృతీం దిశమాస్థితః ॥ 43

తం దక్షిణం భాగమతీత్య భూపతే నారాయణాద్రేః సహ తైః మునీశ్వరైః ।
అథోత్తమాం దక్షిణపశ్చిమాం దిశం ద్రష్టుం పరేశం ప్రయయౌ ప్రతాపవాన్॥ 44

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే అగస్త్యకృతశేషాచల దక్షిణ భాగవాసి శఙ్కర దర్శనాది వర్ణనం నామ అష్టావింశోఽధ్యాయః







నీవద్దకు రాగలడు. నీవంతవరకు నీ పర్వతమున మునుపటివలెనే సంచరించుము. 34

నీవు దుఃఖింపవలదు, శ్రీమన్నారాయణునియందు మనస్సును లగ్న మొనరింపుమ'ని శంకరుడు తెలిపిన పిమ్మట 35

అగస్త్యుడు శంకరునకు మరల మరల నమస్కరించి శంకరునియందలి స్నేహాతిశయముచే నటనుండి వెళ్ళకనిలచెను. 36

మునీంద్రులందరును చూచుచుండగనే , అగస్త్యుడు చూచుచుండగనే శంకరుడు తన పరిజనముతో వెంటనే మాయమాయెను. 37

మునీంద్రులందరును శంకరుని స్తుతించి నమస్కరించి అగస్త్యునితో గూడ వెడలిపోయిరి. 38

ఇట్లు మహాశ్చర్యముగా జరిగిన అగస్త్య శంకర సంవాదము మునీంద్రులచే లోకమున వ్యాపింపజేయబడెను. 39

జనక మహారాజా! సకల పాపహరమగు చరితమును నేను నీకు తెలిపితిని. ఇంకేమి వినవలయునని యున్నదో తెలుపుమ'ని వామదేవుడడుగగా 40

**జనకచక్రవర్తి:-**
మౌనీంద్రా! ఆశ్చర్యకరమగు చరితమును నాకు తెలిపితిరి. నేను నానందముతో వింటిని. 41

పిమ్మట తేజశ్శాలియగు అగస్త్యుడేమొనరించెనో తెలుపుడు. వినవలెననియున్నద'ని యడిగెను. 42

అంత అగస్త్యుడు శంకరునకు నమస్కరించి దక్షిణదిశను వీడి, 43

నారాయణాద్రియందలి నైరృతి దిక్కునందలి విశేషములను చూడగోరి మునీంద్రులతో నగస్త్యుడు పయనించెన'ని వామదేవుడు తెలిపెను. 44

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున అగస్త్యుడు శేషాద్రి దక్షిణ దిక్కునందలి శంకరుని దర్శించుటయనెడు ఇరువది ఎనిమిదవ అధ్యాయము

# అథ ఏకోనత్రింశోఽ_ధ్యాయః

## శేషాచలనైరృతదిశి అగస్త్యాదీనాం విష్వక్సేదర్శనమ్

వామదేవః :

తాం దిశం సమనుప్రాప్య నైరృతీం భగవానథ ।
మన్దరాద్రిప్రతీకాశం శతశాఖం మహోచ్ఛ్రితమ్ ॥ 1

వటం మహాస్తమాశ్చర్యం దదర్శ స మహామునిః ।
తస్య మూలే సమాసీనం భగవన్తం సురేశ్వరమ్ ॥ 2

శిలాయామద్భుతాయాన్తు మహత్యాం దీప్తతేజసమ్ ।
విష్వక్సేనం సురాధ్యక్షం భగవన్న్యస్తమానసమ్ ॥ 3

సర్వైరనుచరైశ్చాపి మహేన్ద్రసమవిక్రమైః ।
సంవృతం బలిభిర్దేవైః శతక్రతుమివాపరమ్ ॥ 4

గ్రసన్తమివ చాకాశం భక్షయన్తమివ ప్రజాః ।
దైత్యేన్ద్రా బలవన్తస్తం పరివార్యోపతస్థిరే ॥ 5

శతశో దృష్టకర్మాణో రాక్షసాశ్చ భయావహాః ।
గన్ధర్వపతయశ్చాపి యక్షాశ్చాపి సహస్రశః ॥ 6

తమాసీనం మహావీర్యం విష్వక్సేనం నరాధిప ।
ఉపాతిష్ఠన్త తే సర్వే గృహీతవివిధాయుధాః ॥ 7

భూతయూథాని చోగ్రాణి వైష్ణవాని సహస్రశః ।
మేరుమన్దరసఙ్కాశ రూపవన్తి మహాన్తి చ ॥ 8

కృద్ధాని యాని భూతాని నిర్దహేయురిమాః ప్రజాః ।
పిబేయుః సహసా సర్వాన్ ఉదధీంశ్చాపి సర్వశః ॥ 9

తాని చాఽ_వార్య తం దేవం ఉపాతిష్ఠన్త సర్వశః ।
ఏవమేతైస్తథాన్యైశ్చ సమేతైః తత్ర భూధరే ॥ 10







# ఇరువది తొమ్మిదవ అధ్యాయము

## శేషాద్రియందలి నైరృతిదిక్కున అగస్త్యుడు మున్నగు వారికి విష్వక్సేనుడు కనుపించుట

వామదేవుడు :-

మంధర పర్వతమువలెనున్నట్టియు, అనేకకొమ్మలు కలిగి ఎత్తుగానున్నట్టియు 1

పెద్దమఱ్ఱి వృక్షమును దాని మొదటిలోనున్న యాశ్చర్య కరమగు పెద్దశిలపై కూర్చునియున్నట్టియు, నిత్యసూరు లకు నిర్వాహకుడైనట్టియు 2

తేజశ్శాలియు, దేవాధ్యక్షుడును, భగవద్ధ్యానాసక్త చిత్తుడునునగు విష్వక్సేనుని, 3

దేవేంద్రునితో సమానమగు పరాక్రమముగల పరిజనములతోను బలవంతులగు నిత్యసూరులతో గూడ మరియొక దేవేంద్రుడోయనునటుల కూర్చుని యుండగా 4

జూచెను. బలవంతులగు రాక్షసులు ఆకాశమును మ్రింగుచున్న వారువలెను, ప్రజలను తినివేయువారు వలెను చూపట్టుచు విష్వక్సేనుని చుట్టుముట్టియుండిరి. 5

పలువిధములగు దిట్టమగు కర్మలనొనరించు భయంకరులగు రాక్షసులును, గంధర్వపతులును, అనేకవేలమంది యక్షులును 6

అనేక ఆయుధములను ధరించి పరాక్రవంతుడగు విష్వక్సేనుని సేవించుచుండిరి.

విష్ణుమాయచే పుట్టింపబడిన వేలకొలది భయంకరము లును, మేరుపర్వత, మంధర పర్వతములవంటి రూపములు కలవియు 8

మిక్కిలి కోపము కలవియు, సముద్రములనన్నిటి నొకే పర్యాయము త్రాగివేయువారివలెనుండు భూతము 9

లన్నియు నా విష్వక్సేనునిచుట్టుముట్టియుండిరి. ఇట్లు వీరితోను ఇతరులతోను ఆ పర్వతమున కూడి యున్నట్టియు 10

ఉపాస్యమానం తం దేవం ప్రాసతోమరపాణిభిః ।
సుస్వరైః గాయమానశ్చ గన్ధర్వాః తస్య సన్నిధౌ ॥ 11

జగ్ముర్నారాయణం దేవం కిన్నరేన్ద్రాస్తు సర్వశః ।
గాయన్త్యః సుస్వనాశ్చాపి నృత్యన్త్యోఽప్సరసస్తథా ॥ 12

విష్వక్సేనస్య దేవస్య సన్నిధౌ తస్య ధీమతః ।
దేవా బ్రహ్మర్షయశ్చాపి సిద్ధాశ్చాపి సహస్రశః ॥ 13

ఉపతస్థుర్హి తం దేవం నారాయణమివాపరమ్ ।
తం దృష్ట్వా విస్మయావిష్టో రోమాఞ్చితతనుస్తదా ॥ 14

అగస్త్యో మునిశార్దూలః తత్సమీపముపేయివాన్ ।
తత్సమీపముపాగమ్య ప్రణామమకరోద్భువి ॥ 15

వ్యాహరన్ శ్లక్ష్ణయా వాచా 'ప్రసీదే' తి పునః పునః ।
ప్రణేముః మునయశ్చాపి తమాసీనం మహాబలమ్ ॥ 16

సుఖాసీనం మహేష్వాసం నారాయణమివాపరమ్ ।
శఙ్ఖచక్రగదాపాణిం అభయోద్యతపాణికమ్ ॥ 17

తానబ్రవీన్మహావీర్యో విష్వక్సేనో నరాధిప।
అగస్త్యప్రముఖాన్ సర్వాన్ ఋషీన్ పరపురఞ్జయ ॥ 18

### అగస్త్యాదీన్ ప్రతివిష్వక్సేనోక్తః భగవద్దర్శనోపాయః

విష్వక్సేనః :-

యుష్మాభిర్భగవాన్ దేవో విశ్వరూపధరో హరిః ।
అస్మిన్నగిరౌ మహాతేజా ద్రష్టుం శక్యో హి సోఽవ్యయః ॥ 19

సర్వవేదోదితస్యాస్య దేవస్యానుచరా వయమ్ ।
దృష్టవన్తోఽజితం పూర్వం సమాసీనం మహౌజసమ్ ॥ 20







ఈటెలతోను, చిల్లకోలలను ధరించి గట్టిగా పాడుచున్న గంధర్వులతోను 11

కిన్నర శ్రేష్ఠులతోను, చక్కని స్వరములతో పాడుచు నాడుచున్న అప్సరసలతోను12

దేవతలు, బ్రహ్మర్షులు సిద్ధులతోను 13

అపర నారాయణుడోయనునట్లు సేవింపబడుచున్న విష్వక్సేనుని గాంచి శరీరమంతయు గగుర్పాటును చెందుచుండ ఆశ్చర్యము కలుగుచుండ. 14

నాతనిని సమీపించి భూమిపై సాష్టాంగముగా నమస్కరించెను. 15

మునులందరును ప్రియమగు మాటలతో 'అనుగ్రహింపుమను గ్రహింపుమ'ని16

సుఖముగా కూర్చుని యున్నట్టియు, గొప్ప విలుకాడును, మరియొక నారాయణుని వలె శంఖచక్రగదలను ధరించి, అభయముద్ర నొకచేతితో ధరించిన విష్వక్సేనునకు నమస్కరించిరి. 17

అంత విష్వక్సేనుడగస్త్యాది మౌనీంద్రులతో 18

### అగస్త్యుడు మున్నగు వారికి విష్వక్సేనుడు భగవంతుని దర్శించునుపాయమును తెలుపుట

విష్వక్సేనుడు :-

విశ్వరూపధారియు, మహాతేజశ్శాలియును నిర్వికారుడును నగు శ్రీమన్నారాయణు నీ పర్వతముననే మీరు గాంచగలరు. 19

సకల వేదవేద్యుడగు నా శ్రీమన్నారాయణునకు మేము సేవకులము. మేమొకప్పుడు జయశాలియు, కాంతివంతుడును, 20

నారాయణం సురాధ్యక్షం శఙ్ఖచక్రాసిధారిణమ్ ।
వసత్యస్మిన్ స విశ్వాత్మా నారాయణగిరౌ ద్విజాః ॥ 21

విచరధ్వం యథాపూర్వం అస్మిన్ పర్వతసత్తమే ।
ఏతస్మిన్ పర్వతే దివ్యే ప్రసాదాత్ తస్య శార్ఙ్గిణః ॥ 22

అదృష్టరూపమాశ్చర్యం దృష్టవన్తః పురా వయమ్ ।
తపస్తప్యన్తి యే చాస్మిన్ ద్రష్టుకామాస్తమీశ్వరమ్ ॥ 23

దదాతి భగవాంస్తేషాం దర్శనం పురుషోత్తమః ।
యూయమప్యత్ర చాస్మాభిః విమలే పర్వతోత్తమే ॥ 24

పరమం తప ఆస్థాయ భక్త్యా పరమయా యుతాః ।
చరతాఽశేషభూతానాం ఈశ్వరే న్యస్తమానసాః ।
విష్ణౌ బ్రహ్మణి గోవిన్దే జగద్ధాతరి కేశవే ॥ 25

ఏవముక్త్వాఽథ భగవాన్ విష్వక్సేనః స వీర్యవాన్
అన్తర్దధే తదా దేవః తత్రైవ నృపతే ప్రభుః ॥ 26

సర్వైరనుచరైస్సార్ధం సర్వదేవనమస్కృతః ।
పశ్యతామేవ సర్వేషాం మునీన్ద్రాణాం మహాత్మనామ్ ॥ 27

మునయశ్చాపి తే సర్వే సహసైవ మహాద్యుతిమ్ ।
ప్రణమ్య తం మహాత్మానం విష్వక్సేనం ముదా యుతాః ॥ 28

## అగస్త్యాదీనాం శేషాచలస్థ విష్వక్సేనానుచరావలోకనమ్

పునశ్చాపి యథాపూర్వం విచేరురవనీపతే ।
వేఙ్కటాఖ్యే గిరౌ తస్మిన్ వృక్షఖణ్డవిభూషితే ॥ 29

గిరిమూర్ధ్ని చరన్తస్తే మునయస్సర్వ ఏవ తు ।
దదృశుస్తత్ర రమ్యాణి శిఖరాణి మహాన్తి చ ॥ 30







దేవతాధ్యక్షుడును, శంఖ చక్రగదలను ధరించిన వాడునునగు శ్రీమన్నారాయణుడీ నారాయణాద్రియందు నివసించియున్నాడు. 21

మీరీ పర్వతముననే మునుపటివలే సంచరింపుడు. ఈ పర్వత రాజమునకే ఆ శ్రీమన్నారాయణుని యనుగ్రహముచే 22

మున్నెన్నడును చూచియుండని ఆశ్చర్యమును గాంచితిమి. ఆ పరబ్రహ్మను చూడగోరి యీ పర్వతమున తపమా చరించువారికి, 23

షడ్గుణపూర్ణుడును దోషగంధరహితుడునగు పురుషోత్త ముడు శ్రీమన్నారాయణుడు దర్శనమొసంగుచున్నాడు. మీరును మాతోగూడ ఈ పవిత్రపర్వతరాజమున, 24

మిక్కిలి భక్తికలిగి చరాచరములన్నిటికిని ప్రభువును సర్వ వ్యాపకుడును, పరబ్రహ్మస్వరూపుడును, స్తవప్రియుడును, మాధవుడునగు శ్రీమన్నారాయణుని యందు మనస్సు నుంచి నిశ్చలమైన భక్తితోగూడి తపమునాచరింపుడు. 25

అని పరాక్రవంతుడగు విష్వక్సేనుడు వారికి తెలిపి, 26

సకల దేవతలు నమస్కరించుచుండ తన పరిజనముతో మునీంద్రులందరు జూచుచుండగనేనంతర్ధానమునందెను. 27

మునులందరునుతేజశ్శాలియగు విష్వక్సేనునకు నమస్కరించి సంతసముతో 28

## అగస్త్యుడు మున్నగువారు శేషాద్రియందలి విష్వక్సేన పరిజనమును గాంచుట

మునుపటివలెనే వృక్షసముదాయముచే అలంకరింపబడిన శ్రీవేంకటాచలమున విహరించుచు 29

ఆ పర్వతమున సుందరములును, గొప్పవియు, 30

పుష్పితద్రుమఖణ్డైశ్చ మణ్డితాని సహస్రశః ।
నీలజీమూతవర్ణాని పాణ్డురాభ్రనిభాని చ ॥ 31

దేవదానవగన్ధర్వ యక్షకింపురుషైస్తథా ।
గుహ్యవిద్యాధరాద్యైశ్చ సేవితాని మహాత్మభిః ॥ 32

శిఖరాత్ శిఖరం గత్వా చరన్తస్తే మహీపతే ।
దదృశుః శిఖరే రమ్యే కస్మింశ్చిన్మునయోఽమలాః ॥ 33

సమాసీనాన్ మహావీర్యాన్ మహాబలనిభాంస్తథా ।
కామరూపధరాన్ ఘోరాన్ వాయువేగసమాన్ జవే ॥ 34

మేరుమన్దరసఙ్కాశాన్ సమవేగాన్ సహస్రశః ।
కిన్నరాంశ్చాపి గన్ధర్వాన్ యక్షాంశ్చాపి మహాసురాన్॥ 35

తాన్ దృష్ట్వా స మునీన్ద్రస్తు మునీన్ద్రానిదమబ్రవీత్ ।
విస్మయోత్ఫుల్లనయనో విస్మయోత్ఫుల్లలోచనాన్ ॥ 36

అగస్త్యః :-
నూనమేతైః పురా శక్రో బలవీర్యసమన్వితైః ।
దేవాసురమహాయుద్ధే దైతేయానజయత్ ద్విజాః ॥ 37

ఏతే హి బలిన స్సర్వే విచిత్రాద్భుతవాససః ।
నానాప్రహరణోపేతా దృశ్యన్తేఽద్భుతరూపిణః ॥ 38

ఏతాన్ దృష్ట్వాఽథ గచ్ఛామో ద్రష్టు మేతం మహాగిరిమ్।
ఆలయం సర్వభూతానాం ఈశ్వరస్యాఽవ్యయాత్మనః ॥ 39

వామదేవః :-
ఇతి నిశ్చిత్య మనసా నరేన్ద్ర! మునిభిర్వృతః ।
తేషాం సమీపమభ్యాయాత్ గన్ధర్వాణాం తరస్వినామ్ ॥ 40

తమాయాన్తం తతో దృష్ట్వా మునీన్ద్రం మిథిలేశ్వర ।
ఉపతస్థుర్హి తే సర్వే బ్రహ్మాణం త్రిదశా ఇవ ॥ 41







పుష్పించిన వృక్షములు కలవియు, అనేక విధములుగా నలంకరింపబడినవియు, నల్లని మేఘములను బోలిన రంగుకలవియు, తెల్లని మేఘములను బోలినవియు,

దేవతలు, రాక్షసులు, గంధర్వులు, యక్షులు, కింపురుషులు, గుహ్యకులు, విద్యాధరులు మున్నగు మహాత్ములచే సేవింపబడు గొప్ప శిఖరములనుగాంచిరి.

ఇట్లొక శిఖరమునుండి మరియొక శిఖరమునకేగుచు నొక సుందరశిఖరమున ధ్యాననిర్మలాంతఃకరణులగు మునిపుంగవులు, 33

మహాబలపరాక్రమవంతులై యథేష్టమగు రూపముల ధరించువారై భయంకరులై వాయువుతో సమానమగు వేగముకలవారై, 34

మేరు, మంధర సమానులగు కిన్నరులను, గంధర్వులను, యక్షులను, వేలకొలదిగనున్న దేవతాశ్రేష్ఠులను 35

గాంచి యాశ్చర్యముచే కనులనింతింతవిగా నొనరించుకొని చూచుచున్న వారితో తానునట్టిభావము కలవాడై, 36

**అగస్త్యుడు :-**
మునీంద్రులారా! పూర్వమింద్రుడు బలపరాక్రమోపేతులగు వీరి సాహాయ్యముననే దేవాసుర యుద్ధమున రాక్షసులను జయించెను. 37

వీరందరును పరాక్రమవంతులుగను విచిత్రములగు వస్త్రము కలవారుగను అనేక ఆయుధములను ధరించిన వారుగను, ఆశ్చర్యరూపులుగను కనుపించుచున్నారు. 38

వీరిని దర్శించిన పిమ్మట సకల ప్రాణికోటికిని ప్రభువును నిర్వికారస్వరూపుడును నగు శ్రీమన్నారాయణునకు నివాసస్థానమగు పర్వత రాజమును దర్శింతమని 39

**వామదేవుడు :-**
మనస్సున నిశ్చయించుకొని మునీంద్రులతో గూడ నాబలశాలులగు గంధర్వులను సమీపించుచుండగా, 40

వచ్చుచున్న అగస్త్యునిగాంచి గంధర్వులందరును బ్రహ్మను దేవతలెదుర్కొని గారవించిన రీతినెదురేగి 41

ప్రణేముశ్చ మహాత్మానం తత్సమీపముపాగమన్ ।
తానువాచ తతోఽగస్త్యో బ్రహ్మర్షిః శ్లక్ష్ణయా గిరా ॥ 42

అగస్త్యః :-
'శ్రూయతా' మితి చాభాష్య మధురం వదతాం వరః।
యూయం సర్వే మహావీర్యాః శ్రుణుధ్వం మధురం వచః॥ 43

కస్య యూయం కిమర్థం వా చరన్త ఇహ పర్వతే ।
ఆశ్చర్యం వా మహాత్మానో ద్రష్టవ్యం దృష్టమేవ వా ॥ 44

ఏతద్యూయం సమాసేన సర్వమాఖ్యాత తత్త్వతః ।
పృచ్ఛామి శ్రోతుకామోఽహం యుష్మాన్ సర్వాన్ సమాగతాన్ ॥ 45

## అగస్త్యాదీన్ ప్రతి విష్వక్సేన పరిజనకృతస్వోదన్తజ్ఞాపనమ్

గన్ధర్వాద్యాః :-
ఏవం బ్రువాణం బ్రహ్మర్షిం ప్రోచుస్తం శ్రూయతామితి ।
దేవస్యానుచరాస్తస్య వయం బ్రహ్మన్! మహాత్మనః ॥ 46

బలవీర్యాభిజుష్టస్య విష్వక్సేనస్య ధీమతః ।
యః సర్వలోకనాథస్య మధుకైటభఘాతినః ॥ 47

హరేరనుచరస్తస్య వయం బ్రహ్మన్ నిదేశగాః ।
ఉపతిష్ఠన్తి యం సర్వే విష్వక్సేనం సమాహితాః ॥ 48

యద్వశే వర్తతే విప్ర జగదేతచ్చరాచరమ్ ।
ససురాసురగన్ధర్వం సయక్షోరగరాక్షసమ్ ॥ 49

మునయో దేవగన్ధర్వాః దైత్యా స్సిద్ధాః తథోరగాః ।
ప్రణేముః యం మహావీర్యం నారాయణమివాపరమ్॥ 50

దేవదేవేన చాఽజ్ఞప్తో ఋషభం యోఽవధీత్ పురా ।
దైత్యేన్ద్రం సుమహావీర్యం శక్రతుల్యపరాక్రమమ్ ॥ 51







నమస్కరించి యాతని చెంత నిలచిరి. వారిని గాంచి మృదుమధుర వాక్కులతో మాటనేర్పరియగు నగస్త్యుడు, 42

గంధర్వులారా! మీరందరును నా తియ్యని మాటలను వినుడు. 43

మీరెవ్వరివారు? ఎందులకీ పర్వతమున విహరించు చున్నారు? చూడదగినదిగాని చూచినది గాని యిందాశ్చర్యమేమికలదు? 44

దీనినంతను నాకు మీరు సంగ్రహముగనంతను తెలుపుడు. వచ్చిన మిమ్ములనందరను విను కుతూహలముతో నడుగుచున్నానని పలికెను. 45

## అగస్త్యునికి విష్వక్సేనుని పరివారము తమ వృత్తాంతమును తెలుపుట

ఇట్లడుగుచున్న అగస్త్యునితో విష్వక్సేనునియనుచరులిట్లు పలికిరి. 'మహాత్మా! మేము మావృత్తాంతమును తెలిపె దము, వినుము. మేమామహాత్ముని కింకరులము. ఆయన 46

బలపరాక్రమశాలియు సకలలోక నాయకుడును మధుకైటభ సంహర్తయు బుద్ధిశాలియు 47

శ్రీమన్నారాయణుని యనుచరుడును. అట్టి శ్రీవిష్వక్సేనుని ఆజ్ఞాపాలకులము. జనులందరునెవ్వనిని సమాహిత చిత్తులై సేవించుచుందురో 48

ఈ జంగమస్థావరాత్మక ప్రపంచమంతయు నెవ్వని వశముననుండునో, దేవ, దానవ, గంధర్వ, యక్ష, రక్ష, నాగ, 49

ముని, సిద్ధిగణములన్నియు శ్రీమన్నారాయణు సేవించినట్లెవనికి నమస్కరింతురో 50

మున్ను దేవదేవుని యాజ్ఞచే నెవడు వృషభరూపమును ధరించిన, దేవేంద్రునితో సమానమగు పరాక్రమము గల రాక్షసుని సంహరించెనో 51

దేవాసురే మహాయుద్ధే దారుణే రోమహర్షణే ।
సూదితా యేన దైత్యేన్ద్రాః శతశోఽథ సహస్రశః ॥ 52

సదా హి యో జగద్ధాతుః నిదేశే పరివర్తతే ।
అచిన్త్యబలవీర్యౌజాః విష్ణుపాదాబ్జసంశ్రయః ॥ 53

సంక్రుద్ధః సహసా లోకాన్ హన్తుం శక్తః సవాసవాన్ ।
సయక్షనాగగన్ధర్వ గుహ్యకిన్నరరాక్షసాన్ ॥ 54

ఏవంప్రభావో యో దేవో హరేరనుచరో బలీ ।
విశ్రుతః సర్వలోకేషు తస్యైవానుచరా వయమ్ ॥ 55

వామదేవః :-
ఏవముక్తస్తదా తైస్తు గన్ధర్వాద్యైః నరేశ్వర ।
ప్రశశంస తదా దేవం విష్వక్సేనం మహామునిః ॥ 56

ప్రణమ్య చ తదా దేవం హరిం భక్త్యా చ తైః సహ ।
తపోబలసమాయుక్తైః మునిభిః భావితాత్మభిః ॥ 57

తాననుజ్ఞాప్య సంహృష్టో గన్ధర్వాద్యాంస్తపస్వినః ।
విచచార యథాపూర్వం నారాయణదిదృక్షయా ॥ 58

## అగస్త్యాదికృత శేషచలస్థానేక పుణ్యతీర్థావలోకనమ్

తస్మిన్ గిరవరే రమ్యే వృషభాఖ్యే మహీయసి ।
గిరిమూర్ధని రాజేన్ద్ర విచరన్ వై తతస్తతః ॥ 59

దదర్శ శతశో వృక్షాన్ పుష్పితాన్ పర్వతోపమాన్ ।
శుభోదకవహాః శుద్ధాః సరితశ్చాతిశోభనాః ॥ 60

గుహాశ్చ వివిధాస్తత్ర ద్రుమషణ్డవిభూషితాః ।
కన్దరాణి చ దివ్యాని దదర్శ ప్రియదర్శనాః ॥ 61

శిఖరాణి చ ముఖ్యాని నీలమేఘనిభాని చ ।
తటాకాంశ్చ తథా దివ్యాన్ శోభితాంశ్చ శుభైర్జలైః ॥ 62







భయంకరమై గగుర్పాటును కలిగించు దేవాసుర యుద్ధమున వందలకొలది రాక్షసులనెవడు సంహరించెనో 52

యెల్లవేళలయందు నెవడు సృష్టికర్తయగు శ్రీమన్నారాయణుని యాజ్ఞానువర్తియై యుండునో, ఎవనికి బలపరాక్రమ కాంతులనూహ్యములుగా నుండునో, ఎవడు శ్రీమన్నారాయణుని పాదపద్మములనాశ్రయించి యుండునో 53

ఎవడుకోపగించిన నింద్రుని, యక్ష, నాగ, గంధర్వ, గుహ్య, కిన్నర, రాక్షసులతోగూడి లోకములన్నిటిని ధ్వంసమొనర్ప జాలునో 54

ఇట్టి ప్రభావముగల విష్వక్సేనుడు ముల్లోకములయందును ప్రసిద్ధినిగాంచియున్నాడు. మేమాతని యనుచరులమ'ని తమ వృత్తాంతమును తెలిపిరి. 55

**వామదేవుడు :-**
ఆ వృత్తాంతమునంతను వారలవలన విని యగస్త్యుడు విష్వక్సేనునకు నమస్కరించి 56

తపశ్శక్తితో కూడిన వారును, నిర్మలాంతఃకరణులునగు మునీంద్రులందరితో శ్రీమన్నారాయణునకు భక్తితో నమస్కరించి 57

వారిని వీడ్కొని సంతసముతో శ్రీమన్నారాయణ సందర్శనాభిలాషియై మునుపటివలెనే సంచరింపసాగెను. 58

## అగస్త్యాదులు శేషాద్రియందలి పుణ్యతీర్థములను సేవించుట

ఇట్లా అగస్త్య మహర్షి పర్వతశ్రేష్ఠమును సుందరమునైన వృషభాద్రిపై సంచరించు చుండగా 59

అచ్చటచ్చట పుష్పించి పర్వతముతో సమానమగు నాకారముగల అనేక వృక్షములను, చక్కని నీరుకలిగి పరిశుభ్రములై మిక్కిలి నిర్మలమగు నదులను60

వృక్ష సముదాయాలంకృతములగు పర్వతగుహలను, కృత్రిమమైన గృహాకారమైన పర్వతబిలములను, 61

నల్లని మేఘములవంటి శిఖరములను, నిర్మలోదకములు గల సరస్సులను,62

హంసకారణ్డవాకీర్ణాన్ సారసైశ్చానునాదితాన్ ।
జీవఞ్జీవైశ్చ సారఙ్గైశ్చ వారణైశ్చ సదామదైః ॥ 63

రాజద్భిశ్చక్రవాకైశ్చ శకున్తైరనునాదితాన్ ।
ఏవమాద్యైస్తథాన్యైశ్చ శోభితాన్ విమలోదకాన్ ॥ 64

సరసీశ్చ తథా దివ్యా నారాయణమహాగిరౌ ।
కున్దైర్నీపైస్తథా సాలైః అర్జునైస్తిలకైస్తథా ॥ 65

చమ్పకాశోకపున్నాగ కోవిదారాసనాదిభిః ।
తీరజైర్ద్రుమషణ్డైశ్చ శోభితేషు సరస్సు చ ॥ 66

ప్రీత్యా స్నాత్వా తథా చక్రుః దేవపూజాం యథావిధి ।
స గచ్ఛన్నథ విప్రేన్ద్రో నరేన్ద్ర మునిభిర్వృతః ॥ 67

దదర్శ పర్వతే భూయో దర్శనీయతమాన్ మునీన్ ।
శష్పాఙ్కురకృతాహారాన్ హరిణాన్ వనచారిణః ॥ 68

చరతః సర్వతో భూప స్థలేషు మృగపోతకాన్ ।
కుఞ్జరాన్ మేఘసఙ్కాశాన్ శుభదన్తవిభూషితాన్ ॥ 69

శిఖరాచ్ఛిఖరం శీఘ్రం పతతశ్చాపి వానరాన్ ।
ఏవమాద్యైస్తథాన్యైశ్చ శోభితో గిరిమూర్ధని ॥ 70

విచచార తథాఽగస్త్యః చిరకాలం నృపేశ్వర ।
ఋషిభి స్సహిత స్సర్వై పితామహవచః స్మరన్ ॥ 71

దిదృక్షుర్దేవదేవేశం భగవన్తం సనాతనమ్ ।
అన్వాసపశ్యత్ సోఽగస్త్యం తస్మిన్నద్రౌ జలాశయాన్ । 72

సరితశ్చ మహాపుణ్యా వైఢూర్యవిమలోదకాః ।
పుష్కరిణ్యః శుభాశ్చాపి సరాంసి విమలాని చ ॥ 73

సర్వేషు తేషు పుణ్యేషు తీర్థేషు మునిసత్తమః ।
స్నాత్వా స్నాత్వా జగన్నాథం అర్చయామాస భక్తిమాన్॥ 74







హంసలచేతను, కన్నెలేడి పక్షులచేతను వ్యాప్తమైనదియు, బెగ్గురు పక్షుల అరుపులచే ప్రతిధ్వనించునదియు, వెన్నెల చకోరపక్షులచేతను, జింకలతోను, మదజలమును స్రవించుచున్న యేనుగులచేతను, 63

సుందర చక్రవాకములతోను, పక్షుల ధ్వనులతోను ప్రతి ధ్వనించునవియు ననేక విధములగు నలంకరింపబడి నిర్మలోదకములు గల 64

దివ్యసరస్సులను దర్శించి మల్లెతీవలతోను, కడిమిచెట్ల తోను, మద్దివృక్షములతోను, టేకుచెట్లతోను, బొట్టుగచెట్ల తోను 65

సంపెంగ, అశోక, కొండమల్లి, ఎఱ్ఱకాంచనము, వేగిస మొదలగు తీరమునందలి వృక్షములతో విలసిల్లునట్టి సరస్సులలో 66

ప్రీతితో స్నానమాచరించి యధాశాస్త్రముగా దేవపూజ నొనరించి అచ్చటనుండి మునులతో కూడుకొనిచని, 67

ఆ పర్వతమున సంచరించుచు చూడదగిన మునులను నల్లగఱిక చిగుళ్ళను భుజించుచు వనమున నిటునటు తిరుగుచున్న జింకలను 68

జింకపిల్లలను, మేఘములనుబోలి తెల్లని దంతములు కల ఏనుగులును69

ఒక శిఖరమునుండి మరియొక శిఖరమునకతివేగముగా దుముకుచున్న కోతులను మరియు అనేక విధములుగ విరాజిల్లు శిఖరమున, 70

చాలాకాలము చతుర్ముఖుని వాక్యములను తలంచు కొనుచు ఋషులతోగూడి,71

శ్రీమన్నారాయణ దర్శనలాలసులైయుండి యనేక పుష్కరుణులను 72

వైఢూర్యమువలె కాంతిగల నిర్మలోదకములుకల పుణ్య నదులను నిర్మల సరస్సులను దర్శించుచు, 73

ఆ పవిత్ర తీర్థములన్నిటి యందును స్నానము నాచరించి శ్రీమన్నారాయణుని పూజించెను. 74

## అగస్త్యాదీనాం కుమారధార స్నానమ్

ఏకదా తు స ధర్మాత్మా విచరన్ గిరిమూర్ధని ।
కౌమారీం మహతీం ధారాం పతన్తీం దదృశే మునిః ॥ 75

అత్యుచ్చగిరిపృష్ఠాత్తు కార్తికేయేన సేవితామ్ ।
తాం దృష్ట్వా విస్మయాఽఽవిష్టః సర్వపాపహరాం శుభామ్॥ 76

దేవర్షిసిద్ధమనుజైః సేవితాం పుణ్యకాంక్షిభిః ।
యత్ర సాని పతత్యుచ్చాత్ శిఖరాద్విమలోదకా ॥ 77

తటాకే విమలే దివ్యే పవిత్రే పాపనాశనే ।
యస్మిన్ వసతి రాజేన్ద్ర శమ్భుపుత్రః ప్రతాపవాన్ ॥ 78

దారుణం తప ఆస్థాయ ప్రీతయే మధుఘాతినః ।
దేవసేనాపతిః శ్రీమాన్ సుబ్రహ్మణ్యోఽఽసురార్దనః ॥ 79

త్రికాలమర్చయన్ విష్ణుం శ్రీనివాసం జగత్పతిమ్ ।
తస్మిన్ గత్వా మునీన్ద్రస్తు సరేన్ద్ర మునిభిస్సహ ॥ 80

ఆచమ్య ప్రయతో భూత్వా మమజ్జ సుసమాహితః ।
సర్వపాపహరే శుద్ధే తీర్థ తస్మిన్ సదాఽఽమలే ॥ 81

చిన్తయన్ దేవదేవేశం నారాయణమనామయమ్ ।
స్నాత్వా మునివరస్తస్మిన్ ఆచమ్య చ యథావిధి ॥ 82

దేవదేవం జగద్యోనిం వాసుదేవమధోక్షజమ్ ।
అర్చయామాస గోవిన్దం దివ్యైః పుష్పైః సుగన్ధిభిః ॥ 83

ఋషయశ్చ మహాత్మానః స్నాత్వా తస్మిన్ మహోదకే ।
అర్చయామాసురవ్యగ్రం దేవదేవం జనార్దనమ్ ॥ 84

సమాధాయ మనస్తస్మిన్ బ్రహ్మణ్యమితతేజసి ।
మనో నివేశ్య జగతా మీశ్వరే పురుషోత్తమే ॥ 85







## అగస్త్యుడు మున్నగు మహర్షులు కుమారధారలో స్నానమాచరించుట

అగస్త్యుడీవిధముగా సంచరించుచు నొకప్పుడు 75

మిక్కిలి యెత్తుగానున్న కొండనుండి పడుచున్నట్టియు, కుమారస్వామిచే సేవింపబడుచున్నట్టియు, పాపముల నన్నింటిని పోగొట్టజాలునట్టిదియు 76

దేవర్షులచేతను, సిద్ధులచేతను, పుణ్యమును సంపాదింప గోరు మనుష్యులచేతను సేవింపబడు కుమారధారను వీక్షించెను. ఆ పవిత్రజలముగల కుమారధార మిక్కిలి యెత్తగు శిఖరమునుండి, 77

నిర్మలమై, పవిత్రమై పాపహరమగు ఏ సరస్సున పడుచున్నదో శంకరుని పుత్రుడును, పరాక్రమవంతుడును, దేవ 78

సేనానాయకుడును, రాక్షస సంహర్తయునగు కుమార స్వామి శ్రీమన్నారాయణుని ప్రీతికై నెచట ఘోరతపము నాచరించుచు 79

మూడు వేళలయందును శ్రీనివాసుని పూజించుచుండెనో యట్టి యాధారదరికి సహదరులగు మునీశ్వరులతోనేగి 80

సకల పాపహరమును, పవిత్రమును, నిర్మలమునగు నా సరస్సున ఆచమనమాచరించి జితేంద్రియుడై నిర్మలచిత్తుడై 81

శ్రీమన్నారాయణుని ధ్యానించుచు స్నానమునాచరించి మరల ఆచమనమును యధాశాస్త్రముగా నొనరించి, 82

శ్రీమన్నారాయణుని పరిమళించుచున్న దివ్యమగు పుష్పములతో పూజించెను. 83

మహాత్ములగు మౌనీంద్రులును నా నిర్మల జలాశయమున స్నానమునాచరించి సావధానచిత్తులై శ్రీమన్నారాయణుని పూజించి 84

ఆ తేజోమూర్తియు, జగత్కర్తయు, పాపహరుడునగు శ్రీమన్నారాయణునియందు మనస్సునుంచి 85

నారాయణే జగద్ధామ్ని సర్వపాపహరే హరౌ ।
అథ తం వరదం విష్ణుం సర్వలోకనమస్కృతమ్ ॥ 86

ప్రణేముర్మునిశార్దూలాః వేఙ్కటాద్రినివాసినమ్ ।
ప్రణతార్తిహరం దేవం కృష్ణం సర్వేశ్వరం హరిమ్ ॥ 87

రమన్తం మాయయా సార్ధం అర్చయిత్వా సురోత్తమమ్।
యథాపూర్వం మునిశ్రేష్ఠః చచార గిరిమూర్ధని ॥ 88

విచరంశ్చ తతస్తత్ర తీర్థౌఘాన్ పాపనాశనాన్ ।
దేవదానవగన్ధర్వైః సిద్ధచారణపన్నగైః ॥ 89

ఋషిభిః వాలఖిల్యైశ్చ సేవితం పర్వతోత్తమమ్ ।
అగస్త్యో మునిభిస్తత్ర దదర్శ విమలం గిరిమ్ ॥ 90

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే అగస్త్యాది మహర్షికృత విష్వక్సేన తత్పరిషదాదిదర్శనం నామ ఏకోనత్రింశోఽధ్యాయః*

# అథ త్రింశోఽధ్యాయః

## అథ శ్రీవేఙ్కటాచలస్థ పుణ్యతీర్థవర్ణనమ్

జనకః :-
మునినా తేన దృష్టానాం అగస్త్యేన మహాత్మనా ।
నామాని తేషాం తీర్థానాం పర్వతేన్ద్రనివాసినామ్ ॥ 1

మాహాత్మ్యం చాపి సర్వేషాం పాపహానిం వదస్వ మే ।
యద్వా సమ్ప్రాప్యతే మర్త్యైః స్నాత్వా తేషు ఫలం మునే! ॥ 2

విస్తరేణైతదాశ్చర్యం వక్తుమర్హస్యశేషతః ।
శ్రోతుకామో హ్యహం బ్రహ్మన్ పృచ్ఛామి త్వాం తపోధన! ॥ 3







వరములనొసంగువాడును, సకల లోకవంద్యుడును 86

వేంకటాచల నివాసియు, ఆశ్రితుల కష్టముల పోగొట్టు వాడును, సకల జగత్ప్రభువును 87

శ్రీదేవితో విహరించువాడునగు ఆతనికి నమస్కరించి మునుపటివలెనే 88

పాపపరిహారములగు తీర్థరాజములను సేవించుచు దేవతలచేతను, రాక్షసులచేతను, గంధర్వులచేతను, సిద్ధచారణ నాగులచేతను 89

జటావల్కలధారులగు వాలఖిల్యులనబడు ఋషులచే సేవింపబడు పర్వతరాజమున మునీంద్రులతో సంచరించుచు నిర్మలమైన పర్వతమును గాంచెను. 90

*ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచల మహాత్మ్యమున అగస్త్యుడు మున్నగు మహర్షులు విష్వక్సేనుని యాతని పరిజనులను చూచుటయనెడు ఇరువది తొమ్మిదవ అధ్యాయము*

# ముప్పదియవ అధ్యాయము

## శ్రీవేంకటాచలమునందలి పుణ్యతీర్థములను వర్ణించుట

జనకుడు :-
అగస్త్యమహర్షిచే చూడబడినట్టియు, పర్వతరాజమున వెలసియున్న తీర్థములపేర్లను 1

వాటి మాహాత్మ్యమును, అవియొనర్చు పాపపరిహారమును, వానియందు స్నానమొనర్చుట వలన మునులకు కలుగు ఫలితమును 2

నాకు విస్తారముగా తెలియజేయుము; నాకు వినవలెనని యుండుటచే నిన్నడుగుచున్నాన'ని జనకుడు ప్రార్థించి యడుగగా 3

వామదేవః :-
శ్రూయతాం నృపతే వక్ష్యే యత్పృష్టోఽహమిహ త్వయా।
తీర్థానాం నామధేయాని మాహాత్మ్యఞ్చ తథాఽద్భుతమ్॥ 4

విస్తరాత్ నైతదాఖ్యాతుం శక్యం వర్షశతైరపి ।
సఙ్క్షేపేణ మయా త్వేతత్ కథ్యమానం నిశామయ ॥ 5

వారాహం వామనం సౌమ్యం దివ్యం పఞ్చనదం తథా।
శిలాతోయం మహాతీర్థం పాద్మం సౌరం తథాఽపరమ్॥ 6

పాపనాశనమైన్ద్రఞ్చ వాయవ్యం వారుణం తథా ।
బ్రహ్మతీర్థం తథాఽఘఘ్నం ఆగ్నేయం సర్వకామదమ్॥ 7

పఞ్చతీర్థం మహాపుణ్యం సర్వలోకేషు పూజితమ్ ।
గౌరీతీర్థఞ్చ విఖ్యాతం ఆశ్వినం పారమేశ్వరమ్ ॥ 8

చక్రతీర్థం మహాపుణ్యం శఙ్ఖతీర్థమతః పరమ్ ।
విజయం విమలఞ్చాపి శోకనాశనమేవ చ ॥ 9

మాత్స్యం కౌర్మం తథా దివ్యం గారుడం పాణ్డవం తథా।
మాయామయం మహాతీర్థం కాణ్డవం కాహలం తథా ॥ 10

దాడిమం మధురఞ్చాపి సర్వపాపప్రణాశనమ్ ।
తీర్థాన్యేతాని పుణ్యాని విద్యన్తే వేఙ్కటాచలే ॥ 11

## అథ కపిలతీర్థ పశ్చిమభాగస్థపఞ్చతీర్థమాహాత్మ్యమ్

జనకః :-
పఞ్చతీర్థమితి ప్రోక్తం యత్త్వయా మునిసత్తమ ।
తన్మే బ్రూహి మహాభాగ! శ్రోతుమిచ్ఛామి తత్త్వతః ॥ 12

వామదేవః :-
కాపిలం నామ యత్తీర్థం తస్య పశ్చిమభాగతః ।
'పఞ్చతీర్థ' మితి ఖ్యాతం పావనం పుణ్యవర్ధనమ్ ॥ 13







వామదేవుడిట్లు చెప్పసాగెను. జనక మహారాజా! నీవడిగిన దానిని చెప్పెదను. తీర్థముల పేర్లను ఆశ్చర్యకరమైన మహాత్మ్యమును, 4

వందలకొలది సంవత్సరములకైనను విస్తారముగా చెప్పనలవికాదు. నేను సంగ్రహముగా తెలిపెదను. వినుము. 5

1) వారాహము, 2) వామనము, 3) సౌమ్యము, 4) పంచనదము, 5) శిలాతోయము, 6) మహాతీర్థము, 7) పద్మ సరోవరము 8) 6

9) పాపనాశనము, 10) ఇంద్రము, 11) వాయవ్యము, 12) వారుణము, 13) బ్రహ్మతీర్థము, 14) అఘఘ్నము, 15) ఆగ్నేయము, 16) సర్వకామదము 7

17) పంచతీర్థము, 18) గౌరీతీర్థము, 19) ఆశ్వినము, 20) పారమేశ్వరము 8

21) చక్రతీర్థము, 22) శంఖతీర్థము, 23) విజయము, 24) విమలము, 25) శోకనాశనము 9

26) మత్స్యము, 27) కౌర్మము, 28) గారుడము, 29) పాండవము, 30) మాయామయము, 31) మహాతీర్థము, 32) కాండవము, 33) కాహలము 10

34) దాడిమము, 35) మధురమను నీ తీర్థములు శ్రీవేంకటాచలముననున్నవి. 11

## కపిలతీర్థమునకు పడమటి భాగముననున్న పంచతీర్థముయొక్క మాహాత్మ్యము

జనకుడు :-
పుణ్యచరితా! పంచతీర్థమని మీరు చెప్పిన దానిని గూర్చి నాకు వినవలెననియున్నది. దానిని బాగుగా తెలుపుడని జనకమహారాజు కోరగా వామదేవుడిట్లు తెలిపెను. 12

వాసుదేవ్వుడు :-
కపిలతీర్థమునకు పడమటి భాగమున పరమపవిత్రమై పుణ్యమును వృద్ధిపొందించు పంచతీర్థముకలదు. 13

విప్రక్షత్రియవిట్శూద్రా యే చాన్యాః పాపయోనయః ।
తేషాం క్రమేణ తీర్థాని పఞ్చైతాని నరోత్తమ! ॥ 14

దేవాస్తత్ర తపస్యన్తి పఞ్చజాత్యభిమానినః ।
వసన్తి కాపిలం లిఙ్గం పశ్యన్తః పరయా ముదా ॥ 15

వరాహరూపిణం దేవం అఞ్జనాద్రినివాసినమ్ ।
అర్చయన్తః స్తువన్తశ్చ సదా తద్భావభావితాః ॥ 16

"ఉపరి ప్రథమం తీర్థం బ్రాహ్మణానాం శుభోదకమ్ ।
సద్యః సిద్ధికరం తేషాం స్నానపానజపాదిభిః ॥ 17

తస్యాధస్తాన్మహాతీర్థం క్షత్రియాణామభీష్టదమ్ ।
అనన్తరఞ్చ వైశ్యానాం తీర్థమాశు ఫలప్రదమ్ ॥ 18

తస్య త్వనన్తరం తీర్థం శూద్రాణామఘనాశనమ్ ।
చతుర్ణామప్యధస్తాత్తు చణ్డాలానాం చ పాపినామ్ ॥ 19

తీర్థం పర్వతమూలే తు సద్యః పాపనిబర్హణమ్ ।
వారాహరూపీ భగవన్ విష్ణుర్భక్తానుకమ్పయా ॥ 20

తేషు పఞ్చసు తీర్థేషు సాన్నిధ్యం కురుతే సదా ।
వర్ణాశ్రమాణామాచార వైకల్యం నాశయత్యహో ॥ 21

తేషామన్యతమం తీర్థం సేవమానో నరో నృప ।
తాంస్తాంశ్చ సమవాప్నోతి కామాంస్తీర్థప్రభావతః ॥ 22

ప్రసాదాత్తస్య దేవస్య ప్రాప్నోతి శుభముత్తమమ్ ।
తీర్థాన్యేతాని సమ్భూయ వర్తన్తే పర్వతోత్తమే ॥ 23

నద్యః సమస్తాః పాపఘ్న్యః తాసాం సఙ్ఖ్యా న విద్యతే ।
తథాఽపి శృణు వక్ష్యామి షట్షష్టిః కోటయస్తథా ॥ 24





బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులును, అంతిమజాతివారగు పాపాత్ములునునను వీరికై పంచతీర్థములు కలవు. 14

అచ్చట నైదుజాతులవారికభిమానులగు దేవతలును మిక్కిలి సంతోషముతో కపిలలింగమును దర్శించుచు 15

అంజనాచలమున నివసించు వరాహరూపధారియగు శ్రీమన్నారాయణునియందు లగ్నచిత్తులై ఆతనినర్చించుచు కీర్తించుచు తపమొనరించుచున్నారు. 16

పైనున్న మొదటిపుణ్యతీర్థము బ్రాహ్మణుల కొఱకై యున్నది. ఆ తీర్థమున స్నానమొనరించినను ఆ తీర్థమును త్రాగినను ఆ తీరమున స్నానమొనరించినను బ్రాహ్మణు లకు వెంటనే ఫలము సిద్ధించును. 17

దాని క్రింద క్షత్రియులకు వరములనొసంగు మహాతీర్థము కలదు. దానిక్రింద వైశ్యులకు ఫలమునొసంగు తీర్థము కలదు. 18

దాని క్రింద పాపపరిహారము నాశించుశూద్రుల కుపయోగించు తీర్థము కలదు. ఈ నాలుగు తీర్థముల క్రింద పాపాత్ములను చండాలురకు 19

వెంటనే పాపములను పారద్రోలు తీర్థరాజము కలదు. వరాహరూపుడగు భగవంతుడు భక్తులయందలి దయతో 20

నా పంచతీర్థములలో జాతుల యొక్కయు నాశ్రమముల యొక్కయు అపార దోషములను నశింపజేయుచు నివసించుచున్నాడు. 21

మనుష్యుడు వాటిలోనే తీర్థమును సేవించినను నా తీర్థప్రభావముననాయా ఫలితములనందగలుగుచున్నాడు. 22

ఆ శ్రీమన్నారాయణుని అనుగ్రహమున శుభముల నందుచున్నాడు. ఈ తీర్థములన్నియు ఈ పర్వతరాజమున వెలసియున్నవి. 23

నదులన్నియు పాపహరములే, అవి యిన్నియని లెక్కింప వీలుపడదు. అయినను అరువది యారుకోట్లు మాత్రమని చెప్పవచ్చును. 24

నారాయణాచలే తస్మిన్ అఞ్జనాఖ్యే నగోత్తమే ।
దేవర్షిసిద్ధగన్ధర్వ యక్షరాక్షసపన్నగైః ॥ 25

గుహ్యవిద్యాధరైశ్చాపి హ్యప్సరోభిస్సమన్తతః ।
కిన్నరైర్గరుడైశ్చా పి దేవైర్దేవాధిపైరపి ॥ 26

ఏవమాద్యైస్తథాఽన్యైశ్చ సేవితాః పుణ్యకాఙ్క్షిభిః ।
తీర్థాని తేషాం మాహాత్మ్యం గదితుం నైవ శక్యతే ॥ 27

యస్మిన్ యస్మిన్ గిరేశ్శృఙ్గే వారి సన్దృశ్యతే శుభమ్ ।
తదద్భుతం మహాపుణ్యం తీర్థేభ్యః సమ్భవం నృప ॥ 28

తేషు తేషు చ తీర్థేషు స్నాత్వా స్నాత్వా బుధో జనః ।
ఆభ్యన్తరవిశుద్ధ్యర్థం విచరేత్ సుసమాహితః ॥ 29

వామదేవః :-
పునరత్ర ప్రవక్ష్యామి తీర్థాని మునిసత్తమ।
యాని తాని తు సర్వాణి శృణుష్వైకమనా విభో ॥ 30

### అథ స్వామిపుష్కరిణ్యాదిసర్వతీర్థమాహాత్మ్యవర్ణనమ్

పర్వతస్యోత్తరే భాగే పుణ్యతీర్థాని మే శృణు ।
సర్వదోషప్రశమనం గిరిరూపమతః పరమ్ ॥ 31

శాలివాహం తథా చాన్యత్ రోగఘ్నం శాన్తమేవ చ।
సర్వదుఃఖప్రశమనం కృష్ణనిధ్యానమేవ చ ॥ 32

స్వామితీర్థం మహాపుణ్యం సర్వపాపప్రణాశనమ్ ।
యస్య తీరే జగన్నాథో రమతే రమయా సహ ॥ 33

విశ్రుతం సర్వలోకేషు విశేషేణ నృపాత్మజ! ।
పాండురాభ్రఘనప్రఖ్యైః రాజహంసైర్నిషేవితమ్ ॥ 34

కోకిలైశ్చ తథా మత్తైః చక్రవాకైశ్చ శోభనైః ।
ద్రుమైర్నానావిధైశ్చాపి పుష్పభారనిపీడితైః ॥ 35







అందుకొన్ని నారాయణాద్రియందును కొన్ని అంజనాద్రి యందునుకలవు. దేవర్షి, సిద్ధ, గంధర్వ, యక్ష, రాక్షస, నాగ, 25

గుహ్య, విద్యాధర, అప్సర, కిన్నర, గరడు దేవదేవేంద్రులు 26

మొదలగు పుణ్యమును కోరువారలచే సేవింపబడు తీర్థములు కలవు. కానివాటి మాహాత్మ్యము వర్ణింపశక్యము కాదు. 27

ప్రతిపర్వతమున ఏ జలముకన్పించినను ఆశ్చర్యకరమును, మహాపవిత్రమునగు ఆజలరాజమాతీర్థములలో పుట్టినదే. 28

ప్రాజ్ఞుడా తీర్థములయందు స్నానమాచరించి మనశ్శుద్ధికై నిర్మలచిత్తముతో నచటనే సంచరించుచుండవలెను. 29

**వామదేవుడు:**
ఇంకను ఈ పర్వతరాజమునందలి తీర్థములను గూర్చి తెలిపెదను. సావధానముగా వినుము. 30

### స్వామి పుష్కరిణి మున్నగు సకల తీర్థముల మాహాత్మ్యమును వర్ణించుట

పర్వతమున కుత్తర దిశయందుగల పుణ్యతీర్థములను చెప్పెదను వినుము. ఈ పర్వతము సకల దోషములను పోగొట్టును. 31

1) శాలివాహనము, 2) రోగఘ్నము, 3) శాంతము, 4) సకలదుఃఖప్రశము, 5) కృష్ణనిధ్యానము 32

6) స్వామితీర్థము. ఇది మహాపుణ్యప్రదము. సకల పాపహరము. దీని తీరమున శ్రీనివాసుడు లక్ష్మీదేవితో విహరించుచుండును. 33

దీనికీర్తి ముల్లోకముల యందును వ్యాపించి యున్నది. తెల్లని మేఘములవలె విలసిల్లు రాజహంసలచే సేవింప బడునదియు, 34

మత్తెక్కిన కోకిలలచేతను, చక్రవాకములచేతను, చక్కగా పుష్పించివాటి భారముచే వంగిన పలువిధ వృక్షజాలముల చేతను, 35

తోయార్థమాపతద్భిశ్చ శైలేన్ద్రసదృశైర్గజైః ।
ఋక్షైః సింహైర్వరాహైశ్చ వృకైశ్చ హరిణైః శివైః ॥ 36

ఏవమాద్యైస్తథాన్యైశ్చ లోలితం విమలోదకమ్ ।
ధనుఃశతేన విస్తీర్ణం చన్ద్రకాన్తామలోదకమ్ ॥ 37

ముఖ్యాన్యేతాని రాజేన్ద్ర! తీర్థాని కథితాని తే ।
సర్వతీర్థాని కథితుం న శక్యం నృపసత్తమ! ॥ 38

ఉద్దేశతస్తవోక్తాని నారాయణమహీధరే ।
యా మయా భవతః ప్రోక్తా 'స్వామిపుష్కరిణీ' శుభా ॥ 39

తస్యాః ప్రభావమతులం ససురైరపి మానుషైః ।
వక్తుం న శక్యతే చాపి యస్యాస్తీరే హరిః స్వయమ్ ॥ 40

రమతే హ్యధికం తస్మిన్ నారాయణగిరావపి ।
యాం గత్వా సర్వపాపఘ్నీం దేవర్షిగణసేవితామ్ ॥ 41

విశ్రుతాం సర్వలోకేషు పూజితాం త్రిదశైరపి ।
అనేకబహుసాహస్రైః పాతకైరపి సంవృతః ॥ 42

నరస్తేభ్యః సమస్తేభ్యః పాపేభ్యోఽపి ప్రముచ్యతే ।
సాక్షాన్నారాయణస్యాద్రేః సర్వలోకవిమోహినీ ॥ 43

సర్వదోషప్రశమనీ మాయైషా పరమేశ్వరీ ।
వరిష్ఠా సర్వతీర్థేభ్యః స్వామిపుష్కరిణీ నృప! ॥ 44

యే నరాః ప్రాతరుత్థాయ 'స్వామిపుష్కరిణీ' తి వై ।
కీర్తయన్తి మహాత్మానః తే యాన్తి పరమాం గతిమ్ ॥ 45

తస్యాం స్నాత్వా చ తద్వారి దృష్ట్వా చ మహదద్భుతమ్।
సర్వపాపవినిర్ముక్తాః సర్వశోకవివర్జితాః ॥ 46

విమానం దివ్యమారుహ్య వ్రజన్తి త్రిదశాలయమ్ ।
యే చాప్యస్యాస్తథా వారి పిబన్తి మిథిలాధిప! ॥ 47





నీటిని త్రాగవలెనని వచ్చిన పర్వతరాజములవంటి ఏనుగులతోను, ఎలుగుగొడ్డులు,
సింహములు, వరాహములు, తోడేళ్ళు, జింకలు, నక్కలు 36

మొదలగు వాటిచే సందడింపజేయబడుచున్నదియు, నిర్మల జలముకలదియు,
నూరుధనువుల నిడివికలదియూ. చంద్రకాంత మణులవలె స్వచ్ఛమగు
నీరుకలదియునగు స్వామిపుష్కరిణి చాల ప్రఖ్యాతిని గాంచియున్నది. 37

రాజేన్ద్రా! ప్రధానమగు తీర్థములను తెలిపితిని. తీర్థముల నన్నిటిని గూర్చి
తెలుపశక్యముకాదు. 38

నారాయణ పర్వతమందున్న కొన్నిటిని మాత్రమే తెలిపితిని. నేను 'స్వామిపుష్కరిణి'ని
గూర్చి తెలిపితిని కదా! 39

దాని ప్రభావమును దేవతలుగాని మనుజులుగాని చెప్పజాలరు. ఆ స్వామిపుష్కరిణి
తీరమున శ్రీమన్నారాయణుడు స్వయముగ (స్వస్వరూపముతో) 40

శ్రీదేవితో విహరించుచుండును. అట్టి సకల పాపములను పరిహరించునదియు
దేవర్షి సమూహములతో సేవింప బడునదియు, 41

ముల్లోకములయందు ప్రఖ్యాతిగాంచినదియు, దేవతల చేతను పూజింపబడునదియు,
అనేకవేల పాపములు నొనరించిన 42

మనుజుడైన నా పాపములనుండి విముక్తుడగును, నారాయణాద్రియందలి
సర్వలోకములను మోహింప జేయునదియు, 43

సకలదోషములను నశింపజేయునదియు పరమేశ్వరుని ఆశ్చర్య విచిత్రశక్తి
రూపిణియునగు ఈ స్వామిపుష్కరిణి, తీర్థములన్నిటికంటె శ్రేష్ఠమైనది. 44

ప్రాతఃకాలమున మేల్కాంచినంతనే 'స్వామి పుష్కరిణి'యని స్తుతించిన
ప్రాజ్ఞులుత్తమగతిని పొందుదురు. 45

ఆ పుష్కరిణిలో స్నానమాచరించి ఆ నీటిని సేవించిన వారు సకల పాపవిదూరులై
దుఃఖములన్నియు నశించి 46

దివ్యమగు విమానముపైనెక్కి స్వర్గమున కేగుదురు. స్వామి పుష్కరిణి తీర్థమును
త్రాగినవారు 47

అనేక బహుసాహస్రైః పాతకైశ్చాపి సంయుతాః ।
నరాస్తేభ్యో విముచ్యన్తే పాపేభ్యః పాపకృత్తమాః ॥ 48

ముచ్యన్తే రోగిణో రోగాత్ ముచ్యన్తేఽసుఖినోఽసుఖాత్।
ముచ్యన్తే మోహమాపన్నాః నరా మోహాన్నరాధిప! ॥ 49

శోకసాగరమాపన్నాః ముచ్యన్తే శోకసాగరాత్ ।
సంసారదుఃఖతాపార్తాః పురుషా ధ్వస్తమానసాః ॥ 50

తాం సమాశ్రిత్య తద్బ్రహ్మ ప్రాప్నువన్తి సదాఽమలమ్ ।
యా పురా దేవదేవేన విష్ణునా ప్రభవిష్ణునా ॥ 51

బ్రహ్మణా లోకనాథేన ప్రభుణాఽవ్యక్తరూపిణా ।
గఙ్గాద్యైః సకలైస్తీర్థైః సర్వపాపప్రణాశనైః ॥ 52

ప్రోక్తా సమేతి దేవేన మేఘగమ్భీరయా గిరా ।
శృణ్వతాం సర్వదేవానాం ఋషీణాఞ్చ తథా నృప! ॥ 53

జనకః:-

కథం ప్రోక్తా పురా బ్రహ్మన్! స్వామిపుష్కరిణీ శుభా ।
గఙ్గాద్యైః సకలైస్తీర్థైః సమేతి హరిణా పురా ॥ 54

ఏతద్బ్రహ్మన్ మహాభాగ! యాథార్థ్యేనాద్య శంస మే ।
ఏతచ్ఛ్రోతుమిహేచ్ఛామి త్వత్తోఽహం మునిపుఙ్గవ॥ 55

శతానన్దః :-
ఏవం పృష్టస్తదా తేన జనకేన మహాత్మనా ।
మునిః ప్రాహ నరేన్ద్రం తం 'వక్ష్యేఽహం శ్రూయతా'మితి ॥ 56

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
స్వామిపుష్కరిణ్యాది సర్వతీర్థమాహాత్మ్యవర్ణనం నామ త్రింశోఽధ్యాయః







ఎన్నివేల పాపముల నొనర్చిన పాపులైనను వారా పాపములనుండి విముక్తులగుదురు. 48

రోగగ్రస్తులు రోగములనుండి వారు దుఃఖమును చెందువారు కష్టములనుండి విడివడుదురు. మోహము నందిన వారామోహమును పరిత్యజింతురు. 49

దుఃఖసాగరమునందు మునింగిన వారు దుఃఖమునుండి బయటపడుదురు. సంసారదుఃఖసంతప్తులై వికలమనస్కు లగు మనుజులు 50

స్వామిపుష్కరిణి ఆశ్రయించి ఆ శుద్ధానందరూపుడగు పరబ్రహ్మను పొందుదురు. పూర్వము దేవాదిదేవుడును సమర్థుడును లోకనాథుడును, ఇంద్రియాతీతుడుననగు శ్రీమన్నారాయణునిచేతను 51

మేఘగర్జనమును బోలిన స్వరముతో దేవతలందరును, ఋషీంద్రులందరును వినుచుండ 52

పాపములన్నిటిని పారద్రోలు గంగాది సకల తీర్థములతోను స్వామి పుష్కరిణి సమానమైనదని చెప్పబడినది. 53

**జనకుడు :-**
అని వామదేవుడు తెలుపగనే జనక మహర్షి 'వామదేవా! మున్ను శ్రీమన్నారాయణుడు గంగాది సకల తీర్థములతో స్వామి పుష్కరిణి సమానమైనద'ని యెట్లు చెప్పెనో54

దానిని జరిగిన దానిని జరిగినట్లే నాకెఱింగింపుము. నాకు నీవలన వినవలెననియున్నద'ని యడిగెను. 55

**శతానందుడు :-**
మహాత్ముడగు జనకుడపుడిట్లడుగగా వామదేవుడట్లే తెలిపెదను వినుమ'ని చెప్పుటకు ప్రారంభించెను. 56

**ఇది శ్రీవామనపురాణమున క్షేత్రఖండమున**
**శ్రీవేంకటాచల మహాత్మ్యమున స్వామి పుష్కరిణి మున్నగు**
**సకల తీర్థమాహాత్మ్యములను వర్ణించుటయనెడు ముప్పదియవ అధ్యాయము**

# అథ ఏకత్రింశోఽధ్యాయః

## అథ శంఖాఖ్యనృప వృత్తాన్తః

వామదేవః :-

శఙ్ఖో నామ పురా రాజా రాజన్ ఆసీత్ మహాద్యుతిః ।
హైహయానాం కులే జాతః కర్మణా విశ్రుతో భువి ॥ 1

శ్రుతస్య బలినో రాజ్ఞః పుత్రః పరపురఞ్జయః ।
సోఽన్వశాసన్మహీం కృత్స్నాం సశైలవనకాననామ్ ॥ 2

సోఽభవత్ భగవద్భక్తః ప్రహ్లాదేన సమో భువి ।
గుణై స్సర్వైః సమాయుక్తః శ్రీమాన్ పరమధార్మికః ॥ 3

సోఽయజత్ సర్వభూతేశం అశ్వమేధాదిభిర్మఖైః ।
నారాయణం జగన్నాథం ప్రణతార్తిహరం హరిమ్ ॥ 4

అదదాత్ భక్తిమాన్ దేవే దక్షిణాశ్చ సహస్రశః ।
సర్వేషు తేషు యజ్ఞేషు ప్రీతయే మధుఘాతినః ॥ 5

న చాద్రాక్షిత్స తైర్యజ్ఞైః భగవన్తం సనాతనమ్ ।
నారాయణం నృపాచిన్త్యం పుణ్డరీకనిభేక్షణమ్ ॥ 6

ద్రష్టుం తమజరం దేవం కృతవానపి తాన్మఖాన్ ।
శ్రద్ధయా పరయా యుక్తో వివిధైర్భూరిదక్షిణైః ॥ 7

సోఽభవత్ దుఃఖసన్తప్తః తతోఽపశ్యజ్జనార్దనమ్ ।
భక్తిభావేన మనసా చేష్ట్వా సర్వమఖైరపి ॥ 8

### స్వామిపుష్కరిణ్యా భగవదుక్త గంగాద్యశేష పుణ్యతీర్థసామ్యమ్

ఏకదా తు మహాత్మానం భూపతే భూపతిం విభుః ।
అన్తర్హితో జగాదైవం భగవాన్ పురుషోత్తమః ॥ 9







# ముప్పది యొకటవ అధ్యాయము

## శంఖ నృపతి వృత్తాంతము

వామదేవుడు :-

పూర్వము గొప్ప తేజశ్శాలియగు శంఖుడను రాజు హైహయకులమున పుట్టి యుండెను. అతడు తనధర్మ కృత్యములచే భూలోకమున ప్రసిద్ధినొందెను. 1

అతని తండ్రిపేరు శ్రుతుడు. ఆ శత్రుపురవిజేతయగు శంఖుడు పర్వతములతోను, వనములతోను, అడవుల తోను కూడిన భూమినంతను పాలించెను. 2

అతడు భూమిపై ప్రహ్లాదునివలె భగవద్భక్తుడై సకల సద్గుణవంతుడై పరమధార్మికుడై యుండి, 3

ఆర్తత్రాణపరాయణుడును జగదీశ్వరుడునగు శ్రీమన్నారాయణుని అశ్వమేధాదియజ్ఞములతో పూజించెను. 4

ఆ యజ్ఞములయందనేక వేల దక్షిణలను శ్రీమన్నారాయ ణుని అశ్వమేధాది యజ్ఞములతో పూజించెను. 5

యజ్ఞముల నెన్నిటినో భక్త్యతిశయముతో పలువిధములగు పెక్కు దక్షిణలతో నొనరించియు, కమలాక్షుడును. లౌకికవస్తువులతో పోల్చి యెఱుంగరానట్టియు, భావవికారములు లేనట్టియు, ప్రకాశించునట్టి పురాణ పురుషుడగు నారాయణుని దర్శించలేకపోయెను. (6,7)

అందుచే మిక్కిలి దుఃఖముచే క్రుంగిపోవుచునుండెను. అట్టి పరితాపముతోను భక్తిభరిత అంతఃకరణతోను పెక్కు యజ్ఞములనాచరించి, కొంతకాలమునకు నారాయణుని గాంచగల్గెను. 8

### స్వామిపుష్కరిణికి గంగానది మున్నగు పుణ్యనదుల సామ్యమును భగవంతుడు తెలుపుట

ఇట్లుండ ఒకనాడు శ్రీమన్నారాయణుడు శంఖనృపతి, 9

తస్య దుఃఖం సమాలోక్య వాసుదేవో మహీపతే ।
శృణ్వతాం సర్వభూతానాం మేఘగమ్భీరయా గిరా ॥ 10

నారాయణగిరౌ మాం త్వం ద్రక్ష్యసే హే మహీపతే ।
భక్తిభావేన మనసా తపస్తప్త్వా సుదుశ్చరమ్ ॥ 11

తత్ర పుష్కరిణీ దివ్యా విమలా పాపహారిణీ ।
ధనుఃశతపరీణాహా వైఢూర్యవిమలోదకా ॥ 12

త్రైలోక్య విశ్రుతాపుణ్యా 'స్వామిపుష్కరిణీ' తివై।
గంగాద్యైః సకలైస్తీర్థైః సా సమా విమలోదకా ॥ 13

తస్యాం స్నాత్వా భవిష్యన్తి నరాః పాపవివర్జితాః ।
తస్యాస్తీరే మహాపుణ్యే పుష్కరిణ్యాం నృపాత్మజ ॥ 14

మహతా తపసా యుక్తః తిష్ఠ త్వం సుసమాహితః ।
వత్సరాణాం సహస్రే తు సమతీతే మహామునిః ॥ 15

ఆయాస్యతి మహాతేజాః అగస్త్యో మునిభిస్సహ ।
అనేకశతసాహస్రైః పరీతస్తం మహీధరమ్ ॥ 16

ద్రష్టుకామశ్చ మాం విప్రో విచరన్ గిరిమూర్ధని ।
వహన్ మయి పరాం భక్తిం సర్వబ్రహ్మవిదాం వరః ॥ 17

ఆగతేఽథ మునౌ తస్మిన్ అచిరేణైవ మాం నృప ।
ద్రష్టాఽసి మత్ప్రసాదేన తేన సార్ధం మహాత్మనా ॥ 18

త్వయా న శోకః కర్తవ్యో దాస్యే తవ యథేప్సితమ్ ।
మా విషాదం కృథా వీర వగచ్ఛ త్వం తం మహీధరమ్॥ 19

వామదేవః :-
ఏవం పురా హి భగవాన్ గఙ్గాద్యైః సామ్యమాదిశత్।
దేవదేవో జగన్నాథః స్వామిపుష్కరిణీం ప్రతి ॥ 20







దుఃఖమును గాంచి తానాతనికి కనుపించకనే అందర కును వినపడునటుల మేఘగంభీరగర్జనముతో 10

ఓ రాజా! నీవు నారాయణాద్రియందు భక్తికలిగి ఘోరతపము నాచరింతువేని11

నిర్మలమై పాపహరమొనర్చునదై నూరు ధనువుల నిడివికలదై వైఢూర్యములవంటి నిర్మల జలముకలదై. 12

ముల్లోకములయందు 'స్వామిపుష్కరిణి'యని ప్రసిద్ధినొంది గంగాది సకల పుణ్యనదులతో సమానమగు నిర్మలోదకము కలదై 13

తనలో స్నానమొనరించిన వారి పాపములను పోగొట్టునదైన పుష్కరిణీ తీరమున

గొప్పతపము నాచరించి నిర్మలచిత్తముతో నుండుము. వేయి సంవత్సరములు గడచినంతనే 15

మహాతేజశ్శాలియగు అగస్త్యుడు వందలకొలది మునీంద్రులతో చుట్టుకొనబడినవాడై

నన్ను చూడవలెనను కోరికతో పర్వతమున సంచరించుచు నాయందు నిశ్చల భక్తియుక్తుడై 17

రాగలడు. నీవు నాయనుగ్రహముచే త్వరలోనే ఆమహాత్మునితో గూడ నన్ను దర్శింపగలవు. 18

నీవు 'దుఃఖింపవలదు. నీ కోరికను నెరవేర్తును. ఓ వీరుడా! ఏడవకుము. నీవాపర్వతము వద్దకు వెళ్ళుమ'ని 19

వామదేవుడు :-
ఇట్లు పూర్వము, దేవాదిదేవుడును లోకమునకు ప్రభువునగు శ్రీమన్నారాయణుడు స్వామి పుష్కరిణికి గంగానది నదులతో సామ్యమును తెలిపెను. 20

## భగవదుక్త్యా శంఖనృపకృతస్వామితీర్థతపః ప్రకారః

శఙ్ఖోఽపి నృపతిర్ధీమాన్ గదితం తస్య శార్ఙ్గిణః ।
నారాయణస్య దేవస్య విష్ణోరన్తర్హితస్య సః ॥ 21

నిశమ్య మధురం వాక్యం నరేన్ద్రోఽథ నరేశ్వర! ।
అభిషిచ్య సుతం వీరం మహేన్ద్రసమవిక్రమమ్ ॥ 22

సౌమ్యం పురుషశార్దూలం వజ్రపాణిమివాపరమ్ ।
నారాయణాలయం దివ్యం నారాయణగిరిం తదా ॥ 23

అభ్యగాత్ ద్రష్టుకామః స వాసుదేవం నరాధిప! ।
తత్ర గత్వా మహీపాలః స తేపే పరమం తపః ॥ 24

స్వామిపుష్కరిణీతీరే యథోక్తం పరమేష్ఠినా ।
విషయేభ్యః సమస్తేభ్యః సమాహృతమనోరథః ॥ 25

నివేశ్య చ మనస్తస్మిన్ పరే బ్రహ్మణి కేశవే ।
తపశ్చరంశ్చ విశ్వేశం అర్చయంశ్చ యథావిధి ॥ 26

వత్సరాణాం సహస్రన్తు సోఽభవన్నియతాత్మవాన్ ।
ఏవమేషా మహాపుణ్యా స్వామిపుష్కరిణీ శుభా ॥ 27

ఏనాం పురాతనీం పుణ్యాం సేవమానో న సీదతి ।
నరః సమస్తపాపైస్తు సంయుక్తోఽపి నరేశ్వర ॥ 28

యస్త్వేనాం సేవతే భక్త్యా స గచ్ఛేత్పరమాం గతిమ్ ।
దేవదేవప్రసాదేన కృష్ణస్య పరమాత్మనః ॥ 29

సకామాశ్చాపి సేవన్తే యే నరా నియతేన్ద్రియాః ।
స్వామిపుష్కరిణీమేనాం తాన్ కామానాప్నువన్తి హి ॥ 30

ఋషయో వాలఖిల్యాశ్చ సిద్ధాశ్చాపి సహస్రశః ।
అస్యాం స్నాత్వా జగన్నాథం అర్చయన్తి దినే దినే ॥ 31







## భగవదాజ్ఞచే శంఖనృపతి స్వామి పుష్కరిణీ తీరమున తపమాచరించిన విధము

బుద్ధిశాలియగు శంఖనృపతి శ్రీమన్నారాయణుడు తన యెదుట కానుపింపక తెలిపిన వాక్కులను, 21

శ్రవణానందముగా విని దేవేంద్రునితో సమానమగు పరాక్రమము కలవాడును,22

శాంతస్వరూపుడును, పురుషశ్రేష్ఠుడును, రెండవ దేవేంద్రుని వలెనున్న తన కుమారుని రాజ్యము నందభిషిక్తుని గావించి 23

శ్రీమన్నారాయణుని నివాసస్థానమగు నారాయణాద్రికేగి, 24

స్వామిపుష్కరిణీ తీరమున చతురాననుని యాజ్ఞను సారము శబ్దాది విషయముల యందాసక్తిని విడచి, 25

పరబ్రహ్మయగు శ్రీమన్నారాయణుని యందు మనస్సు నుండి శాస్త్రానుసారమాతనిని ధ్యానించుచు పూజించుచు 26

వేయి సంవత్సరములు మనోనిగ్రహముతో గొప్ప తపమాచరించెను. 27

ఇట్లే పరమపవిత్రమును, ప్రాచీనమగు నదియు పుణ్యప్రదమగు స్వామి పుష్కరిణిననుదినమును సేవించిన మనుజుడత్యధిక పాపములనాచరించినను ఆ పాపములచే బాధనొందదు. 28

స్వామిపుష్కరిణిని భక్తితో సేవించువారు శ్రీమన్నారాయ ణునియనుగ్రహముచే ఉత్తమతినందుదురు. 29

కోరికలుగల మనుజులింద్రియనిగ్రహము కలిగి స్వామి పుష్కరిణిని సేవించిననెట్టి కోరికలనైన బడయజాలుదురు. 30

ఋషులును వాలఖిల్యులును సిద్ధులు అనేకమంది స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి ప్రతిదినమునను శ్రీనివాసుని పూజింతురు. 31

అస్యాస్తీరం సమాగమ్య గన్ధర్వాంశ్చ సహస్రశః ।
ప్రసాదయన్తో దేవేశం సుస్వరం బహు కిన్నరాః ॥ 32

గాయన్తి వివిధైర్దివ్యైః కర్మభిస్తమహర్నిశమ్ ।
నృత్యన్త్యప్సరసశ్చా పి గాయన్తి శుభలోచనాః ।
ప్రసాదయన్త్యో దేవేశం దివారాత్రమతన్ద్రితాః ॥ 33

ఏషా మహాశ్చర్యతమా మహీపతే మహీతలే దేవగణైరభిష్టుతా ।
నారాయణాద్రిప్రవరం సమాశ్రితా నారాయణేనాప్యుదితా ప్రియేతి సా ॥ 34

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
స్వామిపుష్కరిణీమాహాత్మ్యవర్ణనం నామ ఏకత్రింశోఽధ్యాయః

## అథ ద్వాత్రింశోఽధ్యాయః

### స్వామిపుష్కరిణీ తీర్థే భగవన్తముద్దిశ్య అగస్త్యాది కృతతపశ్చిన్తా

**వామదేవః :-**

అగస్త్యోఽథ మునీన్ద్రస్తు నరేన్ద్రమునిభిస్సహ ।
ఏతాని తీర్థాని మునిః స్వామిపుష్కరిణీం వినా ॥ 1

మనః ప్రహ్లాదజననీం దృష్ట్వా హర్షముపాగమత్ ।
తేషు తేషు చ సర్వేషు తీర్థేషు శుభవారిషు ॥ 2

స్నాత్వా స్నాత్వా ప్రణమ్యేశం అర్చయామాస కేశవమ్ ।
మునయశ్చాపి తే సర్వే పరాం ప్రీతిముపాగతాః ॥ 3

దృష్ట్వా తీర్థాని పుణ్యాని శతశోఽథ సహస్రశః ।
తే చాపి తేషు తేష్వేవం స్నాత్వా స్నాత్వా ద్విజోత్తమాః ॥ 4

అర్చయామాసురవ్యగ్రా భగవన్తం సనాతనమ్ ।
అథ తై స్సహితై స్సర్వైః అగస్త్యో నియతాత్మవాన్ ॥ 5







అనేక వేలమంది గంధర్వులు స్వామి పుష్కరిణీ తీరమునకు వచ్చి శ్రీనివాసుని సేవింతురు. కిన్నరులు మృదుమధుర స్వరముతో గానము చేయుచు శ్రీనివాసునను గ్రహింపజేసుకొందురు. 32

అప్సరసలును పలువిధములుగ నాట్యమొనరించుచు గానమొనర్చుచు రాత్రింబవళ్ళు శ్రీమన్నారాయణుని సావధానులై సంప్రీతునొనర్చుచుందురు. 33

రాజా! స్వామి పుష్కరిణీనది భూలోకమున నుండి దేవగణములచే పూజింపబడుట అనునది మిక్కిలి ఆశ్చర్యావహమగు విషయము. ఈ స్వామి పుష్కరిణి నారాయణాద్రి యందుండుట శ్రీమన్నారాయణునిచే "తనకు మిక్కిలి ప్రియమైనద"ని చెప్పబడుట అనునదియు చాలా ఆశ్చర్యదాయకమగు విషయమేకదా! 34

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
స్వామి పుష్కరిణీ మాహాత్మ్యమును వర్ణించుటయనెడు ముప్పదియొకటవ అధ్యాయము.

## ముప్పదిరెండవ అధ్యాయము

### అగస్త్యుడు మున్నగువారు శ్రీమన్నారాయణునిగూర్చి స్వామిపుష్కరిణీతీరమున తపమొనరించుట

**వామదేవుడు :-**

జనకమహారాజా! అగస్త్యమహర్షి మునీంద్రులతో గూడ 1

మనస్సునకాహ్లాదమును కలిగించు స్వామి పుష్కరిణిని తక్క తక్కిన వాటినన్నిటిని దర్శించి సంతసమునందుచు పవిత్రోదకముగల తీర్థరాజములన్నిటియందును, 2

స్నానము నాచరించి యాచరించి శ్రియఃపతిని పూజించెను. మునులందరును మిక్కిలి సంతసించిరి. 3

మునీంద్రులును పవిత్రములగు వందలకొలది వేలకొలది తీర్థములను సేవించి ఆయా తీర్థములయందు స్నానము నాచరించి ఆచరించి, 4

నిర్మల చిత్తముతో పురాణపురుషునారాధించిరి. అంతట నింద్రియనిగ్రహముగల అగస్త్యమౌనీంద్రుడు, 5

అర్చయిత్వా జగన్నాథం అభ్యగాత్ పురుషోత్తమమ్ ।
ద్రష్టుకామో మహీపాల భూతభవ్యభవత్ప్రభుమ్ ॥ 6

ఆదిదేవం విశాలాక్షం కృష్ణమక్లిష్టకారిణమ్ ।
మునీన్ద్రః పరమాయత్తో విచరన్ గిరిమూర్ధని ॥ 7

కాలేన మహతా చాపి నాద్రాక్షీత్ పురుషోత్తమమ్ ।
స్రష్టారమీశ్వరం దేవం సర్వలోకపరాయణమ్ ॥ 8

దుఃఖేన మహతాఽఽవిష్టో మునీన్ద్రో మునిభిస్సహ ।
నిషసాద తతో భూప! కస్మింశ్చిత్ గిరిగహ్వరే ॥ 9

భూధరం సర్వతః పశ్యన్ కిమేత దితి చిన్తయన్ ।
యత్పురా బ్రహ్మణా పోక్తం 'ద్రష్టాఽసీ' తి సురేశ్వరమ్ ॥ 10

తచ్చాపి సంస్మరన్ వాక్యం నిషసాద సుదఃఖితః ।
ఋషయశ్చాపి దుఃఖార్తా హ్యపశ్యన్తః సురేశ్వరమ్ ॥ 11

పరివార్య మునీన్ద్రం తం నిషేదురవనీపతే! ।
రాజంస్తేషాం మునీన్ద్రాణాం చరతాం తత్ర భూధరే ॥ 12

వేఙ్కటాఖ్యేఽభ్యగాత్పుణ్యే వర్షాణామధికం శతమ్ ।
తతస్తేషూపవిష్టేషు మునీన్ద్రేషు మహీధరే ॥ 13

## భగవత్సేవార్థం వేఙ్కటాచలం ప్రతి గురుశుక్రాద్యాగమనమ్

ఆజగ్ముః శిఖరే తస్మిన్ ద్రుమఖణ్డవిభూషితే ।
బృహస్పతిశ్చ భగవాన్ శుక్రశ్చాపి తథాఽఽత్మవాన్॥ 14

తథా చ భగవద్భక్తో రాజోపరిచరో వసుః ।
సాన్నిధ్యం కురుతే యస్య సదా కృష్ణో మహీపతే! ॥ 15







శ్రియఃపతి నారాధించి మూడుకాలములయందుండు సమస్త పదార్థములకును శేషియగువాడును, 6

ఆదిదేవుడును, పద్మపత్రనేత్రుడును, సృష్ట్యాది వ్యాపారముల నవలీలగ నొనరించువాడునునగు శ్రియఃపతిని సేవించు కోరికతో పర్వతశిఖరమున తిరుగుచు 7

చాలాకాలము వరకు త్రివిధచేతనులకన్న ఉత్తముడును, సృష్టికర్తయు, సర్వనియంతయు సకల ప్రాణులకు ముఖ్యాధారుడగు ఆదిదేవునిగానక 8

మిక్కిలి దుఃఖించుచు మునీంద్రులతో గూడ నొక పర్వతగుహలో కూర్చొనియుండి,9

పర్వతమునంతటను విలోకించుచు 'ఇదియేమి'యని విచారించుచు మున్ను బ్రహ్మ 'నీవుచూచెదవు'యని సెలవిచ్చిన 10

వాక్యమును తలంచుచునుండెను. ఋషులును శ్రీమన్నారాయణ దర్శనము లభించకపోవుటంజేసి మిక్కిలి దుఃఖసంతప్తులై 11

అగస్త్యుని చుట్టుముట్టి కూర్చుండిరి. రాజా! ఇట్లు మునీంద్రులు పర్వతమున సంచరించుచుండగా 12

నూరుసంవత్సరములకంటె నధికసమయము గడచి పోయెను. అట్లు మహర్షులు పర్వతముపై కూర్చునియుండగా 13

## భగవత్సేవకై వేంకటాచలమునకు బృహస్పతి శుక్రాచార్యులరుదెంచుట

ఆ వృక్ష సముదాయముచే నలంకరింపబడిన పర్వతము శిఖరమునకు దేవదానవగురువులగు పూజ్యుడగు బృహస్ప తియు, నాత్మజ్ఞానియగు శుక్రాచార్యుడును విచ్చేసిరి. 14

అట్లే భగవద్భక్తుడును, అనుక్షణమును భగవంతుని తన సాన్నిధ్యముననుంచుకొనిన వాడును 15

యః పురా విప్రశాపేన పాతాలతలపాతితః ।
ఉద్ధృతో హరిణా తస్మాత్ సంసారగహనాదివ ॥ 16

జనకః :-
కథం స విప్రశాపేన పాతాలతలపాతితః? ।
ఉద్ధృతో హరిణా కస్మాత్ సంసారగహనాదివ? ॥ 17

ఏతన్మునే మహాశ్చర్యం శ్రోతుమిచ్ఛామ్యశేషతః ।
నారాయణాశ్రితత్వేన ప్రసాదసుముఖో వద ॥ 18

శతానన్దః :-
ఇత్థం నిశమ్య వచనం జనకస్య మునిస్తదా ।
వామదేవో మహీపాల శ్రూయతా మితి చాబ్రవీత్ ॥ 19

వామదేవః :-
ఇదం చోవాచ భగవాన్ సర్వశాస్త్రవిశారదః ।
పుణ్య మేతన్మహాశ్చర్యం శ్రుత్వా చైవావధారయ ॥ 20

వాసుదేవాశ్రయం పుణ్యం ఇతిహాసం పురాతనమ్ ।
ఋషయశ్చ పురా రాజన్ సేన్ద్రాశ్చ త్రిదివౌకసః ॥ 21

తం దేశం ప్రస్థితా స్సర్వే యత్రోపరిచరో వసుః ।
ధర్మసంశయమాపన్నాః ద్రష్టుం తం వసుధాధిపమ్ ॥ 22

## ఉపరిచరవసువృత్తాన్తః

అత్రాన్తరే సమాయాతః సోఽయం మార్గవశాద్వసుః ।
అభిజగ్ముశ్చ తం దేవా ఋషయశ్చ తదా వసుమ్ ॥ 23

తానాగతాంస్తతో దృష్ట్వా దేవాన్ బ్రహ్మర్షిభిః సహ ।
పూజయామాస ధర్మాత్మా సముత్థాయ వరాసనాత్ ॥ 24







మున్ను బ్రాహ్మణశాపముచే అధఃపాతాళమునకు త్రోసివేయబడి మరల శ్రీమన్నారాయణునిచే సంసార సాగరమునుండి యుద్ధరించబడిన వాడువలె లేవనెత్తబడిన వాడునగు 'ఉపరిచరవసువు' అరుదెంచెను. 16

జనకుడు ఇట్లు తెలుపగా విని ఉపరిచరవసువు బ్రాహ్మణ శాపముచే నేలపాతాళలోకమునబడెను? సంసారమనెడు అరణ్యమునుండి యుద్ధరింపబడిన వాడువలె శ్రీమన్నారాయణునిచే 17

నేల ఉద్ధరింపబడెను? ఈ ఆశ్చర్యకరమగు చరితము నంతను వినవలెనని కుతూహలమగుచున్నది. నీవు శ్రీమన్నారాయణు నాశ్రయించిన వాడవగుటం జేసి నన్ననుగ్రహింపుమని' ప్రార్థించెను. 18

**వామదేవః :-**
వామదేవుడు జనకుని ప్రార్థనవిని 'రాజా! వినుమని సకలశాస్త్రసారజ్ఞుడును, పూజ్యుడు నగు వామదేవుడిట్లు చెప్పుటకు ప్రారంభించెను. 19

రాజా! ఇది మిక్కిలి ఆశ్చర్యకమగు పవిత్రచరిత్రము, దీనిని చక్కగా గ్రహింపుము. 20

శ్రీమన్నారాయణుని గురించిన యీ చరితము పవిత్రమై నది. మున్నొకప్పుడు ఋషులును, ఇంద్రాది దేవతలును 21

ధర్మసందేహము కలిగి యుపరిచరవసువను రాజును చూచుటకై అతడున్న చోటునకు బయలుదేరిరి. 22

## ఉపరిచరవసుని వృత్తాంతము

ఇంతలో నెచటకో జనుచున్న వసురాజు మార్గవశమున నచటకు వచ్చెను. దేవతలును ఋషులు నాతనికెదురేగిరి. 23

రాజును తన పీఠమునుండి లేచి దిగి, వచ్చినవారిని 24

సమ్పూజ్య తాన్ యథాన్యాయం ప్రణమ్య చ కృతాఞ్జలిః।
సకౌతుకం సమావిష్టః ప్రాహ చేదం వచో నృప ॥ 25

కృతార్థోఽస్మి మహాభాగా! యద్యూయం మమ చాన్తికమ్।
ఆగతాస్త్రిషు లోకేషు పూజితా వేదపారగాః ॥ 26

ఏష్వాసనేషు సర్వేషు విశన్తు చ యథావిధి ।
ప్రసీదన్తు భవన్తోఽత్ర దేవా బ్రహ్మర్షయోఽమలాః॥ 27

ఇత్యుక్త్వా ప్రదదౌ తేషాం ఆసనాని మహాన్తి వై ।
మణికాఞ్చనచిత్రాణి దీప్యమానాన్యనేకశః ॥ 28

మునీన్ద్రాణాఞ్చ సర్వేషాం త్రిదశానాఞ్చ ధర్మవిత్ ।
తేషు తేషూపవిష్టేషు దేవేషు మునిభిస్సహ ॥ 29

కృతాఞ్జలిర్ముదా యుక్తః పప్రచ్ఛాథ స చేదిరాట్ ।
కిమర్థమాగతా యూయం కిం కార్యం భవతాం మయా।
ఏతత్సర్వం సమాసేన త్వాఖ్యాత మునిసత్తమాః ॥ 30

## ఉపరిచరవసుం ప్రతి మహర్షికృత ప్రశ్నప్రకారః

**వామదేవః :-**

ఇత్యుక్తా వసునా దృష్టా మునీన్ద్రాస్తే సురై స్సహ ।
ధర్మసంశయమాపన్నా ఆచఖ్యుస్తస్య భూపతే ॥ 31

ధర్మసంశయమాపన్నా వయం సర్వే సమాగతాః ।
ధర్మతత్త్వం పరిప్రష్టుం ఛిన్ధి నో ధర్మసంశయమ్ ॥ 32

భో రాజన్! కేన యష్టవ్యం సద్భిః కిం పశునాఽథవా ।
ఔషధైరేవ యష్టవ్యం తదేతద్వద తత్త్వతః ॥ 33

ఏనం నః సంశయం ఛిన్ధి ప్రమాణం నో భవాన్ మతః ।
ఇత్యేవముక్తః స వసుః కృతాఞ్జలిరభాషత ॥ 34







యథాశాస్త్రముగా పూజించి నమస్కరించి చేతులు జోడించి కుతూహలముతో 25

ముల్లోకములచే పూజింపబడువారును వేదశాస్త్రములా సాంతము నెఱింగిన పూజ్యులగు మీరందరు నావద్ద కేతెంచుటంజేసి కృతార్థుడనైతిని. 26

మీరీయాసనములయందు కూర్చుండుడు. పవిత్రులగు దేవతలును బ్రహ్మర్షులను నాయందనుగ్రహింతురుగాక! 27

అని పలికి వారికి మణిమయమై బంగారుచే చేయబడిన బొమ్మలు కలిగి ప్రకాశించుచున్న ఆసనములనొసంగి 28

వారందరును కూర్చునిన పిమ్మట దేవర్షుల ధర్మములను చక్కగా నెఱింగిన యా ఉపరిచరవసురాజు 29

సంతసించి 'మీరందరు నెందులకు వచ్చితిరి? మీకు నేనేమి ఒనర్పవలెనో విస్తారముగా నాకెఱింగింపుడ'ని వినయముతో ప్రార్థించెను. 30

## ఉపరిచరవసువును మహర్షులు ప్రశ్నించుట

**వామదేవుడు :-**

అంత ధర్మసందేహముతో నేతెంచిన మునీంద్రులును, దేవతలును వసునుగాంచి యాతనితో 31

మా కొక ధర్మసంశయము కలిగి, దానిని నిన్నడుగుటకై వచ్చితిమి. మా సంశయమును పరిహరింపుము. 32

రాజా! సజ్జనులగు వారు పశువుతో యజ్ఞము నాచరింప వలెనా? లేకనౌషధములతో యజ్ఞము నాచరింపవలెనా? మాకు దీనిని యదార్థముగా నెఱింగింపుము. 33

ఈ మా సంశయమును పోగొట్టుము. నీవే మాకాదర్శమైన వాడవ'ని పలికిరి. రాజు వారికి ప్రణమిల్లి 34

కస్య వై కో మతః పక్షో బ్రూత సత్యం ద్విజోత్తమాః ।
ఇత్యుక్తా ఋషయః ప్రోచుః పక్షౌ ద్వౌ చ పృథక్ పృథక్ ॥ 35

ధాన్యైర్యష్టవ్యమిత్యేష పక్షోஉస్మాకం నరాధిప!
పశుపక్షస్తు దేవానాం మతో రాజన్ వదస్వ నః ॥ 36

నిశమ్య వచనం తేషాం నృపేన్ద్రో వసురాత్మవాన్ ।
ప్రశ్నమేతం సమాధిత్సుః మనస్యేవమచిన్తయత్ ॥ 37

మహర్షిదేవతామధ్యే పూర్వం పూజ్యా హి దేవతాః ।
తతో మయాஉద్య సఙ్గ్రాహ్యః పక్షోஉత్ర మరుతా మితి॥ 38

దేవానాన్తు మతం జ్ఞాత్వా వసుస్తత్పక్షసంశ్రయాత్ ।
ఛాగేనైవ తు యష్టవ్యమ్ ఇత్యూచురమరాస్తు యత్।
ఏవమేవైతత్ ఇత్యాహ నాన్యథే తి నరోత్తమ ॥ 39

## మహర్షిశాపేన ఉపరిచరవసోః పాతాలకుహరప్రాప్తిః

తేనోక్తం వచనం శ్రుత్వా వసునా రక్తవీక్షణాః ।
మునీన్ద్రాస్తే తు సఙ్క్రుద్ధాః ప్రోచురేవం వచో నృపమ్॥ 40

యది త్వయోక్తః పరమో ధర్మో న స్యాత్ పరన్తప ।
రసాతలతలం ఘోరం విశేథా హ్యకామతః ॥ 41

యది స్యాత్పరమో ధర్మః త్వయోద్దిష్టో నరేశ్వర ।
వయమేవాద్య తద్ఘోరం ప్రవిశేమ రసాతలమ్ ॥ 42

విధాతా భగవాన్ దేవః సర్వాత్మా పరమేశ్వరః ।
నారాయణ స్స భగవాన్ కృష్ణః కమలలోచనః ॥ 43

స ఏతదేవ దేవేశో వేత్త్యేష మధుసూదనః ।
న వేదాన్యః పుమాన్ లోకే వేదైతద్వా పితామహః ॥ 44

వేద దేవవరః సాక్షాత్ శఙ్కరో వా పురాన్తకః ।
యం విదుః సర్వభూతానాం సంహర్తేతి పురావిదః ॥ 45







మహర్షి పుంగవులారా! మీలోనెవరి మతమేదియో సత్యముగా తెలుపుడ'ని యడుగగా మహర్షులు మా మతములు భేదించినవి. 35

ధ్యానముతోనే యజ్ఞము నాచరింప వలెన'ని మా మతము. "పశువుతోనే యజ్ఞమునొనర్పవలెన"ని దేవతల అభిప్రాయమని రెండు పక్షములను వేరు వేరుగా నెఱింగించిరి. 36

వారి మాటలను విని రాజీప్రశ్నకు సమాధానము నొసంగగోరి 37

'మహర్షులు దేవతలు వీరిరువురిలో మొదట దేవతలనే పూజింపవలెను. 38

దేవతల అభిప్రాయము నెఱింగిన వాడగుటంజేసి దేవతలు మేకతోనే యజ్ఞము నాచరింపవలెన'ని తెలిపిరిగాన అదియే పరిగ్రాహ్యము. మరియొక పక్షము గ్రహింపరానిద'ని పలికెను. 39

## మహర్షిశాపముచే ఉపరిచరవసు వధఃపాతాళ లోకమునకేగుట

వసువిట్లు పలుకగనే మహర్షులు క్రోధతామ్రేక్షణులై రాజుతో 40

రాజా! నీవు చెప్పినది పరమధర్మము కానిచో నీవు కోరకున్నను నీవు భయంకరమగు అధఃపాతాళలోకమున ప్రవేశింతువుగాక! 41

లేక నీవు చెప్పినది పరమధర్మమైనచో మేమిపుడే ఆ భయంకరమగు అధః పాతాళమున ప్రవేశింతుముగాక! 42

సకలజగత్స్రష్టయు, పూజ్యుడును, సర్వాంతర్యామియు, పద్మపత్రనేత్రుడును, శ్రీకృష్ణుడును అగు శ్రీమన్నారాయణుడు 43

ఒక్కడే ఈ ధర్మతత్వము నెఱుంగజాలియున్నాడు. ఇతరులెవ్వరు నెఱుంగజాలరు. ఒకానొకచో బ్రహ్మ యెఱింగిన నెఱుంగవచ్చును. 44

అట్లే సకల జగత్సంహార కర్తయు, త్రిపురాసుర సంహారియునగు శంకరుడెఱింగిన నెఱుంగవచ్చును. 45

ఏవముక్తే తతస్తైస్తు నిపపాత స చేదిరాట్ ।
ఆనిచ్ఛన్నేవ భూపాల ఘోరదుర్గే రసాతలే ॥ 46

భావయన్ హృది దేవేశం త్రాతారం మధుఘాతినమ్ ।
భక్త్యా పరమయా యుక్తః కృష్ణమక్లిష్టకారిణమ్ ॥ 47

పతమానం తతో వాయుః విచరన్ వై తదా బిలే ।
దధౌ పరమయా ప్రీత్యా భక్తోఽయమితి శార్ఙ్గిణః ॥ 48

వహన్నేవ శనైర్దేవో వాయుస్తం చేదిపుఙ్గవమ్ ।
ప్రవేశయామాస తదా పాతాలం దైత్యసేవితమ్ ॥ 49

ప్రవిష్టః స నరేన్ద్రోఽథ చేదిరాట్ విశ్రుతో భువి ।
మనస్యచ్యుతమీశేశం కృత్వా సర్వేశ్వరం హరిమ్ ॥ 50

వాసుదేవం సురాధ్యక్షం శఙ్ఖచక్రగదాధరమ్ ।
స్థితిసంయమకర్తారం కృష్ణమక్లిష్టకారిణమ్ ॥ 51

నారాయణం సమస్తానాం లోకానాం ప్రభుమీశ్వరమ్ ।
ద్వాదశాక్షరమైవేకం పరం మన్త్రం జజాప హ ॥ 52

సర్వేన్ద్రియాణి సంయమ్య భక్త్యా పరమయా యుతః ।
విషాదం నాగమద్ఘోరం ప్రవిష్టోఽపి రసాతలమ్ ॥ 53

### భగవత్ప్రేరిత చక్రకృత వసుహననోద్యుక్త అసురవధప్రకారః

శోకం మోహం భయఞ్చాపి నాగమత్ పృథివీపతిః।
ప్రవిష్టమథ తం దృష్ట్వా చేదిరాజం జిఘాంసవః ॥ 54

పూర్వవైరం స్మరన్తస్తు దైతేయాః శస్త్రపాణయః ।
ఆజగ్ముః సఙ్ఘశస్తత్ర శతశోథ సహస్రశః ॥ 55

మహాబలా మహావీర్యా మహాదంష్ట్రా మహౌజసః ।
తే సమేత్య మహాత్మానం చేదిరాజం మహాభుజమ్ ॥ 56







ఇట్లు పలికినంతలో నుపరిచరవసువు తానిచ్ఛగింపకనే భయంకరమగు అధః పాతాళమున పడెను. 46

రక్షకుడును, మధువను రాక్షసుని ద్రుంచినవాడును, సకల కృత్యముల తన సంకల్పమాత్రముననే నిర్వహించువాడును అగు శ్రీమన్నారాయణునత్యంత భక్తితో మనమున ధ్యానించుచు పడుచుండగా 47

ఆ సొరంగమున సంచరించుచున్న వాయువుపీతడు విష్ణుభక్తుడను ప్రీతితో ఆతనిని పట్టుకొని 48

మెల్లగా నాతనిని రాక్షస నివాసమగు పాతాళలోకమున ప్రవేశ పెట్టెను. 49

భూలోకమున విఖ్యాతిని చెందిన ఆ రాజు తన మనమున తన భక్తులను సంసార సాగరమున పడకుండ పట్టుకొను వాడును, సర్వేశ్వరుడును. 50

వాసుదేవుడును, దేవాధిపతియు, శంఖచక్రగదా ధారియు, సృష్టిస్థితి సంహారకర్తయు, సకల కృత్యముల సునాయాసముగ నిర్వహించువాడును. 51

నారాయణుడును, సకల జగన్నియంతయునగు శ్రీమన్నారాయణుని 'ఓం నమో భగవతే వాసుదేవాయ' యను ద్వాదశాక్షరిచే జపించుచు 52

ఇంద్రియములనన్నిటిని జయించి అత్యంత భక్తియుక్తుడై పాతాళమున ప్రవేశించినను గొప్ప దుఃఖమును పొందక 53

### ఉపరిచరవసువును సంహరింప వచ్చిన రాక్షసులను భగవంతునిచే పంపబడిన చక్రము సంహరించుట

శోకమును, అజ్ఞానమును, భయమును చెందకయుండెను. అతనినిగాంచి 54

మున్ను తమకును వసురాజునకును (దేవదానవులకు) గల శత్రుత్వమును తలంచుచు నాయుధధారులగు రాక్షసులు వందలకొలది వేలకొలది గుంపులుగాజేరి 55

మహాబల పరాక్రమములు కలవారై, భయంకరమగు కోరలు కలిగి మహాతేజోవంతులై చుట్టుముట్టి 56

నిజఘ్నుః సహసా తైస్తైః అస్త్రైః శస్త్రైస్తరస్వినః ।
న శేకుస్తం మహాత్మానం హన్తుం దైతేయదానవాః ॥ 57

బ్రహ్మాద్యైరస్త్రజాలైశ్చ శస్త్రైశ్చాపి సుదారుణైః ।
చక్రం భగవతాఽఽజ్ఞప్తం రక్షార్థం తస్య ధీమతః ॥ 58

ఆగతం తత్ర పాతాలే దుర్ధర్శం తత్ దురాసదమ్ ।
చక్రాగ్నౌ దైత్యనిర్ముక్త శస్త్రాణ్యస్త్రాణి భూపతే ॥ 59

లయం యాతాని సర్వాణి పతఙ్గా ఇవ పావకే ।
అథ తే పాపకర్మాణో దైతేయా దానవాస్తదా ॥ 60

జగ్ముర్యథాగతం సర్వే స్వాలయాత్ మిథిలేశ్వర ।
వసుశ్చాపి స రాజర్షిః చిన్తయన్ మధుసూదనమ్ ॥ 61

ఇష్టాభిర్వాగ్భిరీశేశం తుష్టావ పురుషోత్తమమ్ ।
భగవానపి విజ్ఞాయ చేదిరాజం రసాతలే ॥ 62

## వస్వానయనాయ పాతాలబిలం ప్రతి భగవత్కృతగరుడప్రేషణమ్

పతితం విప్రశాపేన సర్వేశః సర్వభావనః ।
పరః పరాత్మా పురుషః పరమాత్మా సనాతనః ॥ 63

అవ్యక్తరూపో విశ్వాత్మా విష్ణుః నారాయణస్స్వయమ్।
నాగేన్ద్రశయనే రమ్యే శయానో మధుసూదనః ॥ 64

భక్తానుకమ్పీ దేవేశః క్షీరార్ణవనికేతనః ।
వైనతేయం జగన్నాథః సస్మార శుభలోచనః ॥ 65

సంస్మృతో గరుడస్తేన వినతానన్దనస్తతః ।
శీఘ్రమేవ హరేస్తస్య పార్శ్వమభ్యాగమత్తదా ॥ 66

ఆగతం తం గరుత్మన్తం సమీక్ష్య వసుధాధిప ।
మేఘగమ్భీరయా వాచా ప్రోవాచేదం ప్రజాపతిః ॥ 67





త్వరపడుచు నాయా అస్త్రశస్త్రములతో కొట్టియును 57

బ్రహ్మాస్త్రము మున్నగు నస్త్రములచేగాని భయంకర శస్త్రములచేగాని వానిని చంపజాలక పోయిరి. శ్రియఃపతిచే నాజ్ఞాపింపబడిన చక్రమావసురాజును కాపాడుటకై 58

చూచుటకైన నలవికానిదియు, చేరశక్యముగానిదై వచ్చినంతనే రాక్షసులు విడచిన శస్త్రాస్త్రములన్నియు 59

అగ్నియందు దుమికిన మిడతలవలె చక్రాగ్నియందు దగ్ధమైపోయెను. పాపకృత్యముల నొనరించు రాక్షసులు. 60

వచ్చినదారిన తమ స్థానములకు వెడలిపోయిరి. ఉపరిచరవసువును శ్రీమన్నారాయణుని ధ్యానించుచు 61

తనకిష్టమగు స్తోత్రములచే స్తుతించెను. శ్రీమన్నారాయణుడు చేదిరాజగు నుపరిచరవసువు పాతాళమున నుండుటను తెలిసికొని 62

## ఉపరిచరవసువును గొనితెచ్చుటకై పాతాళబిలమునకు భగవంతుడు గరుడుని పంపుట

సకల ప్రాణులను ధారక పోషక భోగ్యములనిచ్చి వృద్ధి గావించువాడును, అందరికంటెనుత్కృష్టుడును, పరమాత్మయు, అనాదిపురుషుడును, 63

తెలియబడని రూపము కలవాడును, ప్రపంచమందంతటను వ్యాపించియున్న వాడును, స్వయముగా నారాయణుడును, సుందరమగు ఆదిశేషుని పాన్పుపై పవళించి యుండు వాడును, మధువను రాక్షసుని ద్రుంచినవాడును, 64

భక్తులను దయజూచువాడును, దేవాధిదేవుడును, పాలసముద్రమున నివసించువాడును నగు శ్రియఃపతి గరుత్మంతుని తలంచుకొనెను. 65

వినతాపుత్రుడగు గరుత్మంతుడట్లు తలవబడి వెంటనే శ్రీమన్నారాయణుని పార్శ్వమున నిలచెను. 66

గరుత్మంతుని గాంచి శ్రీమన్నారాయణుడు మేఘమువలె గంభీరమగు మాటలతో 67

శ్రీ భగవాన్ :-
వైనతేయ స రాజర్షిః వసుర్నిత్యం మమ ప్రియః ।
విప్రశాపభయాద్ఘోరే పాతాలే పతితః కిల ॥ 68

పతితోఽపి స పాతాలే భక్త్యా పరమయా యుతః ।
మామేవ భజతే నిత్యం మయ్యావేశ్య మనోగతిమ్ ॥ 69

తమానయస్వ భూపాలం గరుత్మన్ వచనాన్మమ ।
తస్మాదుద్ధృత్య పాతాలాత్ స్వదేశం ప్రాపయావ్యయమ్॥ 70

క్షిప్రం త్వం గచ్ఛ రాజర్షిః మద్భక్తో యత్ర హి స్థితః ।
నైవమర్హతి భూపాలః స వసుః గరుడామలః ॥ 71

వామదేవః :-
ఇత్యుక్తో గరుడస్తేన హరిణా పరమేష్ఠినా ।
తథేత్యుక్త్వా తతః శీఘ్రం అభ్యగాద్వై రసాతలమ్ ॥ 72

భూప ప్రవిశతస్తస్య పాతాలన్తు తరస్వినః ।
గరుడస్యోగ్రవేగస్య పక్షవాతేన వేగతః ॥ 73

ఆహతాః శతసో నేశుః పన్నగేన్ద్రా రసాతలే ।
పాతాలవాసినశ్చాపి దైతేయాః శతశస్తథా ॥ 74

తద్భయాచ్చ మహావీర్యా నిపేతుః శతశస్తతః ।
చుక్షుభుః సాగరాశ్చాపి పర్వతాశ్చ చకమ్పిరే ॥ 75

సమూలా న్యపతన్ వృక్షా భగ్నస్కన్ధాః సముచ్ఛ్రితాః ।
పరిత్యజ్య తదాఽఽకాశం ఖేచరాః ప్రయయుర్దివమ్॥ 76

అన్తర్గత్వాఽథ పాతాలే గరుత్మాన్ వినతాసుతః ।
దదర్శ తం సమాసీనం చేదిరాజం మహీపతిమ్ ॥ 77

భగవన్తం జగన్నాథం స్తువన్తం పురుషోత్తమమ్ ।
గరుత్మంతం తతో దృష్ట్వా సహసా వసురుత్థితః ॥ 78







**శ్రీభగవానుడు :-**
వినతానందనా! నాకు మిక్కిలి ప్రియుడగు నుపరిచర వసువు బ్రాహ్మణశాపమున భయంకర పాతాళలోకమున పడియున్నాడు కదా! 68

ఆతడట్లు పడియుండియు నాయందు మిక్కిలి భక్తికలిగి యుండి తన మనస్సును నాయందే లగ్నమొనర్చి నన్నే యహర్నిశము ధ్యానించుచున్నాడు. 69

నీవు నాయాజ్ఞానుసారమచ్చటికేగి యాతని ఆ పాతాళ లోకమునుండి లేవనెత్తి ఆతని దేశమునకు తోడ్కొని పొమ్ము. 70

నీవు నా భక్తుడగు వసురాజున్న స్థలమునకు శీఘ్రముగా నేగుము. ఆ సచ్చరిత్రుడగు రాజర్షియిట్టి యవస్థనను భవింప నసర్హుడ'ని 71

**వామదేవుడు :-**
ఆజ్ఞాపింపగా గరుడుడట్లేయని అతిరయమున పాతాళ లోకమున 72

ప్రవేశించుచుండగా మహావేగవంతుడగు ఆ గరుడుని ఱెక్కల వేగముచే 73

అనేక విధములుగా కొట్టబడి నాగేంద్రములుకాని, పాతాళలోక నివాసులగు వందలకొలది రాక్షసులుగాని 74

భయమువలన మహాపరాక్రమవంతులును పడిపోయిరి. సముద్రములు క్షోభించెను. పర్వతములు చలించిపోయెను. 75

నిలచియున్న పెద్ద వృక్షములన్నియు మొదళ్ళు వ్రేళ్ళతో గూడ పడిపోయెను. ఆకాశమున సంచరించు దేవయోనిజులందరు ఆకాశమును వదలి స్వర్గమునకు వెడలిపోయిరి. 76

అట్లతిరయమున గరుత్మంతుడధఃపాతాళమునకేగి అచ్చట 77

భగవంతుడగు శ్రీమన్నారాయణుని కీర్తించుచు కూర్చొని యున్న యుపరిచర వసువును వీక్షించెను. వసురాజు నా గరుత్మంతునిగాంచి వెంటనేలేచి 78

ధృతాఞ్జలిర్మహాతేజాః పూజయామాస భక్తిమాన్ ।
గరుడశ్చాపి భూపాలం సమ్పూజ్యేదమథాబ్రవీత్ ।
స్మయన్నివ మహావీర్యో హర్షయన్నివ తం వసుమ్ ॥ 79

శ్రూయతాం భూపతే! వాక్యం కృష్ణస్యాక్లిష్టకారిణః ।
సృష్టిసంయమనేశస్య విష్ణోరమితతేజసః ॥ 80

ఆనయస్వ వసుం భక్తం రసాతలతలం గతమ్ ।
స్తువన్తం మాం సమావేశ్య మయ్యేవ మతిముత్తమామ్॥ 81

ఇత్యుక్తో లోకనాథేన తవానయనకర్మణి ।
ఆగతోఽహం మహీపాల సమారోహ మమోపరి ॥ 82

వామదేవః :-
వైనతేయేన తేనైవ ప్రోక్తః స పృథివీపతిః ।
ఉవాచ పరయా ప్రీత్యా గరుత్మన్తం వసుర్నృపః ॥ 83

తవ పృష్ఠం సమారోఢుం న చేచ్ఛామి శుభేక్షణ ।
యత్రాఽరోహతి గోవిన్దః కృష్ణః శుభవిలోచనః ॥ 84

నాథశ్చ జగతాం ధాతా యస్మింశ్చక్రగదాధరః ।
ఆరోహతి మయా తస్మిన్ ఆస్థాతుం నైవ చోచితమ్ ॥ 85

వామదేవః :-
ఇత్యుక్తో గరుడస్తేన చేదిరాజేన ధీమతా ।
తవానురూపం వచన ముక్త మిత్యబ్రవీత్తతః ॥ 86

ఇత్యుక్త్వా తం తథాభూతం గరుత్మాన్ పన్నగాశనః ।
బాహుభ్యాం సమ్పరిష్వజ్య ప్రాహ చైనం పునఃపునః॥ 87

ఉత్పపాతాశు వేగేన బాహుభ్యాం పరిగృహ్యతామ్ ।
మహాజవో మహావీర్యో మహాదంష్ట్రో మహామనాః ॥ 88

తత ఉత్పతతస్తస్య గరుడస్య తరస్వినః ।
పక్షవాతేన సన్త్రస్తాః పాతాలతలవాసినః ॥ 89







చేతులు జోడించి భక్తితో పూజించెను. గరుత్మంతుడును రాజును సత్కరించి మందహాసమునొనరించుచు నా వసువును సంతసింపజేయుచు. 79

రాజా! సృష్టిస్థితి లయముల ననాయాసముగ నొనరించు వాడును. మహాతేజశ్శాలియునగు శ్రీమన్నారాయణుడు 80

"నీవు పాతాళముకేగి నా భక్తుడును నాయందే స్థిరచిత్తము కలిగి నన్ను స్తుతించువాడునగు వసురాజునుగొనితెమ్మ"ని నన్నాజ్ఞాపించెను. 81

ఇట్లు నిన్ను గొనితెచ్చు నాజ్ఞనుగొని వచ్చితిని. నాపై నధిరోహింపుమ'ని తెలుపగా82

**వామదేవుడు :-**
ఉపరిచరవసు రాజు మిక్కిలి సంతోషముతో గరుత్మంతుని గాంచి ఆతనితో83

'వినతానందనా! శ్రీమన్నారాయణుడధిరోహించు నీ భుజముపై నేనధిరోహింప జాలను. 84

శ్రీమన్నారాయణుడు జగద్రక్షకుడు. చక్రగదాద్యాయుధముల ధరించు శ్రీమన్నారాయణుని యాసనమున నేను వసించుట తగద'ని పలుకగనే 85

**వామదేవుడు :-**
గరుత్మంతుడు 'రాజా! నీవు నీకు తగినటుల పలికితివ'ని సంతసించి 86

అట్లు నిలచియున్న రాజును బాహువులతో నాలింగన మొనర్చుకొని మరల, మరల ఆతనితో మాట్లాడుచు 87

ఆతడాతనిని చేతులతో గట్టిగా పొదివిపట్టుకొని మిక్కిలి వేగము, మహా పరాక్రమము, గొప్పకోరలు, మంచి మనసు కలవాడై మిక్కిలి వేగముతో నెగిరెను. 88

ఎగురునపుడాతని ఱెక్కల వేగముచే నధఃపాతాళ వాసు లందరును మిక్కిలి భయపడిరి. 89

మహోరగా మహావీర్యాః ప్రయయుః సర్వతో దిశమ్ ।
దైతేయా దానవాశ్చాపి రాక్షసాశ్చ సహస్రశః ॥ 90

దిశో దశ సమాజగ్ముః కృష్ణాగమనశఙ్కయా ।
పాతాలం సమతీత్యాథ వైనతేయః ప్రతాపవాన్ ॥ 91

స్వదేశం ప్రాపయామాస తం వసుం చేదిపుఙ్గవమ్ ।
హస్తాభ్యాం భువి నిక్షిప్య తం వసుం గరుడస్తదా ॥ 92

అత్రైవ స్థీయతాం రాజన్ ఇత్యుక్త్వా ప్రయయౌ బలీ ।
వసుశ్చాపి స రాజర్షిః స్వరాజ్యం ప్రాప్య భూపతిః ॥ 93

బుభుజే సకలాన్ కామాన్ శశాస చ వసున్ధరామ్ ।
విష్ణోరేవ ప్రసాదేన సర్వభూతనివాసినః ॥ 94

జగద్ధాతురనన్తస్య పశ్చాత్ ముక్తిమవాప్తవాన్ ।
ఏవమేతత్పురావృత్తం కథితం తే నృపోత్తమ ॥ 95

నారాయణాశ్రితం పుణ్యం యః పఠేత్ భక్తిమాన్ నరః ।
ప్రణమ్యాచ్యుతమీశేశం స యాతి పరమాం గతిమ్ ॥ 96

నారాయణేతిహాసం యః శృణోతి శ్రావయిష్యతి ।
శ్రద్ధయా భగవద్భక్తిం ప్రాప్నోతి స నరాధిప ॥ 97

ముచ్యన్తే తే నరాః సద్యో దుష్కృతైః సకలై ర్నృప ।
ఉద్ధ్రియన్తే చ సంసారాత్ పాతాలాచ్చేదిరాడివ ॥ 98

విభునా వాసుదేవేన కృష్ణేనైవ దయాలునా ।
హరిణా లోకనాథేన సర్వకామప్రదాయినా ॥ 99

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
ఉపరిచరవసూపాఖ్యానం నామ ద్వాత్రింశోఽధ్యాయః







గొప్ప నాగేంద్రములన్నియు అన్ని దిక్కులకు వెడలి పోయెను. వేలకొలది రాక్షసజాతీయులందరును 90

కృష్ణుడు వచ్చుచున్నాడను సందేహముతో పది దిక్కులకును పారిపోయిరి. గరుత్మంతుడు పాతాళలోకమునుదాటి 91

యా యుపరిచరవసువు ఆతని దేశమునకు తీసికొని పోయి తన చేతులనుండి యాతనిని భూమిపై నిలపి 92

రాజా! ఇచటనే యుండుమ'ని వెడలిపోయెను. ఉపరిచరవసువును తన రాజ్యమును పొంది 93

సమస్త భోగములననుభవించి భూమిని పరిపాలించెను. సకల ప్రాణులహృదంతర నివాసియు 94

జగద్రక్షకుడును, ఆది మధ్యాంతరహితుడునగు శ్రీమన్నారాయణుని అనుగ్రహమున తుదకు మోక్షమును పొందెను. జనకమహారాజా! ఈ పూర్వము జరిగిన చరితమును తెలిపితిని. 95

ఈ శ్రీమన్నారాయణ చరితమును భక్తితో పఠించి ఆతనికి నమస్కరించు వారుత్తమగతినందుదురు. 96

ఓ రాజా! ఈ శ్రీమన్నారాయణ చరితమును శ్రద్ధతో వినువారును, వినుపించువారును భగవంతుని యందు భక్తి కలిగియుందురు. 97

ఈ శ్రీమన్నారాయణుని చరితమును శ్రద్ధతో పఠించు వారు, వినువారు, వినుపించువారు సమస్త దురితముల నుండి విముక్తులై యుపరిచరవసువును పాతాళమునుండి విడిపించినట్లే సంసారమునుండి 98

వాసుదేవుడును, దయానిధియు, జగత్ప్రభువును, సకలాభీష్టదాయియునగు శ్రీమన్నారాయణునిచే నుద్ధరింపబడుదురు. 99

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
ఉపరిచరవసు చరితమను ముప్పది రెండవ అధ్యాయము

# అథ త్రయస్త్రింశోఽధ్యాయః

## శఙ్ఖాదీనాం భగవద్దివ్యమఙ్గలవిగ్రహసేవా

**వామదేవః :-**

తతస్తే త్రయ ఆశ్చర్యం గిరేస్తత్ర సమాయయుః ।
శిఖరం మేరుసఙ్కాశం నానాధాతువిభూషితమ్ ॥ 1

శ్రియా పరమయా యుక్తం భాసయన్తం స్వతేజసా ।
శిఖరేణ చ యేనైవ పర్వతః స విరాజితః ।
యస్మింశ్చాపి సమాసీనా మునయః శతశో నృప ॥ 2

అగస్త్యప్రముఖాస్సర్వే భాస్కరోపమతేజసః ।
ఆగత్య సహసా భూప దీప్యమానా ఇవాగ్నయః ॥ 3

భాసయన్తో దిశః సర్వాః తేజోభిర్భాస్కరోపమాః ।
అగస్త్యప్రముఖాన్ విప్రాన్ సర్వాంస్తాన్ దదృశుస్తదా ॥ 4

నిషణ్ణాన్ తస్య శిఖరే విషణ్ణాన్ భృశదుఃఖితాన్ ।
తానాగతాంస్తతో దృష్ట్వా హ్యాదిత్యానపరానివ ॥ 5

సముత్తస్థుర్ద్విజాస్తత్ర నిషణ్ణా యే నగోత్తమే ।
పూజయన్తి స్మ తాన్ సర్వాన్ అగస్త్యప్రముఖాంస్తథా ॥ 6

సఙ్గత్య మునిభిః సర్వైః త్రయస్తేఽథ మహౌజసః ॥
ప్రోచుః పరమసంహృష్టాః నాదయన్తో దిశో దశ ॥ 7

శుభా వృష్టా నిశాఽస్మాకం శుభాశ్చ తిథయోఽమలాః।
యుష్మాభిః సఙ్గతా యస్మాత్ వయం బ్రహ్మర్షిసత్తమాః ॥ 8

కిమర్థమాగతా యూయం పర్వతేఽస్మిన్ మహీయసి ।
విషణ్ణాశ్చ కిమర్థం వా కం వా ద్రష్టుమిహాగతాః ॥ 9







# ముప్పది మూడవ అధ్యాయము

## శంఖాదులు భగవంతుని దివ్యమంగళవిగ్రహమును గాంచుట

**వామదేవుడు:**

అటు పిమ్మట ఉపరిచరవసువు, బృహస్పతియు, శుక్రాచార్యులును, మేరు పర్వతసమానమైన, అనేకములగు గైరికాదిధాతువులచే అలంకృతమై 1

మిక్కిలి ప్రకాశించునదై, తనకాంతిచే దశదిశలను ప్రకాశింపజేయునదైన శిఖరముతో విరాజిల్లుచున్నట్టియు, 2

అగస్త్యుడు మొదలగు ప్రధానులైన సూర్యసమతేజులగు సకలమునివరులచే పరివేష్టితమైనదియు అగు వేంకటాచలమునకు మహర్షులందరితో గూడి మండుచున్న అగ్ని హోత్రమువలె ప్రజ్వరిల్లుచు విచ్చేసి 3

సూర్యునివలె దిక్కులనన్నిటిని తమ తేజస్సుతో వెలు గొందించుచున్న శుక్ర బృహస్పతి వసువులు ముగ్గురును అగస్త్యుడు మొదలగు సమస్తఋషి ప్రముఖులను గాంచిరి. 4

ఆ అగస్త్యాదులా పర్వతశిఖరముపై మిక్కిలి దుఃఖించుచు కూర్చొనియుండిరి. వారాయేతెంచిన అపర సూర్యులవలె ప్రకాశించుచున్న నా ముగ్గురను జూచి5

ఆ పర్వతముపై కూర్చొనియున్న విప్రోత్తములందరును లేచి నిలచిరి. ఈ ముప్వురును అగస్త్యులు మొదలగు నా ప్రముఖ విప్రోత్తములనందరను పూజించిరి.

ఆ మహాతేజస్సంపన్నులగు ముగ్గురునునచ్చటి ముని పుంగవులతో కలసి, మిక్కిలి సంతుష్టులై దిక్కులు మారు మ్రోగునటుల నొండొరులు ప్రసంగింపదొడంగిరి. 7

బ్రహ్మర్షి వరేణ్యులారా! మేము మీతో కలియుటంజేసి మాకు శుభోదయమైనది. రాత్రిశుభమైనది. తిథులన్నియు పవిత్రములైనవి. 8

మీరీ పర్వతరాజమునకెందులకు విచ్చేసితిరి? ఎందులకు దుఃఖించుచున్నారు? ఎవరిని చూడవలెనని యిచటకు వచ్చితిరి? 9

ఏతన్మునివరా యూయం అస్మాకం పృచ్ఛ తాం ద్విజాః।
సర్వమాఖ్యాత తత్త్వేన శ్రోతుమిచ్ఛామహే వయమ్ ॥ 10

ఏవం మునివరాస్తైస్తు సమ్యక్ పృష్టా మహాత్మభిః ।
శ్రూయతా మితి చాఽభాష్య ప్రోచుస్తే మిథిలేశ్వర ॥ 11

ఋషయః :-
శఙ్ఖచక్రధరం దేవం ప్రీతవాససమచ్యుతమ్ ।
నారాయణగిరావస్మిన్ వసన్తం పురుషోత్తమమ్ ॥ 12

ఈశితారం సమస్తస్య స్రష్టారం జగతోఽవ్యయమ్ ।
తం వయం శుభదాతారం ద్రష్టుకామాః సమాగతాః ॥ 13

న చ దృష్టో జగన్నాథో విచరద్భిః సమన్తతః ।
కాలేన మహతా చాపి విషణ్ణాస్తేన తే వయమ్ ॥ 14

అదృశ్యమానే గోవిన్దే హరావవ్యక్తజన్మని ।
శోకేన మహతాఽఽవిష్టా భృశముద్విగ్నమానసాః ॥ 15

విషణ్ణాశ్చ శుభే హ్యస్మిన్ శిఖరే ధాతుమణ్డితే ।
ఏవముక్తే మునీన్ద్రైస్తు తతస్తైః జనకామరాః ॥
మునీంద్రాః తాన్ సమాభాష్య ప్రోచుస్తే 'శ్రూయతా'మితి॥ 16

వస్వాదయః :-
శఙ్ఖో నామ మహీపాలో హైహయాధిపతిః ప్రభుః ।
ఆసీత్ శ్రుతస్య తనయః సత్పథే నిష్ఠితః శుభే ॥ 17

స్వామిపుష్కరిణీతీరే స చ రాజాఽర్చయన్ హరిమ్।
తపశ్చరతి రాజేన్ద్ర తస్య రాజ్ఞో జనార్దనః ॥ 18

సాన్నిధ్యం కురుతే దేవో భగవానితి విశ్రుతమ్ ।
సోఽయం సమాగతః కాలో యస్మిన్ కాలే జనార్దనః ॥ 19







మునీంద్రులారా! ఈ వృత్తాంతమునంతయు యదార్థముగా మాకు తెలియజేయుడు, మాకువినవలెనని యున్నదని 10

మహాత్ములగు మౌనీంద్రులడుగగా ''బాగుగ నడిగితిరి విను''దని వారిట్లు చెప్పుట కారంభించిరి. 11

**మహర్షులు :-**
శంఖచక్రముల ధరించిన వాడును, పీతాంబరధారియు, తన భక్తులను సంసార సాగరమున పడనీయనివాడును, ఈ నారాయణాద్రియందు నివసించువాడును, పురుషోత్తముడును 12

ప్రపంచమునంతను నియమించువాడును, సృష్టించువాడును, శుభముల నొసంగు వాడును అగు శ్రీమన్నారాయణుని దర్శింపవలెనని వచ్చియున్నాము. 13

ఎంతకాలము వెదకుచు తిరిగినను శ్రీమన్నారాయణుని కానజాలక పోవుటచే దుఃఖించుచున్నాము. 14

తెలియబడని జన్మకల శ్రీమన్నారాయణుని గాంచలేమైతి మను దుఃఖభారముచే మా చిత్తములు మిక్కిలి కలత జెందుచున్నవి. 15

గైరికాదిధాతువులచేనలంకరింప బడిన నీ పర్వత శిఖరమున నీకారణముననే దుఃఖించుచు కూర్చుని యున్నాము'ని తెలుపగా నా మునీంద్రులను వసువు మున్నగు వారూరడించి 16

**వసువు మొదలైనవారు :-**
మునివరులారా! హైహయాధిపతియు శ్రుతుని పుత్రు డును, సద్ధర్మముల నాచరించువాడును నగు శంఖనృపతి 17

స్వామిపుష్కరిణీ తీరమున శ్రీమన్నారాయణునర్చించుచు తపమాచరించుచున్నాడు. 18

శ్రీమన్నారాయణుడాతనికి ప్రత్యక్షమగునని విని యున్నాము. శ్రీమన్నారాయణుడు 19

శఙ్ఖేన దృశ్యతే రాజన్ విశ్వరూపధరో హరిః ।
తాన్తు గచ్ఛామహే పుణ్యాం స్వామిపుష్కరిణీం శుభామ్॥ 20

సర్వకామప్రదాం శుద్ధాం సేవితాం త్రిదశైరపి ।
తత్ర గత్వా వయఞ్చాపి ద్రక్ష్యామః పురుషోత్తమమ్ ॥ 21

సర్వకామప్రదాతారం సర్వేశం సర్వభావనమ్ ।
తస్మాద్ధ్యాయం వయఞ్చాపి గచ్ఛామ ద్విజసత్తమాః ॥ 22

నాత్ర స్థేయం క్షణమపి త్వర్యతాం త్వర్యతా మితి ।
ఇత్యుక్తేఽథ తదా భూప వస్వాద్యైస్తైః మహాత్మభిః ॥ 23

సంహృష్టమనస స్సర్వే బభూవుః ద్విజసత్తమాః ।
ప్రోచుశ్చ శీఘ్ర మేవాస్మాత్ గమ్యతాం గమ్యతామితి॥ 24

గతమోహా మహాత్మానో గతశోకా గతజ్వరాః ।
మునయోఽథ యయు స్సర్వే వస్వాద్యైః సహితా నృప॥ 25

స్వామిపుష్కరిణీ తీర్థం మునీనాం గణసేవితమ్ ।
గచ్ఛన్తస్తేఽథ సంహృష్టాః ప్రోచురేవం పరస్పరమ్ ।
నరేన్ద్ర మునిశార్దూలాః వీక్షమాణా మహీధరమ్ ॥ 26

అయం కిల జగద్ధాతుః వాసుదేవస్య శార్ఙ్గిణః ।
భూధరో బహువృక్షాఢ్యః సదా ప్రియతమో భువి ॥ 27

ఏనం సమాశ్రితాః పుణ్యం మునయశ్చ పురాతనాః ।
పురాతనం సురాధ్యక్షం దృష్టవన్తః కిలావ్యయమ్ ॥ 28

భక్తాశ్చాపి జగద్ధాతుః స్తువన్తః పురుషోత్తమమ్ ।
ఏనమారుహ్య శైలేన్ద్రం ద్రక్ష్యన్తి పురుషాః కిల ॥ 29

స్థానేభ్యశ్చ సమస్తేభ్యః తస్యేశస్య మహాత్మనః ।
అయం గిరిః మహాన్ దివ్యః సమ్యక్ ప్రియతరః కిల ॥ 30







శంఖనృపతికి దర్శనమిచ్చు నమయు మానన్నవైనది. కావున మనమందరము 20

సకలాభీష్టముల నొసంగు నదియు, పవిత్రమును, దేవతా సంసేవ్యమునగు స్వామిపుష్కరిణి వద్దకేగి 21

సమస్త కోరికల నొసంగువాడును, సర్వేశ్వరుడును, సకల భూతములచే ధ్యానింపబడువాడునునగు శ్రీమన్నారాయణుని సేవింతము. ఓ విప్రోత్తములారా! మనమందర మచ్చటికేగుదము. 22

ఇకనిచట నొక నిముషమైన నాలసింపవలదు. త్వర పడుడు. త్వరపడుడ'ని తొందరచేయగా 23

మునీంద్రులందరును సంతసించి 'అయినచో శీఘ్రముగా పర్వతమునుండి బయలుదేరుద'మని 24

అజ్ఞానముపోయి, నిర్మలాంతఃకరణులై శోకమును విడచి, మనస్తాపమును పారద్రోలి బయలుదేరిరి. 25

వారు మునిసమూహములచే సేవింపబడు స్వామి పుష్కరిణీతీరమునకేగుచు శ్రీవేంకటాచలమున వసించుచు సంతుష్టాంతరంగులై ఒకరితో ఒకరిట్లు మాట్లాడు కొనదొడంగిరి. 26

పెక్కు వృక్షరాజోప శోభితమై భూలోకవాసులకతి ప్రియా వహమై శ్రీమన్నారాయణు నకావాసమైనదీ పర్వతమేకదా! 27

ప్రాచీన మౌనిపుంగవులందరు నీ పర్వతమున నుండియే అనాదిపురుషుడును, దేవాధిపతియు, నాశరహితుడునగు శ్రీమన్నారాయణుని దర్శించినారుగదా! 28

శ్రీమన్నారాయణుని భక్తులును ఆతనిని స్తుతించుచు నీ పర్వతమునధిరోహించి శ్రీమన్నారాయణుని సేవింతురు గాక! 29

శ్రీమన్నారాయణుడు వేంచేసియుండు స్థలములన్నిటిలోను యీ వేంకటాచలము మిక్కిలి యిష్టమైన స్థానముగదా! 30

నారాయణాద్రి రిత్యేతత్ నామైవ వదతి స్వయమ్ ।
నారాయణస్య స్థానేషు నైతస్మాత్ విద్యతే పరమ్ ॥ 31

ఏవంవిధాని వాక్యాని బ్రువన్తస్తే ద్విజోత్తమాః ।
యయుస్తే సర్వతస్తత్ర శతశో మిథిలేశ్వర ॥ 32

ఏతస్మిన్నన్తరే తత్ర సమాజగ్ముః సహస్రశః ।
తద్విజ్ఞాయ తత స్సిద్ధాః శ్వేతద్వీపనివాసినః ॥ 33

యైః ప్రాప్తం దేవసారూప్యం ప్రసాదాత్ తస్య శార్ఙ్గిణః ।
నారాయణస్య దేవస్య హరేః క్షీరోదశాయినః ॥ 34

సర్వదాఽనుగతా యే వై ప్రీణయన్తి జనార్దనమ్ ।
క్షీరోదశాయినం దేవం విశ్వకర్తారమీశ్వరమ్ ॥ 35

తే సఙ్గతాస్తు తైః సర్వైః అగస్త్యప్రముఖైర్ద్విజైః ।
తపసా మహతా యుక్తైః విచరద్భిర్మహీధరమ్ ॥ 36

అగస్త్యప్రముఖాన్ సర్వాన్ శ్వేతద్వీపనివాసినః ।
హర్షేణ మహతా యుక్తాః యథాన్యాయమపూజయన్॥ 37

తే చాపి మునయ స్సర్వే ప్రహర్షోత్ఫుల్లలోచనాః ।
తానాగతాంస్తతో దృష్ట్వా భాస్కరోపమతేజసః ॥ 38

అపూజయన్మహాత్మనో యథాన్యాయమరిన్దమమ్ ।
సర్వే తే సఙ్గతాస్తత్ర తై స్సర్వైర్మునిపుఙ్గవైః ॥ 39

యయుః పరమయా ప్రీత్యా శ్వేతద్వీపనివాసినః ।
స్వామిపుష్కరిణీతీరం దేవాసురనిషేవితమ్ ॥ 40

సర్వే మునివరాశ్చాపి సిద్ధాశ్చాపి సహస్రశః ।
బృహస్పతిశ్చ భగవాన్ శుక్రశ్చాపి తథా వసుః ॥ 41

స్వామిపుష్కరిణీతీరం అవాపురవనీపతే ।
సాన్నిధ్యం కురుతే యత్ర భగవాన్ భూతభావనః ॥ 42







నారాయణునకీ పర్వతము ప్రియమైనదని 'నారాయణాద్రి' యను పేరువలననే తెలియుచున్నది. దీనికంటె ప్రియమైన స్థానము మరియొకటి లేదు. 31

ఇట్లే ఆ వేలాది మునిపుంగవులొకరితోనొకరు భాషించు కొనుచు వెడలుచున్నంతలో 32

నీ సంగతి నెఱింగి శ్వేతద్వీపమున నివసించువారగు సిద్ధపురుషులును 33

పాలసముద్రమున పవ్వళించువాడును భగవానుడగు శ్రీమన్నారాయణుని అనుగ్రహమున సారూప్యము లభించినవారును 34

నిరంతరము శ్రీమన్నారాయణుని యనువర్తించుచు నాతనినిసంతోషపరచువారును, పాలసముద్రమున పవళించువాడును, జగత్కర్తయు, ప్రభువును నగు నాతనిని స్తోత్రములచే స్తుతింపజేయువారునునగు సిద్ధులును 35

మహర్షుల చెంత కేతించిరి. మహాతపస్సంపన్నులై పర్వతముపైనంతటను సంచరించుచున్న మహర్షులను గూడి ఆ శ్వేతద్వీపవాసులు 36

వారినందరనధికసంతోషముతో యథాశాస్త్రముగా పూజించిరి. 37

ఆ మునులందరు నానందవికసిత నేత్రులై సూర్యసమ తేజులై వచ్చిన సిద్ధులను పూజించిరి. 38

అనంతరము సిద్ధులును, మునీంద్రులును 39

దేవతలచేతను రాక్షసులచేతను సేవింపబడునదియు 40

వేలకొలది, సిద్ధులును బృహస్పతియు, శుక్రాచార్యుడును, ఉపరిచర వసువును పరస్పరమాదరముతో కలుసుకొని యందరును కలసి మిక్కిలి యానందముతో 41

సకలప్రాణుల సృష్టిస్థితిలయ కారకుడగు శ్రీమన్నారాయణునకు నివాసస్థానమునగు స్వామి పుష్కరిణీ తీరమును జేరిరి. 42

తత్ర గత్వాఽథ తే సర్వే నాపశ్యన్ పురుషోత్తమమ్ ।
నీలమేఘప్రతీకాశం పద్మపత్రనిభేక్షణమ్ ॥ 43

తత్రాపశ్యంస్తతో రాజన్ తప్యన్తం సుమహత్తపః ।
విష్ణోరారాధనార్థాయ శఙ్ఖఞ్చ నియతేన్ద్రియమ్ ॥ 44

తానాగతాంస్తతో దృష్ట్వా శఙ్ఖోఽథ నృపతేః సుతః ।
రోమాఞ్చితాఙ్గ స్సహసా పరాం ప్రీతిముపాగమత్ ॥ 45

కృతకృత్యం తదాఽఽత్మానాం మేనే నరవరాత్మజః ।
సంస్మరన్ పూర్వమేవోక్తం హరిణా హరిమేధసా ॥ 46

అథ తేషు మునీన్ద్రేషు ద్రష్టాఽసీతి వచః స్మరన్ ।
సహసోత్థాయ తాన్ సర్వాన్ ప్రణనామ నృపస్తదా ॥ 47

వ్యాకులీకృతసర్వాఙ్గః తతః సమ్భ్రాన్తమానసః ।
సిద్ధాంశ్చాపి తథా సర్వాన్ శ్వేతద్వీపనివాసినః ॥ 48

వాగీశఞ్చ తథా శుక్రం వసుఞ్చాపి మహామతిమ్ ।
కృతాఞ్జలిపుటో భూత్వా ప్రణనామ చ తాన్ నృప ॥ 49

అగస్త్యప్రముఖాశ్చాపి సిద్ధాశ్చాపి సహస్రశః ।
బృహస్పతిశ్చ భగవాన్ శుక్రశ్చాపి మహామునిః ॥ 50

తథా చ భగవద్భక్తో రాజోపరిచరో వసుః ।
శ్రుతస్య తనయశ్చాపి శఙ్ఖః పరపురఞ్జయః ॥ 51

ఏతే సర్వే మహాత్మానః సమవేతా హ్యకల్మషాః ।
స్వామిపుష్కరిణీతీరే ద్రష్టుకామా జనార్దనమ్ ॥ 52

అపశ్యన్తస్తు తే సర్వే గోవిన్దం విభుమచ్యుతమ్ ।
అనాదిమధ్యనిధనం సర్వభూతనివాసినమ్ ॥ 53

తపః పరమమాస్థాయ ప్రయతా నియతేన్ద్రియాః ।
చిన్తయన్తస్తు దేవేశం తత్రాతిష్ఠంస్తతో నృప ॥ 54







అచ్చట మేఘశ్యాముడును పద్మపత్రనేత్రుడునగు శ్రీమన్నారాయణుని గాంచరైరి. 43

కాని ఇంద్రియములను జయించి శ్రీమన్నారాయణు నారాధించుటకై తీవ్రతపము నాచరించుచున్న శంఖ నృపతిని వీక్షించిరి. 44

వారందరును విచ్చేసినంతనే రాజపుత్రుడగు శంఖుడు శరీరమంతయు గగుర్పాటును చెందుచుండగా మిక్కిలి సంతసించి 45

తనను కృతార్థుడనుగా తలంచుకొనుచు పూర్వము యజ్ఞస్వరూపుడగు శ్రీమన్నారాయణుడు తెలిపిన 46

మునీంద్రులందరు నుండగా నన్ను చూడగలవనెడు 31.18శ్లో) మాటను తలంచుచు వెంటనే లేచి 47

శిధిలమైన సకలావయవములును కలవాడై ఎటులనో మనస్సును కుదుటపరచుకొని శ్వేతద్వీప నివాసులగు సకల సిద్ధులకును 48

బృహస్పతికిని, శుక్రాచార్యునకు, బుద్ధిమంతుడగు వసువునకు కరములు ముకుళించి నమస్కరించెను. 49

అగస్త్యాది మహర్షులుగాని వేలకొలది సిద్ధులుగాని, బృహస్పతిగాని, శుక్రాచార్యుడుగాని 50

భగవద్భక్తుడగునుపరిచరవసువుగాని, శ్రుతునిపుత్రుడును, శత్రుపురవిజేతయునగు శంఖనృపతియునను 51

నీపాపరహితులగు సచ్చరిత్రులందరును స్వామి పుష్కరిణీ తీరమున శ్రీమన్నారాయణుని జూచువేడుకతో కూడియుండియు 52

దేవతలు చేసెడు స్తోత్రరూపమైన వాక్కులను పొందు వాడును, సర్వవ్యాపియు, అచ్యుతుడును, ఆది మధ్యాంత రహితుడును, సకల ప్రాణులయందు నివసించువాడును నగు శ్రీమన్నారాయణుని గానక 53

మనస్సును నిగ్రహించి, ఇంద్రియములను జయించి శ్రియఃపతిని ధ్యానించుచు నచ్చటనే వేచియుండిరి. 54

తస్యామేవ తదా సర్వే స్నాత్వా పీత్వా ముదాన్వితాః ।
పుష్కరిణ్యాం శుభాయాస్తు విమలాయాం దినే దినే ॥ 55

అర్చయన్తో హృషీకేశం దివ్యైః పుష్పైః సుగన్ధిభిః ।
అకుర్వంస్తే తపో ఘోరం ద్రష్టుమవ్యక్తరూపిణమ్ ॥ 56

త్రిరాత్రమేవం భూపాల వ్యతిష్ఠంస్తే దివానిశమ్ ।
తతో విమల ఆదిత్యే చతుర్థేఽహ్ని శుభే దినే ॥ 57

తపసోఽన్తే చ పుణ్యర్క్షే విమలే చామ్బరే శుభే ।
తదా ప్రసన్నః సర్వాత్మా సాక్షాత్ నారాయణః స్వయమ్॥ 58

ఆవిర్బభూవ భగవాన్ నృపతే! పురుషోత్తమః ।
భ్రాజయన్ సర్వలోకేశః సర్వాన్ లోకాన్ స్వతేజసా ॥

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే శఙ్ఖాదీనాం
భగవత్సేవాప్రాప్తివర్ణనం నామ త్రయస్త్రింశోఽధ్యాయః

# అథ చతుస్త్రింశోఽధ్యాయః

## ఆవిర్భూత భగవద్దివ్యమఙ్గళవిగ్రహ వర్ణనమ్

జనకః :-

కీదృశం వై హరేస్తస్య రూపమవ్యక్తరూపిణః ।
కియన్తో వా భుజాస్తస్య కియన్తి వదనాని చ ॥ 1

కియన్తో వా ధృతాస్తేన తీక్ష్ణాః ప్రహరణాస్తథా ।
బ్రూహి తద్రూపసంస్థానం విశ్వమూర్తేర్హరేర్మునే ।
దృష్టవన్తో యథా సిద్ధా మునయశ్చ పురాతనాః ॥ 2

శతానన్దః :-

జనకేనైవముక్తస్తు వామదేవో మహామునిః ।
'శ్రూయతామి' త్యథాఽఽభాష్య జనకం తం వచోఽబ్రవీత్॥ 3







మంగళప్రదమై పవిత్రమగు పుష్కరిణిలో ప్రతిదినమును స్నానమునొన రించుచు ఆ జలమును త్రావుచు 55

పరిమళ దివ్య పుష్పములచే శ్రీమన్నారాయణుని పూజించుచు నెవ్వరికిగాని స్వప్రయత్నముచే గోచరించని నారాయణుని దర్శించగోరి 56

మూడహోరాత్రములు ఘోరమగు తపోదీక్షను బూని యుండిరి. అంతట మంగళకరమైన నాలుగవ దినమున సూర్యుడుదయించిన పిమ్మట 57

శుభనక్షత్రమున ఆకాశము నిర్మలమై యుండగా తపో దీక్షముగియగనే చరాచరాత్మకుడును లోకనాథుడును నగు 58

సాక్షాత్ శ్రీమన్నారాయణుడు ప్రసన్నుడై తన కాంతిచే సకలలోకములను ప్రకాశింపజేయుచు ప్రత్యక్షమాయెన'ని జనకునకు శతానందుడు తెలిపెను. 59

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున
శ్రీవేంకటాచల మాహాత్మ్యమున శంఖనృపతి మున్నగు వారికి భగవద్దర్శన భాగ్యము
లభించుటను వర్ణించు ముప్పది మూడవ అధ్యాయము

# ముప్పది నాల్గవ అధ్యాయము

## ప్రత్యక్షమైన భగవంతుని దివ్యమంగళ విగ్రహమును వర్ణించుట

**జనకుడు:-**

వామదేవుడు శంఖనృపాదులకు భగవంతుడు ప్రత్యక్షమ గుటను తెలుపగా జనకుడు మహాత్మా! తెలియబడని రూపముకల నా శ్రీమన్నారాయణుని రూపమెట్టిది? ఆతనికి భుజములెన్ని? ముఖము 1

లెన్ని? అతడెన్ని తీవ్రములగు నాయుధములను ధరించి యుండును? ప్రాచీనమహర్షులు, సిద్ధులు విశ్వరూపుడగు నాథునినే రూపముతో గాంచిరో నాకు తెలుపమ'ని ప్రార్థింపగా 2

**శతానందుడు :-**

జనకునకు వామదేవుడిట్లు తెలిపెనని శతానందుడు మునీంద్రులకిట్లు తెలుపనారంభించెను. 3

వక్ష్యేఽహం నృపతే! సమ్యక్! శ్రూయతామిదమాదరాత్।
యథాశ్రుతం మయాఽగస్త్యాత్ మునీన్ద్రాత్ కుమ్భజన్మనః॥ 4

వామదేవః :-
తద్రూపం వాసుదేవస్య హరేరవ్యక్తరూపిణః ।
ఉద్యతాదిత్యసఙ్కాశైః నయనైశ్శోభితం శుభైః ॥
నానారత్న చితైశ్చిత్రైః కిరీటైరుపశోభితమ్ ॥ 5

ప్రసన్నైర్బహుభిశ్చాపి వదనైరుపశోభితమ్ ।
ప్రవాళమణిహేమాద్యైః చిత్రితైః హేమకుణ్డలైః ॥ 6

నానావర్ణైరనేకైశ్చ రుచిరైస్సమలఙ్కృతమ్ ।
దివ్యాభరణజాలైశ్చ నానారత్నవిచిత్రితైః ॥ 7

అనేకశతసాహస్రైః శోభితం శుభలోచనైః ।
కమ్బుగ్రీవం మహోరస్కం మహాబాహుం మహాద్యుతిమ్॥ 8

సహస్రబాహుకం దివ్యం రత్నజాలవిభూషితమ్ ।
ఆయతాశ్చ సుపీనాశ్చ సువృత్తాశ్చ భుజాః శుభాః ॥ 9

నానాప్రహరణోపేతాః నానాభూషణభూషితాః ।
సాలస్కన్ధోపమాశ్చాపి భూషితా భూషణోత్తమైః ॥ 10

శ్యామాః పృథుతరా దివ్యాః తరుణాదిత్యతేజసః ।
తరుణాః స్నిగ్ధవర్ణాశ్చ సుఖస్పర్శనఖాఙ్కురాః ॥ 11

శుభరేఖాః సురక్తాశ్చ సమా మృదుతరాస్తథా ।
దృశ్యన్తే శతశస్తత్ర రాజన్ కరికరోపమాః ॥ 12

యైరణ్డమేతత్ భూపాల ససాగరమహీధరమ్ ।
సపాతాళతలం సర్వం సదేవాసురమానుషమ్ ॥ 13

ససప్తలోకం సద్వీపం సర్వభూతసమాకులమ్ ।
రక్షితం బహుశో దివ్యైః నిహతా యైశ్చ దానవాః ॥ 14







జనకమహారాజా! కుంభసంభవుడగు అగస్త్యుని వలన వినినదానినంతయు తెలిపెదను. ఆదరముతో వినుడు. 4

**వామదేవుడు :-**
ఎవరిచేతను, దేనిచేతను తెలియబడరాని రూపముగల శ్రీమన్నారాయణుని రూపముదయించుచున్న సూర్యుని వంటి మంగళప్రదములైన నేత్రములతో కూడినది. అనేక రత్నఖచితములై చిత్రములగు కిరీటములతో నొప్పునది. 5

ప్రసన్నమైన పెక్కుముఖములతో రాజిల్లునదియు, పగడములతోను, మణులతోను, బంగారముతోను చెక్కబడిన బంగారు కుండలములతోను 6

అనేక రంగులుకలిగి సుందరములై అనేక రత్నఖచితము లగు దివ్యాభరణములచే అలంకరింపబడినట్టియు, వందలకొలది వేలకొలది విశాలనేత్రములతో విరాజిల్లు ముఖములుకలది. శంఖమువంటిమెడ, విశాల వక్షస్థలము, మహాబాహువులుకలిగి, గొప్పకాంతి కలదియు, 7

రత్నభూషణముల చేనలంకరింపబడి దీర్ఘములై బలసి గుండ్రముగా నున్నవియు 8

అనేకాయుధములను ధరించినవియు, పెక్కు భూషణము లనలంకరింపజేయు నవియు, మద్దిశాఖలవలె సుదీర్ఘమైన వియు, స్వయముగ ఉత్తమభూషణములచే నలంకరింప బడినవియు 9,10

నల్లనై దీర్ఘమై అప్రాకృతములై మనోహరములైనవియు, మధ్యందినమార్తాండునివలె వెలుంగునదియు, మృదువై నవియు, నునుపుగానుండునవియు, మృదునగు స్పర్శగల గోళ్ళ మొనలు గలిగినవియు 11

శుభరేఖలుకలిగి, చక్కని అరుణవర్ణము కలిగి హెచ్చు తగ్గులులేక మిక్కిలి మృదువుగానుండి యేనుగు తొండము లను బోలియుండి 12

సప్తసముద్రములతో సప్తకులపర్వతములతో గూడినట్టియు పాతాళాది లోకములుకలదియు, దేవరాక్షస మనుజావిష్టమైనదియు 13

సప్తలోకములతో కూడినదియు, సప్తద్వీప సంయుతమును, సకల చరాచరములతో నిండినదియునగు బ్రహ్మాండమును పరిరక్షించునవియు, దానవ సంహార మొనర్చునదియు, 14

యే దుఃఖహానిదా నిత్యం వైష్ణవానాం విశేషతః ।
వసన్తి యాన్ సమాశ్రిత్య దైత్యేభ్యో నిర్భయాస్సురాః ॥ 15

తే కరా స్సురనాథస్య దృశ్యమానాః చకాశిరే ।
ఉదయాదుద్యతస్తస్య భాస్కరస్య కరా ఇవ ॥ 16

సద్రత్నజాలకాకీర్ణ హారేణాపి సుశోభితమ్ ।
మేఘకాలే తటిన్మాలా శోభితస్య మహాత్మనః ॥ 17

మేఘజాలస్య వర్ణేన సదృశం రుచిరం వపుః ।
చారురక్తతలోష్ఠం తత్ చారురక్తతరేక్షణమ్ ॥ 18

మృదుచారుకపోలైశ్చ కుణ్డలైరుపశోభితమ్ ।
శోభమానం జ్వలద్భిశ్చ లలాటఫలకైరపి ॥ 19

శోభమానైస్తథా చారు భ్రూచాపైరుపశోభితమ్ ।
ఐరావతకరాకార చారుపీనశుభోరుకమ్ ॥ 20

ద్యుతిమన్మణిరత్నాఢ్య చలన్నూపురశోభితమ్ ।
కాఞ్చనేన విచిత్రేణ బ్రహ్మసూత్రేణ శోభితమ్ ॥ 21

సహస్రాదిత్యసఙ్కాశం అచిన్త్యం మహదద్భుతమ్ ।
మేరుమన్దరసఙ్కాశం నీలపర్వతసన్నిభమ్ ॥ 22

సముచ్ఛ్రితోరసం సౌమ్యం సమాయతవిలోచనమ్ ।
దివ్యపీతామ్బరధరం దివ్యగన్ధానులేపనమ్ ॥ 23

దివ్యయా వైజయన్త్యా చ సుస్కన్ధగతయా తథా ।
చకాశే తద్యథా మేఘో విద్యున్మాలావిరాజితః ॥ 24

జామ్బూనదమయైర్దివ్యైః నిస్స్వనద్భిరనేకశః ।
కిఙ్కిణీజాలసఙ్ఘైశ్చ శోభనైః రుచిరప్రభైః ॥ 25

స్వనద్భిః మణిజాలైశ్చ శోభయద్భిర్దిశో దశ ।
సురక్తైః బహుసాహస్రైః జ్వలద్భిర్భాస్కరోపమైః ॥ 26







ముఖ్యముగా విష్ణుభక్తుల దుఃఖమును పోగొట్టునవియు, యే భుజబలము
నాశ్రయించుకొని దేవతలు రాక్షస భయము లేకయున్నారో 15

అట్టి శ్రీమన్నారాయణుని బాహువులు ఉదయాచలము నుండి ఉదయించుచున్న
సూర్య కిరణములవలె ప్రకాశించుచు కనుపించెను. 16

రత్నసమూహములచే ప్రకాశించుచున్న హారముచే విరా జిల్లుచువర్షాకాలమునందలి
మెరపులవలె ప్రకాశించుచు 17

నీలమేఘమును బోలిన సుందరమగు శరీరమును, ఎఱ్ఱనై సుందరమగు
నధరోష్ఠమును, కొంచెము యెఱ్ఱనై సుందర ములగు నేత్రములును 18

మార్దవము కలిగి కుండలములచే ప్రకాశించు సుందరములగు గండస్థలములును,
మనోహరముగ ప్రజ్వరిల్లు ఫాలపట్టికలతోను ప్రకాశించునదియు 19

సుందరములై ధనుస్సువంటి ప్రకాశించు కనుబొమలును, ఐరావతమను
గజముయొక్క తొండములవలె బలసిన ఊరువులును (తొడలును) 20

ప్రకాశించు మణులతోను రత్నములతోను ధ్వనించు నందె లును, మేలిమి
బంగారముచే చేయబడిన యజ్ఞోప వీతమును 21

వేయిమంది సూర్యులవంటి కాంతిగలిగి మహాశ్చర్యకరమై, మేరుపర్వతమును
బోలిన, నల్లని కొండవలెను, 22

కొంచెమెత్తగు వక్షస్థలమును, దీర్ఘమై విశాలమగు నేత్ర ములుకలిగి,
పీతాంబరమునుధరించి, దివ్యచందన చర్చితమై 23

భుజస్కంధముల నుండి(వక్షస్థలముపై) వ్రేలాడు దివ్యవైజయంతిమాలకలిగి
మెరపులచే ప్రకాశించు మేఘపంక్తివలె శ్రీమన్నారాయణుని శరీరము విరాజిల్లెను. 24

బంగరుమయమై, అనేక విధములుగ ధ్వనిచేయుచున్న కాంతివంతములును
మంగళకరములును అందమగు కాంతులునుగల చిన్నగజ్జెల వరుసలతో 25

ధ్వనిచేయుచు మణులకాంతులచే పదిదిక్కులను ప్రకా శింపజేయుచు యెఱ్ఱనై
అనేకవేల సూర్యులవలె రాజిల్లునవై 26

ఉద్యదిన్దుప్రతీకాశైః దివ్యైశ్చ నఖమణ్డలైః ।
రక్తాన్తైః ఉన్నతైశ్చాపి శోభమానం పదాఽమ్బుజైః ॥ 27

అఙ్కుశధ్వజచక్రాబ్జ శఙ్ఖవజ్రాఙ్కితైస్తథా ।
సుపాదతలపద్మైశ్చ శోభితం వసుధాధిప ॥ 28

ముక్తాదామభి రన్యైశ్చ వజ్రై స్సూర్యాంశుసన్నిభైః ।
ప్రభయా ద్యోతమానైశ్చ శోభమానపదామ్బుజమ్ ॥ 29

అనేకశతసాహస్రైః అఙ్గులీయకభూషణైః ॥
నానారత్నచితైశ్చాపి సంశోభికరశాఖిభిః ॥ 30

మూర్ధజైః కుఞ్చితైశ్చాపి నీలైః మృదుతరైస్తథా ।
లమ్బమానైర్వినిస్సృతైః కిరీటాత్ శుభదర్శనాత్ ॥ 31

ప్రచ్ఛాద్యమానవదనం మేఘైరివ నిశాకరమ్ ।
రత్నస్యూతేన సూత్రేణ కాఞ్చనేన విరాజితమ్ ॥ 32

నానామణినిబద్ధేన శోభమానేన శోభితమ్ ।
శోభితం దివ్యమాలాభిః భూషితం పృథులోచనమ్ ॥ 33

నానాశ్చర్యసమాయుక్తం నానామణిగణాన్వితమ్ ।
సమన్తాత్ దీప్యమానం తత్ భూరిణా స్వేన తేజసా ॥ 34

ఆదిత్య ఇవ తేజోభిః ఉద్యతం తూదయాద్రితః ।
తేజోభిః కాఞ్చనాభైశ్చ సమన్తాన్నిర్గతైస్తథా ॥ 35

జాజ్వల్యమానం తద్రూపం చకాశేఽద్భుతదర్శనమ్ ।
స్వభాసా దుర్నిరీక్ష్యం తత్ మునిభిశ్చ సురైరపి ॥ 36

తప్యతే తేజసా తస్మాత్ నిర్గతేన స్మ భూరిణా ।
ససురాసురగన్ధర్వం జగదేతత్ చరాచరమ్ ॥ 37







ఉదయించుచున్న చంద్రునివలె తెల్లనై కొనల యందెఱ్ఱ బారిన గుండ్రని గోళ్ళు కలిగిన ఎత్తగు పాదపద్మములచే శోభించువాడును 27

అంకుశము, ధ్వజము, చక్రము, పద్మము, శంఖము, వజ్రములచే చిహ్నితములైన పద్మములవంటి పాదముల క్రిందిభాగములచే విరాజిల్లువాడును. 28

పాదపద్మములవరకు వ్రేలాడుచు సూర్యకిరణములవలె తేజోవంతములగు ముత్యముల వజ్రముల కాంతులచే ప్రకాశింపజేయబడు పాదపద్మముల వాడును 29

అనేకములైన వివిధ రత్నములచే పొదగబడిన రత్నాంగుళీ యకములచే ప్రకాశించు చేతివ్రేళ్ళు గలవాడును 30

ఉంగరములవలె గుండ్రముగా జుట్టుకొని మిక్కిలి నల్లని విగను, అతిమృదువుగ ఉండి అందముగ కనిపించు కిరీటము నుండి బయటకు వచ్చిన ముంగురులచే 31

మేఘములచే నాచ్ఛాదింపబడిన చంద్రునివలెనుండు ముఖముకలవాడును రత్నములచేతను వివిధరత్నముల చేతను జటితబంగారుయజ్ఞోపవీతమును ధరించిన వాడును, 32

దివ్యమాలికలచే ప్రకాశించువాడును, అనేకాభరణములచే నలంకరింపబడిన వాడును విశాలనేత్రుడును 33

అనేకాశ్చర్య సముపేతమై పలువిధ మణిమయాభరణము లతో కూడినదైన తన తేజస్సుచే అన్నిదిక్కులను ప్రకాశింప జేయువాడును 34

పూర్వాద్రి యందుదయించుచున్న సూర్యునివలె అన్నిదిశల నుండి బంగారుమయ తేజస్సులచే 35

ప్రకాశించువాడును అగు శ్రీమన్నారాయణుని తేజోవంత మగు నారూపమద్భుతమై ప్రకాశించెను. అతని మిరు మిట్లుగొలుపు నాకాంతిచే మునులుగాని దేవతలుగాని చూడజాలకుండిరి. 36

అతని నుండి వెలువడిన తేజస్సుచే దేవాసుర గంధర్వ సముపేతమగు జగత్తంతయు తపింపజేయబడుచుండెను. 37

జ్వలద్భిరర్కవర్ణైశ్చ జామ్బూనదమయైస్తథా ।
అనేకశతసాహస్రైః సంయుక్తం హేమభూషణైః ॥ 38

కరేషు తేషు సంయుక్తాః తీక్ష్ణాః ప్రహరణాస్తథా ।
జ్వలన్తశ్చ స్ఫురన్తశ్చ మిథిలేశ! చకాశిరే ॥ 39

అర్చీంషి తేభ్యో నిష్పేతుః యైర్దిశో విమలీకృతాః ।
ఉదయాద్రిసమారూఢాత్ సూర్యాత్ దీప్తాంశవో యథా॥ 40

వ్యాలోలా లోకనాథస్య ప్రసన్నాః శుభదర్శనాః ।
ఆయతాః కృష్ణరక్తాశ్చ భ్రూచాపా ద్దృష్టిమార్గణాః ॥ 41

రక్తపద్మదళప్రఖ్యాః కాన్తిమన్తః సువర్చసః ।
శ్రియా పరమయా యుక్తాః పక్ష్మరాజివిరాజితాః ॥ 42

యేషాం నిపాతైః దైతేయాః నేదుః భీతాః సహస్రశః ।
రక్షాంసి దానవాశ్చాపి జగ్ముః వైవస్వతక్షయమ్ ॥ 43

దుర్లభఞ్చాపి దేవత్వం ప్రాప్నువన్తి నరా అపి ।
అన్యాంశ్చ దుర్లభాన్ కామాన్ ముక్తిఞ్చాపి సుదుర్లభామ్॥ 44

యాన్ ద్రష్టుకామాః తద్భక్తాః శోచన్తి హి దివానిశమ్।
తే భూప! శతశో దివ్యా రాజన్తే రుచిరప్రభాః ॥ 45

అనేకశతసాహస్రాః కాలాగ్నిసదృశప్రభాః ।
నానాప్రహరణా ఘోరాః సంయుక్తాస్తత్ర బాహుషు ॥ 46

భయదాః సురశత్రూణాం దైత్యేన్ద్రాణాం మహౌజసామ్।
సర్వగాః సర్వదేశేషు భక్తానామభయప్రదా ॥ 47

జాజ్వల్యమానాస్తేజోభిః రూక్షకైః సౌమ్యకైరపి ।
అకుర్వన్నిష్ప్రభౌ సద్యః చన్ద్రసూర్యౌ స్వరశ్మిభిః ॥ 48







ఆ రూపము సూర్యసమాన తేజోవంతమై బంగారు మయమై అనేకవందలు వేలుకొలది భూషణములచే కూడినదై యుండెను. 38

ఆ చేతులయందు తీక్షణములగు నాయుధములు మండుచు ప్రకాశించెను. 39

ఉదయాద్రియందలి సూర్యుని తీక్షణకిరణములవలె ఆ శ్రీమన్నారాయణుని ఆయుధములనుండి వెడలిన కాంతులు దిక్కులను ప్రకాశింపజేసెను. 40

చలించుచు, నిర్మలములై, చూచుటకింపుగనున్నవై దీర్ఘము లైన చూపులనెడు బాణములు కనుబొమలనెడు ధనువు నుండి 41

ఎఱ్ఱని పద్మనేత్రములవలె తేజోవంతములై, చక్కని కాంతికలిగి శోభాయుక్తములైన ఱెప్పలచే ప్రకాశించెను. 42

అట్టి శ్రీమన్నారాయణుని దృష్టిపాతముచే వేలకొలది రాక్షసులు దానవులును భయపడిగొల్లున కేకలిడుచు యమసదనమును జేరిరి. 43

మనుజులీక్రీగంటి ప్రసారమువలననే పొందశక్యముగాని దేవత్వమును యితరములగు అనేక కోరికలను, పొంద శక్యముగాని మోక్షమును పొందుచున్నారు. 44

ఏ క్రీగంటి ప్రసారములకై విష్ణుభక్తులహర్నిశము తహతహ లాడుచున్నారో ఆ చూపులు చక్కనికాంతిగలిగి ప్రకాశించు చున్నవి. 45

వందలకొలది వేలకొలది ప్రళయకాలాగ్ని సమానకాంతి గలవైన ఆయుధములాతని చేతులయందు 46

మహాబలశాలులును దేవతలకు, శత్రువులగు రాక్షసులకు భయమునొసంగునవై, సకల దేశవ్యాప్తములై భక్తుల కభయము నొసంగునవైయుండెను. 47

తీక్షణములును, శాంతములునై ప్రకాశించు తేజస్సులు చంద్రసూర్యులను తేజోరహితులనుగా చేయుచుండెను. 48

తద్రూపమాశ్చర్యమనేకవర్ణం కిరీటమాలాభిరశేషమూర్తేః ।
వ్యరాజతాఽదిత్య ఇవాన్తకాలే స్వరశ్మిమాలాభిరనేకరశ్మిః ॥ 49

తద్దీప్తవక్త్రం విమలం విశోకం జాజ్వల్యమానం మహతా స్వతేజసా ।
అశోభతాఽఽద్యం వపురద్భుతేక్షణం యుగాన్తకాలాగ్నిరివ ప్రదీప్తమ్ ॥ 50

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే*
*భగవద్దివ్యమఙ్గళవిగ్రహవర్ణనం నామ చతుస్త్రింశోఽధ్యాయః*

# అథ పఞ్చత్రింశోఽధ్యాయః

## ఆవిర్భూతం భగవన్తం ప్రతి మహర్షికృత ప్రణామాదిక్రమః

**వామదేవః :-**
ఏవంవిధం హరిస్తేభ్యో ఽదర్శయత్ భగవాన్వపుః ।
యన్న దేవా న మునయో నాపి సిద్ధా న చారణాః ॥ 1

న యోగినో న గన్ధర్వా నాపి విద్యాధరా అపి ।
న చ యక్షా న చాప్యన్యే వాలఖిల్యాశ్చ తాపసాః ॥ 2

నోరగా నాపి దైతేయా నాపి కిమ్పురుషాస్తథా ।
దృష్టవన్తః పురా రాజన్ కృష్ణస్య వపురద్భుతమ్ ॥ 3

తత స్తు మునయో దివ్యం రూపం తద్విశ్వతోముఖమ్।
అనేకరత్నసఞ్ఛన్న కిరీటోజ్జ్వలితాననమ్ ॥ 4

వ్యాలోలమానైర్బహుభిః కుణ్డలై స్సమలఙ్కృతమ్ ।
పిబన్త ఇవ నేత్రైస్తే సంక్షోభ స్తిమితై స్తదా ॥ 5

దదృశుర్ముదితా స్సర్వే నరేన్ద్రా ఽనిమిషేక్షణాః ।
భృశమార్తా స్మ దేవే తి సహసా భువి భూపతే ॥ 6







సకల చరాచరాత్మక ప్రపంచమునంతను తనకు శరీరము గాగల ఆ శ్రీమన్నారాయణుని అనేక వర్ణములు కల కిరీటమాలికలచే ప్రకాశించునట్లు ప్రకాశించుచుండెను. 49

ప్రకాశించు ముఖముకలిగి నిర్మలమై దుఃఖహరమై, తన తేజస్సుచే ప్రకాశించునదై ప్రళయకాలాగ్నివలె ప్రకాశించుచు శ్రీమన్నారాయణుని సకలమునకును మూలమగు రూపమత్యాశ్చర్యకరమై విరాజిల్లెను. 50

**ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున భగవంతుని దివ్యమంగళ విగ్రహమును వర్ణించుటయనెడు ముప్పది నాల్గవ అధ్యాయము**

# ముప్పది అయిదవ అధ్యాయము

## ప్రత్యక్షమైన భగవంతుని మహర్షులు నమస్కరించిన విధమును వర్ణించుట

**వామదేవుడు :-**
మునీంద్రులారా! దేవతలుగాని, మునీంద్రులుగాని, సిద్ధులు కాని, చారణులుగాని 1

యోగులుగాని, గంధర్వులుగాని, విద్యాధరులుగాని, యక్షులుగాని, వాలఖిల్యులుగాని, తపశ్శాలురుగాని, 2

నాగేంద్రులుగాని, రాక్షసులుగాని, కింపురుషులుగాని, ఈ యాశ్చర్యకరమగు శ్రీమన్నారాయణుని రూపమును మున్నెన్నడును చూచియుండరు. అట్టి రూపము అగస్త్యాది మహర్షులందరును గాంచిరి. 3

పలువిధ రత్నజటితమగు కిరీటముచే ప్రకాశించు అంతటను వ్యాపించియున్న ముఖారవిందము కలిగి 4

ఇటునటుకదలుచున్న కుండలములచే నలంకరింపబడినది యునగు రూపమును కలవరపాటును చెందుచు తమ నేత్రములచే త్రాగుచున్నవారువలె 5

ఱెప్పపాటులేక సంతసమున గాంచుచు 'ప్రభూ! మిక్కిలి యార్తిచెంది యున్నామ'ని 6

నిపేతురథ తే సర్వే సమ్భ్రాన్తమనసోఽ మలాః ।
అథ దృష్ట్వా జగన్నాథం వేఙ్కటాద్రినివాసినమ్ ॥ 7

సహస్రశస్సమాగమ్య భక్తిభారావనామితైః ।
శిరోభిరవనీపాల ప్రణేముస్సహసా భువి ॥ 8

బృహస్పతిరగస్త్యశ్చ శుక్రశ్చాపి వసుస్తథా ।
భగవన్తం తతో దృష్ట్వా గరుడోపరి సంస్థితమ్ ॥ 9

జామ్బూనదాద్రిశిఖరే నీలమేఘమివోత్థితమ్ ।
భక్త్యాప్రణేముస్తం దేవం వీక్షమాణా ఇతస్తతః ॥ 10

ఉత్థాయో త్థాయ తే సర్వే భూయో భూయో నిరీక్ష్యతమ్।
ప్రసీదే తి బ్రువన్త స్తం ప్రణేముః బహుశో నృప ॥ 11

## భగవదావిర్భావకాలే దేవతాద్యాపూరితశఙ్ఖాదిమఙ్గళవాద్యక్రమః

ఏతస్మిన్నన్తరే ఖస్థైః శతశోఽథ సహస్రశః ।
పాఞ్చజన్యోపమాః శఙ్ఖాః దధ్మిరే హేమభూషణాః ॥ 12

అవాద్యన్త చ దివ్యాని వాద్యాని బహుశోఽమ్బరే ।
మృదఙ్గాదీని సర్వాణి హేమరత్న చితాని వై ॥ 13

మహతా శఙ్ఖనాదేన వాదిత్రాణాం స్వనేన చ ।
జగదాపూరితం సర్వం క్షుభితా శ్చా పి దానవాః ॥ 14

నివసన్తి చ యే తత్ర । నారాయణగిరౌ నృప!
తే సర్వే సహసా హృష్టాః । సముత్తస్థు శ్చ సఙ్ఘశః ॥ 15

తస్మిం ఛ్ఛబ్దే శ్రుతే సర్వే । సింహపక్షిమృగా స్తథా ।
ప్రసన్నతాం యయు స్సర్వే । వేఙ్కటాద్రినివాసినః ॥ 16







కలవరముచెందు మనస్సు కలవారై వెంటనే ఆ పాపదూరు లందరును భూమిపైపడిరి. వెంకటాచల నివాసియగు శ్రీమన్నారాయణునిగాంచి 7

గుంపులుగా సమీపించి భక్తివినమ్రులైన శిరములతో సాష్టాంగముగా నమస్కరించిరి. 8

బృహస్పతి, అగస్త్యుడు, శుక్రాచార్యుడు వసువున్ను గరుడారూఢుడై 9

మేరుపర్వత శిఖరమున నీలమేఘమువలె నుదయించిన శ్రీమన్నారాయణుని గాంచుచు భక్తితో నమస్కరించుచు 10

మరల మరల సాష్టాంగపడుచు లేచుచు దర్శించుచు అనుగ్రహింపు మనుగ్రహింపుమ'ని అనేక విధముల నమస్కరించిరి. 11

## భగవంతుని యవతార సమయమున దేవతలు శంఖము మున్నగు మంగళ వాద్యములను పూరించుట

ఇంతలో నాకాశమునందున్న వారిచే వందలకొలది వేలకొలది పాంచజన్యమును బోలి బంగారాభరణములచే అలంకరింపబడిన శంఖములు మ్రోగెను. 12

మద్దెలలు మొదలగు బంగారు, రత్నఖచితములగు మద్దెల మొదలగు వాయిద్యములు వాయించబడెను. 13

గొప్ప శంఖనాదముచేతను, వాయిద్యముల ధ్వనులచేతను జగత్తంతయు నింపబడెను. రాక్షసులందరు క్షోభించిరి. 14

నారాయణాద్రియందు నివసించు వారందరును సంతసించి వెంటనే గుంపులుగా లేచిరి. 15

వెంకటాచలమున నివసించు సింహములు, పక్షులు, మృగములాశబ్దమును విని శాంతచిత్తులైనవి. 16

## భగవత్సేవార్థం వేంకటాచలం ప్రతి బ్రహ్మరుద్రాద్యాగమనమ్

శ్రుత్వా తం శబ్ద మతులం బ్రహ్మా లోకపితామహః ।
జ్ఞాత్వాऽథ వాసుదేవం తం హరిం ప్రత్యక్షతాం గతమ్।
ఆజగామా థ తత్పార్శ్వం కృష్ణస్యా క్లిష్టకారిణః ॥ 17

మునీన్ద్రై ర్దేవసఙ్ఘై శ్చ గన్ధర్వై శ్చ సమావృతః ।
భగవాన్ శఙ్కరశ్చాపి త్ర్యమ్బక స్త్రిపురాన్తకః ॥ 18

జ్వలద్భాస్కరసఙ్కాశ జటామణ్డలశోభితః ।
తేన శబ్దేన విజ్ఞాయ సాన్నిధ్యం హరిమేధసః ॥ 19

అభ్యగా దాసు తత్పార్శ్వం ద్రష్టుం తం వసుధాధిప!।
దూర్వాససా మునీన్ద్రేణ! నన్దినా చ సమం విభుః ॥ 20

శక్ర శ్చ త్రిదశ శ్రేష్ఠః శ్రుత్వా తం శబ్ద మద్భుతమ్ ।
హరిం ప్రత్యక్షతాం యాన్తం జ్ఞాత్వా దేవం జనార్దనమ్॥ 21

దేవైః పరివృతః పార్శ్వం యయా వవ్యక్తజన్మనః ।
తతః శఙ్ఖధ్వనిం శ్రుత్వా విష్వక్సేనః ప్రతాపవాన్ ॥ 22

జ్ఞాత్వా ప్రత్యక్షతాం యాన్తం నారాయణ మనామయమ్।
సహసో త్థాయ భూపాల శీఘ్ర మేవా భ్యగా త్తదా ॥ 23

సప్తభిః సచివై స్సార్థం సకాశం శార్ఙ్గధన్వనః ।
అనురక్తై ర్మహావీర్యైః ప్రయతైః సుసమాహితైః ॥ 24

సనన్దనాదయ శ్చా పి యోగిన స్తేథ చక్రిణః ।
పార్శ్వ మభ్యాయయుః శ్రుత్వా తం శబ్దం మిథిలేశ్వర॥ 25

సప్తర్షయశ్చ యే పూర్వం మయోక్తా మునిసత్తమాః ।
తేఽపి శ్రుత్వాచ తం శబ్దం హరేః పార్శ్వం యయుస్తదా॥ 26

యశ్చాపి మునిభి ర్దృష్టో వాయవ్యాం దిశి భూభృతః ।
శిలాతలే సమాసీనః పురుషోऽద్భుతదర్శనః ॥ 27







## భగవంతుని సేవించుటకై బ్రహ్మరుద్రాదులు వేంకటాచలమునకు వచ్చుట

ఆ గొప్పధ్వనిని విని లోకపితామహుడగు బ్రహ్మ శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమాయె నని యెఱింగి లీలగా వ్యాపారములను చేయు యీతనిసన్నిధానమునకు 17

మునీంద్రులతోను, దేవసమూహములతోను, గంధర్వుల తోను కూడివచ్చెను. త్రినేత్రుడును, త్రిపురసంహారియు నగు శంకరుడు 18

సూర్యునికాంతివంటి కాంతికలిగిన జటలచే అలంక రించుకొని 19

అతనిని చూచువేడ్కతో దుర్వాసమునీంద్రునితోను, నందినీధేనువుతోను నా శ్రియః పతి సన్నిధికి వచ్చెను. 20

దేవతా ప్రభువగు దేవేంద్రుడును నా శబ్దమును విని శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమాయెనని గుర్తించిరి. 21

దేవతలతోగూడి శ్రీమన్నారాయణుని సమీపించెను. విష్వక్సేనుడు నా ధ్వనినాకర్ణించి 22

శ్రీమన్నారాయణ దర్శనమాయెనని నిశ్చయించి వెంటనే లేచి 23

తనయం దాదరము కలిగి పరాక్రవంతులై నిర్మలాంతఃకరణులగు యేడుగురు మంత్రులతోను వచ్చిచేరెను. 24

సనందనాది యోగులును 25

నేను మున్ను తెలిపిన సప్తర్షులును నాశబ్దమును విని శ్రీమన్నారాయణుని చెంతకేతెంచిరి. 26

మునులు వాయవ్య దిగ్భాగమున పర్వతమునందలి శిలపై కూర్చునియుండి చూపరులకాశ్చర్యమును కలిగించునే పురుషునిగాంచిరో 27

సోపి శఙ్ఖధ్వనిం శ్రుత్వా భగవత్పార్వ్వ మాయయౌ ।
బ్రహ్మా ప్రజాపతి శ్చాపి భగవాన్ శమ్భు రేవ చ ॥ 28

విష్వక్సేన శ్చ భగవాన్ శక్ర శ్చ త్రిదశాధిపః ।
సప్తర్షయ శ్చ మునయః సనకాద్యాశ్చ యోగినః ॥ 29

వాయవ్యాం దిశి యో దృష్టో మునిభి స్సోఽపి భూపతే।
ఏతే సర్వే సమాగమ్య సకాశం శార్ఙ్గధన్వనః ॥ 30

భక్త్యాపరమయాయుక్తాః రాజన్! సంహృష్టమానసాః।
దదృశుస్తే సమారూఢం వైనతేయం మహాబలమ్ ॥ 31

హరిం హేమాద్రిశిఖరే నీలమేఘ మివ స్థితమ్ ।
శిరోభి స్తే ప్రణేము స్తం విశ్వేశం విశ్వరూపిణమ్ ॥ 32

జయదేవ! జయే శేతి వదన్తః సహసా భువి ।
సర్వే దేవగణా శ్చాపి ప్రణేవ పృథులోచనమ్ ॥ 33

ప్రసీద దేవ! దేవే!తి వదన్త స్తే పునః పునః ।
బ్రహ్మాద్యా దేవతా శ్చాపి మునయశ్చ తపోధనాః ॥ 34

సిద్ధా శ్చాపి తథా సర్వే శ్వేతద్వీపనివాసినః ।
ఏతే సర్వే హరే స్తస్య రూపం పరపురఞ్జయ॥ 35

ద్రష్టుం నా శక్నునన్ నేత్రైః తేజసా తస్య తాపితాః ।
ప్రతపన్త మివా దిత్యం సంహారసమయే నరాః ।
న్యమీలయన్త నే త్రాణి బ్రహ్మాద్యా స్తే తతో నృప ॥ 36

## బ్రహ్మకృతభగవత్స్తుతిః

తేజసా పీడితా స్తస్య దేవదేవస్య శార్ఙ్గిణః ।
తుష్టావాథ తదాబ్రహ్మా దేవాధిపతి మవ్యయమ్ ।
పతత్రిరాజ మారూఢం శిరోభిః ప్రణిపత్య తమ్ ॥ 37







యాతడును శంఖధ్వానమును విని శ్రీమన్నారాయణుని సన్నిధికి వచ్చెను. ప్రజాపతియగు బ్రహ్మ, పూజ్యుడగు శంకరుడు 28

జ్ఞానాది గుణసంపన్నుడైన విష్వక్సేనుడును స్వర్లోకాధిపతి యగు దేవేంద్రుడును మననశీలులగు సప్తర్షులును, సనకాది యోగీంద్రులు 29

మునులుగాంచిన వాయవ్య దిశయందలి పురుషుడును శ్రీమన్నారాయణుని సన్నిధానమునకేతెంచి 30

మిక్కిలి భక్తికలిగి సంతుష్టాంతఃకరణులై గరుఢారూఢుడగు శ్రీమన్నారాయణుని దర్శించిరి. 31

మేరుపర్వత శిఖరముపై నీలమేఘంమువలె నున్న విశ్వ మూర్తియు, విశ్వవ్యాపియునగు శ్రీమన్నారాయణుని 32

'దేవా! సర్వోత్కృష్టుడవై యుండుమ'ని బలుకుచు వెంటనే భూమిపై బడిలేచి శిరస్సులను వంచి నమస్కరించిరి. దేవతా సమూహమున్ను పుండరీకాక్షుని సేవించిరి. 33

పరాత్పరా! అనుగ్రహింపుము. అనుగ్రహింపుమని ప్రార్థించుచు బ్రహ్మాది దేవతలును, తపశ్శాలురగు మునీంద్రులును 34

శ్వేతద్వీప నివాసులగు సిద్ధులును 35

ప్రళయకాల మార్తాండునివలె ప్రజ్వరిల్లుచున్న శ్రీమన్నారాయణుని ప్రకాశముచే తపింప చేయబడి యారూపమును తమ కన్నులతో గాంచజాలక కన్నులను మూసివేసుకొనిరి. 36

## శ్రీమన్నారాయణుని బ్రహ్మస్తుతించుట

అట్లు శ్రీమన్నారాయణుని తేజస్సుచేపీడింపబడి బ్రహ్మ దేవనాయకుడును నాశరహితుడును, గరుత్మంతునధిష్ఠించి నవాడునునగు శ్రీమన్నారాయణునిట్లు స్తుతింప మొదలిడెను. 37

బ్రహ్మోవాచ :-

నమామి త్వాం జగన్నాథ! సహస్రవదనేక్షణ ।
జ్వలత్కిరీటసాహస్ర ధారిణం పురుషోత్తమమ్ ॥ 38

రుచిరై ర్బృహుభిర్దివ్యైః బాహుభిః పరిఘోపమైః ।
సంయుక్తం త్వా నమామ్యాద్యం విశ్వేశం విశ్వతోముఖమ్ ॥ 39

అణీయసా మశేషాణాం అణీయాంసం సనాతనమ్ ।
భూతాదీనాం సమస్తానాం గరిష్ఠఞ్చ గరీయసామ్ ॥ 40

నారాయణం త్వాం వరదం నమామి పరమేశ్వరమ్ ।
యోగిభిర్గమ్యమానం త్వాం జనోలోకగతం విభుమ్ ॥ 41

పరం పురాణం పురుషం నమామి సురనాయకమ్ ।
ప్రసీదతు భవాన్ విష్ణో రహితః ప్రాకృతైర్గుణైః ॥ 42

శుద్ధః పుమాన్ సమస్తేభ్యో భూతేభ్య స్సర్వసమ్భవః ।
సాక్షిభూతః సమస్తస్య జగతోఽస్య జగత్పతే ॥ 43

నమామి త్వా మహం నిత్యం వ్యాలోలాయతలోచనమ్।
యః ప్రోచ్యతే విశుద్ధో హి సర్వేశ ఇతి కేశవ ॥ 44

తం త్వాం నమామ్యశేషాణాం ఆత్మానం సర్వదేహినామ్।
సమస్తకారాణానాం త్వం కారణం ప్రభు మవ్యయమ్॥ 45

బ్రహ్మవిత్ యోగినాఞ్చా పి ప్రజానా ఞ్చ ప్రజాపతిః ।
యం న జానన్తి మునయో నా పి దేవా న దానవాః ॥ 46

నా హం న శమ్భుర్విష్ణ్వాఖ్యం తత్పదం పరమం భవాన్।
ఇన్ద్రాద్యాఃశతశోయస్య దేవాః త్రిభువనేశ్వరాః ॥ 47







జగత్ప్రభూ! వేయిముఖములు నేత్రములు కలవాడా! మెరయుచున్న వేయికిరీటముల ధరించిన పురుషోత్తమా! నీకు నమస్కారము. 38

సుందరములై దివ్యములై యినుప కట్లుగల గడియలవలె నుండినవైన భుజములు కలిగినట్టియు ప్రపంచ నియంతవును అంతటను (చూడగల ముఖముగల) వ్యాపించియున్న నీకు నమస్కారము. 39

మిక్కిలి చిన్నవగువాటిలోననాదియగు చిన్నవస్తువైన వాడును (అనగా అన్నిటి లోను ప్రకాశించగల సూక్ష్మమైన వాడును) గొప్పవగు ప్రాణికోటియంతటికన్నను గొప్ప వాడును 40

వరములనొసంగు వాడవును, పరమేశ్వరుడవును శ్రీమన్నారాయణుడవగు నీకు నమస్కారము. యోగీంద్రు లచే సేవింపబడువాడవును జనలోక నివాసియు సర్వ పోషకుడవగు నీకు నమస్కారము. 41

పరాత్పరుడవును, పురాణపురుషుడవును, దేవాధిపతి యునగు నీకు వందనము, ప్రాకృత సత్వరజస్తమో గుణములు లేని శ్రీమన్నారాయణా! నీవనుగ్రహింపుము. 42

సర్వప్రాణులకును పారిశుధ్యము నొసంగు వాడవని సకల ప్రాణుల చేతను అంగీకరింపబడిన వాడవును ఈ ప్రపంచమునందలి ప్రాణుల కృత్యములకన్నిటికిని సాక్షిగా నుండు వాడవునగు నీకు నమస్కారము. 43

చలించుచున్న విశాలనేత్రములు కలవాడవును సకల శాస్త్రములచే పవిత్రుడవనియు, సర్వేశ్వరుడవనియు చెప్పబడు నీకు నమస్కారము. 44

సకల ప్రాణుల కంతరాత్మయైన వాడవును, కారణముల కును కారణమైన వాడవగు సర్వలోకస్వామివగు నీకు నమస్కారము. 45

వేదమునంతను యెఱింగిన వాడవును, యోగీంద్రులకును ప్రజలకును రక్షకుడవు (సృష్టికర్తవు) నగు నీకు నమస్కారము. మునీంద్రులుగాని, దేవతలుగాని, రాక్షసులుగాని 46

నేనుగాని రుద్రుడుగాని నీ స్వరూపమును తెలియజాలము. నీవే విష్ణువనబడు ప్రసిద్ధమైన గమ్యస్థానము. ముల్లోకాధి పతులగు ఇంద్రాది దేవతలును 47

ద్రష్టుకామా న జానన్తి రూపమవ్యక్త రూపిణః ।
త దహం విమలం దేవ శాశ్వతం పద మవ్యయమ్ ॥ 48

న స్తోతు మీశో న చ దేవ! వక్తుం
గుణాం స్తవే శా చ్యుత! లోకనాథ ।
ప్రసీద వేదాధిపతే! సమస్తాన్
ఆలోకయా స్మాన్ విమలైః సునేత్రైః ॥ 49

## శమ్భుకృతభగవత్స్తుతిః

ఇత్యుక్తే బ్రహ్మణా తేన శమ్భు రవ్యక్తరూపిణామ్ ।
అస్తౌషీ ద్భగవన్తం తం అచ్యుతం పురుషోత్తమమ్ ॥ 50

శమ్భుః :-
పరావరేశం పురుషం దుష్టదైత్యేన్ద్రఘాతినమ్ ।
జగత్పాలనకర్తారం జగదుత్పత్తికారణమ్ ॥ 51

ప్రజాపతీనాం సర్వేషాం స్రష్టార మమలేక్షణమ్ ।
భక్తార్తిహానిదాతారం భక్తానాం ప్రియకామదమ్ ॥ 52

త్వాం నమామి హరే! దివ్యం పరబ్రహ్మస్వరూపిణమ్।
ప్రధానపుంసో రజయోః జగత్కారణభూతయోః ॥ 53

నిత్యయోర్వ్యాపినోశ్చాపి ప్రభుం త్వాం కారణం పరమ్।
తం త్వాం నమామి భూతేశం భూతానామపి కారణమ్॥ 54

సూరయో యచ్చపశ్యన్తి పరమం ధామ శాశ్వతమ్ ।
తత్త్వ మేతత్పరం ధామ పరం బ్రహ్మ సనాతనమ్ ॥ 55

తం త్వాం నమామి గోవిన్దం సహస్రాదిత్య సన్నిభమ్ ।
మునయ స్త్వాం సమభ్యర్చ్య బహువర్షశతాని వై ॥ 56

త్వత్ప్రసాదా చ్చ దేవేశ త్వయ్యేవ లయ మాగతాః ।
పురన్దరోఽపి దేవేశ త్వా మేవ పురుషోత్తమ ॥ 57







తెలియబడజాలని రూపముకల నీరూపమును చూడగోరి నను తెలియజాల కున్నారు. నేను, నీ శుద్ధమగు శాశ్వత స్థానమును స్తుతింప 48

జాలను. అచ్యుతా! సర్వేశ్వరా! నీ గుణములను నేను వర్ణింపజాలను. అనుగ్రహింపుము. వేదరక్షకా! మమ్ముల నందరును నీ కరుణాకటాక్ష వీక్షణములచే కరుణింపు'మని స్తుతించెను. 49

## ఈశ్వరుడు శ్రీమన్నారాయణుని స్తుతించుట

ఇట్లు చతుర్ముఖుడు స్తుతించిన పిమ్మట తెలియబడజాలని రూపముగలవాడును, తన భక్తులను సంసారసాగరమున పడనీయనివాడును పురుషోత్తముడగు శ్రీమన్నారాయణుని శివుడిట్లు నుతించెను. 50

**శివుడు :**
ఉత్కృష్టులగు బ్రహ్మాదులకును, నికృష్టులగు మనుజుల కును ప్రభువైనవాడవును, పురాణపురుషుడవును, దుర్మార్గు లగు రాక్షసశ్రేణులను సంహరించినవాడవును, జగత్తును పరిపాలించువాడవును, జగత్తును సృష్టించు వాడవు. 51

నవవిధ బ్రహ్మలను సృష్టించిన వాడవును, శాంతమగు చూపులు కలవాడవును, భక్తుల ఆదపలను పోగొట్టు వాడవును, భక్తులకభీష్టములనొసంగువాడవునగు52

పరబ్రహ్మస్వరూపుడవగు నీకు నమస్కారము, పుట్టుకలేని ప్రధాన పురుషులును జగత్సృష్టి సంహారములకు కారణ మైనవారును 53

నిత్యమైనవారును, అంతటను వ్యాపించియుండు బ్రహ్మ రుద్రులకును ప్రభువైన వాడవును, సకల ప్రాణులకధి పతియైనవాడవు, ప్రధానమైన కారణభూతుడవు, ప్రాణుల సృష్టికి కారణమైన వాడవునగు నీకు నమస్కారము. 54

నిత్యసూరులే శాశ్వతమగు నుత్కృష్టస్థానము సేవించు చున్నారో ఆ పరస్థానము పరబ్రహ్మవగు నీవేకదా! 55

వేయిమంది సూర్యులతో సమానమైన తేజోవంతుడవగు నీకు నమస్కారము. మునీంద్రులనేక వందల సంవత్సరములు నిన్ను పూజించి 56

నీయనుగ్రహము వలన ఉపాసనమగు నీయందు లీనమగుచున్నారు. ఇంద్రుడును నిన్నే 57

అశ్వమేధ శతైరిష్ట్వా దేవేన్ద్రత్వ మవాప్తవాన్ ।
బ్రహ్మేశ్వమేధసాహస్రైః త్వా మిష్ట్వా జగదీశ్వరమ్ ॥ 58

ప్రాప బ్రహ్మపదం దివ్యం దుఃఖశోకవివర్జితమ్ ।
అహ మారాధ్య దేవ! త్వాం సర్వమేధే మహాక్రతౌ ॥ 59

ప్రాప్తవాన్ దేవదేవత్వం దుర్లభం సర్వదేవతైః ।
త్వ మేవే శ జగద్ధాతా త్వమేవ జగతో గతిః ॥ 60

స్రష్టా త్వమేవ జగతః సంహర్తా చ త్వమేవ హి ।
తం త్వాం నమామి శోకార్తి మోహహాని ప్రదాయినమ్॥ 61

ప్రసీదేశ! మహామాయ సహస్రవదనేక్షణ ।
సర్వలోపతే నాథ సర్వలోకపరాయణ ॥ 62

విష్ణో! తవై త ద్బృహుబాహుశాఖం తమాలవర్ణం బహువక్త్రనేత్రమ్ ।
జ్వలత్కిరీటైః బహుంత్నవద్భిః జాజ్వల్యమానం ప్రణమామి రూపమ్ ॥ 63

## మహర్షికృత భగవత్తు స్తుతిః

**వామదేవః :-**
ఏవం స్తుతే జగన్నాథే శమ్భునా పరమేష్ఠినా ।
తుష్టువు ర్మునయో భూప ప్రణమ్యా మలచేతసః ॥ 64

**మునయః :-**
నమః కృష్ణాయ హరయే పరస్మై బ్రహ్మరూపిణే ।
నమో భగవతే తస్మై విష్ణవే పరమాత్మనే ॥ 65

సర్వభూతశరణ్యాయ సర్వజ్ఞాయ నమో నమః ।
వాసుదేవాయ భక్తానాం సర్వకామ ప్రదాయినే ॥ 66

నమః పఙ్కజనేత్రాయ జగద్ధాత్రేఽచ్యుతాయ చ ।
హృషీకేశాయ సర్వాయ నమః కమలమాలినే ॥ 67







నూరశ్వమేధ యాగములచే పూజించి దేవతలకధిపతి యాయెను. వేయి అశ్వమేధయాగములచే బ్రహ్మ నిన్నర్చించి 58

శారీరక దుఃఖము, మానసిక దుఃఖమును లేని దివ్యమగు బ్రహ్మపదమునందెను. ప్రభూ! నేను నిన్ను సర్వమేధ యాగముచే నారాధించి 59

దేవతలెవరును పొందశక్యముగాని దేవాధిపత్యము నందితిని. నీవే జగదాధారుడవు. నీకే జగత్తునకు ఉపాయమును ఫలమునైనవాడవు. 60

జగత్తును సృజించువాడవు సంహరించువాడవునీవే, శోక మును వ్యాధిని మోహమును పోగొట్టు నీకు నమస్కారము. 61

మహామాయాస్వరూపా! సహస్రవదనా! సహస్రనేత్రా! సకలలోకనాథా! సకల లోక సంరక్షకా! 62

ఓ శ్రీమహావిష్ణో! చీకటి వృక్షముల రంగునుబోలిన వర్ణముగలిగి అనేక బాహువులును, అనేక ముఖములును నేత్రములుకల పలువిధ రత్నములచే కూర్చిన ప్రకాశించు కిరీటములచే నొప్పుచున్న నీ రూపమునకు నమస్కారమని 63

## మహర్షులు భగవంతుని స్తుతించుట

**వామదేవుడు :-**
ఇట్లు రుద్రుడు స్తుతించినంతనే నిర్మలాంతఃకరణులగు మునీంద్రులు యిట్లు వినుతింపసాగిరి. 64

**మునులు :-**
కృష్ణావతారా! (పూర్ణానన్దస్వరూపా! పాపనాశకా) పరబ్రహ్మ (అంతటను వ్యాపించిన స్వరూపము కలవాడా!) షడ్గుణ పూర్ణా! పరమాత్మా! నీకు నమస్కారము. 65

సకల ప్రాణికోటిని రక్షించుటలో గొప్ప నైపుణ్యము కలవాడా! సకలము నెఱింగినవాడా! వసుదేవపుత్రా! భక్తులకభీష్టముల నొసంగువాడా! 66

తామరరేకులవంటి నేత్రములు కలవాడా! జగదాధారా! అచ్యుతా! నాశరహితా! ఇంద్రియముల నియమించు వాడా! సకలము శరీరమువలెనభిమానించి యంతటను వ్యాపించువాడా! పద్మముల మాలికను ధరించిన ప్రభూ! నీకు నమస్కారము. 67

అనన్తనాగపర్యఙ్కే సహస్రఫణశోభితే ।
దీప్యమానేఽమలే దివ్యే సహస్రార్కసమప్రభే ॥ 68

యోగనిద్రాముపేతాయ తస్మై భగవతే నమః ।
యద్రూపం న చ పశ్యన్తి సూరయో న చ యోగినః ॥ 69

తం నతాః స్మ జగన్నాథం క్షీరోదార్ణవశాయినమ్ ।
త్వామేవార్తాః ప్రపన్నాః స్మ శరణ్యం వయమీశ్వరమ్॥ 70

అస్మాన్ పాహి శరణ్యేశ ప్రణతార్తిహరావ్యయ! ।
త్వద్రూపమేతద్గోవిన్ద! సహస్రార్కసమద్యుతే ॥ 71

జాజ్వల్యమానం తేజోభిః నేక్షితుం శక్నుమో వయమ్।
కురు ప్రసాదమస్మాకం ప్రసన్నవదనేక్షణ ।
త్వమేవ గతిరస్మాకం సర్వేషామేవ కేశవ! ॥ 72

నతాః స్మ దివ్యం పురుషం పురాణం త్వామేవ సర్వేశ్వరమీశ్వరాణామ్ ।
యుగాన్తకాలాగ్నిసమప్రతాపం ప్రదీప్తవక్త్రేక్షణమప్రమేయమ్ ॥ 73

## సప్తర్ష్యాదికృతభగవత్స్తుతిః

వామదేవః :-

ఇతి తేషాం మునీన్ద్రాణాం వచః శ్రుత్వా తతో నృప ।
సప్తర్షయో మహాత్మానో వాగీశశ్చ మహాద్యుతిః ॥ 74

వసుశ్చ భగవద్భక్తో మహేన్ద్ర శ్చ ప్రతాపవాన్ ।
తుష్టువు ర్దేవదేవేశం శిరోభిః ప్రణిపత్య తమ్ ॥ 75







వేయి పడగలచే ప్రకాశించుచు, విరాజిల్లుచున్న స్వచ్ఛమై వేయిమంది సూర్యులతో సమానమగు కాంతిగలిగిన శేషపాన్పుపై 68

యోగనిద్రను జెందియున్న జ్ఞానశక్త్యాది కల్యాణగుణ పూర్ణునకు నమస్కారము. నిత్యసూరులుగాని యోగీంద్రులు కాని యే రూపమును జూడజాలకున్నారో 69

అట్టి పాలసముద్రమున పవళించియున్న లోకనాథునకు నమస్కారము. శరణుపొందదగిన వాడవును సకలలోక నియంతవునగు నిన్ను దుఃఖపీడితులమై మేము శరణు జొచ్చుచున్నాము. 70

శరణు పొందవలసిన దేవతాంతకులకును ప్రభువైనవాడా! నమస్కరించిన వారి యాపదలను బాపువాడా! వేయి సూర్యులతో సమానమైన కాంతిగల స్వామీ! మమ్ములను 71

రక్షింపుము. కాంతులచే మిక్కిలి దేదీప్యమానమై వెలుంగు చున్న నీ యీ రూపమును మేము గాంచజాలము. మందస్మిత వదనారవిందా! కరుణారస సంప్లావిత నేత్రా! మాకందరకును నీవే శరణ్యుడవు. 72

దేవాధిపతియు, ప్రళయ కాలాగ్నిహోత్ర సమాన పరాక్రమో పేతుడవును జ్వలించుచున్న ముఖనేత్రములు కలిగిన వాడవును, వేదములచేనైన నెఱుంగశక్యముకాని స్వరూపుడవు పురాణపురుషుడవగు నీకు నమస్కారము. 73

## సప్తర్షులును భగవంతుని స్తుతించుట

వామదేవుడు:

అని యిట్లు మునులునుతించినంతనే మహానుభావులగు సప్తర్షులును, తేజోవంతుడగు బృహస్పతియు 74

భగవద్భక్తుడగు వసురాజును, పరాక్రమశాలియగు నింద్రుడును, దేవదేవునకు శిరములువంచి నమస్కరించి యిట్లు పొగడసాగిరి. 75

సప్తర్ష్యాదయః :-
నమోనమోఽస్తు విశ్వాత్మన్ త్వం బ్రహ్మా త్వం పినాకధృత్।
చన్ద్రేన్ద్రార్కాశ్విమరుతః త్వమేవ జగతః పతే ॥ 76

సహస్రాదిత్యసఙ్కాశ చక్రహస్తాయ తే నమః ।
శఙ్ఖహస్తాయ తే నిత్యం నమో విష్ణో! మహాత్మనే ॥ 77

నమః కిరీటినే నిత్యం నమః కౌస్తుభధారిణే ।
నీలమేఘప్రతీకాశ వపుషే బ్రహ్మణే నమః ॥ 78

అసిరత్నగదాచాప! శక్తితోమరపాణయే ।
ప్రదీప్తాయుధజాలాయ ప్రదీప్తవపుషే నమః ॥ 79

యజ్ఞేశాయ నమస్తుభ్యం జ్వలత్కుణ్డలధారిణే ।
నమోఽస్తు పద్మనాభాయ నమస్తే విశ్వయోనయే ॥ 80

పరావరాణాం పతయే కరాలవపుషే నమః ।
కాలనేమిహిరణ్యాక్ష హిరణ్యాదివిఘాతినే ॥ 81

ఉగ్రరూపాయ తే నిత్యం నృసింహాయాప్యనాదయే ।
నమోఽస్తు పద్మనాభాయ నమోఽస్తు వరదాయ చ ।
భూయో భూయో నమో నిత్యం వ్యాపినే శార్ఙ్గపాణయే॥ 82

నతాః స్మ చైతత్తవ విశ్వరూపం సర్వాయుధోపేతమపాస్తదోషమ్ ।
విద్మో న చాద్యం పరమం తవాద్య రూపం పరం వేద న చాబ్జయోనిః ॥ 83

## సనకాది పరమయోగి కృతభగవత్స్తుతిః

వామదేవః :-
ఏవముక్తే తతస్తే తు సనకాద్యాశ్చ యోగినః ।
ప్రణమ్య తుష్టువు ర్దేవం వైనతేయోపరి స్థితమ్ ॥ 84





సకల జగదంతర్యామీ! నీవే బ్రహ్మలోనంతర్యామిగా సృష్టించువాడవు నీవే త్రిశూలధారియగు రుద్రునిలోనుండి సంహరించువాడవు. చంద్ర, ఇంద్రులలోనుండి వెలిగించు వాడవు. సూర్యునకు అశ్వినీదేవతలకు వాయువునకు, అంతర్యామిగా నున్న వాడవు. 76

వేయిమంది సూర్యులను బోలిన చక్రము చేతియందు ధరించిన నీకు నమస్కారము. ఎల్లవేళల యందును శంఖమును ధరించియుండు నీకు నమస్కారము. 77

కిరీటధారియు, కౌస్తుభమును ధరించిన వాడవును, నల్లని మేఘమువంటి శరీరముకలవాడవునగు పరబ్రహ్మవగు నీకు నమస్కారము. 78

శ్రేష్టమగు ఖడ్గమును, గదను, చాపమును, శక్తిని, చిల్లకోలను హస్తములయందు ధరించినవాడును, ప్రకాశ మానములగు నాయుధములను ధరించి జాజ్వల్యమాన మగు శరీరముకల నీకు 79

నమస్కారము. సకల యజ్ఞభోక్తవును ఫలప్రదుడవును, మెరయుచున్న కుండనములను ధరించిన వాడవును. పద్మము నాభియందు కలవాడవును, విశ్వరూపుడవగు నీకు నమస్కారము. 80

ఉత్కృష్టనికృష్ట ప్రాణులకధిపతియు, శత్రుభయంకరమగు శరీరము కలవాడవును, కాలనేమి, హిరణ్యాక్ష, హిరణ్య కశిపులను సంహరించిన వాడవును 81

భయంకర రూపుడవును, నరసింహుడవును, పుట్టుకలేని వాడవును కమలము నాభియందు కలవాడవును, వరముల నొసంగువాడవును, శార్ఙ్గమును ధరించిన నీకనేక నమస్కారములు. 82

ఆయుధములన్నిటితో కూడినదియు దోషరహితమునగు, నీ విశ్వరూపమునకు నమస్కరించుచున్నాము. గొప్పది యగు నీయనాది రూపమును చతురాననుడైన నెఱుంగ జాలడ'ని 83

## సనకాది పరమయోగీంద్రులు భగవంతుని స్తుతించుట

వామదేవుడు
సప్తర్షులు నుతించినంతనే సనకాది యోగీంద్రులు గరుడా రూఢుడగు శ్రీమన్నారాయణుని నమస్కరించి యిట్లు పొగడసాగిరి. 84

సనకాద్యాః :-

జయ యజ్ఞపతే దేవ! జయ నాథ! జయాక్షర! ।
జయ శఙ్ఖధరాచిన్త్య జయ చక్రధరావ్యయ ॥ 85

విభో! జయ విశాలాక్ష! పరమాత్మన్! జయాచ్యుత! ।
జయ దంష్ట్రాగ్రవిన్యస్త మహీపద్మ! జయేశ్వర! ॥ 86

జయ సర్వద! సర్వేశ జయ సర్వహృది స్థిత ।
పద్మనాభ! జయా జయ! జయ పూరుష! మానద! ॥ 87

మాయయా తవ మోహిన్యా! దేవాశ్చాపి విమోహితాః ।
అనేకరత్నసఙ్భిన్న సువర్ణమకుటాయ తే ॥ 88

నతాః స్మోఽచిన్త్యరూపాయ యోగిధ్యేయాయ తే నమః।
నతాః స్మోఽత్యన్తశుద్ధాయ సర్వజ్ఞాయాదివేధసే ॥ 89

పరబ్రహ్మస్వరూపాయ నతాః స్మో వరదాయినే ।
అవ్యక్తాయాప్రమేయాయ శ్రీధరాయ సువర్చసే ॥ 90

శ్రియఃకాన్తాయ దాన్తాయ భక్తానాం ముక్తిదాయినే ।
శక్రాదిలోకపాలానాం పాలయిత్రే నమోఽస్తు తే ।
పీతామ్బరాయ తే నిత్యం నతాః స్మ పురుషోత్తమ ॥ 91

వ్యాప్తం త్వయా నాథ తమః సుదీప్తం విశ్వాత్మనాఽశేషనివాసినా విభో ।
త్వామద్య సర్వే వయమీశితారం నతాః స్మ పద్మాభవిలోలలోచనమ్ ॥ 92

తన్నాస్తి కిఞ్చిత్ రహితం త్వయా హరే సమస్తలోకేష్వపి జాతు యత్స్యాత్ ।
వన్దామహే త్వాం విమలార్కవర్ణం కిరీటహారోజ్జ్వలితం శుభోరుకమ్ ॥ 93







యజ్ఞరూపా! నాశరహితా! శంఖమును ధరించినవాడా! ఊహింపనలవికానివాడా! చక్రధారీ! సర్వోత్కృష్టుడవై విరాజిల్లుము. 85

పుండరీక విశాలనేత్రా! పరమాత్మా! అచ్యుతా! భూదేవిని కోరమొనయందు ధరించినవాడా! సర్వోత్కృష్టుడవై వెలుగొందుము. 86

సకలాభీష్టముల నొసంగువాడా! సకలమును నియమించు వాడా! సృష్టికి కారణమైన బ్రహ్మపుట్టుటకు కారణమగు పద్మమును నాభియందు కలవాడా! ఎవరిచేగాని జయింప బడనివాడా! నీ భక్తులకు పూజ్యత నొసంగువాడా! సర్వోత్కృష్టుడవై యుందువుగాక! 87

అందరను మోహింపజేయు నీ మాయచే దేవతలును మోహాక్రాంతులగు చున్నారు. అనేక రత్నజటితమగు బంగారు కిరీటముగల వాడవును 88

ఎవ్వరిచేగాని తెలియబడజాలని రూపము గలవాడవును యోగీంద్రులచే ధ్యానింపబడువాడవును, సకలము నెఱింగినవాడవును, ఆదిబ్రహ్మయు 89

పరబ్రహ్మ స్వరూపుడవును, వరప్రదాతయు, వేదములచే గాని యితర ప్రమాణములచేగాని తెలియబడని వాడవును, శ్రీదేవిని వక్షస్థలమున ధరించిన వాడవును 90

శ్రియఃపతియు, ఇంద్రియముల నిగ్రహించిన వాడవును, భక్తులకు మోక్షము నొసంగు వాడవును, ఇంద్రాది లోక పాలురను రక్షించువాడవును. పీతాంబరమును ధరించిన వాడవునునగు పురుషోత్తమా! నీకు నమస్కారము. 91

విశ్వరూపుడవును సకలలోక నివాసియగు నీచేశ్రుతులలో ప్రధానముగా ప్రతిపాదింపబడిన తమశ్శబ్దవాచ్యమగు మూలప్రకృతి అంతర్యామివగు నీచే వ్యాపింపచేయబడి నది, సర్వనియామకుడవును, తామరపద్మమువంటి కాంతి గలిగి చలించుచున్న నేత్రములుగల నిన్ను మేమందరము నమస్కరించుచున్నాము.

లోకములన్నిటిలోను ఒకప్పుడైనను నీవు అంతర్యామిలేని వస్తువేదియునులేదు. స్వచ్ఛమగు సూర్యునివంటి కాంతిగలిగి కిరీటము హారములచే ప్రకాశించుచున్న వాడవు. చక్కని తొడలుగల నీకు నమస్కరించుచున్నాము. 93

ఏతత్పరం రూపమపేతజన్మ జరాదిదోషం విమలం విశోకమ్ ।
అదృష్టపూర్వం మనుజామరాద్యైః నతాః స్మ విద్యుజ్జ్వలితోరుశోభమ్ ॥ 94

## ఇన్ద్రాదిదిక్పాలకకృతభగవత్స్తుతిః

వామదేవః :-
ఏవం స్తుతే జగన్నాథే సనకాదిమహాత్మభిః ।
శక్రాద్యా లోకపాలాస్తం తుష్టువుర్మధుసూదనమ్ ॥ 95

వన్దమానాః శిరోభిస్తం భూతభావనభావనమ్ ।
అఞ్జలిం మూర్ధ్ని సన్ధాయ విస్మయోత్ఫుల్లలోచనాః ॥ 96

ఇన్ద్రాదయః :-
నమో௨స్తు విశ్వరూపాయ పీతామ్బరధరాయ తే ।
నమస్తే స్తు జగద్ధాత్రే శార్ఙ్గచాపాసిధారిణే ॥ 97

మధుహన్త్రే నమో నిత్యం నమః కైటభఘాతినే ।
కాలాగ్నిసమచక్రేణ నిహన్త్రే సురవైరిణామ్ ॥ 98

సర్వకల్యాణభూతాయ వరదాయ వరార్థినామ్ ।
నమో నిత్యమదృశ్యాయ దృశ్యరూపాయ తే నమః ॥ 99

పరస్మై బ్రహ్మణే తుభ్యం నమో యజ్ఞస్వరూపిణే ।
నమో భవ్యాయ తే నిత్యం శ్రీవత్సాఙ్కితవక్షసే ॥ 100

భయదాయ నమో నిత్యం దైత్యేన్ద్రాణాం బలీయసామ్ ।
భోగదాయ నమో నిత్యం అస్మాకం స్వర్గదాయినామ్ ॥ 101

వరేణ్యాయ నమో నిత్యం అచలాయా௨వ్యయాయ చ ।
శరణ్యాయ నమో నిత్యం నమః క్షీరోదశాయినే ॥ 102

యోగాత్మనే నమో నిత్యం నమో దామోదరాయ చ ।
క్షయవృద్ధివిహీనాయ నిర్గుణాయ నమో నమః ॥ 103







పుట్టుక ముసలితనము మున్నగు దోషములు లేనట్టియు, నిర్మలమును శోకరహితమును, దేవమనుష్యాదులచే మున్నెన్నడును చూడబడనిదియు, మెరపువలె మెరయు చున్న గొప్పతేజోవంతమగు నీరూపమునకు నమస్కారము. 94

## ఇంద్రుడు మున్నగు దేవతలు భగవంతుని స్తుతించుట

**వామదేవుడు :**
ఇట్లు సనకాది యోగీంద్రులు కీర్తింపగనే దేవేంద్రుడు మొదలగు లోకపాలకులు

సకల భూతములకును ధారకపోషక భోగ్యంబులనిచ్చి వృద్ధిగావించు సంకల్పముకలవాడగు శ్రీమన్నా రాయణుని శిరస్సులతో నమస్కరించి శిరమున చేతులు జోడించి యాశ్చర్యముచే కనులు వికసింపగా 96

**ఇన్ద్రాదులు :**
ఇంద్రాదులిట్లు సన్నుతించిరి. విశ్వరూపుడవును, పీతాంబరధారియు, జగధారుడవును, శార్ఙ్గధరుడవును, నందక ఖడ్గమును ధరించిన వాడవును97

మధువను రాక్షసుని సంహరించిన వాడవును, కైటభుని చంపినవాడవును, రాక్షసులను ప్రళయకాలాగ్నితో సమానమగు చక్రముచే సంహరించినవాడవును

సమస్త కళ్యాణనిధియు, వరములనపేక్షించువారలకు వరములనొసంగువాడును, యోగీంద్రులకైన కానరాని వాడవును, భక్తిచే మాత్రమే దర్శనమొసంగువాడవును!

పరబ్రహ్మ స్వరూపుడవును, యజ్ఞస్వరూపుడవును, సర్వదా శుభకరుడవును, శ్రీవత్సమను పుట్టుమచ్చ కలవాడవును 100

పరాక్రమవంతులగు రాక్షసులకును భయంకరుడును, నిత్యమును శుభములను నొసంగువాడవును, మాకందరకును స్వర్గము నొసంగువాడవును, 101

శ్రేష్ఠమైన వాడవును, చలించని వాడవును, నాశరహితుడ వును, శరణుపొందదగినవాడవును, పాలసముద్రమున పవళించి యుండువాడవునగు నీకు వందనము. 102

యోగరూపుడవును, దామోదరుడవును, పెరుగుట తరుగుటయు లేని వాడవును, హేయగుణములు లేని వాడవును 103

యత్తత్పరమనిర్దేశ్యం అచిన్త్యమజమక్షరమ్ ।
అవ్యక్తమజరం నిత్యం అవ్యయం ధామ శాశ్వతమ్ ॥ 104

అరూపమమలం బ్రహ్మ సర్వేశమచలం విభుమ్ ।
యద్బ్రహ్మ తత్పరం ధామ భవానేవ న చాపరః ॥ 105

తన్న విద్మః పరం రూపం తవ యత్తు పురాతనమ్ ।
ఏతచ్చాపి న జానీమో యదేతద్దర్శితం త్వయా ॥ 106

ప్రసీద విశ్వేశ్వర! విశ్వతోముఖ! ప్రసీద విశ్వక్షయపాలనేశ ।
ప్రసీద విశ్వాలయ విశ్వమూర్తే! విశ్వస్య యోనే! భగవన్! ప్రసీద ॥ 107

## శ్వేతదీపవాసిసిద్ధకృతభగవత్స్తుతిః

వామదేవః :-
ఏవం స్తుతేఽథ దేవేశే శక్రాద్యైః త్రిదశేశ్వరైః ।
తుష్టువుస్తం ప్రణమ్యేశం శ్వేతద్వీపనివాసినః ॥ 108

సిద్ధాః :-
యం విష్ణుమాద్యం పురుషం పురాణం దేవా నమస్యన్తి శుభోరుబాహుమ్ ।
నతాః స్మ తం దేవమజం సురేశం విశ్వస్య కర్తారమనాదిమూర్తిమ్ ॥ 109

యేనైవ దంష్ట్రాగ్రసముద్ధృతా ధరా బిభర్తి విశ్వం ససురాసురేన్ద్రమ్ ।
నతాః స్మ తస్మై వరదాయ పుంసే సర్వాత్మనేఽశేష విభూతిధాయినే ॥ 110

యేనేదమణ్డం సకలం మహీయసా
వ్యాప్తం త్వయైకేన సురారిఘాతినా ।
తం త్వాం నతాః స్మాఽచ్యుతమీడితారో
వయం విభుం లోకవిభూతిహేతుమ్ ॥ 111







ఇట్టిదని చెప్పజాలని సాటిలేని శరీరము కలవాడవు. ఊహింపబడని వాడవు. కర్మనిబంధనమగు పుట్టుక లేనివాడవు. నాశరహితుడవు. ముసలితము లేనివాడవు. శాశ్వతమగు స్థానమైనవాడవు. 104

ప్రాకృతరూపము లేనివాడును, నిర్మలుడును, సర్వ నియంతయు, నిశ్చలుడును, సర్వవ్యాపియు, ఉత్కృష్ట స్థానమును నీవే, వేరొకడు లేడు. 105

నీ ప్రాచీనయథార్థ రూపము నెఱుంగజాలము, ఇపుడు నీవు మాకు ప్రత్యక్షమొనరించిన రూపమును గూడా తెలియజాలము. 106

జగన్నాయకా! ప్రపంచమునన్ని విధముల జూడగలుగు వాడా! సృష్టిస్థితి సంహారములనొనరించుస్వామీ! సర్వ వ్యాపీ! జగద్రూపా! జగత్సృష్టికారకా! అనుగ్రహింపుము. 107

## శ్వేతద్వీపమున నివసించు సిద్ధులు భగవంతుని స్తుతించుట

**వామదేవుడు:**
ఇట్లింద్రాది దేవతలు వినుతించిన పిమ్మట శ్వేతద్వీపమున నివసించు సిద్ధులు 108

**సిద్ధులు :-**
ఆదిపురుషుడును సుందరములగు తొడలును, భుజములు కలవాడును పుట్టుకలేని వాడును, దేవాధిదేవుడును, సృష్టికర్తయు, అనాదియైన వాడునగు నే శ్రీమన్నారాయ ణుని దేవతలు నమస్కరించుచున్నారో ఆతనిని మేము సేవించుచున్నాము. 109

ఏ వరాహరూపియగు భగవంతుని కోరలమొనలచే నుద్ధ రింపబడిన భూమాత దేవరాక్షససహితమగు ప్రపంచము నంతను భరించుచున్నదో, ఎవడు భక్తులకభీష్టముల నొసంగుచున్నాడో, సర్వాంతర్యామియై యెవడు విరాజిల్లు చున్నాడో యెవనియనుగ్రహముచే సకలైశ్వర్యములును లభ్యమగుచున్నవో ఆ శ్రీమన్నారాయణుని నమస్కరించు చున్నాము. 110

అసుర నిహంతయై ఉత్కృష్టుడవగు నీయొక్కనిచేతనే యీ ప్రపంచమంతయు వ్యాపింపబడినది. ప్రపంచము నకైశ్వర్యదాయకుడవై సర్వేశ్వరుడవగు నిన్ను స్తోత్రము నొనరించు మేము నీకు నమస్కరించుచున్నాము. 111

యేనాన్తకాలే జగదేతదాదినా గ్రస్తం త్వయా హ్యక్షయశక్తిరూపిణా ।
జ్ఞానైకదృశ్యం పరమార్థతత్త్వం తం బాలరూపం ప్రణమామ నిత్యమ్ ॥ 112

యేనాదికాలే విభునా మహీయసా
స్వనాభిపద్మాన్తరుపేతమండలమ్
విసృష్టమస్సు స్వపతాఽత్మలీలయా
తం త్వాం నతాః స్మామరలోకనాథ ॥ 113

యేనేదమణ్డం బహుశో విభూతం
దురాత్మభిర్దైత్యవరైః సుఘోరైః ।
నిహత్య దైత్యాన్ సహసా మహారణే
సంరక్షితం తం ప్రణమామ నిత్యమ్ ॥ 114

జానన్తి యన్నైవ పితామహాద్యాః
పరమం పదం నైవ వయం చ నాన్యే ।
త్వం తత్పదం వృద్ధివినాశహీనం
రక్షస్వ చాస్మాన్ భగవన్ ప్రసీద ॥ 115

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
బ్రహ్మాదికృతభగవత్స్తుతిపరమ్పరా నామ పంచత్రింశోఽధ్యాయః

## అథ షట్త్రింశోఽధ్యాయః

వామదేవః :

ఏవం స్తుత్వాఽథ తే సర్వే బ్రహ్మాద్యా దేవతాగణాః ।
అగస్త్యప్రముఖాశ్చాపి మునయోఽమలచేతసః ॥ 1

సిద్ధాశ్చాపి తథా సర్వే శ్వేతద్వీపనివాసినః ।
వాగీశవసుశుక్రాశ్చ దుర్వాసాశ్చ మహామునిః ॥ 2

సప్తర్షయశ్చ రాజేన్ద్ర! సనకాద్యాశ్చ యోగినః ।
సర్వ ఏతే మహీపాల! యే చాప్యన్యే సమాగతాః ॥ 3







అనంతశక్తియుక్తుడవగు నీచే ప్రళయకాలమున నీ ప్రపంచమంతయు మ్రింగివేయబడినది. జ్ఞానముచే మాత్రమే తెలియబడు యధార్థస్వరూపుడగు బాలుని రూపముననున్న శ్రీమన్నారాయణునకు నిత్యము నమస్కరించుచున్నాము. 112

సర్వవ్యాపియు పూజ్యుడవును జగద్రక్షణోపాయ చింతన మనే నిద్రలోనున్న నీచే సృష్టికాలమున నీనాభికమలమున నున్న బ్రహ్మాండమంతయు నీటిలో లీలాపరికరమగునట్లు విడువబడినది. అట్టి దేవాదిదేవుడవగు నీకు నమస్కరించు చున్నాము. 113

ఈ ప్రపంచమంతయు దుష్టతలంపుగల క్రూరరాక్షసులచే ననేక విధములుగా వ్యాపింపబడియుండగా ఘోర యుద్ధమున వారు వెంటనే సంహరించు సర్వేశ్వరుని నమస్కరించుచున్నాము. 114

బ్రహ్మాది దేవతలును, మేమును యితరులెవ్వరు గాని యే పరమపదమునెఱుంగ జాలకున్నారో వృద్ధిపొందుట నశించి పోవుటయను వికారములులేని యా పరమపదమును, మమ్ములను, అనుగ్రహించి రక్షింపుము. 115

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున బ్రహ్మామున్నగు వారిచే చేయబడిన భగవంతుని స్తోత్రపరంపరను తెలుపు ముప్పది అయిదవ అధ్యాయము

## ముప్పది యారవ అధ్యాయము

**వామదేవుడు:**

బ్రహ్మాది దేవతలును నిర్మలాంతఃకరణులగు అగస్త్యాది మునీంద్రులును 1

శ్వేతద్వీప నివాసులగు సిద్ధులను, బృహస్పతి, ఉపరి చరవసువు, శుక్రాచార్యుడు, దుర్వాసముని 2

సప్తర్షులును, సనకాది యోగీంద్రులును 3

ద్రష్టుం తమీశ్వరం దేవం తత్ప్రసాదానువర్తినః ।
భూయో భూయః ప్రణమ్యేశం నారాయణమరిన్దమమ్॥ 4

కృతాఞ్జలిపుటాస్తన్తు పరివార్యోపతస్థిరే ।
తతస్తేషాం స భగవాన్ మధ్యే రాజీవలోచనః ॥ 5

స్మయన్నివ మహాబాహుః వినతానన్దనాస్థితః ।
అతిష్ఠద్దేవదేవేశః స తాన్ సర్వాన్ విలోకయన్॥ 6

దీప్యమానః స్వతేజోభిః అంశుమానివ రశ్మిభిః ।
ఏతస్మిన్నన్తరే దేవం వాయ్వాహోరాజ్ఞనా నృప! ॥ 7

అగాయన్ కర్మభిర్దివ్యైః దివ్యభూషణభూషితాః ।
రావణాదివధం కేచిత్ గన్ధర్వపతయో జగుః ॥ 8

కంసకేశిజరాసన్ధ సాళ్వాదీనాం వధం తథా ।
బాణదుర్యోధనాదీనాం వధఞ్చాపి మహాద్భుతమ్ ॥ 9

అగాయన్నపరే తత్ర గన్ధర్వపతయోఽమలాః
హిరణ్యకశిపోస్తత్ర వధఞ్చాపి జగుః పరే ॥ 10

అవతారేషు చాన్యేషు యాని యాని కృతాని వై ।
కేచిత్ జగుః జగత్సృష్టిం బ్రహ్మాదిస్థాన వరాన్తికామ్ ॥ 11

గన్ధర్వపతయస్తత్ర సుస్వరా హరిసన్నిధౌ ।
నృత్యన్త్యోఽప్సరసస్తత్రా దృశ్యన్త శతశో నృప ॥ 12

గాయన్త్యో దేవదేవేశం నాదయన్త్యో దిశో దశ ।
అథ తే ప్రేక్షమాణాస్తం నారాయణమనామయమ్ ॥ 13





సర్వేశ్వరుని చూచుటకును, అతని అనుగ్రహమును పొంది సంచరించువారును నగు మరికొందరు శత్రు సూదనుడగు శ్రీమన్నారాయణునకు మరల మరల నమస్కరించి 4

చేతులు జోడించి యాతనిని చుట్టుముట్టి నిలచిరి. పద్మపత్ర నేత్రుడును 5

ఆజానుబాహువును, గరుడవాహనారూఢుడును, దేవాధి దేవుడవు అగు శ్రీమన్నారాయణుడు 6

సూర్యుడు తన కిరణములచే ప్రకాశించునట్లు తన కాంతులచే విరాజిల్లుచు వారి మధ్యలో వేంచేసియుండగా 7

నాగకన్యకలు దివ్యాభరణ విభూషితలై, భగవంతుని దివ్యకృత్యములను కొనియాడిరి, కొందరు గంధర్వపతులు రావణాది అసుర సంహారమును పాడిరి. 8

మరికొందరు గంధర్వపతులు కంస, కేశి, జరాసంధ సాళ్వాది రాక్షససంహారమును, బాణ, దుర్యోధన మున్నగు ఆశ్చర్యకరమైన దుష్టశిక్షణమును 9

గానము చేసిరి. మరికొందరు పుణ్యశీలులైన గంధర్వస్త్రీలు హిరణ్యకశిపువధను కీర్తించిరి. 10

కొందరు గంధర్వపతులు రామకృష్ణాద్యవతారముల యందలి కృత్యములను బ్రహ్మమొదలుకొని యచేతనముల వరకుండెడి జగత్సృష్టిని చక్కని 11

స్వరములతో నారాయణుని సన్నిధిలో పాడిరి. అనేక వందల మంది అప్సరసలాడుచు కనుపించిరి. 12

అనేకమంది పాడుచుండిరి. వాయిద్యములతో పదిదిక్కులను మ్రోగించుచుండిరి. వారందరును సదానంద స్వరూపుడగు శ్రీమన్నారాయణుని సేవించుచు 13

## బ్రహ్మాదీనాం భగవద్విశ్వరూపదర్శనమ్

విస్మయావిష్టహృదయా బ్రహ్మాద్యా దేవతాగణాః ।
అగస్త్యప్రముఖాశ్చాపి మునీన్ద్రాశ్చ సహస్రశః ॥ 14

దదృశుర్దేవదేవస్య దివ్యే రూపే మహాద్భుతే ।
తస్మిన్ మహతి భూపాల పద్మపత్రనిభేక్షణే ॥ 15

అణ్డమేతదశేషం వై సాద్రిగ్రామనదీవనమ్ ।
సపర్వతం సపాతాళం సదేవాసురమానుషమ్ ॥ 16

ససప్తలోకం సద్వీపం సయక్షోరగరాక్షసమ్ ।
సాసురం సామరపురం జంగమాజంగమాకులమ్ ॥ 17

సతిర్యక్తరుపాషాణం సకాననమహోరగమ్ ।
ఏవమాద్యైస్తథాన్యైశ్చ సంయుక్తం మహదద్భుతమ్॥ 18

అదృష్టపూర్వమాశ్చర్యం దృష్ట్వా హర్షముపాగమన్ ।
విస్మితాశ్చాభవన్తేఽథ ముదితాశ్చాభవన్ నృపః ॥ 19

వ్యాకులీకృతనేత్రాస్తే వ్యాకులీకృతమానసాః ।
వ్యాకులీకృతసర్వాఙ్గా ఆసన్ సర్వే భయాకులాః ॥ 20

అథ తాన్ భగవాన్ భూప! ప్రసన్నైః విమలై శ్శుభైః ।
పద్మోత్పలదళాభై స్తైః నేత్రైస్తాన్ సమలోకయత్ ॥ 21

అథ తే భూపతే! సర్వే బ్రహ్మాద్యాస్తేన శార్ఙ్గిణా ।
ప్రసన్నైర్నయనైర్దివ్యైః ఆయతైరవలోకితాః ॥ 22

ప్రసన్నతాం యయుస్సర్వే త్యక్తమోహభయాః స్థితాః ।
మునీన్ద్రానవలోక్యాథ భగవానిదమబ్రవీత్ ॥ 23

నృపతే! సర్వలోకేశో విశ్వరూపధరో హరిః ।
శృణ్వతాం సర్వదేవానాం బ్రహ్మాదీనాం సనాతనః ॥ 24







## బ్రహ్మాదులు భగవంతుని విశ్వరూపమును గాంచుట

ఆశ్చర్యము నొందిన మనస్సు కలవారై అగస్త్యుడు మొదలగు వేలకొలది ముఖ్యమైన మహర్షులందరును 14

శ్రీమన్నారాయణుని మహాశ్చర్యకరమును, తామరరేకుల వంటి కనులు కలిగిన దివ్యరూపమున 15

పర్వతములతోను, గ్రామములతోను, నదులతోను, అడవులతోను, పాతాళలోకముతోను, దేవ, రాక్షస, మనుజ సంఘములతోను 16

సప్తలోకములతోను, ద్వీపములతోను, యక్ష, నాగ, రక్కసు లతోను దేవేంద్రపట్టణమగు అలకాపురితోను, 17

చరములగు పశుపక్ష్యాదులతోను, అచరములగు వృక్షములు, శిలలు, అడవులతోను, మహానాగులు మున్నగు వానితోగూడి మహాశ్చర్యకరమై 18

మున్నెన్నడును జూడనిదియునగు ప్రపంచమునంతను గాంచి ఆశ్చర్యానందరస నిమగ్నులైరి. 19

వారి కనులు చలించెను. చిత్తముత్తలపాటు నందినవి. అవయవములన్నియు శిథిలములైనవి. అందరును భయ భ్రాంతులైరి. 20

ఇట్టి వారినందరిని శాంతములై నిర్మలములై మంగళ ప్రదములై తామరరేకులవంటివగు నేత్రములతో శ్రీమన్నారాయణుడు విలోకించెను. 21

జనకమహారాజా! ఆ శ్రీమన్నారాయణుని ప్రసన్నమై తీక్ష్ణమై యున్న కరుణాకటాక్షములా బ్రహ్మరుద్రులపై ప్రసరించి నంతనే 22

వారందరును మోహమును భయమును విడచి శాంత చిత్తులైరి. అంత 23

సకల లోకములకు నియంతయు, విశ్వరూపమును ధరించిన శ్రీమన్నారాయణుడు బ్రహ్మాది సకల దేవతలును వినుచుండగా 24

మేఘగంభీరయా వాచా శ్రావ్యయా శ్లక్ష్ణరూపయా ।
జగదాపూరయత్సర్వం సుతరాం ప్రీతయా తదా ॥ 25

## మహర్షీన్ ప్రతి భగవదుక్తిః

శ్రీభగవాన్ :
యుష్మాభిర్భూరితేజోభిః మత్తో యత్ప్రార్థ్యతే ద్విజాః ॥ 26

వ్రియతాం తదశేషేణ నాత్ర కార్యా విచారణా ।
మాం దృష్ట్వా ప్రార్థితాన్ కామాన్ । ప్రాప్నువన్తి నరా భువి॥ 27

అచిరేణైవ కాలేన ముక్తిఞ్చాపి సుదుర్లభామ్ ।
అప్రాప్య ప్రార్థితాన్ కామాన్ న యాస్యన్తి ద్విజోత్తమాః ॥ 28

మునయః

మయి దృష్టేఽచిరాత్తస్మాత్ బ్రూత ప్రార్థితముత్తమమ్।
కృతార్థాః స్మ వయం దేవ త్వయి దృష్టే సనాతనే ॥ 29

త్వత్ప్రసాదం వినా నాథ! న త్వం ద్రష్టుం హి శక్యసే ।
త్వాం ద్రష్టుకామా గోవిన్ద! విచరన్తో వయం విభో! ॥ 30

నారాయణగిరావస్మిన్ త్వత్పాదతలవాసితే ।
త్వాం దృష్ట్వా భృశముద్విగ్నా। భగవన్ పురుషోత్తమ॥ 31

సంసారాత్ మోక్షమిచ్ఛన్తో దేవ! త్వత్పాదమాశ్రితాః ।
ముక్తిం ప్రయచ్ఛ దేవేశ సంసారాత్ భీతివర్ధనాత్ ॥ 32

వామదేవః :

ఏవముక్త్వాఽథ గోవిన్దో వరేణ్యః పురుషోత్తమః ।
భగవాన్ భూతభవ్యేశః ప్రోవాచేదం వచో నృప ॥ 33







మేఘగర్జనముబోలి, వీనులకు విందొనరించునదై ప్రియ కరమగు వాక్కుతో జగత్తునంతను ప్రతిధ్వనింప చేయుచు 25

## మహర్షులతో భగవంతుడు భాషించుట

**శ్రీ భగవానుడు :-**
తేజశ్శాలురగు మీరు నా వలన కోరదగిన దంతయు 26

నిస్సంకోచముగా కోరుకొనుడు. ఆలోచింప పనిలేదు. భూలోకమునందలి మనుజులందరును నన్నుగాంచి తమ అభీష్టములను పొందుదురు. 27

అంతియేకాక శీఘ్రకాలముననే పొందుట కశక్యమగు మోక్షమును గూడ లభించును. నా దర్శనమయినంతనే ఏ ప్రాణియు తమ అభీష్టములను పొందకయుండదు. 28

**మునులు :**
కావున మీ అభీష్టమును తెలుపుడ'ని పలికినంతనే మునులందరును బ్రహ్మాది సకల దేవతలును – దేవా! మేము నీ దర్శన భాగ్యమున కృతార్థులమయితిమి. 29

ప్రభూ! నీయనుగ్రహము లేక నీ దర్శనము లభింపనేరదు. నిన్ను సేవింపవలెనని మేము సంచరించుచు 30

నీ పాదస్పర్శచే పావనమైన నీ నివాస భూమియగు నీ నారాయణాద్రియందు నిన్ను గాంచి 31

సంసారమువలన మిక్కిలివెఱపుజెంది మోక్షమును గోరుచు నీ పాదపద్మముల నాశ్రయించితిమి. భయమును వృద్ధి పొందించు సంసారము నుండి మోక్షము నొసంగుమ'ని 32

**వామదేవుడు:**
ప్రార్థించిరి. పురుషోత్తముడును, మూడు కాలముల యందుండు సమస్త పదార్థములకును ప్రభువును శరణ్య డునునగు శ్రీమన్నారాయణుడు ఇట్లు ప్రార్థింపబడి 33

యేన యత్ప్రార్థితం మత్తో దత్తం తద్ధి న సంశయః ।
ముక్తిర్నచైషా భవతాం ప్రసన్నే మయి దుర్లభా ॥ 34

కల్పాన్తే మత్ప్రసాదేన ముక్తిం ప్రాప్స్యథ సత్తమాః ।
తావత్కాలం జగత్యస్మిన్ తపసే కృతనిశ్చయాః ॥ 35

శృణ్వన్తః శ్రావయన్తశ్చ మత్కథాం మునిసత్తమాః ।
తిష్ఠన్తు తప ఆస్థాయ మహత్పరమదారుణమ్ ॥ 36

ఏతస్మిన్నన్తరే రాజన్ బ్రహ్మా లోకపితామహః ।
శిరస్యఞ్జలిమాధాయ ప్రణమ్య జగతాం పతిమ్ ॥ 37

## మునీనాశ్వాసయన్తం భగవన్తం ప్రతి బ్రహ్మకృతవిజ్ఞప్తిః

బ్రహ్మే :-
ఇదం విజ్ఞాపయామాస దేవాయామితతేజసే ।
భగవన్! సర్వలోకేశ! సర్వయజ్ఞమయాఽచ్యుత ॥ 38

దైత్యైః నిరాకృతా హ్యేతే దేవాః సర్వే సవాసవాః ।
యజ్ఞభాగాంశ్చ దైతేయా భుఞ్జన్తే న దివౌకసః ॥ 39

తాన్ హన్తుం సమరే హ్యేతే న శక్తా దేవతాగణాః ।
వివృద్ధాన్ ఘాతయాఽద్యేశ తాన్ సర్వా నసురోత్తమాన్॥ 40

వామదేవః :-
ఇత్యుక్తే బ్రహ్మణా రాజన్! ప్రహసన్నిదమబ్రవీత్ ।
ఏతే చ దానవా ఘోరా బాధన్తే దేవతాగణాన్ ॥ 41

## భగవత్కృత బ్రహ్మాద్యభీష్టవరప్రదానమ్

శ్రీభగవాన్ :-
మహావీర్యా మహామాయా మహాకాయా మహౌజసః ।
రణకర్మణి సంయుక్తా దుర్జయా దుర్నివారణాః ॥ 42







నన్నేయభీష్టము నభిలషించి, ప్రార్థించిన నాయభీష్టమును తప్పక లభించుననుటలో సందేహములేదు. నేనను గ్రహించుటచే మీకు మోక్షము సులభముగా లభించును. 34

ప్రళయకాలమున నాయనుగ్రహముచే ముక్తిని పొందు దురు. అంతదనుక ఈ ప్రపంచమున తపస్సునందు లగ్నమనస్కులై 35

నా కథను వినుచు ఇతరులకు వినిపించుచు దుష్కరమగు తపము నాచరింపుడ'ని యానతీయగా 36

వామదేవుడు :-
నింతలో లోకపితామహుడగు బ్రహ్మశిరస్సున కేలుమోడ్చి శ్రీమన్నారాయణుడగు జగన్నాధునకు నమస్కరించి 37

## మునుల నూరడించుచున్న శ్రీమన్నారాయణునితో బ్రహ్మ విన్నవించుకొనుట

బ్రహ్మ :-
ఆ తేజశ్శాలితో షడ్గుణపూర్ణా! జగత్ప్రభూ! సర్వయజ్ఞ స్వరూపా! అచ్యుతా! 38

ఇంద్రాది దేవతలందరును రాక్షసులచే వెడలకొట్టబడిరి. యజ్ఞభాగములను కూడ రాక్షసులే అనుభవించుచున్నారు. దేవతల కించుకైన భాగము లభించుటలేదు. 39

ఆ రాక్షసులను సంగ్రామమున నీ దేవతలు సంహరింప లేకున్నారు. ప్రభూ! విజృంభించిన ఆ రాక్షసులనందఱను నేడు సంహరింపుమ'ని 40

వామదేవుడు:
ప్రార్థింపగా శ్రీమన్నారాయణుడు నవ్వుచు పరాక్రమశాలి యగు విష్వక్సేనుని పిలచి 41

## శ్రీమన్నారాయణుడు బ్రహ్మాదులు కోరిన వరములనొసంగుట

శ్రీభగవానుడు :-
మహా పరాక్రమవంతులును, మాయోపేతులును, భయంక రాకారులును, గొప్ప తేజోవంతులును, యుద్ధమున కౌశలము కలవారును, జయింపశక్యముకాని వారును అడ్డు 42

ఏతాంస్త్వమద్య దైత్యేన్ద్రాన్ హన్యాః సర్వాన్ సబాన్ధవాన్।
ఏవ ముక్త్వా హృషీకేశో విష్వక్సేనం ప్రతాపినమ్ ॥ 43

విలోక్య సర్వభూతాత్మా వసుం నారాయణోఽబ్రవీత్।
తవ దత్తం మహావీర్య! చేదిరాజ! నృపోత్తమ! ॥ 44

సంసారబన్ధనాన్మోక్ష మచిరేణాఽథ గచ్ఛసి ।
మద్భక్తస్త్వత్సమో నైవ త్రిషు లోకేషు విద్యతే ॥ 45

హిరణ్యకశిపోః పుత్రం ఋతే దైత్యేన్ద్రసత్తమ!।
ప్రహ్లాదః సర్వభూతేభ్యో యః పురా రక్షితో మయా ॥ 46

వామదేవః :
ఏవముక్త్వా మహీపాల! చేదిరాజం ప్రజాపతిః ।
అగస్త్యమవలోక్యాఽథ బాష్పపర్యాకులేక్షణమ్ ॥ 47

భక్త్యా పరమయా యుక్తం జగాదేదం వచో విభుః ।
ప్రసన్నోఽహం ద్విజశ్రేష్ఠ! వ్రియతాం యత్తవేప్సితమ్॥ 48

మత్తః సుదుర్లభం చాపి తత్తే దాస్యామ్యసంశయమ్।
వామదేవః :
ఏవముక్తస్తు దేవేన హర్షాత్ కించిదిదం వచః ॥ 49

విజ్ఞాపయామాస మునిః పరస్మై హరిమేధసే ।
మూర్ధన్యంజలిమాధాయ ప్రోత్ఫుల్లపులకోద్గమః ॥ 50

అగస్త్యః:
నారాయణగిరావస్మిన్ చరతో మమ కేశవ ।
సమతీతం మహాబాహో! వర్షాణామధికం శతమ్ ॥ 51

సుచిరం కాలమత్రైవ విచరన్ వై తతస్తతః ।
న చాపశ్యం విశాలాక్షం త్వామాద్యమజమక్షరమ్॥ 52







పెట్టుటకశక్తులును, అగు రాక్షసులను వారి బంధువులతో గూడ సంహరింపుమ'ని ఆజ్ఞాపించి 43

సకల ప్రాణులకంతర్యామియగు నారాయణుడు ఉపరి చరవసువుతో, చేదిరాజా! నీకు మున్నేవరము నొసంగి యుంటిని 44

నీకు సంసార బంధమునుండి మోక్షమీయబడినది. నీవు త్వరలో మోక్షసామ్రాజ్యమును బడయగలవు. 45

పూర్వము నాచే ప్రహ్లాదుడు సకల ప్రాణులనుండియు రక్షింపబడెను. ఆ హిరణ్యకశిపుని పుత్రుడు తక్కనాతనితో సమానుడగు భక్తుడు ముల్లోకములయందును కానరాడు. 46

అని వసువుతో పలికి, ఆనందాశ్రువులు కనులయందు నిండియుండి 47

మిక్కిలి భక్తికలిగియున్న ఆగస్త్యుని గాంచి 'బ్రాహ్మణోత్తమా! నేననుగ్రహించితిని. నీ అభీష్టమును కోరుకొనుము. 48

అదిఎంత పొందశక్యము కానిదైనను, నేను తప్పక ఈయ గలను. సందియము వలద'ని తెలుపగా అగస్త్యుడు సంతసించి 49

శిరమున చేతులు జోడించి శరీరము గగుర్పాటునందు చుండ పరబ్రహ్మయగు శ్రీమన్నారాయణునితో 50

అగస్త్యుడు :
ప్రభూ! ఈ నారాయణాద్రియందు నూర్లకొలది సంవత్సరముల నుండి సంచరించుచుండియు 51

పురాణ పురుషుడవును, పుట్టకలేని వాడవును, సుస్థిరుడ వును, పుండరీకాక్షుడవునగు నిన్ను కనుంగొనజాలక 52

తతోఽహం భృశముద్విగ్నో విషాదం చాప్యవాప్తవాన్।
దిష్ట్యా దృష్టో జగత్స్వామీ త్వమద్య పురుషోత్తమ! ॥ 53

వృణే తత్త్వత్ప్రసాదేన ప్రాప్తుం యద్వాంఛితం మయా।
భూతే భవ్యే తథా కాలే వర్తమానే తథా ప్రభో! ॥ 54

సర్వేషామేవ భూతానాం దుర్జ్ఞేయా గతిరుత్తమా ।
దుర్జ్ఞేయామపి తాం సమ్యక్ జ్ఞాతుమిచ్ఛామ్యహం హరే!॥ 55

సహస్రశస్తు యా శ్రుత్వా దుర్జ్ఞేయా చ సురైరపి ।
త్వత్ప్రసాదేన భగవన్ భవేత్ సా విధితా మమ ॥ 56

త్వయి భక్తిః పరాచాపి నిశ్చలా స్యాత్ మమాఽమలా ।
వామదేవః :
ఇత్యుక్తే మునినా భూప ప్రహసన్నివ లోకధృత్ ॥ 57

ఉవాచ శ్లక్ష్ణయా వాచా మేఘగంభీరయా తదా ।
శ్రీభగవాన్ :
గస్త్య! యత్త్వయా ప్రోక మేతద్దత్తం మయా తవ ॥ 58

ప్రసన్నేనాత్ర భవతా పూజితేన మహీధరే ।
అగస్త్యః :
త్వఙ్చ దృశ్యో వసేహేశ సర్వేషాం ప్రాణినామపి ॥ 59

శ్రీ భగవాన్:
అహం దృశ్యో వసామీ హ శ్రీభూమిసహితోఽనఘ ।
విమానం మమ దివ్యన్తు గూఢం ముక్తిపరం భవేత్ ॥ 60

ఆకాశగమచిన్త్యంచ నానారత్నసమన్వితమ్ ।
అన్యేఽపి యే మునీంద్రాఽస్మిన్ నారాయణగిరౌ నరాః॥ 61





మిక్కిలి బెంగగొని దుఃఖించితిని. సర్వేశ్వరుడవగు పురుషోత్తమా! మా భాగ్యవశమున దర్శనమొసంగితివి. 53

నీ అనుగ్రహముచే నాయభీష్టమును బడయగోరుచున్నాను. జరిగిన, జరుగబోవు, జరుగుచున్న కాలములలో 54

సర్వప్రాణులకును తెలియనశక్యమగు ఉత్తమగతిచే తెలియ నశ్యమైనదైనను దానిని తెలియగోరుచున్నాను. 55

అనేకవేల మారులు వినినను దేవతలచేనైనను తెలియ జాడని యాగతి నీ అనుగ్రహముచే నాకు గోచరింపవలెను. 56

నీయందు నాకత్యంత భక్తినిర్మలమై యుండుగాక! అని ప్రార్థించెను. అగస్త్యుని ప్రార్థనను విని లోకభర్తయగు సర్వేశ్వరుడును మందస్మితమునొనరించుచు 57

సుస్పష్టమై ప్రీతియుక్తమై మేఘగర్జనను బోలిన వాక్కుతో 58

అగస్త్యా! ఈ పర్వతమున నీవాచరించిన పూజచే సంతుష్టాంతరంగుడనై నీవు కోరినదంతయు నొసంగితిన'ని నంతనే అగస్త్యుడు మరల "స్వామీ! నీవు సకల ప్రాణుల దృష్టిగోచరుడవై ఈ పర్వతమున నివసింపుమ'ని కోరెను. 59

శ్రీభగవానుడు :
శ్రీమన్నారాయణుడాతని ప్రార్థనను విని పాపరహితా! నేను శ్రీభూదేవులతో సకల ప్రాణుల దృష్టిగోచరుడనై వేంచేసియుందును. దివ్యమును, 60

ఆకాశమునందున్నదియు, ఇట్టిదని యూహింపనలవి కానిదియు, అనేక రత్నములతోగూడిన నా విమానము గూడ మోక్షప్రదాయకమైనదగును. 61

సమారుహ్యామలాంచేమాం స్వామిపుష్కరిణీం శుభామ్।
దృష్ట్వా స్నాత్వాఽథ పీత్వా తు।తస్యాఃపుణ్యజలం శుభమ్॥ 62

అస్యాస్తీరే మహత్యస్మిన్ విమానే మదధిష్ఠితే ।
మమ ప్రీతికరే పుణ్యే సర్వపాపహరే శుభే ॥ 63

భక్తా మామర్చయిష్యన్తి మయి సన్న్యస్తమానసాః ।
దదామీష్టతమాన్ కామాన్ తేషామపి సుదుర్లభాన్॥ 64

యే నరాః కుర్వతే విప్ర యోజనానాం శతే ష్వపి ।
ప్రణామం దిశముద్దిశ్య భక్త్యా మత్పర్వతోత్తమే ॥ 65

తే నరా మత్ప్రసాదేన పాపరాశిం వ్యపోహ్య వై ।
ప్రాప్నువన్తి పదం పుణ్యం ప్రవిష్టం దురాత్మభిః ॥ 66

య ఏనాం సేవతే నిత్యం స్వామిపుష్కరిణీం శుభామ్।
సోఽపి భుక్తిమావాప్నోతి ముక్తిఞ్చాపి న సంశయః ॥ 67

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే
శ్రీవేంకటాచలమాహాత్మ్యే భగవత్కృత అగస్త్యాభీష్టవర ప్రదానవర్ణం
నామ షట్త్రింశోఽధ్యాయః

# అథ సప్తత్రింశోఽధ్యాయః

## మహర్షీణాం భగవద్దివ్య విమానదర్శనమ్

వామదేవః :
మునయస్తేఽథ భూపాల తద్వాక్యసమనన్తరమ్ ॥ 1

దదృశుర్విమలం దివ్యం విమానం భాస్కరోపమమ్।
స్వామిపుష్కరిణీతీరే దక్షిణే లోకవిశ్రుతే ॥ 2

నారాయణాశ్రితం దివ్యం నిత్యఞ్చ మహదద్భుతమ్।
పాండురాభ్రఘనప్రఖ్యం నానాశృఙ్గైరలఙ్కృతమ్ ॥ 3







పవిత్రమగు నీ నారాయణాద్రి నధిరోహించి పాపహరమగు స్వామిపుష్కరిణిని సేవించి స్నానమాచరించి ఆ నీటిని పావనముచేసి 62

యా తీరమునందున్నదియు, నేనధివసించియున్నదియు, నాకానంద దాయకమైనదియు, సకల పాపముల పోగొట్టు నదియునగు పుణ్యవిమానమున 63

నున్న నన్ను నాయందే మనస్సును లగ్నమొనరించి నన్నర్చించిన మనుజులకుగాని మునీంద్రులకుగాని యెంత లభ్యముకాని కోరికలనైన నొసంగజాలుదును. 64

భక్తికలిగి నా పర్వతముండు దిక్కునకు వందలకొలది యోజనముల దూరమున నుండియు నమస్కరించు జనులు 65

నాయనుగ్రహముచే పాపసముదాయములు నశించి దుష్టులు ప్రవేశింపనశక్యమగు పరమపదమునందుదురు. 66

ప్రతిదినమును శుభకరమగు స్వామిపుష్కరిణిని సేవించు వారిహపర సౌఖ్యములనందుదురనుటలో సందియము లేదు. 67

ఇది శ్రీవామనపురాణమున క్షేత్రఖండమున్ద
శ్రీవేంకటాచల మాహాత్మ్యమున భగవంతుడగస్త్యునకు వరమొసంగుట యనెడు
ముప్పదియారవ అధ్యాయము.

# ముప్పది యేడవ అధ్యాయము

## మహర్షులు భగవంతుని దివ్యవిమానమును సేవించుట

వామదేవ్వుడు:
రాజా! శ్రీమన్నారాయణుడిట్లు తెలిపిన పిమ్మట మునులు 1

లోకమున ప్రసిద్ధికెక్కిన స్వామిపుష్కరిణీ తీరమున దక్షిణ దిశలో 2

శ్రీమన్నారాయణుని నివాసస్థానమై, దివ్యమై, నిత్యమై, మహాశ్చర్యకరమై తెల్లని మేఘములవలె ప్రకాశించునదై అనేక శిఖరములచే అలంకరింపబడినదై 3

పలు విధములగు రత్నములచే కూర్చబడినదై ముత్యాల సరులచే కూర్చబడినదై,

అనేకరత్నసంఛన్నం ముక్తాదామవిభూషితమ్ ।
భాసయత్తేజసా సర్వా దిశో దశ నరాధిప ॥ 4

దీప్యమానం స్వతేజోభిః నానారత్నవిభూషితమ్ ।
అత్యుచ్ఛ్రితం సుదుష్ప్రేక్షం పశ్యతాం హర్షవర్ధనమ్॥ 5

యన్న దృష్టం మునీన్ద్రైస్తైః దేవైరపి సవాసవైః ।
తస్మిన్ మహీధరే దివ్యే విచరద్భిరితస్తతః ॥ 6

మునీన్ద్రాస్తే తు తద్ దృష్ట్వా విమానం పరమాద్భుతమ్।
అదృష్టపూర్వమన్యస్మిన్ కాలే నరవరాత్మజ ॥ 7

ఇతస్తతో విచిన్వద్భిః తస్మిన్నేవ మహీధరే ।
విస్మయం పరమం జగ్ముః తతో మునిగణాస్తదా ॥ 8

కిమిదం నైవ చాస్మాభిః దృష్టమాసీత్ పురాతనమ్ ।
పురా విమానమాశ్చర్యం విచరద్భిరితస్తతః ॥ 9

విమానమద్భుతాకారం తఞ్చాపి పురుషోత్తమమ్ ।
దృష్ట్వా తత్రోచురాశ్చర్యం తే హర్షోత్ఫుల్లలోచనాః ॥ 10

అహో బత మహాశ్చర్యం నూనమేతన్మహాత్మనా ।
అనేనాన్తర్హితం యస్మాత్ పూర్వం తత్ నహ్యదృశ్యత॥ 11

విమానం పుణ్యమాశ్చర్యం జ్వలద్భాస్కరసన్నిభమ్ ।
అస్యా ఏవ శుభే తీరే పుష్కరిణ్యాః స్థితైరపి ॥ 12

అస్మాభిస్సహితై స్సర్వైః సద్భిరత్రైవ చాదరాత్ ।
హరిణా ధ్రువమేతత్స్యాత్ అనేనైవ స్వమాయయా ॥ 13

అన్తర్హితం కృతం దివ్యం విమానం సిద్ధసేవితమ్ ।
ఏవం విధాని వాక్యాని మునయస్తే పరస్పరమ్ ।
ప్రోచుర్దేవాధిదేవస్య సన్నిధౌ తస్య శార్ఙ్గిణః ॥ 14





తన కాంతిచే పదిదిక్కులను ప్రకాశింపజేయునదై 4

తన కాంతులచే విరాజిల్లుచున్నదై, అనేక రత్నములచే సమలంకృతమై, మిక్కిలి యెత్తగనున్నదై, చూడనశక్యమై, చూచువారల కానందమును వృద్ధిపొందించునదై 5

ఆ పర్వతమున సంచరించు మునీంద్రులచేతను, ఇంద్రాది దేవతలచేత నుగూడ మున్నెన్నడును చూడబడనిదై (సూర్యునితో సమానమగు) కాంతిగలదై స్వచ్ఛమై 6

మున్నే కాలమునందును చూడబడని ఆశ్చర్యకరమగు విమానమును గాంచిరి 7

ఆ పర్వతముననే సంచరించుచున్నవారితో గూడ మునీంద్రులందరును 8

ఇదియేమి? ఈ విమానమిచటనే సంచరించుచున్నను మనము మున్నెన్నడును చూచియుండలేదు. 9

ఆశ్చర్యకరమగు కన్పట్టుచున్న విమానమును, శ్రీనివాసు నిన్నీ సంతోషవికసిత నేత్రులై సేవించి 10

ఇది ఎంత ఆశ్చర్యకరముగా నున్నది? ఈ విమానమును శ్రీమన్నారాయణుడే మున్ను దాచివేయుట చేతనే యింత వరకు మనకు కనుపింపలేదు. 11

ఆశ్చర్యకరమును ప్రకాశించు సూర్యసమానమునగు కాంతిగల ఈ విమానము ఈ స్వామిపుష్కరిణీ తీరమునందే ఉండియున్నను 12

సత్పురుషులందరితో కూడియున్న మనమందరము చూడజాలక పోతిమి. శ్రీమన్నారాయణునిచే తన మాయచే 13

సిద్ధులచే సేవింపబడు నీ దివ్యమైన విమానమంతర్ధాన మొనరింప చేయబడినది. అని యిట్లు శ్రీమన్నారాయణుని సన్నిధానమున మునులందరును భాషించు కొనసాగిరి. 14

## శంఖనృపస్య వరం ప్రదాయ భగవత్తిరోధానమ్

ఏతస్మిన్నన్తరే దేవః శఙ్ఖం ప్రోవాచ కేశవః ।
హైహయాధిపతేః పుత్రం శ్రుతస్య సుమహాత్మనః ॥ 15

శ్రీభగవాన్ :
వరం వరయ భూపాల! యత్తే మనసి వర్తతే ।
తద్దాస్యే తవ తుష్టోఽహం వరదః సముపస్థితః ॥ 16

వామదేవః :
ఇదం నిశమ్య వచనం గదితం తస్య శార్ఙ్గిణః ।
జగద్ధాతురనన్తస్య విశ్వయోనేర్మహాత్మనః ॥ 17

శఙ్ఖః పరమసంహృష్టో రోమాఞ్చితతనుస్తదా ।
ఇత్థం విజ్ఞాపయామాస బ్రహ్మణేఽవ్యక్తజన్మనే ॥ 18

ఏతస్మై దేవదేవాయ పరస్మై హరిమేధసే ।
శంఖః :
త్వల్లోకం ప్రాప్తుమిచ్ఛామి త్వత్ప్రసాదాదధోక్షజ ॥ 19

త్వత్పదే వస్తుకామోఽహం తపస్తీవ్రం సమాస్థితః ।
త్వం మమైతత్ప్రయచ్ఛాఽఽశు విష్ణో! రాజీవలోచన॥ 20

నాన్యదిచ్ఛామి దేవేశ! త్వత్తః ప్రాప్తుం సురేశ్వర ।
వామదేవః :
ఇత్యుక్తస్తు ప్రహస్యైనం శఙ్ఖం ప్రాహ జనార్దనః ॥ 21

హర్షయన్నివ భూతాని స్వయా మధురయా గిరా ।
శ్రీభగవానువాచ :
యావత్కల్పం మహాభాగ స్వర్లోకే నివసిష్యసి ॥ 22

సదా సమ్పూజిత స్సర్వైః ఇన్ద్రలోకనివాసిభిః।
ఇత్యుక్త్వా భగవాన్ దేవః తత్రైవాన్తరధీయత ॥ 23







## శంఖనృపతికి వరము నొసంగి భగవంతుడంతర్హితుడగుట

ఇంతలో హైహయాధిపతియగు శ్రుతుడను గంధర్వ పుత్రునితో శ్రీమన్నారాయణుడు 15

**శ్రీభగవానుడు :**
రాజా! నేను సంతసించితిని, నీ మనస్సునందలి వరమును కోరుకొనుము. నీకు వలయు కోరికనిచ్చుటకై వచ్చియున్నా'నని పలుకగా 16

**వామదేవుడు :**
సర్వజన రక్షకుడును, అంతములేని కల్యాణగుణము కల వాడును, జగత్కర్తయునగు శ్రీమన్నారాయణుని మాటలనువిని 17

శంఖనృపతి మిక్కిలి సంతసించి ఒడలంతయు గగుర్పాటు చెందుచుండ జన్మరహితుడును. 18

శంఖుడు దేవాదిదేవుడును పరబ్రహ్మస్వరూపుడునగు శ్రీమన్నారాయణునితో శ్రీమన్నారాయణా! నీయనుగ్రహముచే నీ లోకమును పొందగోరుచున్నాను. 19

నీ నివాసమగు పరమ పదమున నివసింపగోరి ఘోరతపము నాచరించుచున్నాను. కావున నో పుండరీకాక్షా! నీవు నాకు శీఘ్రముగా నాస్థానమును లభింపజేయుము. 20

ఇంతకంటె నితరమేమియు నీనుండి నేను పొందగోరుట లేదు. 21

అని సవినయముగ కోరినంతనే శ్రీమన్నారాయణుడు తన మధురవాక్కులచే ప్రాణులను సంతసపరుచుచున్నవాడు వలె నవ్వుచు నిట్లుపలికెను. సుచరిత్రా! ప్రళయాంతము వరకును 22

ఇంద్రలోకమున నివసించు దేవతలందరిచేతను ఘనముగా పూజింపబడుచు స్వర్గలోకమున నివసింతువ'ని వరము నొసంగి 23

పశ్యతా మేవ సర్వేషాం బ్రహ్మాదీనాం సురేశ్వరః ।
నారాయణః పరో నిత్యః పరమాత్మా ప్రజాపతిః ॥ 24

సర్వస్వభూతో భక్తానాం సర్వలోకపరాయణః ।
అన్తర్హితే తతస్తస్మిన్ జగద్ధాతరి కేశవే ॥ 25

## భగవద నరానానన్తరం దేవాద్యనుభూతానుతాపవర్ణనమ్

విష్ణో సమస్తజగతాం ఆధారే పురుషోత్తమే ।
సర్వస్వభూతే దేవానాం సర్వేశే! పరమాత్మని ॥ 26

తేజోరాశియుతే కృష్ణే రాజీవాయతలోచనే ।
దేవా బ్రహ్మర్షయశ్చాపి మునీన్ద్రాశ్చ తపోధనాః ॥ 27

సిద్ధాశాపి తథా సర్వే మునీన్ద్రా విమలాశయాః ।
వాగీశవసుముఖ్యాశ్చ సనకాద్యాశ్చ యోగినః ॥ 28

సర్వే సప్తర్షయశ్చాపి శ్వేతద్వీపనివాసినః ।
ఏతే చాన్యే చ యే తత్ర సమేతా ద్రష్టుమీశ్వరమ్॥ 29

సర్వ ఏతే మహీపాల భూయో భూయస్సనాతనమ్ ।
అన్తర్ధానం గతం దేవం ప్రణేముః విస్మితేక్షణాః ॥ 30

దీనచిత్తాః తతస్సర్వే పశ్యన్తి స్మ దిశో దశ ।
ఏతే సర్వే మునిశ్రేష్ఠాః రురుదుస్తేఽథ తత్ర వై ॥ 31

ప్రణమ్య హరయే తస్మై దేవాయాన్తర్హితాయ తే ।
బ్రహ్మాద్యాస్తేఽథ భూపాల సర్వ ఏవేదమబ్రువన్॥ 32

అహో భగవతస్తస్య మాహాత్మ్యమమితౌజసః ।
బ్రహ్మాణ్డకమశేషన్తు తేన వ్యాప్తం స్వతేజసా ॥ 33

ఆయుధాని జ్వలన్తిస్మ చక్రాదీని ధృతాని వై ।
దహన్తీవ జగత్సర్వం శోషయన్తీవ చోదధీన్ ॥ 34







బ్రహ్మాదులందరును చూచుచుండగనే బ్రహ్మాదిదేవతలకు నియామకుడును పరాత్పరుడును పరమాత్మయు 24

భక్తులకు వారికవసరమగు సర్వము తానేయైనవాడును, సకలలోకములను తన కరుణాకటాక్షవీక్షణములచే నేలు వాడును లోకములను సృష్టించువాడును 25

## భగవంతుడంతర్హితుడైన పిమ్మట దేవాదులాతనికై పరితపించుట

సకల లోకములకాధారమైనవాడును దేవతలకును వారి సర్వస్వమునైనవాడును, సకల లోకనియంతయు, పరమాత్మయు 26

తేజశ్శాలియు అనంతనిర్భరుడును, పద్మపత్రనేత్రుడును నగు శ్రీమన్నారాయణుడంతర్ధానమునందగా 27

సిద్ధులును, నిర్మలాంతఃకరణులగు మహర్షులును, బృహస్పతి, వసువు, సనకాది యోగిపుంగవులును 28

శ్వేతద్వీప నివాసులగు సప్తర్షులును. అట్లే భగవంతుని దర్శింపగోరి అచ్చటగూడిన వారందరును 29

ఆశ్చర్య వికసితనేత్రులై అంతర్హితుడగు శ్రీమన్నారాయణు నకు పదే పదే నమస్కరించిరి. 30

విచారముతో కూడిన మనసులతో పదిదిక్కులను పరికించ దొడంగిరి. 31

అంతర్ధానము నందిన శ్రీమన్నారాయణునకు నమస్కరించి బ్రహ్మాదులట్లు భాషించిరి. 32

మహాతేజశ్శాలియగు భగవంతుని మాహాత్మ్య మత్యాశ్చర్య కరమైనది. అతని తేజస్సుచే ప్రపంచమంతయు వ్యాపింప బడినది. 33

చక్రాది ఆయుధములుమండుచు ప్రపంచము సముద్రముల నెండింపచేయునట్లు ప్రకాశించుచున్నవి. 34

ప్రసన్నాస్తే కటాక్షాశ్చ దీపయన్తో దిశో దశ ।
చకాశిరే స్వతేజోభిః శతశస్తస్య శార్‌ఙ్గిణః ॥ 35

శతశో బాహవశ్చాపి హరేః కరికరోపమాః ।
స్పర్ధన్త ఇవ చాన్యోన్యం రేజిరే రుచిరప్రభాః ॥ 36

వదనాని జ్వలన్తిస్మ పూర్ణేన్దుసదృశాని వై ।
శోభితాన్యమలైర్దివ్యైః సరత్నైః కుణ్డలైస్తథా ॥ 37

ఇన్దుమణ్డలసఙ్కాశ నఖమణ్డలశోభితే ।
పాదపద్మే హరేస్తస్య శోభితే విమలప్రభే ॥ 38

అహో హి భూధరేన్ద్రస్య మాహాత్మ్యమమితౌజసః ।
యస్మిన్నేవంవిధో దేవో నివసత్యచ్యుతో హరిః ॥ 39

న శక్యమస్య మాహాత్మ్యం వక్తుం వర్షశతై రపి ।
అస్మాభిస్సహితై స్సర్వైః విమలేనాపి తేజసా ॥ 40

వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాణ్డే నాస్తి కించన ।
వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి ॥ 41

నాస్తి పుణ్యతమం తీర్థం స్వామిపుష్కరిణీసమమ్ ।
సమమస్తీతి యో బ్రూయాత్ తత్సమో నాస్తి పాతకీ ॥ 42

యాశ్చ సప్త మహాపుర్యః కీర్త్యన్తే ముక్తిదాయకాః ।
తా వేంకటాద్రిపర్యన్త గ్రామకోట్యంశశక్తయః ॥ 43

వామదేవః :
ఏవం విధాని వాక్యాని వదన్తః సుబహూని వై ।
సర్వే సంహృష్టమనసో బ్రహ్మాద్యాస్తే సురోత్తమాః ॥ 44







నిర్మలములగు శ్రీమన్నారాయణుని కటాక్షములు పదిదిక్కులను ప్రకాశింపజేయుచు తమ తేజస్సులతో ననేక విధముల విరాజిల్లుచున్నవి. 35

శ్రీమన్నారాయణుని బాహువులేనుగు తొండములవలె నుండి ఒకదానితో నొకటి పోటీచేయుచున్నట్లుందమగు కాంతిగలిగి విలసిల్లుచున్నవి. 36

శ్రీమన్నారాయణుని ముఖములు పూర్ణచంద్ర సమానములై నిర్మలములై దివ్యములై రత్నకుండములతో గూడి శోభిల్లు చున్నవి. 37

శ్రీమన్నారాయణుని పాదపద్మములు చంద్రమండలమువలె తెల్లనికాంతిగల గోళ్ళచే నిర్మలముగ ప్రకాశించుచున్నవి. 38

ఇట్టి పరమాత్మ నివసించియుండుటచే అత్యంత తేజోపేత మగు ఈ పర్వతరాజ మాహాత్మ్యము నేమని వర్ణింతుము? 39

మనమందరము గూడినను మనతేజమెంత నిర్మలమైనదైన నీ పర్వత రాజమాహాత్మ్యమును నూరు సంవత్సరములకైనను వర్ణింపజాలము. 40

వేంకటాచలముతో సమానమైన క్షేత్రము ప్రపంచమున నెచ్చటనులేదు. శ్రీవేంకటేశ్వరునితో సాటియగు దేముడు మున్నులేడు. రాబోవు కాలమున నుండబోదు. 41

స్వామిపుష్కరిణీతీర్థమును బోలిన పుణ్యతీర్థము లేనేలేదు. అట్లుగాక స్వామిపుష్కరిణితో సమానమగు తీర్థమున్నదని పలుకు పాపాత్మునితోసమానమైన పాపాత్ముడు మరియొక డుండబోడు. 42

మోక్షమునొసంగునవని కీర్తింపబడు నేడు పట్టణములను వేంకటాచలమునకు సమీపమునున్న ఒక్కగ్రామములోని కోటియంశముతో సమానమైనవి. 43

**వామదేవుడు :**
అనియిట్లు బ్రహ్మాది దేవతలు పలువిధముల భాషించుచు సంతుష్టాంతరంగులై 44

## భగవద్విమానాది దృష్ట్వా బ్రహ్మాదినిర్గమనమ్

స్వామిపుష్కరిణీతీర్థే స్నాత్వా పీత్వా ద్విజోత్తమాః ।
దదృశుస్తే మహాశ్చర్యం విమానం పునరద్భుతమ్ ॥ 45

అప్యదృష్టం పురా సర్వైః బ్రహ్మాద్యైరపి సత్తమైః ।
ప్రహృష్టాస్తే మహాత్మానో విమానే హరిమేధసః ॥ 46

దదృశుర్దేవదేవేశం విమలార్కసమప్రభమ్ ।
చతుర్బాహుమశేషేశం దివ్యకుణ్డలధారిణమ్ ॥ 47

తిష్ఠన్తమచ్యుతం దేవం నానాభూషణభూషితమ్ ।
శోభమానం కిరీటేన నానారత్నచితేన వై ॥ 48

సుధృతాయుధజాతం తం వరదం సర్వదేహినామ్ ।
దివ్యరత్నచితైశ్చిత్రైః వలయైరుపశోభితమ్ ॥ 49

దివ్యామ్బరధరం సౌమ్యం దివ్యరత్నవిభూషితమ్ ।
ప్రణతార్తిహరం విష్ణుం త్రైలోక్యతిలకం విభుమ్ ॥ 50

స్ఫురన్మణిగణచ్ఛన్న చారుహారవిరాజితమ్ ।
స్ఫురన్నూపురసంశోభి పాదం పద్మనిభేక్షణమ్ ॥ 51

సేవ్యమానం శ్రియా చాపి స్వపార్శ్వగతయా తథా ।
చారుమత్యా పృథివ్యా చ సేవ్యమానం స్వకాన్తయా ॥ 52

ఏవంభూతం తదా దృష్ట్వా బ్రహ్మాద్యా విస్మితేక్షణాః ।
ప్రణేముర్ముదితా స్సర్వే శిరోభిర్భువి కేశవమ్ ॥ 53

ప్రస్తూయ చ జగద్యోనిం స్తుతిభిః శుభలోచనా ః ।
నిశ్చక్రముస్తదా తస్మాత్ విమానాత్ దీప్తచక్రిణః ॥ 54







## భగవంతుని విమానాదులను గాంచి బ్రహ్మాదులు వెడలిపోవుట

స్వామిపుష్కరిణిలో స్నానము నాచరించి ఆ తీర్థమును త్రాగి మహాద్భుతమగు
విమానమును గాంచిరి. 45

మున్నెన్నడును బ్రహ్మాది దేవతలచేనైన చూడబడని ఆ శ్రీమన్నారాయణుని
విమానమున 46

నిర్మలమగు సూర్యుని కాంతినిబోలినట్టియు, నాలుగు భుజములు కలిగినట్టియు,
చరాచరములకన్నిటికి ప్రభువును, దివ్యకుండలములను ధరించినవాడును,47

నిలచియున్నవాడును తనభక్తులనెన్నడును విడువని వాడును,
ప్రకాశించుచున్నవాడును, అనేక భూషణములచే అలంకరింపబడినవాడును,
రత్నజటిత కిరీటముచే అలరారువాడును. 48

పంచాయుధములను ధరించిన వాడును ప్రాణులందర కును
వరమునొసంగువాడును, విచిత్రమగు దివ్య రత్నములు పొదివిన కంకణములతో
ప్రకాశించువాడును 49

దివ్యపీతాంబరమును ధరించిన వాడును శాంతస్వరూపు డును, దివ్యరత్నములచే
అలంకరింపబడినవాడు, శరణార్థుల యాపదలను బాపువాడును, ముల్లోకముల
కలంకారభూతుడైనవాడును. 50

మెరయుచున్న మణులచే వ్యాపింపబడిన అందమగు హార ములచే
విరాజిల్లువాడును, నూపురములచే ప్రకాశించు చున్న పాదములుకలవాడును,
(తామర) పద్మములవంటి నేత్రములు 51

కలవాడును, తన ప్రక్కన నిలబడిన శ్రీదేవిచే గూడ సేవింప బడువాడును. తన
పత్నియు, సౌందర్యవతియగు భూదేవి చేతను సంసేవింపబడువాడును. 52

నగు శ్రీమన్నారాయణుని బ్రహ్మాదులందరును దర్శించి ఆశ్చర్య వికసిత నేత్రులై
సంతసించి భూమిపై తలలనానించి నమస్కరించి 53

సృష్టికర్తయగు ఆ శ్రీనివాసుని ఆనందనిర్భరనేత్రులై స్తోత్రములచే స్తుతించి
ప్రజ్వలించు చక్రధారియగు శ్రియఃపతి విమానమునుండి దిగి 54

నిష్క్రమ్య సహితా నేముః శిరోభిర్భువి కేశవమ్ ।
కృత్వా ప్రదక్షిణఞ్చాపి తద్విమానమనుత్తమమ్ ॥ 55

యథాగతం యయుస్సర్వే ప్రశంసన్తో మహీధరమ్ ।
పితామహశ్చ భగవాన్ ఖేచరైః పరివారితః ॥ 56

సంస్తూయమానస్త్రిదశైః నిజలోకమథాభ్యయాత్ ।
పినాకపాణిర్భగవాన్ శఙ్కరస్త్రిపురాన్తకః ॥ 57

జగామ విశ్రుతం దివ్యం కైలాసం రజతాచలమ్ ।
నానారత్నైర్విరాజన్తం పారిజాతైరలఙ్కృతమ్ ॥ 58

నానాతపస్విభిర్యుక్తం నానాసిద్ధనిషేవితమ్ ।
ఋషయశ్చ తథా సర్వే కైలాసం ప్రతి నిర్యయుః ॥ 59

*ఇతి శ్రీ వామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేంకటాచలమాహాత్మ్యే భగవద్విమానదర్శనపూర్వక బ్రహ్మాదినిర్గమనాది వర్ణనం నామ సప్తత్రింశోఽధ్యాయః*

## అథ అష్టత్రింశోధ్యాయః

### శ్రీవేఙ్కటాచలాత్కైలాసం ప్రతి శఙ్కరగమనమ్

**జనక ఉవాచ :-**

కథం స భగవాన్ శమ్భుః శఙ్కరశ్చన్ద్రశేఖరః ।
ప్రయాతః పర్వతాద్దివ్యం కైలాసం స్వాలయం శివః ॥ 1

ఏతన్మునివరాశేషం శ్రోతుమిచ్ఛామి తత్త్వతః ।
కథయైత న్మహాశ్చర్యం శృణ్వతాం హర్షవర్ధనమ్ ॥ 2







అందరును కలిసి బయలుదేరి తలలు నేలకు తాకునటుల శ్రీనివాసుని నమస్కరించి విమానమునకు ప్రదక్షిణము నాచరించి 55

ఆ పర్వతరాజమును నుతించుచు, వచ్చినట్లుగనే వెడలి పోయిరి. చతురాననుడును ఆకాశమున సంచరించు దేవతలతోగూడి 56

వారిచే పొగడబడుచు తనలోకమున కేగెను. త్రిపురము లను దగ్ధమొనరించిన వాడును త్రిశూలమును ధరించిన వాడునగు శంకరుడును 57

ఖ్యాతిని గనినదియు వెండికొండయు, రత్నములచే ప్రకా శించునదియు, పారిజాత వృక్షములచే సుందరమగు నదియు 58

బహువిధ తపశ్శాలురచే నొప్పారునదియు, సిద్ధసంఘము లచే సేవింపబడునదియునగు కైలాసమునకు మునీంద్రు లందరితో గూడి విచ్చేసెను. 59

*ఇది శ్రీ వామనపురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున భగవద్విమానమును సేవించి బ్రహ్మాదులు తమ నివాసములకు విచ్చేయుటయనెడు ముప్పది ఏడవ అధ్యాయము.*

## ముప్పది యెనిమిదవ అధ్యాయము

### శ్రీ వేంకటాచలము నుండి శంకరుడు కైలాసమున కేగుట

**జనకుడు :-**

వామదేవా! చంద్రుని శిరమునదాల్చిన ఆ సుఖకరుడగు శంకరుడు పర్వతమునుండి తన నివాసమగు ప్రాకృత కైలాస పర్వతమునకెట్లేగెనో 1

ఆ వృత్తాంతమునంతను వినగోరుచున్నాను. వినువారల కానందదాయకమగు ఆయద్భుత చరితమును తెలుపుడ'ని జనక మహారాజడుగగా వామదేవుడిట్లు చెప్పెను. 2

వామదేవః :-

శ్రూయతామిదమాశ్చర్యం వక్ష్యామి నృపతే! తవ ।
యదా హి భగవాన్ దేవః ప్రయాతః స్వాలయం ప్రతి ॥ 3

వృషభం తం మహావీర్యం మేరుమన్దరసన్నిభమ్ ।
నానామణిగణైశ్చిత్రైః స్వనవద్భిరనేకశః ॥ 4

అలఙ్కృతం మహావీర్యం మహాకాయం మహాబలమ్ ।
మేఘాభం మేఘసన్నాదం ద్విషతాం శోకవర్ధనమ్ ॥ 5

విశ్రుతం సర్వలోకేషు సర్వరత్నవిభూషితమ్ ।
ఉదగ్రకకుదం దివ్యం వాయువేగసమం జవే ॥ 6

రజ్జుభిశ్చ తథా దివ్యైః జామ్బూనదమయైః శుభైః ।
స్ఫురన్మణిగణాకీర్ణైః సమన్తాత్ పరివేష్టితమ్ ॥ 7

ఆకాశగం మహాశృఙ్గం హేమమాలాపరిష్కృతమ్ ।
జాజ్వల్యమానం వపుషా దర్శనీయతమం శుభమ్ ॥ 8

అనేకశతసాహస్రైః జామ్బూనదమయైస్తథా ।
కిఙ్కిణీజాలసఙ్ఘైశ్చ సమన్తాత్ పరివేష్టితమ్ ॥ 9

ముక్తాదామభిరాలోలైః భ్రాజమానైస్సురశ్మిభిః ।
అలఙ్కృతమహాకర్ణం మహాకాయం మహోక్షకమ్ ॥ 10

ఆరుహ్య భగవాన్ దేవః సర్వపాపహరో హరః ।
బలిభిర్భూతసఙ్ఘైశ్చ వేతాలైశ్చ మహాబలైః ॥ 11

అనేకబాహుభిశ్చైవ సంవృతః పరమేశ్వరః ।
సంస్తూయమానః సదృశైః ఖేచరైరప్యభిష్టుతః ॥ 12

స్వభాసా భాసయన్ దివ్యం జగదేతచ్చరాచరమ్ ।
శృణ్వంశ్చ వదతాం తేషాం నారాయణగిరేః కథాః ॥ 13







వామదేవుడు :-

రాజా! ఆశ్చర్యకరమగు చరితమును తెలిపెదను వినుము. 3

మహాపరాక్రమవంతమును,మేరుపర్వతము,మందర పర్వతమువలెనున్నత మైనదియు, చిత్రములగు అనేక మణి సమూహాములతో కూడినదియు ధ్వనించుచున్న మణులచే 4

అలంకరింపబడినదియు, పెద్దశరీరము కలదియు, మేఘము వంటి కాంతిగలదియు, మేఘమువంటి ధ్వనిగలదియు, శత్రువులకు దుఃఖమును వృద్ధి పొందించునదియు, 5

ముల్లోకములయందు ఖ్యాతిని గనినదియు, రత్నములచే అలంకరింపబడినదియు, పెద్దమూపురము కలదియు, వేగమున వాయువును బోలినదియు 6

మెరయుచున్న మణులుగల బంగారు త్రాళ్ళచే కట్టబడినదియు 7

ఆకాశమున సంచరించుచున్నదియు పెద్దకొమ్ములు కలదియు, బంగారు మాలికలు కలదియు, ప్రకాశించుచున్న శరీరముతో చూచుటకింపగునదియు 8

వందలకొలది వేలకొలది బంగారు చిరుగంటలచే నొడలంతయు చుట్టబడినదియు 9

చలించుచు మెరయుచు మంచి కిరణములుగల ముత్యాల సరములచే అలంకరింపబడిన చెవులు కలదియు గొప్ప శరీరముగల గొప్ప వృషభమును 10

ఎక్కి పరాక్రమవంతులగు ప్రమధ గణముల చేతను, భేతాళములచేతను 11

అనేక బాహువులుకలవాడై, ఆకాశమున సంచరించు వారలచే స్తుతింపబడుచు, 12

జంగమస్థావరాత్మకమగు జగత్తునంతను తనకాంతిచే ప్రకాశింపజేయుచు, నారాయణాద్రి చరితమును గూర్చిన కథలను చెప్పుచుండగా వినుచు 13

శనైర్జగామ భూపాల కైలాసనిలయం శివః ।
సమస్తాః పరివార్యైనం భూతసఙ్ఘాః సహస్రశః ॥ 14

తన్నిదేశకరా జగ్ముః నానారూపభయావహాః ।
కేచిన్నీలాచలప్రఖ్యాః కేచిద్బిసనిభాస్తథా ॥ 15

సన్ధ్యామేఘనిభాః కేచిత్ కేచిద్వై సూర్యవర్చసః ।
కేచిత్కాలాగరునిభాః కేచిత్ అగ్నిశిఖోపమాః ॥ 16

కేచిత్ దశభుజా రాజన్ కేచిత్ ఏకభుజాస్తథా ।
జానుదేశశిరాః కశ్చిత్ ఊరుదేశశిరాస్తథా ॥ 17

పాణిదేశశిరాః కశ్చిత్ తత్రాసీన్మిథిలేశ్వర ।
తేషాం వర్ణఞ్చ రూపఞ్చ వక్తుం నామ న శక్యతే ॥ 18

కేచిత్ ద్విపముఖాస్తత్ర కేచిదశ్వముఖాస్తథా ।
కేచిత్ ఖరాభవదనాః కేచిత్ వ్యాఘ్రముఖాస్తదా ॥ 19

శక్యం దేవైః న కాలేన మహతా చాపి తాని వై ।
రూపాణి తేషాం భూతానాం వక్తుం నానాకృతీని వై ॥ 20

ఏవం విధైరనేకైస్తు భూతసఙ్ఘైస్సమావృతః ।
త్రిపురాన్తకరో దేవో జగామ రజతాచలమ్ ॥ 21

హరస్య తద్రూపమపాస్తదోషం సితాచలాభం శితికణ్ఠకాయమ్।
వ్యరాజతాశేషజగత్ప్రభోస్తత్ నారాయణ స్యేవ వపుస్త్రివిక్రమే॥ 22

నృపేన్ద్ర సంశాన్తమపేతదోషం సమీక్ష్య దేవ త్రిపురారిమీశమ్ ।
సర్వాణి భూతాని సమేత్య పార్శ్వం భక్త్యా ప్రణేముః ప్రణతైశ్శిరోభిః ॥ 23

అథ తం భీమకర్మాణం భగవన్తముమాపతిమ్।
వహన్ వృషేన్ద్రః ప్రయయౌ లీలయైవాన్తరిక్షగః ॥ 24







మెల్లగా కైలాసపర్వతమునకేగెను. వేలకొలది ప్రమధ గణములాతనిని చుట్టుముట్టియుండెను. వానిలో 14

అనేక విధములగు రూపములను ధరించి, భయంకరములై, శంకరుని యాజ్ఞాపాలన మొనరించునవై కొన్ని అంజనాద్రి వలెను, కొన్ని తామరతూడువంటి పచ్చని రంగుకలిగియు, 15

సాయంకాల మేఘమువలె కొన్నియు కొన్ని సూర్యునివంటి కాంతికలిగియు మరికొన్ని దట్టమగు నలుపురంగు కలిగియు, కొన్ని అగ్నిజ్వాలలవలెను. 16

కొన్ని పదిభుజములు కలిగియు, కొన్ని యొకే భుజము కలిగియు, మోకాటియందు శిరస్సులు కలదియు, తొడ యందు శిరముకలదియు 17

ఛాతియందు శిలిములు కలిగిన భూతములనేకము లటనుండెను. వాని రంగునుకాని, యాకారమునుగాని వర్ణింప తరముగాదు. 18

కొన్ని యేనుగుముఖముకలవి కొన్ని గుఱ్ఱపుముఖము కలవి. కొన్నిగాడిద ముఖముకలవి, కొన్ని పులిముఖము గలవి. 19

దేవతలచేనైను చాలకాలమునకైనను ఆ భూతముల రూపములు రంగులును చెప్పశక్యముగాదు. 20

ఇట్టి అనేక భూతసంఘములచే చుట్టుముట్టబడి శంకరుడు కైలాసమున కేగెను. 21

దోషహరమును, తెల్లనికొండవంటి కాంతిగలదియు, నల్లని కంఠముగల శంకరుని రూపము త్రివిక్రమావతారమున లోకనాథుడగు శ్రీమన్నారాయణుని శరీరమువలె జగత్తునంతను ప్రకాశింపజేసెను. 22

జనక మహారాజా! దోషవినిర్ముక్తుడై కైలాసప్రభువై, త్రిపుర వినాశకరుడై విరాజిల్లుచున్న శాంతమూర్తియైన శంకరుని చూచి భూతములన్నియు సమీపించి తలలువంచి భక్తితో నమస్కరించెను. 23

భయంకర కృత్యములనొనరించువాడును, పార్వతీపతియగు రుద్రుని తనవీపుపై విలాసముగ వహించుచు వృషభమా కసమున కెగసెను. 24

రరాజ సోఽత్యద్భుతచారుశృఙ్గః సంతప్తచామీకరచారుభూషణః ।
హంసేన్దుకున్దస్ఫటికాచలాభో గచ్ఛన్ మహామేఘ ఇవాన్తరిక్షే॥ 25

తం యాన్తమనుజగ్ముస్తే దేవా బ్రహ్మర్షయస్తదా ।
కృతాఞ్జలిపుటా దేవం స్తువన్తః త్రిపురాన్తకమ్ ॥ 26

జనకః :-
స్తువన్తి స్మ కథం దేవం దేవా బ్రహ్మర్షయస్తదా
శూలపాణిం ప్రయాస్యన్తం కైలాసనిలయం ప్రతి ॥ 27

శతానన్దః :-
జనకేనైవముక్తస్తు వామదేవో మహాతపాః ।
వక్ష్యేఽహమేతద్భూపాల శ్రూయతామిత్యథాబ్రవీత్॥ 28

దేవాద్యాః :-
పినాకపాణిం దేవేశం నతాః స్మ గిరిజేశ్వరమ్ ।
గరుత్మతి తథా విష్ణుం తద్రూపమివ సంస్థితమ్ ॥ 29

త్రిపురస్య నియన్తారం త్రినేత్రం శూలధారిణమ్ ।
విష్ణుభక్తం విరూపాక్షం విష్ణుప్రియకరం శుభమ్ ॥ 30

దుష్టదైత్యనిహన్తారం కైలాసనిలయం హరమ్ ।
సర్వం భవన్తమీశానం శఙ్కరం కామరూపిణమ్ ॥ 31

ఉగ్రరూపం మహాదేవం అప్రధృష్యం దురాసదమ్ ।
నీలకణ్ఠం విరూపాక్షం సర్వసంహారమూర్తికమ్ ॥ 32

కపిలాక్షం విశాలాక్షం జటాముకుటధారిణమ్ ।
నతాః స్మ చర్మవసనం వయం త్వాం వృషభధ్వజమ్ ॥ 33

త్రాహ్యస్మాన్ సర్వలోకేశ త్వామద్య శరణం గతాన్ ।
త్వమేవ గతిరస్మాకం సర్వేషామేవ శఙ్కర ॥ 34







ఆ వృషభమాకాశమున పయనించునపుడు సుందరమగు కొమ్ములుకలిగి మేలిమిబంగారు నిర్మిత భూషణములు కలిగి హంస, చంద్రుడు, బంగారము, పాలరాతి పర్వతమువంటి కాంతికలిగి పెద్దమేఘమువలె విరాజిల్లెను. 25

దేవతలును, బ్రహ్మర్షులును, చేతులు జోడించి త్రిపురారిని నుతించుచు నా వృషభము వెంటజనిరి. 26

జనకుడు:
ఇట్లు వామదేవుడు తెలుపగా జనకుడు 'మునీంద్రా! కైలాసమునకు వెడలుచున్న శంకరుని దేవతలును బ్రహ్మర్షులు నెట్లు స్తుతించిర'ని ప్రశ్నించెను. 27

శతానందుడు :-
జనకుని ప్రశ్నను విని తపశ్శాలియగు వామదేవుడు రాజా! తెలిపెదను. విను'మని యిట్లు చెప్పెను. 28

దేవాదులు:
గరుడారూఢుడగు శ్రీమన్నారాయణునివలె వృషభముపై నధిరోహించిన త్రిశూలధారియు పార్వతీపతియగు శంకరు నికి నమస్కరించుచున్నాము. 29

త్రిపురములకు నియామకుడును, ముక్కంటియు, త్రిశూల ధారియగు, విష్ణుభక్తుడును, త్రినేత్రుడును, శ్రీమన్నారాయణునకు ప్రియమునొనరించువాడును 30

దుష్టులగు రాక్షసులను ద్రుంచినవాడును, కైలాసమున నివసించువాడును, పార్వతీపతియు, యథేచ్ఛారూప ధారియు, సుఖములనొసంగువాడును, 31

భయంకరరూపుడును, మహాదేవుడును, ఎదుర్కొన నశక్యుడును, పొందదుర్లభుడును నల్లని కంఠము కలవాడును, త్రినేత్రుడును, సకలసంహారకర్తయు 32

గోధుమరంగుకలిగి విశాలమైన నేత్రములు కలవాడును, జడలనే కిరీటముగా ధరించినవాడును, చర్మమును ధరించినవాడును, వృషభము జండాయందు కలవాడునగు నీకు మేము నమస్కరించుచున్నాము. 33

నిన్ను శరణుజొచ్చిన మమ్ములను కాపాడుము. మాకంద రకు నీవే రక్షకుడ'వని 34

ఏవం స్తువన్తో దేవేశం దేవా బ్రహ్మర్షయస్తదా ।
అనుజగ్ముర్మహాత్మానం నారాయణమివాపరమ్ ॥ 35

ఏవం సంస్తూయమానోఽసౌ తదా పశుపతిర్నృప ।
ప్రపేదే తం మహాపుణ్యం కైలాసం పర్వతోత్తమమ్ ॥ 36

తత్రాపి స్వాలయం దివ్యం సర్వభూతనిషేవితమ్ ।
దేవర్షిసిద్ధమనుజైః గన్ధర్వైశ్చాపి సేవితమ్ ॥
అతీవ శుభగన్ధాఢ్యం ప్రపేదే త్రిదశేశ్వరః ॥ 37

తేషాం మునీనామథ పశ్యతాం తదా గౌరీశ్వరో దేవవరః ప్రతాపవాన్ ।
అన్తర్దధే సానుచరప్రభావః తత్రైవ రాజన్స్తదభూన్మహాద్భుతమ్ ॥ 38

అన్యదిచ్ఛసి కిం భూయః తత్తచ్ఛ్రోతుం మహీపతే ।
వాసుదేవాశ్రితం పుణ్యం తత్పృచ్ఛ కథయే తవ ॥ 39

*ఇతి శ్రీ వామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేంకటాచలమాహాత్మ్యే*
*శ్రీవేంకటా చలాచ్ఛంకరస్య కైలాసగమనాదివర్ణనం*
*నామ అష్టత్రింశోధ్యాయః*

# అథ ఏకోనచత్వారింశోఽధ్యాయః

## భగవద్విమానాన్తర్ధానహేతునిరూపణమ్

జనకః :-

అన్తర్హితం కథం తేషాం మునీనామఞ్జనాచలే ।
ఆసీద్విమానమాశ్చర్యం శ్రోతుమిచ్ఛామ్యశేషతః ॥ 1

ఆఖ్యాహి మే మహాశ్చర్యం ఏతత్పుణ్యమనుత్తమమ్।
వామదేవః :-
లీలయా దేవదేవేన విష్ణునా ప్రభవిష్ణునా ॥ 2







దేవతలును బ్రహ్మర్షులు నిట్లు శంకరుని స్తుతించుచు మరియొక శ్రీమన్నారాయణునివలెనన్ను ఆతనిని వెంబడించిరి. 35

శంకరుడట్లు స్తుతింపబడుచు పవిత్రమగు కైలాస పర్వతరాజమునకేగి 36

అచ్చట సకల భూతసంసేవ్యమై, దేవర్షి సిద్ధ మానవ గంధర్వ సేవితమై మిక్కిలి పరిమళించుచున్న తన మందిరమున ప్రవేశించెను. 37

మునీంద్రులందరును చూచుచుండగా పార్వతీపతియు దేవతాశ్రేష్ఠుడును పరాక్రమవంతుడునగు శంకరుడును తనయనుచరులతో అచ్చటనే అంతర్హితుడాయెను. 38

జనకమహారాజా! నీవింకను శ్రీమన్నారాయణుని చరితమును దేనిని వినగోరుచున్నావో యడుగుము. నీకు తెలిపెదన'ని వామదేవుడు చెప్పెను. 39

*ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున*
*శ్రీవెంకటాచలమునుండి శంకరుడు కైలాసమునకే గుటను వర్ణించుటయనెడు ముప్పది*
*ఎనిమిదవ అధ్యాయము*

# ముప్పది తొమ్మిదవ అధ్యాయము

## భగవంతుని విమానమంతర్ధానమగుటకు హేతువు తెలుపుట

**జనకుడు :-**
వామదేవా! అంజనాద్రి యందుండు మునులకా విమాన మంతర్ధానమైన చరిత్రమునంతను వినగోరుచున్నాను. 1

**వామదేవుడు :**
ఆ మహాశ్చర్యకరమును, పవిత్రమునగు చరితమును తెలుపుడ'ని జనకచక్రవర్తి వామదేవునడిగెను. 2

తదాఽఽసీదద్భుతం దివ్యం విమానం మునిసేవితమ్।
అన్తర్హితం కృతం రాజన్ మాయయా దివ్యయా స్వయా॥ 3

సర్వ ఏతే మునిశ్రేష్ఠాః సుచిరం గిరిమూర్ధని ।
చరేయురితి దేవేన హ్యాదావన్తర్హితం కృతమ్ ॥ 4

స్వేనైవ తేషాం సర్వేషాం మునీన్ద్రాణాం మహాత్మనామ్।
మాయామపాస్య స్వం దివ్యం విమానం దర్శితం పునః ॥ 5

తస్మాన్మునివరాః పూర్వం నాపశ్యన్ దివ్యముత్తమమ్।
విమానం సర్వపాపఘ్నం సర్వలోకేషు విశ్రుతమ్ ॥ 6

అప్రాకృతమనాద్యన్తం వైకుణ్ఠాదాగతం మహత్ ।
శ్రీసహాయస్య తద్విష్ణోః విహారాయతనం సదా ॥ 7

దృష్టవన్తశ్చ తద్దివ్యం ప్రసాదాత్ జగదీశితుః ।
హరేర్భగవతస్తస్య తదద్భుతమివాభవత్ ॥ 8

ఏతచ్చాపి సమాఖ్యాతం యత్పృష్టోఽహం త్వయా నృప।
శ్రోతవ్యం యత్త్వయా చాన్యత్ తత్పృచ్ఛ కథయామి తే॥ 9

జనకః :-
అగస్త్యప్రముఖాస్తత్ర కిమకుర్వంస్తతః పరమ్ ।
మునయో మునిశార్దూల తన్మే కథయ సువ్రత ॥ 10

స్వామిపుష్కరిణ్యాం అగస్త్యాదికృత భగవన్మన్త్రోపాసనాప్రకారః

వామదేవః :-
అగస్త్యాద్యాస్తతస్తస్మిన్ భగవత్యచ్యుతేఽమలే ।
అన్తర్హితే జగద్ధామ్ని పరే బ్రహ్మణి కేశవే ॥ 11

కృతవన్తో మహాత్మానో యత్తత్ర కథయామి తత్ ।
చిరకాలం విమానేఽస్మిన్ పుణ్యే పుణ్యప్రదాయిని ॥ 12







వామదేవుడిట్లు చెప్పెను. ఆ అద్భుతమై మునులచే సేవింప బడు ఆ విమానము శ్రీమన్నారాయణుని దివ్యమగు మాయచే విలాసముగా అంతర్ధానమునొందింపబడెను. 3

ఇట్లాచరించినచో నీ మునీంద్రులందరును పర్వతశిఖరమున చాలకాలము సంచరింతురుకదా! అని మొదట భగవంతుడు సంకల్పించెను. 4

మహాత్ములగు మునీంద్రులకందరకును తన దివ్య మాయ చేతనే దివ్యమగు విమానము తిరిగి చూపింపబడెను. 5

సకల పాపహరమును, సకలలోక విఖ్యాతమును, 6

అసాధారణమైనదియు, ఆద్యంతములు లేనిదియు, వైకుంఠము నుండి వచ్చినదియు, శ్రీదేవితోగూడ శ్రీమన్నారాయణుడు విహరించు స్థానమైనదియునగు 7

ఆ విమానమును శ్రీమన్నారాయణుని అనుగ్రహమున గాంచగల్గిరి. ఆ భగవత్కృత్య మద్భుతమువలె కనుపించెను. 8

నీవడిగినదంతయును తెలిపితినిగదా! నీవడగవలసినదిక ఏమున్నదో అడుగుము. తెలిపెదన'ని వామదేవుడనినంతనే జనకుడు, 9

**జనకుడు :-**
సద్ధర్మనిరతా! ఆ విమానమును దర్శించిన పిమ్మట అగస్త్యాది మునీంద్రులేమిచేసిరో దానిని నాకెటింగింపుమ'ని యడిగెను. 10

## స్వామి పుష్కరిణీ తీరమున అగస్త్యాదులొనర్చిన భగవన్మంత్రోపాసనా విధానమును వర్ణించుట

**వామదేవుడు :-**
శుద్ధజ్ఞాన స్వరూపుడును ప్రపంచమునందంతటను వ్యాపించి యున్నవాడును, పరబ్రహ్మయునగు శ్రీమన్నారాయణుడు అంతర్హితుడైనంతనే 11

అగస్త్యాది మహర్షులేమి చేసిరో తెలిపెదను వినుమని వామదేవుడిట్లు చెప్పుటకారంభించెను. 12

వసామ తత్పరం బ్రహ్మ చిన్తయామో జనార్దనమ్ ।
పుష్కరిణ్యా విశాలాయాః తస్యా ఏవ శుభే జలే ॥ 13

సర్వపాపహరే శుద్ధే స్నాత్వా స్నాత్వా దినేదినే ।
సర్వే సమ్పూజ్య తపసా తమాసాద్య దివానిశమ్ ॥ 14

ఏవముక్త్వా తత స్సర్వే మునయోఽమలచేతసః ।
ఊషుస్తస్మిన్ విమానే తే ద్వాదశాబ్దం నరాధిప ॥ 15

తపస్తీవ్రం సమాస్థాయ విష్ణోరారాధనోద్యతాః ।
స్వామిపుష్కరిణీం దివ్యాం సేవమానా అహర్నిశమ్ ॥ 16

జేపురష్టాక్షరం మన్త్రం ముక్తిబీజమనుత్తమమ్ ।
విద్వద్భిః ప్రేక్ష్యతే పూర్వైః యో మన్త్రో ముక్తికాఙ్క్షిభిః ॥ 17

అర్థార్థిభిస్తథాఽన్యైశ్చ కామసంసిద్ధయే నృప ।
జజాప యం పరం మన్త్రం పురా బ్రహ్మ సనాతనమ్॥ 18

కల్పాదౌ సర్వదేవేశః సిసృక్షుర్వివిధాః ప్రజాః ।
తథా సంహారసమయే సమ్ప్రాప్తే చన్ద్రశేఖరః ॥ 19

యమభ్యస్య మహామన్త్రం శక్తిం ప్రాప్నోతి దుర్లభామ్।
యత్సమం చాధికం వా న త్రిషు లోకేషు విద్యతే ॥ 20

తథా సర్వేషు మన్త్రేషు వైదికేషు శుభేషు చ ।
యం జ్ఞాత్వాసర్వపాపేభ్యో విముచ్యన్తేఽత్రమానవాః ॥ 21

సర్వాన్ కామాంశ్చ విన్దన్తి।యం జప్త్వా మన్త్రముత్తమమ్।
తం మన్త్రం సర్వపాపఘ్నం సర్వశోకప్రణాశనమ్ ॥ 22

జేపుస్తే మునయస్సర్వే! ద్వాదశాబ్దమహర్నిశమ్ ।
సమాప్తే ద్వాదశే వర్షే మునయస్తే తపోధనాః ॥ 23







సకల పాపములను పరిహరింపజేయునదియు పవిత్రము నగు స్వామిపుష్కరిణీ పవిత్రతోయమున 13

ప్రతిదినమునను స్నానమునొనరించి, దివానిశము పరబ్రహ్మస్వరూపుడగు శ్రీమన్నారాయణుని ధ్యానింతమని 14

పలికి మునులందరు ఆ విమానమున పండ్రెండు సంవత్సరములు నివసించిరి. 15

శ్రీమన్నారాయణుని ఆరాధించు ప్రయత్నమున తీవ్రతపో నిష్ఠులై యుండి దివానిశము స్వామిపుష్కరిణి సేవించుచు 16

మోక్షప్రదమును, శ్రేష్ఠమును, మోక్షేచ్ఛగల పూర్వీకులగు విజ్ఞులచేతను, 17

ధనమును కోరువారిచేతను, ఇతర కోరికలనభిలషించు వారిచేతను వారివారి కోరికలు ఫలించుటకై జపింపబడు నదియు, మున్ను బ్రహ్మచే జపింపబడినదియు 18

సృష్ట్యాదిని ప్రజల నందరను సృజింపగోరి చతుర్ముఖుడును, అట్లే ప్రళయకాలమున ప్రజలను సంహరింపవలసిన సమయమాసన్నముకాగా 19

చంద్రుని శిరమున ధరించిన నీశ్వరుదేమంత్రమును జపించి పొందశక్యముగాని శక్తిని పొందగలుగుచున్నాడో, యేమంత్రరాజముతో సమానమైన మంత్రముగా ఇంతకన్న గొప్పమంత్రముగాని ముల్లోకముల యందుండదో 20

మనుజులు వేదవిహితమైన మంగళ ప్రదమగు మంత్రము లన్నిటలో నేమంత్రరాజమునెఱింగి తమ సకల పాపముల నుండి విముక్తులగుచున్నారో 21

యే మంత్రరత్నోచ్చారణమున కోరిన కోరికలనన్నిటిని పొందగలుగుచున్నారో అట్టి సర్వపాపహరమును, దుఃఖ ములనన్నిటిని నశింపజేయు 22

'ఓం నమో నారాయణాయ' అను అష్టాక్షరీమంత్రరత్న మును పండ్రెండు సంవత్సరములనవరతముగా మునులు జపించిరి. ఇట్లు పండ్రెండు సంవత్సరములు గడువగా 23

## అగస్త్యాదికృతో భగవత్సేవాపూర్వకః స్వావాసగమనోద్యోగః

అగస్త్యప్రముఖాస్సర్వే సమారాధ్య జగత్పతిమ్ ।
శఙ్ఖచక్రధరం దేవం చతుర్బాహుం కిరీటినమ్ ॥ 24

శ్రీభూమిసహితం దేవం ఉదయాదిత్యసన్నిభమ్ ।
సహస్రశో విమానం తత్ కృత్వా చాపి ప్రదక్షిణమ్ ॥ 25

ప్రణమ్య చ జగన్నాథం సర్వలోకేశ్వరం హరిమ్ ।
గన్తుం ప్రచక్రముస్తస్మాత్ వేఙ్కటాఖ్యాత్ నగోత్తమాత్ ॥ 26

## భగవద్విమాన మన్తర్హితం దృష్ట్వా అగస్త్యాదికృతా చిన్తా

ఏతస్మిన్నన్తరే తత్ర విమానం మునిసేవితమ్ ।
పశ్యతామేవ సర్వేషాం మునీన్ద్రాణాం మహాత్మనామ్ ॥ 27

పునశ్చాపి జగద్ధాతుః మాయయా దివ్యయా స్వయా ।
అన్తర్హితం కృతఞ్చాసీత్ తదద్భుతమివాభవత్ ॥ 28

తతస్తు మునయ స్సర్వే పరం విస్మయమాగతాః ।
మునయః :-
అహో౽తీవ మహాశ్చర్యం కృతమేతన్మహాత్మనా ॥ 29

పునశ్చ దేవదేవేన హరిణా౽ద్భుతకారిణా ।
యదేతన్మహదాశ్చర్యం విమానం పుణ్యసేవితమ్ ॥ 30

అన్తర్హితం కృతం పూర్వం దర్శితఞ్చ పునస్తథా ।
ఇదానీఞ్చ పునస్తేన మాయయా అన్తర్హితమ్ కృతమ్ ॥ 31

అహో బత!మహాశ్చర్యం అహో బత! మహాద్భుతమ్ ।
దృష్టమేతత్తదధ్యక్షే సేవితే మాధవే శుభే ॥ 32

ఏవం విధాని వాక్యాని ప్రోచ్య ప్రోచ్య పునః పునః ।
విస్మయావిష్టహృదయాః తస్థుస్తత్రైవ తే ద్విజాః ॥ 33

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
భగవద్విమాన అన్తర్ధానహేత్వాది నిరూపణం నామ
ఏకోనచత్వారింశో౽ధ్యాయః







## అగస్త్యాది మహర్షులు భగవంతుని సేవించి తమ తమ స్థానములకు వెళ్ళుటకై సంసిద్ధులగుట

అగస్త్యాది మునీంద్రులందరును శంఖచక్రములను ధరించినవాడును నాలుగు భుజములు కలవాడును, కిరీటముచే అలంకరింపబడినవాడును 24

శ్రీభూదేవులతో కూడినవాడును ఉదయించుచున్న సూర్యునివంటి కాంతిగలవాడును 25

సకల జగత్ప్రభువునగు శ్రీమన్నారాయణునకు నమస్కరించి ఆ పర్వతరాజమగు వెంకటాచలమునుండి వెడలిపోవుటకు ఉపక్రమించిరి. 26

## భగవంతుని విమానము మాయమగుటచే అగస్త్యాదులు దుఃఖించుట

ఇంతలో మౌనీంద్రులందరును చూచుచుండగనే మునులచే సేవింపబడుచున్న విమానము 27

శ్రీమన్నారాయణుని దివ్యమాయచే అంతర్ధానము నొందింపబడెను. అది మిక్కిలి ఆశ్చర్యకరమైయుండెను. 28

**మునులు :-**

అంత మునీంద్రులందరును మహదాశ్చర్యావిష్టులై మహానుభావుడును 29

దేవాదిదేవుడును, ఆశ్చర్యకృత్యములనొనరించువాడునగు శ్రీమన్నారాయణునిచే పుణ్యపురుషులచే సేవింపబడు నీ విమానము 30

మున్ను రహస్యముగా నుంచబడి మరల దృష్టిగోచరమగు నట్లొనర్చబడి యిపుడాతని మాయచేతనే అంతర్ధానము నొందింపబడుటయనునది 31

మిక్కిలి ఆశ్చర్యమునొనగూర్చుచున్నది. విమానమునకధి పతియగు శ్రీమన్నారాయణుని దర్శించిన నా విమానమును మనకు సాక్షాత్కరించి నది. 32

ఇట్లు మునీంద్రులాశ్చర్యావిష్టచిత్తులై పలుతెరంగుల భాషించుకొనుచునచటనే నిలచిరి. 33

**ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున భగవద్విమాన మంతర్ధానమగుటకు కారణము మున్నగు విషయములను వర్ణించు ముప్పది తొమ్మిదవ అధ్యాయము**

# అథ చత్వారింశోఽధ్యాయః

## శేషాద్రివాయవ్యభాగస్థితమహాభూతస్య నారాయణాద్రిత్వవర్ణనమ్

**జనకః :-**

వాయవ్యాం దిశి యో దేవో గిరేస్తస్య మహీయసః ।
దృష్టో మునివరైః పూర్వం కోఽసౌ బ్రహ్మన్! వదస్వ మే॥ 1

**వామదేవః :-**

స రాజన్ నగరాజస్తు నారాయణగిరిస్స్వయమ్ ।
ఆసీనో వపురాస్థాయ స్వకం దివ్యం మహాద్భుతమ్ ॥ 2

## వసోర్భగవన్మన్త్రోపాసనాపూర్వకం స్వామితీర్థస్థితివర్ణనమ్

**జనకః :-**

అన్తర్హితే జగన్నాథే వసుః పరమధార్మికః ।
తపః పరం స రాజర్షిః అకరోత్కిం మహామునే! ॥ 3

**వామదేవః :-**

స రాజాఽన్తర్హితే దేవే దేవదేవే సనాతనే ।
కృతవాన్ యన్మహీపాల తదాఖ్యాస్యే నిశామయ ॥ 4

తస్మిన్నేవ విమానేఽసౌ రాజోపరిచరో వసుః ।
ఆరాధయన్ హృషీకేశం వాసుదేవం సనాతనమ్ ॥ 5

ద్వాదశాక్షరమేవైకం పరం మన్త్రం జజాప హ ।
సేవమానశ్చ తాం దివ్యాం స్వామిపుష్కరిణీం శుభామ్ ॥ 6

ఉవాస పరయా భక్త్యా ద్వాదశాబ్దం మహామతిః ।
నృపేన్ద్ర కథయిష్యేఽన్యత్ శ్రూయతామిత్యథాబ్రవీత్ ॥ 7







# ఇక నలుబదియవ అధ్యాయము

## శ్రీ వేంకటాచలమునకు వాయవ్యదిశలోనున్న నారాయణాద్రియను పర్వతరాజవర్ణనము

**జనకుడు :-**

వామదేవా! శ్రీవెంకటాద్రికి వాయవ్య దిగ్భాగముననున్న యే భగవానుడు మునీంద్రులచే దర్శింపబడెనో యాతడెవరో తెలుపుడ'ని జనక చక్రవర్తి యడుగగా వామదేవుడిట్లు తెలిపెను.

**వామదేవుడు :-** 1

రాజా! ఆపర్వతము నారాయణాద్రియని వ్యవహరింపబడు చున్నది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన దివ్యమును మహాశ్చర్యకరమగు శరీరమును ధరించి వేంచేసియున్నాడు. 2

## ఉపరిచరవసువు భగవంతుని మంత్రమునుపాసించుచు స్వామిపుష్కరిణీ తీర్థముననుండుటను వర్ణించుట

అని తెలువగా జనకమహారాజు పరమధార్మికుడగు వసువు ఘోరతపమాచరించుటకు కారణమేమియని అడిగెను. 3

**వామదేవుడు :-**

వామదేవుడిట్లు తెలిపెను. రాజా! సనాతనుడగు శ్రీమన్నారాయణుడంతర్ధాన మునొందగా ఉపరిచరవసువు ఏమిచేసెనో తెలిపెదను వినుము. 4

ఆ విమానముననే రాజగు ఉపరిచరవసువు అనాదియును జితేంద్రియుడునగు శ్రీమన్నారాయణునారాధించుచు 5

స్వామిపుష్కరిణిలో స్నానము నాచరించుచు ఓం నమో భగవతే వాసుదేవాయ'యను ద్వాదశాక్షరిని జపించుచు 6

భక్తితో పండ్రెండు సంవత్సరములు నివసించెను. రాజా! మరియొక చరితమును తెలిపెదను వినుము. 7

## శ్వేతద్వీపవాసిసిద్ధాదీనాం శ్రీవేంకటాచలాత్ స్వావాసగమనమ్

తే సర్వే సజ్ఘతాస్తత్ర నారాయణగిరౌ నృప ।
శఙ్ఖచక్రధరాః సర్వే శ్వేతద్వీపనివాసినః ॥ 8

నమో భగవతే వాసు దేవాయే త్యజపంస్తదా ।
తస్మిన్ విమానే న్యవసన్ చిరకాలమథో నృప ॥ 9

అర్చయన్తశ్చ గోవిన్దం భక్త్యా పరమయా తదా ।
అనుజ్ఞాతాశ్చ దేవేన శ్వేతద్వీపమథాగమన్ ॥ 10

ఏతచ్చాపి సమాఖ్యాతం యత్ప్రుష్టోఽహం త్వయా నృప।
యదన్యత్తవ వక్తవ్యం తత్ప్రుచ్ఛ కథయామి తే ॥ 11

జనకః :-

సనకాద్యా మహాత్మానో యేఽన్యే తత్ర సమాగతాః ।
అన్తర్హితే జగన్నాథే కిమకుర్వంస్తతః పరమ్ ॥ 12

సప్తర్షయశ్చ దేవాశ్చ శుక్రశ్చాపి మహామతిః ।
బృహస్పతిశ్చ భగవాన్ సనకాద్యాశ్చ యోగినః ॥ 13

సర్వ ఏతే మహాభాగాః నమస్కృత్య జనార్దనమ్ ।
మహీధరం ప్రశంసన్తః స్వాలయాన్ ప్రతిపేదిరే ॥ 14

శఙ్ఖశ్చాపి జగద్ధాతుః ప్రసాదాదేవ భూపతే ।
విమానమద్భుతాకారం అప్సరోగణసేవితమ్ ॥ 15

ఆరుహ్య గీయమానస్తు శక్రలోకమవాప్తవాన్ ।
విష్వక్సేనశ్చ భగవాన్ సచివైః బలిభిర్వృతః ॥ 16

సప్తభిః భూరితేజోభిః మహేన్ద్రసమవిక్రమైః ।
అసురాణాం వధం చక్రే యథోక్తం పరమేష్ఠినా ॥ 17







## శ్వేతద్వీపమున నివసించు సిద్ధులు శ్రీవేంకటాచలమునుండి తమ నివాసములకేగుట

శ్వేతద్వీప నివాసులును శంఖచక్రములను ధరించిన వారునగు మునీంద్రులందరును నారాయణాద్రి యందు గుంపులుగా గూడి 8

'ఓం నమో భగవతే వాసుదేవాయ'యను ద్వాదశాక్షరిని జపించుచు 9

శ్రీమన్నారాయణునుత్కృష్ట భక్తితో పూజించుచు నాతనిచే ననుజ్ఞాతులై శ్వేతద్వీపమునకేగిరి. 10

రాజా! నీవడిగిన చరిత్రలనన్నిటిని తెలిపితిని. ఇంకను నేను చెప్పవలసినదున్నచో నడుగుము. తెలిపెదన'ని వామ దేవుడు తెలుపగా 11

జనకుడు :-

బ్రహ్మర్షీ! శ్రీమన్నారాయణుడంతర్ధానముకాగా సనకాది మహాత్ములేమి చేసిరో తెలుపుమ'ని అడిగెను. 12

అంత వామదేవుడిట్లు తదనంతర వృత్తాంతమును చెప్పుట కారంభించెను. సప్తమహర్షులు, దేవతలు, ప్రాజ్ఞుడగు శుక్రాచార్యుడు పూజ్యుడగు బృహస్పతి సనకాది యోగీంద్రులు 13

అందరును శ్రీమన్నారాయణునకు నమస్కరించి శ్రీవెంకటా చలమును స్తుతించుచు తమ తమ నివాసములకేగిరి. 14

శంఖనృపతియు శ్రీమన్నారాయణానుగ్రహముచే నత్యద్భుత మును, అప్సరసముదాయముచే సేవింపబడునట్టియు నగువిమానమునెక్కి 15

స్తుతింపబడుచు దేవలోకమునకు వెడలిపోయెను. పూజ్యుడగు విష్వక్సేనుడును పరాక్రమశాలురును, 16

మహాతేజశ్శాలురును, దేవేంద్రునితో సమానమగు బలము కలవారునగు మంత్రులతో గూడ బ్రహ్మవచనానుసారము రాక్షసులను వధించెను. 17

జనకః :-
అన్తర్హితే తతస్తస్మిన్ విమానే మునిసేవితే ।
అగస్త్యో భగవాన్ బ్రహ్మన్ అకరోత్ కిం మహామునిః ॥ 18

## అగస్త్యకృతభావివిమానావిర్భావహేతునిరూపణమ్

వామదేవః :-
అగస్త్యో భగవాన్ భూప మునీన్ద్రానిదమబ్రవీత్ ।
యదేతద్దర్శితం దివ్యం విమానం లోకపావనమ్ ॥ 19

వామదేవుడు :-
పూర్వం భగవతా తేన విష్ణునా ప్రభవిష్ణునా ।
తదత్రైవ మహాశైలే సదా తిష్ఠతి పూజితమ్ ॥ 20

అన్తర్హితం న కేనాపి శక్యతే ద్రష్టుమఞ్జసా ।
యుగే యుగే తు యః కశ్చిత్ తపసా భావయేద్ధరిమ్ ॥ 21

స తస్య కృపయా దివ్యం విమానం పశ్యతి ధ్రువమ్ ।
ఆగామిని కలౌ చాపి సమ్ప్రాప్తే పుణ్యముత్తమమ్ ॥ 22

విమానం సర్వపాపఘ్నం విష్ణునాఽధిష్ఠితం సదా ।
పశ్యతాం సర్వభూతానాం ఆహ్లాదజనకం శుభమ్ ॥ 23

దేవర్షిదైత్యగన్ధర్వ దేవసిద్ధనిషేవితమ్ ।
మనుజైరేవ తద్భక్తైః కారితం లక్షణాన్వితమ్ ॥ 24

భవిష్యతి మహాశ్చర్యం మునీన్ద్రా నాత్ర సంశయః ।
తత్రైవ భగవాన్విష్ణుః స్థాస్యత్యక్షయశక్తిధృక్ ॥ 25

విమానే తు జగన్నాథః పూర్వం దృష్టో హరిస్స్వయమ్।
శఙ్ఖచక్రధరశ్శ్రీమాన్ చతుర్బాహుస్వరూపవాన్ ॥ 26







వామదేవుడిట్లు తెలుపగా జనకుడు మరల దేవా! విమాన మంతర్ధానముకాగా అగస్త్యమునీంద్రుడేమి చేసెన'ని ప్రశ్నించగా వామదేవుడు మరల చెప్పుటకారంభించెను. 18

## రాబోవు విమానావతరణమునకు గల హేతువునగస్త్యుడు తెలుపుట

వామదేవుడు :-
జనకమహారాజా! లోకములను పవిత్రమొనరించు దివ్యవిమానము మనకు 19

సమర్థుడగు శ్రీమన్నారాయణునిచే చూపింపబడిన విమానమీమహాపర్వతము ననెల్లపుడును పూజింపబడు చుండును. 20

అది తిరోహితముగా నుండి యెవరిచే అతిశీఘ్రముగా చూడబడకయుండును. కాని ప్రతియుగమునను ఎవడైనను తపముచే శ్రీమన్నారాయణుని ధ్యానించెనేని 21

ఆతని దయచే నా విమానమును తప్పక గాంచగల్గును. రాబోవు కలియుగము నందును నుత్కృష్ట పుణ్యముచే 22

సర్వపాపహరమును శ్రీమన్నారాయణుని నివాసస్థానమును చూచువారలకానంద దాయకమును 23

దేవర్షులు, రాక్షసులు, గంధర్వులు, దేవతలు, సిద్ధులచే సేవింపబడునదియు శ్రీమన్నారాయణుని భక్తులచే సకల శుభలక్షణములతో చేయించబడినదియునై 24

మహాశ్చర్యమును కలిగించునదై ఈ విమానము విరాజిల్లును. ఓ మునీంద్రులారా! యిందు సంశయ మొకింత యులేదు. తరుగని శక్తివంతుడును మునుపు విమానమున మనచే చూడబడిన శ్రీమహావిష్ణు వా విమానమున 25

శంఖచక్రముల ధరించి నాలుగుభుజములు కలిగి లక్ష్మితో కూడియున్న రూపముతో వేంచేసియుండి ఖ్యాతిని గాంచును. 26

అస్మిన్ జగతి విప్రేన్ద్రాః విశ్రుతశ్చ భవిష్యతి ।
విమానం తదఘౌఘఘ్నం త్రైలోక్యతిలకోపమమ్ ॥ 27

వామదేవః:-

ఏవముక్త్వా మునీన్ద్రాన్ తాన్ అగస్త్యో భగవాన్స్తదా ।
గన్తుం చక్రే మనస్తస్మాత్ ప్రణిపత్య జనార్దనమ్ ॥ 28

అగస్త్యోఽథ మహాతేజాః వరాన్ ప్రాప్య సుదుర్లభాన్ ।
మునిభి స్సంవృతో రాజన్ మహేన్ద్రమగమద్గిరిమ్ ॥ 29

ఏవమేషా పురా వృత్తా కథా తే కథితా మయా ।
విశ్రుతా సర్వలోకేషు కిమన్యత్ జ్ఞాతుమిచ్ఛసి ॥ 30

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే భవిష్యద్విమాన ప్రాదుర్భావవర్ణనం నామ చత్వారింశోఽధ్యాయః*

# అథ ఏకచత్వారింశోఽధ్యాయః

## దేవజిదాద్యసురకృతలోకోపద్రవవర్ణనమ్

జనకః :-

బ్రహ్మన్నిత్యుక్తో దేవేన విష్వక్సేనస్స వీర్యవాన్ ।
తేషాం వధం కథం చక్రే దైత్యేన్ద్రాణాం తరస్వినామ్ ॥ 1

ఏతన్మే మహదాశ్చర్యం చరితం తస్య ధీమతః ।
విష్వక్సేనస్య దేవస్య తత్త్వేనాఖ్యాతుమర్హసి ॥ 2

వామదేవః :-

ఏతత్తే కథయిష్యామి శృణుష్వ శ్రద్ధయాఽన్వితః ।
పురాఽవధీత్ యథా దైత్యాన్ విష్వక్సేనో మహాబలః ॥ 3

పురాఽభవన్మహావీర్యాః హిరణ్యాక్షస్య వంశజాః ।
దేవజిన్మృత్యుజిచ్చాపి శత్రుజిచ్చేతి తే త్రయః ॥ 4







పాపరాశిని పరిహరించునదియు, ముల్లోకములలో శ్రేష్ఠమై నదియునగు విమానమును ప్రపంచమున ప్రసిద్ధినొందును. 27

**వామదేవుడు :-**

అని తెలిపి అగస్త్యమహర్షి శ్రీమన్నారాయణునకు నమస్కరించి యటనుండి వెడలుటకు సంకల్పించెను. 28

అంతట అగస్త్యుడు శ్రీమన్నారాయణుని వలన మిక్కిలి దుర్లభములగు వరములను పొంది మునీంద్రులనుగూడి మహేంద్రపర్వతమున కరిగెను. 29

జనకమహారాజా! జగద్విఖ్యాతమగు పూర్వము జరిగిన వృత్తాంతమునంతను తెలిపితిని. ఇకనేమి తెలియగోరుదువో తెలుపుమ'ని వామదేవుడడిగెను. 30

**ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున రాబోవు కాలమున విమానమవతరించుటను వర్ణించుటయనెడు నలుబదియవ అధ్యాయము.**

# నలుబదియొకటవ అధ్యాయము

## దేవజితుడు మున్నగు రాక్షసులు లోకముల కొనరించిన బాధలను వర్ణించుట

**జనకుడు :-**

వామదేవా! ఋషిసత్తమా! పరాక్రమవంతుడగు విష్వక్సేనుడు శ్రీమన్నారాయణుని యాజ్ఞను పొంది బలవంతులగు రాక్షసులనెట్లు సంహరించెనో 1

యని నాకాతని చరితము చాల ఆశ్చర్యావహమైయున్నది. ఆ విష్వక్సేనచరితమును విస్తారముగా నెఱింగింపుమ'ని యడిగెను 2

**వామదేవుడు :-**

పూర్వము వీర్యవంతుడగు విష్వక్సేనుడు రాక్షసులనెట్లు సంహరించెనో తెలిపెదను. సావధానచిత్తుడవై వినుము. 3

పూర్వము హిరణ్యాక్షుని వంశమున పుట్టిన దేవజిత్, మృత్యుజిత్, శత్రుజిత్తను ముప్వురు 4

భ్రాతర స్సుమహాసత్త్వాః మహామాయా మహౌజసః ।
బ్రహ్మాణం తే సమారాధ్య స్రష్టారం భువనేశ్వరమ్ ॥ 5

సర్వదేవైరవధ్యత్వం అవాపుర్మనుజేశ్వర ।
తతః సకలదైతేయైః మహామాత్యైర్మహాబలైః ॥ 6

అనేకశతసాహస్రైః సంవృతాస్తే మహీమిమామ్ ।
విచేరురవనీపాల నాశయన్త ఇమాః ప్రజాః ॥ 7

క్షోభితాస్తైస్తు సహసా శోషితా వరుణాలయాః ।
తేషాం వీర్యేణ మహతా పర్వతాశ్చ చకమ్పిరే ॥ 8

యయుర్వినాశం సహసా ప్రజాస్సర్వాః ప్రజేశ్వర ।
యజ్ఞభాగభుజో దేవా యజ్ఞభాగం న లేభిరే ॥ 9

త ఏవ బుభుజుర్దైత్యాః యజ్ఞభాగాన్ సుదుర్మదాః ।
న యజ్ఞాః సమవర్తన్త తపశ్చక్రుర్న తాపసాః ॥ 10

న తతాప తదా సూర్యో న జజ్వాల చ పావకః ।
నిర్జితాశ్చాభవన్దేవా యుద్ధే పరమదారుణే ॥ 11

దైతేయైర్విజితా దేవాః శరణం ప్రతిపేదిరే ।
నారాయణాచలే దివ్యే వసన్తం పురుషోత్తమమ్ ॥ 12

## దేవజిదాద్యసురవధార్థం సపరికరస్య విష్వక్సేనస్య గమనమ్

ఏవం ప్రవృత్తే లోకేఽస్మిన్ దైతేయైస్తైర్మదోత్కటైః ।
విష్వక్సేనః సమాజ్ఞప్తో విభునా హరిణా బలీ ॥ 13

తేషాం వధార్థం సర్వేషాం దైత్యేన్ద్రాణాం బలీయసామ్ ।
అభ్యగాత్సచివైస్సార్ధం సప్తభిర్బలశాలిభిః ॥ 14

అనేకశతసాహస్రైః భూతసఙ్ఘైః సమావృతః ।
మహాబలైర్మహావీర్యైః భూభారహరణక్షమైః ॥ 15







సోదరులుండెడివారు. వారు మహాబలశాలురు. గొప్ప మాయావిదులు. గొప్పకాంతిగలవారు, వారు లోకాధి పతియు, సృష్టికర్తయగు బ్రహ్మను పూజించి 5

సకల దేవతలచేతను చంపబడకుండునట్లు వరమును పొందిరి. పిమ్మట సకలరాక్షసులతోను, మహామంత్రుల తోను, 6

వందలకొలది వేలకొలది వీరులతోను కూడి ప్రజలను సంహరించుచు నీ భూమినంతను సంచరించిరి. 7

వారిచే క్షోభపరుపబడి సముద్రములన్నియు నెండి పోయెను. వారి మహాపరాక్రమ ముచే పర్వతములు చలించిపోయెను. 8

ప్రజలందరును నశించిపోయిరి. యజ్ఞమునందలి హవిర్భాగమును భుజించు దేవతలందరును తమ తమ భాగములను పొందలేకపోయిరి. 9

వారి భాగములను మదోన్మత్తులగు రాక్షసులే భుజించిరి. యజ్ఞములు జరుగకుండెను. మునీంద్రులు తపమునొనర్ప జాలకుండిరి. 10

సూర్యుడు ప్రకాశింపకుండెను. అగ్నిహోత్రుడు ప్రజ్వరిల్ల కుండెను. భయంకరమగుయుద్ధమున దేవతలు జయింప బడిరి. 11

అప్రాకృతమగు నారాయణాద్రియందు వేంచేసియున్న శ్రీమన్నారాయణుని శరణుజొచ్చిరి. 12

## దేవజిత్తు మున్నగు రాక్షసులను ద్రుంచుటకై విష్వక్సేనుడు తన పరివారముతో నేగుట

ఇట్లు మదోన్మత్తులగు రాక్షసులీలోకమున దారుణకృత్యముల నొనర్చుచుండ విష్వక్సేనుడు శ్రీమన్నారాయణుని యాజ్ఞచే 13

నా మహాపరాక్రమోపేతులగు రాక్షసులను ద్రుంచుటకై వీరులగు నేడుగురు మంత్రులతోను 14

బలపరాక్రమోపేతులై భూభారమును పోగొట్టజాలు వందలకొలది వేల కొలది భూతసమూహములను 15

సంవృతస్తైర్మహాతేజాః సోఽగచ్ఛద్విమలేఽమ్బరే ।
వ్యరాజత యథా శక్రః సంవృతస్త్రిదశేశ్వరైః ॥ **16**

ఆకాశం తదనాకాశం కృతమాసీదభాస్కరమ్ ।
ఆయాన్తమథ చాకర్ణ్య విష్వక్సేనం చ తద్బలమ్ ॥ **17**

తేఽపి దైత్యా మహావీర్యా బలవన్తో యశస్వినః ।
ఆహూయ సర్వానసురాన్ పాతాళతలవాసినః ॥ **18**

సాగరేషు చ శైలేషు నదీషు చ వనేషు చ ।
యే వసన్తి మహావీర్యాః దారుణా దానవేశ్వరాః ॥ **19**

తాన్సర్వాంస్తే సమాహూయ సమర్వేష్వనివర్తినః ।
యుద్ధాభిమానినస్తేఽథ సహ దైతేయదానవైః ॥ **20**

దేవజిత్ప్రముఖా జగ్ముః యోద్ధుం తేన మహాత్మనా ।
విష్వక్సేనేన తే తేన గిరిశేనేవ రాక్షసాః ॥ **21**

## విష్వక్సేనాసురసైనికయోర్యుద్ధక్రమః

దేవస్య సైనికాశ్చాపి దైత్యేన్ద్రాణాఞ్చ సైనికాః ।
తతో యుద్ధం మహారౌద్రం సమవర్తత దారుణమ్ ॥ **22**

సేనయోరుభయోశ్చాపి దైవాసురమివాపరమ్ ।
నానాప్రహరణైరుగ్రైః నిజఘ్నుస్తే పరస్పరమ్ ॥ **23**

విష్వక్సేనానుగాశ్చాపి దైత్యేన్ద్రాశ్చ బలీయసః ।
తైర్ముక్తైరస్త్రజాలైశ్చ శస్త్రౌఘైశ్చాపి సంయుగే ॥ **24**

దహ్యమానమివాకాశం ఆసీత్సర్వగ్రహాకులమ్ ।
జాజ్జ్వల్యమానం తం దృష్ట్వా గగనం గగనేచరాః ॥ **25**

పరిత్యజ్య నృపాఽకాశం భయాజ్జగ్ముర్దిశో దశ ।
తతో దేవజితా ముక్తాః ఘోరా మాయా మహౌజసా ॥ **26**







గూడి దేవతలతో గూడిన దేవేంద్రునివలె వేంచేసి నిర్మలా కాశమున వెలుగొందెను. 16

వారందరిచే సూర్యబింబమాచ్ఛాదింపబడి ఆకాశమంతయు నిరవకాశమాయెను. బలవంతులును పరాక్రమశాలులును అగు రాక్షసులును విష్వక్సేనుని వారి బలముల రాకనెఱింగి 17

పాతాళలోకమున వసించువారును 18

సముద్రములయందు పర్వతములయందు, నదులయందు, అడవులలోను నివసించువారును మిక్కిలి పరాక్రమ శాలులును భయంకరాకారులును 19

యుద్ధమునుండి మరలనివారును యుద్ధమునందభిమా నముకలవారునునగు రాక్షసశ్రేష్ఠులనందరను పిలిచి 20

విష్వక్సేనునితో యుద్ధమునొనరించుటకై యేగిరి. 21

## విష్వక్సేన రాక్షససైనికుల యుద్ధ వర్ణనము

విష్వక్సేనుని సైనికులును రాక్షససైనికులు నొండొరులతో తలపడిరి. 22

దేవాసుర యుద్ధమువలె రెండు సేనలకును మహా భయంకరమగు యుద్ధముజరిగెను. వారొకరితోనొకరనేక భయంకర ఆయుధములతో కొట్టుకొనిరి. 23

యుద్ధమున నిరుపక్షముల వారిచే విడువబడిన అస్త్రసముదా యములచే 24

సకల గ్రహములతో గూడిన ఆకాశము తగలబడు చున్నట్లాయెను. ఆకాశమున సంచరించువారందరును మండుచున్న ఆకాశమును గాంచి 25

ఆకాశమును విడచి భయముతో పదిదిక్కులకును పారిపోయిరి. దేవజిత్తువిడచిన భయంకర మాయాసము పేతములగు నాయుధములు 26

తాన్ సర్వాన్ మోహయామాసుః విష్వక్సేనస్య సైనికాన్।
విష్వక్సేనస్య సచివః తతః క్రుద్ధో మహామతిః ॥ 27

'మేధావీ' నామ బలవాన్ సర్వమాయావిశారదః ।
మాయాబలేన తాం మాయాం అజయత్సర్వమోహినీమ్॥ 28

తతో ధనుర్మహద్దివ్యం ఆదాయ విమలప్రభమ్ ।
అచ్ఛేద్యం సర్వశత్రూణాం దత్తమవ్యక్తరూపిణా ॥ 29

అనేకరత్నసంఛన్నం జామ్బూనదపరిష్కృతమ్ ।
ముమోచ నిశితాన్ బాణాన్ దైత్యేన్ద్రాణాం మహౌజసామ్॥ 30

నిహతాస్తేన దైతేయాః శతశోఽథ సహస్రశః ।
ముక్త్వా ప్రియతరాన్ ప్రాణాన్ నిపేతుర్ధరణీతలే ॥ 31

నిహతాం స్తానథాఽఽలోక్య మృత్యుజిత్ క్రోధమూర్ఛితః ।
మోహయామాస సర్వాంస్తాన్ మాయయా దేవసైనికాన్॥ 32

'శత్రుఘ్నో' నామ శత్రుఘ్నః క్రోధేన మహతాన్వితః ।
అసిరత్నం సమాదాయ విమలార్కసమప్రభమ్ ॥ 33

చిచ్ఛేద తస్య దైత్యస్య శిరోజ్వలితకుణ్డలమ్ ।
తస్యాసీద్భూయ ఏవాశు శిరస్తుఙ్గకిరీటవత్ ॥ 34

శత్రుజిత్తస్య తత్కర్మ శత్రుఘ్నస్య బలీయసః ।
సమ్పశ్యన్ ఘోరసఙ్కాశో మాయాముగ్రామథాఽఽదదే॥ 35

విజేతుం దుర్మద స్సర్వాన్ విష్వక్సేనముఖాన్ మృధే ।
తయా తే నిష్ప్రభా ఆసన్ విష్వక్సేనస్య సైనికాః ॥ 36

తాం దృష్ట్వా సహసా క్రుద్ధః సచివస్తస్య ధీమతః ।
మాయాముగ్రాం మహాతేజాః 'కాలాగ్ని'ర్నామ వీర్యవాన్॥ 37

ఆసురీం నాశయామాస తదద్భుతమివాభవత్ ।
ఆదదే మహతీం శక్తిం శత్రుజిద్వధకారణాత్ ॥ 38







విష్వక్సేనుని సైనికులనందరను మోహపరచెను. అంత బుద్ధిశాలియు 27

సకల మాయలయం దారితేరినవాడునునగు 'మేధావి' యను విష్వక్సేనుని మంత్రి తన మాయాబలముచే సకల మోహనకరమగు రాక్షసమాయను జయించెను. 28

మరియు దివ్యమైనదియు నిర్మలమగు కాంతిగలదియు, శత్రువులెవ్వరికి భేదింపశక్యముకానిదియు, శ్రీమన్నారాయణునిచే నీయబడినదియు, 29

అనేక రత్నములచే కూర్చబడినదియు, బంగారముచే నిర్మితమునునగు ధనువునుగొని రాక్షసులపై వాడి బాణములను విడచెను. 30

ఆ శస్త్రాఘాతముచే వందలకొలది వేలకొలది రాక్షసులు తమ మిక్కిలి ప్రియములగు ప్రాణములను వీడి భూమిపై పడిపోయిరి. 31

వారందరట్లు చనిపోయినంతనే 'మృత్యుజిత్త'ను దైత్యేంద్రుడు క్రోధముచే నొడలు మరచి తనమాయచే విష్వక్సేనుని సైనికులనందరను మోహింపజేసెను. 32

శత్రుసంహర్తయగు 'శత్రుఘ్నుడ'ను విష్వక్సేన సైనికుడు మిక్కిలి కోపించి స్వచ్ఛమగు సూర్యకాంతిని బోలిన ఖడ్గమును చేపట్టి 33

మెరయుచున్న కుండనాలంకృతమగు నాతనిశిరమును ఖండించెను. కాని మృత్యుజిత్తుయొక్క పెద్దకిరీటముగల శిరము వెంటనే మరల మొలచెను. 34

శత్రుఘ్నుడు తన తలను నరకుటచే గర్వపోతగు శత్రుజిత్తు భయంకరరూపుడై35

విష్వక్సేనాదులను యుద్ధమున చంపనెంచి మహామాయను ప్రయోగించెను. ఆ మాయచే విష్వక్సేనుని సైనికులు నిస్తేజులై నిలచిపోయిరి. 36

దానిని గాంచి విష్వక్సేనుని మంత్రియగు కాలాగ్ని పరాక్రమ శాలియై కోపించి భయంకరమగు రాక్షస మాయను నాశనమొనరించెను. 37

ఆకృత్య మత్యంతాశ్చర్యకరమాయెను. శత్రుజిత్తును సంహరించుటకై 38

ముమోచాథ సతాం దీప్తాం 'కాలాగ్ని' స్తరసా బలీ ।
శక్త్యా విదారితో దైత్యః పపాతాథ మహీతలే ॥ 39

గతాసురివ నిశ్చేష్టః పునశ్చాపి సముత్థితః ।
దేవజిన్మృత్యుజిచ్చాపి శత్రుజిచ్చాప్యధాఽత్మవాన్ ॥ 40

క్రోధేన మహతావిష్టాః త్రయస్త్రయ ఇవాగ్నయః ।
ధనూంష్యాకృష్య దివ్యాని దత్తాన్యవ్యక్తజన్మనా ॥ 41

బ్రహ్మణా దేవదేవేన కల్పాదౌ పరమేష్ఠినా ।
మహాస్త్రఞ్చ తథా దివ్యం భీమం పాశుపతం తథా ॥ 42

వాయవ్యం వారుణఞ్చాపి సౌరమాగ్నేయమేవ చ ।
ఐన్ద్రఞ్చాపి తథా రౌద్రం యామ్యఞ్చాపి సుదుస్తరమ్ ॥ 43

విమోహనకరం ఘోరం గాన్ధర్వఞ్చ సుదుర్జయమ్ ।
జృమ్భణాస్త్రం తథా ఘోరం కౌబేరం వారుణం తథా ॥ 44

ఏవమాదీని చాన్యాని దివ్యాన్యస్త్రాణి సంయుగే ।
ముముచుః శతశో రాజన్ సేనాయాం తస్య ధీమతః ॥ 45

బ్రహ్మాస్త్రాద్యైస్తథా దీప్తైః అస్త్రైః శత్రుభయఙ్కరైః ।
జ్వాలార్చిష్మత్తదాకాశం అపేతగ్రహభాస్కరమ్ ॥ 46

అపేతచన్ద్రతారౌఘం నిపతచ్ఛుకసారికమ్ ।
దృశ్యతే సఙ్కులం తత్ర సంహారసమయే యథా ॥ 47

## విష్వక్సేనకృత నారాయణాస్త్రప్రయోగపూర్వక అసురవధప్రకారః

తతో దేవ స్స భగవాన్ విష్వక్సేనః ప్రతాపవాన్ ।
దృష్ట్వా విస్మయమాపన్నో దైతేయాంస్తానలోకయత్ ॥ 48

'సాధు సాధ్వి' తి చాభాష్య జహర్ష చ ననాద చ ।
స్వకం ధనుర్మహద్దివ్యం తప్తజామ్బూనదప్రభమ్ ॥ 49







ప్రజ్వరిల్లుచున్న గొప్ప శక్త్యాయుధమును వెంటనే విడచెను. ఆ శక్త్యాయుధముచే రాక్షసుడు నరుకబడి నేలపై బడెను. 39

ప్రాణములేని వానివలె నట్లే కొద్దిసమయము చేష్టలుడిగి పడియుండి మరలలేచెను. దేవజిత్తు మృత్యుజిత్తు శత్రుజిత్తులు ముప్వురును 40

మిక్కిలి కోపించి మూడగ్నులవలె వెలుంగుచు తెలియబడని జన్మముగల 41

దేవాధిదేవుడగు బ్రహ్మచే సృష్ట్యాదిని నీయబడిన దివ్యా యుధములను భయంకరమగు పాశుపతాస్త్రమును, 42

వాయవ్యాస్త్రమును, వారుణాస్త్రమును, సూర్యాస్త్రమును, ఆగ్నేయాస్త్రమును, ఇంద్రాస్త్రమును, రౌద్రాస్త్రమును (శివునిచే నొసంగబడిన అస్త్రము) 43

మోహమును కలుగచేయు యమునిచే నొసంగబడిన యస్త్రమును, జయింపశక్యముగాని గాంధర్వాస్త్రమును, ఘోర మగు జృంభకాస్త్రమును, కుబేరాస్త్రమును, వారుణాస్త్రమును 44

మరియు అనేకాస్త్రములను విష్వక్సేనుని సైన్యముపై విడచిరి. 45

ప్రకాశించుచు, శత్రువులకు భయము నొనగూర్చు బ్రహ్మాస్త్రము మున్నగునస్త్రములచే నాకాశమునందలి గ్రహములును సూర్యుడును తొలగిపోయిరి. 46

చంద్రుడు, నక్షత్రములు కానరాకుండెను. చిలుకలు, గోరు వంకలు చెట్లనుండి క్రిందపడెను. ప్రళయకాలమునందు వలె నచటి ప్రకృతియంతము కల్లోలితమాయెను. 47

## విష్వక్సేనుడు నారాయణాస్త్రమును ప్రయోగించి రాక్షసులను ద్రుంచుట

ప్రతాపవంతుడును పూజ్యుడునగు విష్వక్సేనుడా భయానక దృశ్యమునుగాంచి ఆశ్చర్యమును చెంది రాక్షసులును జూచి 48

"బాగుబాగ'ని పలికి సంతసించి సింహనాదమునొనరించి మేలిమిబంగారమువలె మెరయుచున్న తన గొప్ప ధనువును గొని 49

విస్ఫార్య స మహాతేజాః శార్ఙ్గాఖ్యాపమివాపరమ్ ।
నారాయణీయం సహసా సన్దధేఽస్త్రం శరాసనే ॥ 50

తదస్త్రం మృత్యుసఙ్కాశం అనివార్యం సురాసురైః ।
కాలాగ్నిరివ జజ్వాల కల్పాన్తే సర్వనాశనః ॥ 51

తతః సఙ్క్షోభమాయాతం జగతేదేచ్చరాచరమ్ ।
చుక్షుభు స్సాగరా స్సర్వే పర్వతాశ్చ చకమ్పిరే ॥ 52

తదస్త్రం తేన నిర్ముక్తం జ్వాలామాలి మహాత్మనా ।
సమీక్ష్య సర్వభూతాని రాజన్! నేదుః సుదారుణమ్ ॥ 53

ఆగతాస్తేఽపి యే తత్ర శుద్ధదర్శనలాలసాః ।
తే సర్వే గగనం త్యక్త్వా దుద్రువుః సర్వతో దిశమ్ ॥ 54

దేవాశ్చాపి తదా సర్వే మునయశ్చ తపోధనాః ।
దృష్ట్వా తదస్త్రమత్యుగ్రం ప్రోచురేవం పరస్పరమ్ ॥ 55

సంహారసమయః ప్రాప్తో విస్మయః క్రియతేఽత్ర కిమ్?।
నారాయణేన భూతానాం ఆదిభూతేన శార్ఙ్గిణా ॥ 56

సంహారః క్రియతే నూనం లోకానామద్య విష్ణునా ।
విష్వక్సేనేన సర్వాత్మా జగత్సంహారమీశ్వరః ॥ 57

కరోతి నూనం భగవాన్ సంహారకుతుకీ హరిః ।
కిమయం క్రియతే తేన వ్యాపారః పరమేష్ఠినా ॥ 58

అకాలే జాతమస్మాకం నిష్ఫలం దర్శనం విభోః ।
ఏవంవిధాన్యనేకాని వాక్యాని త్రిదశాలయాః ॥ 59

వదన్తో భృశముద్విగ్నాః జగ్ముస్తే సర్వతో దిశమ్ ।
అథ దేవః స భగవన్ విష్వక్సేనస్తదా నృప ॥ 60







మహాపరాక్రమశాలియగు నా మహనీయుడు మరియొక శార్ఙ్గధనువువలెనున్న తన ధనస్సును మ్రోగించి నారాయణాస్త్రమును సంధించెను. 50

దేవాసురులచే నివారింపశక్యముగాని ఆ నారాయణాస్త్రము ప్రళయకాలమున సకలమును దహించివేయు కాలాగ్నివలె ప్రజ్వరిల్లెను. 51

ఆ నారాయణాస్త్రముచే ప్రపంచమంతయు కలత చెందెను. సముద్రములన్నియు క్షోభించెను. పర్వతములు చలించెను. 52

మంటలగ్రక్కుచు వచ్చుచున్న నారాయణాస్త్రమును గాంచి ప్రాణులన్నియు దారుణముగా గోలపెట్టెను. 53

ఆ యుద్ధమును చూడగోరి వచ్చిన వారందరున నాకాశమును విడచి అన్ని దిక్కులకు పారిపోయిరి. 54

దేవతలును, మునీంద్రులును, తపశ్శాలురును, భయంకర మగు నా అస్త్రమును గాంచి 55

ప్రళయకాలమాసన్నమైనది. ఆశ్చర్యపడనేల? ప్రాణుల కాదినాథుడగు శ్రీమన్నారాయణునిచే 56

లోకసంహారము విష్వక్సేనుని నిమిత్తమాత్రముగా గొని చేయబడుచున్నది. 57

సంహారమున కౌతూహలముగల శ్రీమన్నారాయణుడీ విధముగా నొనర్చుచున్నాడు. 58

సమయముగాని సమయమున నీ భగవానుడీపని నేల చేయుచున్నాడో! మనకు లభించిన శ్రీమన్నారాయణుని దర్శనము, వ్యర్థమైపోవునే! అని తమలో తాము సంభాషించు కొనుచు 59

మిక్కిలి బెంగగొని అన్నిదిక్కులకును వెడలిపోయిరి. అంత పూజ్యుడగు విష్వక్సేనుడు 60

నారాయణీయమస్త్రం తత్ ముమోచాదిత్యసన్నిభమ్ ।
ముక్తం తదస్త్రమత్యుగ్రం సర్వసంహారకారణమ్ ॥ 61

అదహద్వాహినీం తాం తు దైత్యేన్ద్రాణాం దురాత్మనామ్।
దేవజిత్ప్రముఖై స్సార్ధం వృత్రకల్పైర్మహాబలైః ॥ 62

సా తు సేనా ప్రజజ్వాల దహ్యమానాస్త్రపావకైః ।
శమ్భునా దహ్యమానాని త్రిపురాణి యథా పురా ॥ 63

అస్త్రాగ్నిదగ్ధదేహాస్తే సాశ్వాః సరథకుఞ్జరాః ।
దేవజిత్ప్రముఖా సర్వే సానుగాః సహబాన్ధవాః ।
నిపేతుర్ధరణీపృష్ఠే దగ్ధపక్షా ఇవ ద్విజాః ॥ 64

గతాసవస్తే న్యపతన్ సహస్రశో నరేన్ద్ర భూమౌ దితిజేశ్వరాత్మజాః ।
ప్రచ్ఛాదయన్తః సకలాం మహీమిమాం ప్రదగ్ధకేశామ్బరభూషణోత్తమాః ॥ 65

సా చోగ్రవేగా దితిజేశ్వరాణాం సేనాఽతిభీమా సమరేష్వజేయా।
అస్త్రాగ్నిదగ్ధా న చ భూతసఙ్ఘైః అదృశ్యతాఽకాశగతైర్న దేవైః ॥ 66

## దేవాదికృతవిజయోపచారస్తుత్యాదిః

తతస్తు దేవాశ్చ నిశాచరాశ్చ గన్ధర్వయక్షోరగపన్నగాశ్చ।
మహర్షయశ్చాప్రతిమప్రభావాః నిపాతితాంస్తానవలోక్య దైత్యాన్ ॥ 67

అపూజయంస్తే సముపేత్య సర్వే దేవం మహావీర్యముపస్థితం తమ్ ।
ప్రణమ్య దేవాధిపతేరమాత్యం శిరోభిరుత్ఫుల్లవిలోలలోచనైః ॥ 68

తమూచురేనం వచనైర్నరేన్ద్ర సర్వే సురాద్యాః పరమం ప్రహృష్టాః ।
సమం తతస్తం పరివార్య దేవం గృహీతచాపం నిహతేన్ద్రశత్రుమ్ ॥ 69

ఇన్ద్రాదయః :-
కృతం త్వయైతద్భగవన్ సురాణాం సుదుష్కరం కర్మ తవానురూపమ్ ।
అన్యేన నైతే సమరే నిహన్తుం శక్యాః వినా త్వాం సముదగ్రవీర్యమ్ ॥ 70







సూర్యకాంతిని బోలిన కాంతిగల నారాయణాస్త్రమును విడువగా మిక్కిలి భయంకరమై సకల జగత్సంహార కారణమగు నది 61

వృత్రాసురుని బోలిన పరాక్రమవంతులగు దేవజిత్తాదులతో రాక్షససేనను దహించివేసెను. 62

ఈశ్వరునిచే త్రిపురములు దహింపజేయబడినట్లు నారాయణాస్త్రము మున్నగు బాణాగ్నులచే నారాక్షససేన దహింపజేయబడుచుండెను. 63

దేవజిత్తు మున్నగు రాక్షసులందరును బాణాగ్నులచే శరీరములు దహింపజేయబడుచుండ, గుఱ్ఱములతోను రథములతోను, యేనుగులతోను, బంధువులతోను ఱెక్కలుతెగిన పక్షులవలె భూమిపైబడిరి. 64

రాజా! కాలిపోయిన తలవెంట్రుకలు వస్త్రములు భూషణ రాజములచే భూమినంతను కప్పివేయుచు వేలకొలది రాక్షసులందరును ప్రాణములను వీడి నేలపై బడిరి. 65

అతిభయంకరమును యుద్ధములోనయినను జయింప శక్యము కానిదియు, భయంకర వేగముకల నా సేన యంతయు బాణాగ్నులచే దహింపబడి ప్రాణులచేగాని ఆకాశమునందలి దేవతలచేగాని కనబడనిదాయెను. 66

## దేవాదులు విజయమును వర్ణించుట

అనంతరము దేవతలు, రాక్షసులు, గంధర్వులు, యక్షులు, నాగులు, సర్పములు సాటిలేని ప్రభావ శీలురగు మౌనీంద్రులును పడియున్న రాక్షసులనుజూచి 67

పరాక్రమశాలియు శ్రీమన్నారాయణుని సేనాపతియు నగు విష్వక్సేనుని వికసించి చలించుచున్న నేత్రములు కలవాడై శిరములు వంచి నమస్కరించి 68

మరియు దేవతలందరును మిక్కిలి సంతసించి రాక్షసులను ద్రుంచి చాపమును ధరించి నిలచిన విష్వక్సేనుని చుట్టు ముట్టి 69

ఇన్ద్రాదులు :-
పూజ్యుడవగు విష్వక్సేనా! దేవతలకును చేయనలవి కాని పనిని నీ పరాక్రమమునకు తగినట్లొనర్చితివి. ఈ రాక్షసు లను మహాపరాక్రమశాలివగు నీవు తప్ప నితరులెవరును యుద్ధమున సంహరింపజాలర'ని స్తుతించిరి. 70

తైరేవముక్తః సహసా మహాత్మా సమ్పూజితస్తాన్ ప్రతిపూజ్య సర్వాన్ ।
అన్తర్దధే సానుచరః సవాహనః తత్రైవ తేషామథ పశ్యతాం తదా ॥ 71

మయా నృపేన్ద్రాఖిలమేతదుక్తం తవాద్భుతం దేవజిదాదినాశనమ్ ।
ఏవంవిధం నైవ పురా ప్రవృత్తం ఋతే దశగ్రీవవధాత్ సుఘోరాత్ ॥ 72

*ఇతి శ్రీ వామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే విష్వక్సేన కృత దేవజిదాదివధవర్ణనం నామ ఏకచత్వారింశోఽధ్యాయః*

# అథ ద్విచత్వారింశోఽధ్యాయః

## భవిష్యచ్ఛ్రీభగవద్దివ్యవిమానవర్ణనమ్

**వామదేవః :-**

ఏవం దైత్యవధం దేవో విష్వక్సేనస్తు వీర్యవాన్ ।
చక్రే పురా మహీపాల దేవదేవాజ్ఞయా బలీ ॥ 1

ఏతన్మయా సమాఖ్యాతం పురావృత్తమనుత్తమమ్ ।
ఇతిహాసం మహాపుణ్యం సర్వలోకేషు విశ్రుతమ్ ॥ 2

వేఙ్కటాఖ్యే గిరౌ తస్మిన్ అత్యర్థం తేన ధీమతా ।
అగస్త్యేన మునీన్ద్రాణాం భవిష్యత్కథితం నృప ॥ 3

ఆగామిని యుగే చాపి సమ్ప్రాప్తే తు కలౌ యుగే ।
అదృశ్యత్వా ద్విమానస్య నిత్యస్యామితతేజసః ॥ 4

తస్యా ఏవ శుభే తీరే పుష్కరిణ్యా మహాద్భుతమ్ ।
అతులం కారితం భక్తైః విమానం సూర్యసన్నిభమ్ ॥ 5

భవిష్యతీతి తస్యాపి మాహాత్మ్యం కథయే తవ ।
తచ్చాపి మహదాశ్చర్యం విమానం సురపూజితమ్ ॥ 6

శోభితం దేవదేవేన భవిష్యతి న సంశయః ।
బహువర్షశతైః రాజన్ న చ శక్యం సురైరపి ॥ 7







వారిట్లు స్తుతింపగనే విష్వక్సేనుడు వారినందరను తాను మరల పూజించి వారందరును చూచుచుండగనే పరిజనము తోను, వాహనములతోను నంతర్హితుడాయెను. 71

జనకమహారాజా! ఆశ్చర్యకరమగు దేవజిత్తుమున్నగు రాక్షస సంహారమునంతను తెలిపితిని. భయంకరమగు రావణవధ జరిగిన పిమ్మట నిట్టి భయంకరయుద్ధము మున్నెన్నడును జరిగియుండలేద'ని వామదేవుడు తెలిపెను. 72

***ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున విష్వక్సేనుడు దేవజిదాది రాక్షసులను సంహరించుటను వర్ణించుట అనెడు నలుబదియొకటవ అధ్యాయము.***

# నలుబది రెండవ అధ్యాయము

## రాబోవు భగవద్దివ్యవిమానమును వర్ణించుట

**వామదేవుడు :-**

జనకమహారాజా! పూర్వము శ్రీమన్నారాయణాజ్ఞచే పరాక్రమశాలియగు విష్వక్సేనుడు రాక్షసులను సంహరించెనని 1

గొప్పదియు, పుణ్యప్రదమును సకలలోకవిఖ్యాతమునగు చరితమును తెలిపితిని. 2

శ్రీవేంకటాచలమున బుద్ధిశాలియగు అగస్త్యుడు మునీంద్రు లకు రాబోవు చరితమునిట్లు తెలిపెను. 3

రాబోవు కలియుగముననునిత్యమును మిక్కిలి తేజోవంత మగు విమానము కానరాకుండుటం జేసి 4

పవిత్రమగు స్వామిపుష్కరిణీ తీరముననే భక్తులచే సూర్య సమాన తేజోవంతమగు విమానము సాటిలేనిదిగా నిర్మింప బడగలదు. 5

దానికిని గొప్ప మాహాత్మ్యము కలుగగలదు. దానిని తెలిపెదను. గొప్ప ఆశ్చర్యకరమగు ఆ విమానము దేవతలచే పూజింపబడునదై 6

శ్రీనివాసుడందు వేంచేసియుండుటచే ప్రకాశించునది కాగలదు. సందియములేదు. 7

వక్తుం తస్య విమానస్య మాహాత్మ్యం విస్తరేణ తు ।
యత్ర దేవాధిదేవోఽసౌ సాన్నిధ్యం కురుతే హరిః ॥ 8

స్వభక్తానాం హితార్థాయ త్రైలోక్యానుగ్రహాయ చ ।
శోభితం దేవదేవేన శ్రీభూమిసహితేన తత్ ॥ 9

విమానం మనుజైః రాజన్ యైర్దృష్టం పాపనాశనమ్ ।
విష్ణోస్తస్య ప్రసాదేన తే నరా ధ్వస్తబన్ధనాః ॥ 10

ప్రాప్నువన్తి పరం ధామ బ్రహ్మ యత్తత్సనాతనమ్ ।
తత్రాపి తు యుగే రాజన్ తద్విమానదిదృక్షవః ॥ 11

దేవాః సర్వేఽపి గచ్ఛన్తి సిద్ధాశ్చ సహచారణైః ।
ఋషయశ్చ సగన్ధర్వా యక్షాశ్చ సహపన్నగైః ॥ 12

ఆదిత్యా వసవో రుద్రా దిక్పాలా మరుతస్తథా ।
బ్రహ్మా చతుర్ముఖో దేవో భగవాన్ శమ్భురేవ చ ॥ 13

ఏవమాద్యాస్తథాఽన్యే చ భక్త్యా పరమయా యుతాః ।
ఉపతిష్ఠన్తి తం దేవం దేవదేవేశమీశ్వరమ్ ॥ 14

స్నాత్వా చ మనుజాస్తస్మిన్ స్వామిపుష్కరిణీజలే ।
ప్రణమ్య దేవదేవేశం నారాయణమనామయమ్ ॥ 15

తస్మిన్ విమానే గోవిన్దం వసన్తం పురుషోత్తమమ్ ।
స్తువన్తి దివ్యైః స్తోత్రైశ్చ నమన్తశ్చాప్యహర్నిశమ్ ॥ 16

సర్వే పాతకినశ్చాపి తద్దృష్ట్వా పుణ్యముత్తమమ్ ।
విమానం సర్వశోకఘ్నం సర్వరోగప్రణాశనమ్ ॥ 17

విముక్తాః సర్వపాపేభ్యో భవిష్యన్తి న సంశయః ।
యత్ర క్వాపి వసన్ దేశే విమానాభిముఖం నరః ॥ 18







ఆ విమానము యొక్క మాహాత్మ్యమును విస్తారముగా నెన్ని సంవత్సరములకైనను దేవతలైనను వర్ణింపజాలరు. 8

తన భక్తులకు హితమును చేకూర్చుటకును, ముల్లోకముల ననుగ్రహింపజేయుటకును శ్రీభూదేవీ సహితుడైన దేవాధి దేవునిచే అలంకరింపబడిన 9

విమానమును సేవించిన మనుజుడు శ్రీమన్నారాయణానుగ్రహముచే సంసారబంధములను వీడి 10

శ్రీమన్నారాయణుని వాసస్థానమగు పరమపదమును పొంద గలడు. ఆ కలియుగమున నా విమానమును చూడగోరి 11

సిద్ధులు చారణులతో గూడ దేవతలందరును ఋషులును, గంధర్వులును, యక్షులును, నాగులును, 12

పంద్రెండుగురు సూర్యులును, అష్టవసువులును, ఏకాదశ రుద్రులును, అష్టదిక్పాలురును, తొమ్మండుగురు వాయువు లును, నాల్గుముఖములుగల బ్రహ్మయు, శంకరుడును, 13

మున్నగువారు మిక్కిలి భక్తియుక్తులై 14

స్వామిపుష్కరిణీ తీరమున స్నానమాచరించి సర్వ నియంతయు దేవాదిదేవుడును నిరామయుడునగు శ్రీమన్నారాయణునకు నమస్కరించి 15

ఆ విమానమునందు వేంచేసియున్న శ్రీమన్నారాయణుని దివ్యస్తోత్రములచే దివారాత్రములు నమస్కరించు చుందురు. 16

పాపాత్ములైనను పుణ్యమునిచ్చునదియు, శ్రేష్ఠమైనదియు, సకలదుఃఖహరమును, సకల రోగముల పోగొట్టునదియు నగు విమానమును సేవించి 17

పాపవిదూరులగుదురనుటలో సందియములేదు. ఏ దేశమునన్నను మనుజుడు శ్రీ శ్రీనివాసుని విమానముందు దిశకు తిరిగి 18

వేఙ్కటాద్రిం నమస్కృత్య సద్యః పాపైర్విముచ్యతే ।
సఙ్క్షేపేణ మయాఽప్యేతత్ మాహాత్మ్యం కథితం తవ ॥ 19

తస్య పుణ్యస్య భూపాల! విమానస్య మహీయసః ।
అతః పరన్తు స్నేహేన స్వయమేవ వదామ్యహమ్ ॥ 20

త్వయా న పృష్టం రాజేన్ద్ర! గుహ్యాత్ గుహ్యతరం మహత్।
అత్యద్భుతమిదం భూప! శృణుష్వ గదతో మమ ॥ 21

నారాయణగిరౌ తస్మిన్ ఆస్తే నారాయణ స్స్వయమ్ ।
గుహాసు చాపి సర్వాసు సర్వేషు శిఖరేషు చ ॥ 22

కన్దరేషు చ సర్వేషు నిర్ఝరేషు శుభేషు చ ।
భగవాన్ దేవదేవేశః సర్వస్మిన్ గిరిమూర్ధని ॥ 23

నానావిధాని రూపాణి బిభ్రద్విహరతి స్వయమ్ ।
క్వచిచ్చ దేవరూపేణ క్వచిన్మానుషరూపతః ॥ 24

క్వచిచ్చ మృగరూపేణ క్వచిద్వృక్షాదిరూపతః ।
యత్ర కుత్రచిదాసీనః తస్మిన్ దివ్యే మహాగిరౌ ॥ 25

దేవదేవం సమారాధ్య య ఉపాస్తే జనార్దనమ్ ।
కరోతి తస్య సాన్నిధ్యం భగవానాదికృద్ధరిః ॥ 26

వృషభాచలభూభాగే ఘటికామపి యో వసేత్ ।
సప్తజన్మకృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి ॥ 27

యే తత్ర కుర్వతే పాపం అజ్ఞానాద్వేఙ్కటాచలే ।
హన్యుస్తాన్ సర్వ ఏవైతే గన్ధర్వాః శస్త్రపాణయః ॥ 28

ఆజ్ఞయా తస్య దేవస్య విష్వక్సేనస్య ధీమతః ।
తస్మాన్న కుర్యాత్పాపన్తు నరస్తస్మిన్ మహీధరే ॥ 29

న హి తత్ర గిరౌ కశ్చిత్ వృక్షః పక్షీ మృగోఽథవా ।
ప్రాకృతో జాయతే దేవాః సర్వే తద్రూపిణస్తథా ॥ 30







శ్రీ వేంకటాచలమునకు నమస్కరించి పాతకములనుండి వెంటనే విముక్తుడగుచున్నాడు. జనకమహారాజా! ఈ విమాన మాహాత్మ్యమును సంగ్రహముగా తెలిపితిని. 19

నీయందలి స్నేహభావముచే నేను నీవు ప్రశ్నించు నవవసరము లేకనే ఇకపై వినదగిన ఆ పూజనీయమైన విమానముయొక్క 20

రహస్యములకెల్ల రహస్యమును, ఆశ్చర్యకరమగు చరితమును తెలిపెదను వినుము. 21

ఆ నారాయణ పర్వతమునందును, దాని గుహాలయందును, శిఖరములన్నిటియందును, 22

పవిత్రములగు సెలయేళ్ళయందును, భగవంతుడగు శ్రీనివాసుడు పర్వత పైభాగమంతటను 23

పలువిధరూపములను దాల్చి యొకచో దేవతా రూపము నను, యొకచో మనుష్యరూపమునను, 24

ఒకచో మృగరూపమునను, ఒకచో వృక్షముల రూపమునను, నా పర్వతమున నెచటనో యొకచోట వేంచేసి యుండును. 25

శ్రీ శ్రీనివాసునారాధించి యుపాసించు వారివద్ద భగవంతుడు వేంచేసియుండును. 26

వృషభాద్రియం దిరువదినాలుగు నిమిషములకాలమైన నివసించువారి కేడుజన్మలనుండి యొనరించిన పాపమైనను వెంటనే నశించును. 27

శ్రీ వెంకటాచలమున జ్ఞానముచే నెవరైన పాపకృత్యముల నొనర్చిరేని వారిని శస్త్రములను ధరించిన గంధర్వులు 28

బుద్ధిమంతుడగు విష్వక్సేనుని యాజ్ఞచే వెంటనే సంహరింతురు. కావున మనుజుడా పర్వతముపై పాపకృత్యముల నొనరింపరాదు. 29

ఆ పర్వతమున చెట్టుగాని పక్షిగాని మృగముగాని సాధారణ మగు పుట్టుకగలిగినవిగావు. దేవతలే ఆయా వృక్షాదుల రూపమున 30

తస్య దేవస్య సేవార్థం సాన్నిధ్యం కుర్వతే సదా ।
ఏవం ప్రాహ పురాఽగస్త్యో భగవాన్ మునిసత్తమః ॥ 31

మయా పృష్టః సమాచఖ్యౌ గన్ధమాదనపర్వతే ।
నారాయణగిరేస్తస్య మాహాత్మ్యం పరమాద్భుతమ్ ॥ 32

విస్తరేణ సమాఖ్యాతం మయాఽపి తవ భూపతే ।
అన్యచ్చాపి సమాఖ్యాస్యే త్వయాఽపృష్టం నరాధిప ॥ 33

తస్మిన్నద్రౌ తు యత్పుణ్యం దానాని దదతాం నృప ।
ఇత్యుక్తో జనకస్తేన పప్రచ్ఛాఽథ మునిం పునః ॥ 34

*ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే భవిష్యద్విమానవర్ణనం నామ ద్విచత్వారింశోఽధ్యాయః*

# అథ త్రిచత్వారింశోఽధ్యాయః

## స్వామిపుష్కరిణీతీరకృతాన్నదానాదిప్రశంసా

జనకః :-

శ్రుతమేతన్మయాఽఽఖ్యానం వామదేవ! త్వయోదితమ్।
సర్వజ్ఞం పరమం బ్రహ్మ జానీమో మునిసత్తమ ॥ 1

క్షేత్రఖణ్డే త్వయా సర్వా ణ్యుక్తాని తపతాం వర ।
క్షేత్రాణి యాని పుణ్యాని తీర్థాని విమలాని చ ॥ 2

తేషు తేషు చ దానాని ప్రశస్తాని త్వయా మునే ।
నారాయణగిరావస్మిన్ కృత్వా దానమనుత్తమమ్ ॥ 3

యత్ఫలం ప్రాప్నుయాద్దేహీ పాపరాశిం విధూయ వై।
తద్వదస్య మునిశ్రేష్ఠ శ్రోతుం కౌతూహలం హి మే ॥ 4







శ్రీనివాసుని సేవించుటకై ఆ పర్వతమున జనించి యుందురు. ఈ వృత్తాంతమునగస్త్య మౌనీంద్రుడు 31

గంధమాదన పర్వతముపై నేనడుగగా నాకు తెలిపెను. ఆ ఆశ్చర్యదాయకమగు నారాయణాద్రి చరితమును 32

నేనును నీకు తెలిపితిని. జనక మహారాజా! 33

ఆ పర్వతమున దానమొసంగిన వారిపుణ్యమును గూర్చి నీవడుగని దానినిగూడ తెలుపగలన'ని వామదేవుడని నంతనే జనకుడిట్లు ప్రశ్నించెను. 34

**ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచలమహాత్మ్యమున రాబోవు విమానమును వర్ణించుట అనెడు నలుబది రెండవ అధ్యాయము**

# నలుబది మూడవ అధ్యాయము

## స్వామిపుష్కరిణీతీరమున నొనరించిన అన్నదానము మున్నగు దానములను వర్ణించుట

**జనకుడు :-**

వామదేవా! నీవు తెలిపినదంతయును వింటిని. సర్వజ్ఞు డును, పరబ్రహ్మయునగు శ్రీనివాసునిగూర్చి తెలిసి కొందము. 1

క్షేత్రఖండమునందలి పుణ్యక్షేత్రములను గూర్చియు పవిత్రతీర్థరాజములను గూర్చియు 2

ఆ యా ప్రదేశములలో చేయదగిన శ్రేష్ఠమగు దానము లను గూర్చియు తెలిపితిని, ఆ నారాయణాద్రియందెట్టి దానమునొనరించి 3

మనుజుడు తన పాపసముదాయమును పోగొట్టుకొని ఫలమునందునో దానిని తెలుపుము. నాకు విన కుతూహలమగుచున్నద'ని 4

శతానన్దః :-
ఇతి పృష్టస్తదా తేన జనకేన మహాత్మనా ।
యత్పుణ్యం దదతాం తత్ర దానానాఞ్చ యథాఫలమ్॥ 5

తత్సర్వం మునిశార్దూలో వక్తుం సముచక్రమే ।
వామదేవః :-
శృణుష్వావహితో రాజన్ యత్పృష్టోఽహమిహ త్వయా॥ 6

నారాయణగిరావస్మిన్ స్వామిపుష్కరిణీతటే ।
అన్నదానం ప్రశస్తం హి దానానాం దానముత్తమమ్ ॥ 7

నిత్యమస్మిన్నివసతాం అన్నపానాదికన్తు యః ।
ప్రయచ్ఛేత్ స ఇహైవాఽశు సర్వరోగైర్విముచ్యతే ॥ 8

భూమేర్గోశ్చ హిరణ్యస్య వస్త్రగన్ధాదికస్య చ ।
కన్యాయాగాశ్చ చరేద్దానం తిలానామపి యో నరః ॥ 9

ప్రేత్య సోఽనుత్తమాన్లోకాన్ ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్।
తేషాం వసతి లోకేషు యావత్కల్పమరిన్దమ ॥ 10

తతో భక్తిం పరాం ప్రాప్య విష్ణులోకే మహీయతే ।
నిష్కామో యో దదాత్యన్నం స్వామిపుష్కరిణీ తటే ॥ 11

స పుష్కలః ప్రశస్తాత్మా విష్ణుభక్తిం ప్రయాస్యతి ।
తద్భక్తభావమాపన్నః కాలేనాల్పేన భూపతే ॥ 12

ప్రాప్య యోగం మునిప్రోక్తం పరమాం గతిమాప్నుయాత్।
స్వామిపుష్కరిణీం ప్రాప్య స్నాత్వా పీత్వా చ తజ్జలమ్ ॥ 13

విధూయ సర్వపాపేభ్యో విష్ణులోకే మహీయతే ।
యావచ్ఛక్త్యనుసారం వై సువర్ణం గామథాపి వా ॥ 14







శతానందుడు :-
జనకచక్రవర్తి యడుగగనే యా నారాయణాద్రి యందొనరించిన దానముల వలన కలుగు పుణ్యమును, ఫలమును 5

మునిపుంగవుడు చెప్పుట కారంభించెను. రాజా! నీవడిగిన దానిని సావధానముగా వినుము. 6

ఈ నారాయణాద్రియందలి స్వామిపుష్కరిణీతీరమున దాన ములలోకెల్ల నుత్తమదానమగు అన్నదానము శ్రేష్ఠమైనది. 7

ఈ వెంకటాద్రియందు నివసించు వారికెల్లపుడునన్నమును దానమొసంగు వారీజన్మముననే సకల రోగములనుండి విడివడుదురు. 8

భూదానము, బంగారుదానము, వస్త్రదానము, చందనాది దానము, కన్యాదానము, తిల(నువ్వులు) దానముల నొసంగి చనిపోయిన పిమ్మట 9

పుణ్యకృత్యముల నొనర్చినవారు పొందునట్టి యుత్తమ లోకములలో ప్రళయకాలాంతము వరకు నివసించి 10

ఉత్కృష్టమగు భక్తిపొంది విష్ణులోకమున పూజింప బడుదురు. స్వామిపుష్కరిణీతీరమున ప్రత్యుపకారమున కాశింపక అన్నదానమునొనరించిన వారికి 11

సంపూర్ణుడును, శుద్ధసత్వమయుడునగు శ్రీనివాసుడు భక్తినొసంగును. అచిరకాలముననే విష్ణుభక్తుడై 12

మునిచే చెప్పబడిన యోగమునుపొంది పరమపదము నందును, స్వామిపుష్కరిణిలో స్నానమాచరించి యా తీర్థమును త్రాగి 13

సకలపాపములనుండి విముక్తుడై విష్ణులోకమున పూజింప బడును. తన శక్త్యానుసారము సువర్ణమునుగాని గోవునుగాని 14

వస్త్రాణి వసుధాం వాపి తిలాన్ గన్ధానసుత్తమాన్ ।
యో దదాతి స దీర్ఘాయుః ఆరోగ్యఞ్చాపి విన్దతి ॥ 15

ప్రాప్నుయాత్సర్వకామాంశ్చ భోగాన్ భుఙ్క్తే చ పుష్కలాన్।
ముక్తశ్చ సర్వపాపేభ్యః ప్రాప్నుయాత్పరమాం గతిమ్ ॥ 16

## వామదేవం ప్రతి బ్రహ్మోపదిష్ట స్వామిపుష్కరిణీమాహాత్మ్యమ్

శృణు చా స్మిన్ పురావృత్తం ఆఖ్యానం పర్వతోత్తమే ।
యథా మే కథితం పూర్వం బ్రహ్మణా పరమేష్ఠినా ॥ 17

పూర్వం భూమిధరేన్ద్రేఽస్మిన్ బ్రహ్మాణం కమలాసనమ్ ।
ఉపాసీనః సమాసీనో వర్షాణామధికం శతమ్ ॥ 18

అహం తీవ్రం తపోఽకార్షం బ్రహ్మాణం ప్రతి భూమిప।
కాలేన మహతా తాత భగవాన్ కమలాసనః ॥ 19

ఆవిర్బభూవ పురతః తపసా తోషితో మయా ।
స్వయమేవ చతుర్వక్త్రో మాం ప్రబోధ్య జనాధిప ॥ 20

మేఘగమ్భీరయా వాచా ప్రసన్నో వాక్యమబ్రవీత్ ।
పరితుష్టోఽస్మి తే బ్రహ్మన్ వామదేవ ద్విజోత్తమ ॥ 21

యదిచ్ఛసీహ తద్దాతుం వరదోఽహమిహాగతః ।
వరం వరయ భద్రం తే యదిచ్ఛసి మహామునే ॥ 22

ఇత్యుక్తో బ్రహ్మణా తేన ప్రసన్నేన మహాత్మనా ।
అహమేవం నృపశ్రేష్ఠ వృణే వరమనుత్తమమ్ ॥ 23

స్వామిపుష్కరిణీ యేయం అత్రాస్తే పర్వతోత్తమే ।
తస్యా ఏవ తు మాహాత్మ్యం జ్ఞాతుమిచ్ఛామి తత్త్వతః ॥ 24

మాహాత్మ్యఞ్చ ఫలఞ్చాపి దర్శనే స్నానపానయోః ।
అస్యాస్తీరే చ దానానాం యత్ఫలం తద్వదస్వ మే ॥ 25







వస్త్రములనుగాని, భూమినిగాని, నువ్వులనుగాని, పరిమళ ద్రవ్యములనుగాని దానమొనరించినవాడును దీర్ఘమగు నాయుర్దాయమును, ఆరోగ్యమును పొందును. 15

సకలకోరికల ననుభవించును. సంపూర్ణభోగములు లభించును. సర్వపాపములనుండి విముక్తుడై ఉత్తమ గతిని పొందును. 16

## బ్రహ్మ వామదేవునకు స్వామిపుష్కరిణీ మాహాత్మ్యమునుపదేశించుట

రాజా! పూర్వ మీపర్వతరాజమున జరిగిన చరితమును బ్రహ్మ నాకు తెలిపిన దానిని నీకు తెలిపెదను. వినుము. 17

పూర్వమీ పర్వతరాజముననే ననేక వందల సంవత్సరములు పద్మాసనాసీనుడనై బ్రహ్మను గూర్చి ధ్యానించుచు 18

ఘోరతపమునాచరించితిని. పెక్కు కాలమునకు పూజ్యుడగు బ్రహ్మ 19

నా తపమునకు సంతసించి నా యెదుట సాక్షాత్కరించినన్ను స్వయముగా మేల్కొలిపి 20

మేఘగర్జనను బోలిన వాక్కుతో 'వామదేవా! నీ తపమునకు సంతసించితిని. 21

నీవు కోరినవరమునొసంగుటకే యిచ్చుటకు వచ్చితిని. నీవు కోరదగిన వరమును కోరుకొమ్మ'ని 22

యాజ్ఞాపించినంతనే నేనామహాత్ముడగు బ్రహ్మను 23

ఈ పర్వతరాజమున గల స్వామిపుష్కరిణీ మాహాత్మ్యమును యథార్థముగా తెలుసుకొనగోరుచున్నాను. 24

స్వామిపుష్కరిణిని సేవించుట, దానిలో స్నానమాచరించుట, ఆ జలమును త్రావుటవలన కలుగు ఫలమును పుష్కరిణీ మాహాత్మ్యమును తెలుపుమని యడిగితిని. 25

బ్రహ్మోవాచ :-

అస్యాస్తీరే పురా బ్రహ్మన్ చన్ద్రః క్షీరోదసమ్భవః ।
సౌవర్ణం భూషణం దత్త్వా లావణ్యం పరమం యయౌ ॥ 26

కన్యాం దత్త్వా పురా బ్రహ్మన్ కామః కామత్వ మాప్తవాన్।
ధనదోఽపి ధనేశత్వం స్వర్ణదానాదవాప్తవాన్ ॥ 27

ఇన్ద్రః షోడశదానాని స్వామిపుష్కరిణీతటే ।
కృత్వా బలాదీనసురాన్ దుర్జయానజయత్ పురా ॥ 28

అస్మిన్ గిరౌ పురా కశ్చిత్ ఆగత్య బ్రాహ్మణోత్తమః ।
జిజ్ఞాసుః కావ్యావిన్నామ బ్రహ్మజ్ఞానస్య మానద ॥ 29

స్వయమాహూయ విప్రేన్ద్రం బ్రహ్మజ్ఞానమనుత్తమమ్।
దదత్ పరమధర్మాత్మా వాచస్పతిరభూన్మునే ॥ 30

ధరణ్యాం నిత్యసాన్నిధ్యం వేఙ్కటాద్రౌ విశేషతః ।
తస్మాత్తత్రైవ కార్యాణి మహాదానాని పార్థివైః ॥ 31

యత్కిఞ్చిచ్చ మునే! తస్మిన్ స్వామిపుష్కరిణీతటే ।
దద్యాదనుత్తమాన్ లోకాన్ ఆప్నుయాత్ పుణ్యకర్మణామ్॥ 32

## బ్రహ్మకారిత శ్రీవేఙ్కటాచలాధీశ మహోత్సవ ప్రశంసా

మాసి భాద్రపదే పుణ్యే శుక్లపక్షే తు చైత్రభే ।
స్వామిపుష్కరిణీతీరే దేవస్య పరమాత్మనః ॥ 33

ఉత్సవః కారితః పూర్వం మయైవ ప్రీతయే హరేః ।
తత్ర తత్ర యుగే చాస్య విష్ణోః స్వామిసరస్తటే ॥ 34

ఉత్సవాన్ కారయిష్యన్తి నరాః పుణ్యకృతోఽమలాః ।
కిఞ్చిదారాధనేనైవ విష్ణుర్భాద్రపదోత్సవే ॥ 35

దదాతి సర్వలోకానాం వరానత్యన్తదుర్లభాన్ ।
ఉత్సవేషు చ దేవస్య నారాయణగిరిం ప్రతి
గచ్ఛన్తి యే నరాః పుణ్యాః తేషామపి ఫలం శ్రుణు ॥ 36







బ్రహ్మోవాచ :-

ఈ స్వామిపుష్కరిణీ తీరమున పాలసముద్రమున పుట్టిన చంద్రుడు సువర్ణాభరణమును దానమొసంగి చక్కదనమును పొందెను. 26

మన్మథుడు కన్యాదానమునొసంగి అందరిచే కోరబడదగిన సౌందర్యము కలవాడాయెను. కుబేరుడు సువర్ణదానముచే ధనాధిపతియాయెను. 27

స్వామిపుష్కరిణీ తీరమున నింద్రుడు పదునారుదానముల నొసంగి జయింపశక్యముగాని బలిమున్నగు రాక్షసులను జయించెను. 28

'కావ్యవిత్త'ను బ్రాహ్మణశ్రేష్ఠుడొకడీ పర్వతమునకు బ్రహ్మను గూర్చి యెఱుంగగోరి 29

నాతనిని పిలచి శ్రేష్ఠమగు బ్రహ్మజ్ఞానమునుపదేశింపగా నాతడు పండితుడాయెను. 30

భూలోకనివాసము అంతకంటె శ్రీవేంకటాచలమున నిత్యనివాసమునొనరించుచు 31

స్వామిపుష్కరిణీ తీరమున నేది దానమొనరించినను పుణ్యకర్మలనొనరించువారు పొందునట్టి యుత్తమ లోకముల నందుదురు. 32

## బ్రహ్మచే నొనర్పబడిన శ్రీవేంకటాచలపతియొక్క మహోత్సవమును స్తుతించుట

భాద్రపద మాసమున శుక్లపక్షమున స్వామి పుష్కరిణీ తీరమున శ్రీమన్నారాయణుని 33

ఉత్సవమునాతనికి ప్రీతికలిగించుటకై నేనే యొనర్చితిని. ఆ యా యుగముల యందు స్వామి పుష్కరిణీ తీరమున 34

పుణ్యకర్మల నొనరించు పవిత్రాత్ములు శ్రీ శ్రీనివాసున కుత్సవములనొనరింతురు. భాద్రపద మాసము నందొనరించు ఉత్సవమున నే కొలదిగ విష్ణునారాధించినను 35

సకలలోకనివాసులకును అత్యంతము పొందశక్యము గాని వరములనొసంగును. ఉత్సవముల రోజులలో నారాయణాద్రికేగిన మనుజులకు కలుగు ఫలితమును వినుము. 36

యాని త్వాదధతే పదాని చ మునే నారాయణాద్రిం ప్రతి
స్తోకం స్తోకమపి ద్విజా అపి జనాస్తేషాం ఫలం యచ్ఛృణు।
యావద్వేఙ్కటశైలమాత్మ గృహతస్తావత్పదానాం క్రమాత్
ప్రాయశ్చైవ పదే పదే క్రతుఫలం భూయాద్భువి ప్రాణినామ్॥ 37

## మహోత్సవసేవార్థమాగతజనారాధక పుణ్యఫలవర్ణనమ్

యే సేవార్థముపాగతాన్ వృషగిరౌ దేవస్య దివ్యోత్సవే
యావచ్ఛక్త్యుపలాలయన్తి భగవాంస్తేషామభీష్టప్రదః ।
యాస్తేషాముపకారమీషదపి వా కుర్యాన్న లోభాదినా
తస్యాఽకల్పమవస్థితిః శృణు మునే! ఘోరే మహారౌరవే॥ 38

యః స్వామిసరసస్తీరే పుష్పోద్యానాని కారయేత్ ।
నన్దనోపవనే తస్య యావత్కల్పమవస్థితిః ॥ 39

కిమనేన బహూక్తేన యః స్వామిసరసస్తటే ।
యత్కిఞ్చిత్కురుతే పుణ్యం తస్యాన్తో నైవ విద్యతే ॥ 40

**వామదేవః:-**

ఇత్యుక్త్వా భగవాన్ బ్రహ్మా లోకకృల్లోకపూజితః ।
అన్తర్దధే తదా తస్మాత్ శ్రుతమేతన్మయా పురా ॥ 41

**శతానన్దః:-**

ఇతీరితం తన్మునినా సమస్తం శ్రుత్వా మహౌజా జనకో మహాత్మా ।
ప్రఫుల్లనేత్రః పులకాఞ్చితాఙ్గో నారాయణాద్రిం ప్రయయౌ ప్రహృష్టః ॥ 42

సమాప్య యజ్ఞం జనకో మహాత్మా
ధురం ధరిత్ర్యాః సచివే నియోజ్య ।
ద్రష్టుం పరం బ్రహ్మ వృషాద్రిమూర్ధ్ని
స్వయం యయౌ మైథిలరాజరాజః ॥ 43

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీస్వామిపుష్కరిణీతీరకృతదానఫలవర్ణనం నామ త్రిచత్వారింశోఽధ్యాయః







తమ యింటినుండి నారాయణాద్రికేగుటకై కొలది అడుగులను వైచిన మనుజులేవర్ణము వారైనను వారు వేసిన అడుగులన్నిటికి నొకక్రతువు (యజ్ఞము) నొనరించిన ఫలితమునందుదురు. 37

## మహోత్సవమును సేవించుటకై వచ్చిన జనులనాదరించిన వారి పుణ్య ఫలమును వర్ణించుట

వృషాద్రియందు శ్రీశ్రీనివాసునుత్సవమున నాయుత్సవ మును సేవింపవచ్చినవారిని యథాశక్తిగా నాదరించు వారికి శ్రీనివాసుడు కామితములనొసంగును. లోభము మున్నగు గుణములచే నాయాత్రికులకేమాత్రము నుపకారమొనరింపనివారు ప్రళయాంతము వరకు భయంకరమగు రౌరవనరకమున బడుదురు. 38

స్వామిపుష్కరిణీ తీరమున పుష్పోద్యానమును నిర్మించిన వారు నందనోద్యానమున (స్వర్గమునందలి) ప్రళయాంతము వరకు నివసింతురు. 39

పెక్కుమాటలేల? స్వామి పుష్కరిణీ సరస్తీరమున నేమాత్రము పుణ్యమొనరించినను దాని ఫలితమునకంతము లేదు. 40

**వామదేవుడు:-**

పూజ్యుడును సృష్టికర్తయు, లోకములచే పూజింపబడు వాడునగు బ్రహ్మయిట్లు తెలిపి అంతర్ధానమునందెను. 41

**శతానందుడు :**

మహాతేజశ్శాలియగు జనక చక్రవర్తి వామదేవుడు తెలిపిన వృత్తాంతమునంతనువిని ఆనందవికసిత నేత్రుడై శరీరమంతయు గగుర్పాటును చెందుచుండ 42

యజ్ఞమును పూర్తియొనరించి రాజ్యభారమును మంత్రి కర్పించి వృషాద్రి శిఖరముననున్న శ్రీమన్నారాయణుని జూచుటకై సంతసమున బయలుదేరెను. 43

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
శ్రీస్వామిపుష్కరిణీ తీరమున నొనరించిన దానములవలన కలుగు ఫలితమును వర్ణించుట
యనెడు నలుబదిమూడవ అధ్యాయము

# అథ చతుశ్చత్వారింశోఽధ్యాయః

## స్వామిపుష్కరిణీం ప్రతిసార్థత్రికోటి తీర్థాగమనకాలనిర్ణయః

వ్యాసః :-
శ్రుత్వైతదథ మాహాత్మ్యం స్వామిపుష్కరిణీం ప్రతి ।
జనకస్తు శతానన్దం పప్రచ్ఛేదం ముదాఽన్వితః ॥ 1

జనకః :-
లోకేషు సర్వతీర్థాని కథమాయాన్తి తజ్జలే ।
కిమర్థం వా తదేతన్మే కథయస్వ మహామునే ॥ 2

శతానన్దః :-
పురా భాగీరథీతీరే మార్కణ్డేయో మహామునిః ।
తపః పరమమాస్థాయ స తేపే పరమం తపః ॥ 3

ధ్యాయన్ విశ్వస్య జగతః స్రష్టారం భువనేశ్వరమ్ ।
తతః కాలేన మహతా బ్రహ్మా లోకపితామహః ॥ 4

సాన్నిధ్యమకరోత్ప్రీత్యా మార్కణ్డేయస్య ధీమతః ।
వచనం వ్యాజహారేదం మార్కణ్డేయం పితామహః ॥ 5

వరం వరయ దాస్యామి యమిచ్ఛసి మహామునే ।
మార్కణ్డేయః :-
వరం దేహి మమ బ్రహ్మన్ యాచే శ్రద్ధాసమన్వితః ॥ 6

త్రైలోక్యే యాని పుణ్యాని సన్తి తీర్థాని వై ప్రభో ।
తేషు సర్వేషు తీర్థేషు యాత్రాయాం శక్తిరస్త్వితి ॥ 7

తస్య తద్వచనం శ్రుత్వా భగవాంశ్చతురాననః ।
ప్రహసన్ వ్యాజహారేదం మార్కణ్డేయం తపస్వినమ్ ॥ 8







# నలుబది నాల్గవ అధ్యాయము

## మూడున్నర కోట్ల పుణ్యతీర్థములును స్వామి పుష్కరిణిలో వచ్చి చేరు పుణ్యకాలమును నిర్ణయించుట

వ్యాసమహర్షి :-
వామదేవుడు నిమిపుత్రుడగు జనకమహారాజునకు తెలిపిన స్వామి పుష్కరిణీ మాహాత్మ్యమును విని మిథిలాధీశుడగు జనకచక్రవర్తి శతానందుని సంతసముననిట్లు ప్రశ్నించె నని వ్యాసమహర్షి మునీంద్రులకు తెలుపుచుండెను. 1

జనకుడు :-
శతానందా! లోకమునందలి తీర్థరాజములన్నియు నెందులకిట్లు స్వామిపుష్కరిణిలో వచ్చిచేరునో తెలుపుమ'ని జనకచక్రవర్తి యడుగా శతానందుడిట్లు తెలిపెను. 2

శతానందుడు :-
పూర్వము గంగాతీరమున మార్కండేయ మహర్షి తపోనిష్ఠలో నుండి 3

సకల జగత్సృష్టికర్తయగు చతుర్ముఖుని గూర్చి తప మాచరింపగా చాల కాలమునకు చతుర్ముఖుడు 4

మార్కండేయునకు ప్రత్యక్షమై యాతనితో 5

మునిపుంగవా! నీకేమి కావలయునో కోరుకొనమ'ని పలికెను. మార్కండేయుడంత చతుర్ముఖునితో "పితామహా! శ్రద్ధతో నిన్నర్థించుచున్నాను. 6

ముల్లోకములయందెన్ని పుణ్యతీర్థములుకలవో వాటియన్నిటి యందును స్నానమాచరించుటకై వెడలుటకు శక్తివంతుడనగునట్లు నాకు వరమునిమ్మని ప్రార్థించెను. 7

మార్కండేయుని ప్రార్థనను విని బ్రహ్మనవ్వుచు నాతనితో 8

బ్రహ్మోవాచః-

లోకే సర్వేషు తీర్థేషు స్నానం వర్షశతైరపి ।
కర్తుం న శక్యతే బ్రహ్మన్ న మయా న చ శమ్భునా॥ 9

అన్యం వక్ష్యామి తే బ్రహ్మన్ ఉపాయం మునిసత్తమ।
ఇతో దక్షిణదిగ్భాగే మునే ద్విశతయోజనే ॥ 10

అస్తి శ్రీ వేఙ్కటో నామ ప్రథితః పర్వతోత్తమః ।
ద్రవిడేషు మహాపుణ్యః సేవితస్త్రిదశైర్గిరిః ॥ 11

తస్య శృఙ్గే సుమహతి పుణ్యా పాపవినాశినీ ।
'స్వామిపుష్కరిణీ' నామ సరసీ సర్వకామదా ॥ 12

త్రైలోక్యవర్తినాం బ్రహ్మన్ తీర్థానాం స్వామినీ హి సా।
మాసే తు మార్గశీర్షాఖ్యే ద్వాదశ్యాం పూర్వపక్షకే ॥ 13

అరుణోదయవేలాయాం త్రిషు లోకేషు విశ్రుతాః ।
తిస్రః కోట్యోఽర్ధకోటీశ్చ తీర్థానాం సుమహామతే ॥ 14

సాన్నిధ్యం తత్ర కుర్వన్తి స్వామిపుష్కరిణీజలే ।
పాపం స్వేషు వినిర్ముక్తం లోకైరఘసమన్వితైః ॥ 15

నిర్హరన్తీహ తీర్థాని తస్యాస్తీర్థసమన్వయాత్ ।
మార్కణ్డేయ మహాభాగ భువనత్రయవాసినామ్ ॥ 16

తీర్థానాం తత్ర గత్వా త్వం సేవాఫలమవాప్నుహి।
స్వామిపుష్కరిణీత్యేతత్ నామధేయఞ్చ తత్కృతమ్ ॥ 17

మార్కణ్డేయ! సమస్తానాం తీర్థానాం స్వామినీ యతః ।
అన్యచ్చ తవ వక్ష్యామి రహస్యం ధర్మగోచరమ్ ॥ 18







బ్రహ్మ :-

సకలతీర్థములయందును స్నానమాచరింపవలెనన్న వందల కొలది సంవత్సరములకైనను శంకరునికైన నలవికాదు. 9

కావున నీకు మరియొక యుపాయమును తెలిపెదను వినుము. దక్షిణదిక్కున రెండువందల యోజనముల దూరమున 10

ద్రవిడ దేశములయందు మహాపవిత్రమై దేవతా సంసేవ్యమైన శ్రీవేంకటాచలమను పర్వతేంద్రము ప్రఖ్యాతిని గాంచియున్నది. 11

దానియెత్తగు శిఖరమున పవిత్రమైనదై పాపహరమగు స్వామిపుష్కరిణీనది సకలాభీష్టదాయియై విరాజిల్లుచున్నది. 12

ఆ స్వామి పుష్కరిణి ముల్లోకములయందలి పుణ్య తీర్థములలో శ్రేష్ఠమై యలరారుచున్నది. మార్గశిర మాసమున ద్వాదశిరోజున శుక్లపక్షమున 13

అరుణోదయ సమయమున ముల్లోకములయందును ఖ్యాతినిగాంచి మూడుకోట్లఏబది లక్షల తీర్థములును 14

స్వామిపుష్కరిణీ తీర్థమున వచ్చి చేరుచున్నవి. పాపాత్ములచే నా తీర్థములయందు వారి వారి పాపములు విసర్జింప బడుటచే 15

నా తీర్థములు స్వామిపుష్కరిణీతీర్థమున కలసి తమ యందలి పాపములను ప్రక్షాళించుకొనుచున్నవి. ముల్లోకముల యందలి 16

తీర్థములయందు స్నానమాచరించిన ఫలితమును నీవు స్వామిపుష్కరిణీ స్నానము వలన పొందుము. అందువలననే దానికి స్వామిపుష్కరిణియను పేరువచ్చినది. 17

సకల తీర్థములకధీశ్వరి యగుటచేతనే దీనికి 'స్వామి పుష్కరిణి'యను పేరుంచబడినది. 18

యత్ జ్ఞాత్వా మునిశార్దూల జ్ఞాతవ్యం నావశిష్యతే ।
గఙ్గాదిపుణ్యతీర్థాని యావన్తీహ మహీతలే ॥ 19

యాని వా మేరుశృఙ్గాగ్రే కైలాసే మన్దరోపరి ।
పాతాలే సిన్ధుతీరేషు తథా ద్వీపాన్తరేష్వపి ॥ 20

తేషు తేషు చ దానానాం వ్రతానాం జపహోమయోః ।
శ్రుతిస్మృతిపురాణేషు వివిధం శ్రూయతే ఫలమ్ ॥ 21

తత్సర్వం యుగపత్ప్రాప్తుం య ఇచ్ఛేన్మునిసత్తమ ।
సమార్గశీర్షద్వాదశ్యాం శుక్లాయాం నియతాత్మకః ॥ 22

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే స్వామిపుష్కరిణీతటే ।
కుర్యాదేకతమం దానం విప్రాయ శ్రుతశాలినే ॥ 23

విష్ణుభక్తాయ శాన్తాయ దరిద్రాయాఽనసూయవే ।
తేన సర్వేషు తీర్థేషు తద్దత్తం నాత్ర సంశయః ॥ 24

యాని షోడశదానాని మహాన్త్యాహుర్మునీశ్వరాః ।
తేషామేకం తు యః కుర్యాత్ స్వామిపుష్కరిణీతటే ॥ 25

మార్గశీర్షే సితే పక్షే ద్వాదశ్యాం విజితేన్ద్రియః ।
తేన షోడశ దానాని తీర్థేషు సకలేష్వపి ।
మార్కణ్డేయ! కృతాని స్యుః యుగపత్తత్ మహాద్భుతమ్॥ 26

"ధనుర్మాసే సితే పక్షేద్వాదశ్యామరుణోదయే ।
ఆయాన్తి సర్వతీర్థాని స్వామిపుష్కరిణీజలే ॥ 27

ఇమం మన్త్రం సముచ్చార్య స్నాతస్తత్ఫలమాప్నుయాత్।
ఏతత్ గుహ్యం పురా విష్ణుః ప్రోవాచ భగవాన్మమ ॥ 28







దీనిని తెలిసికొనుటవలన నింక తెలియదగినదేదియును మిగిలియుండదో అట్టి ధర్మముచే మాత్రమే తెలియదగిన మరియొక రహస్యమును తెలుపుచున్నాను, ఈ భూమిపైనెన్ని గంగాది పుణ్యతీర్థములు గలవో 19

మేరుపర్వతశిఖరముననను, కైలాసముననను, మందరాద్రి పైనను, పాతాళముననను, సముద్రతీరములందును, ద్వీపాంతరములందునుగల పుణ్యతీర్థములందొనర్చిన దానములు, వ్రతములు, జపములు, హోమములవలన కలుగు ఫలితము శ్రుతులయందును, స్మృతులయందును, పురాణముల యందు ననేక విధములుగా వినవచ్చుచున్నది గదా! 20,21

అదియంతయు నొకేసారి పొందగోరువారు మార్గశిర మాస మున ద్వాదశితిథియందు శుక్లపక్షమున మనోనిగ్రహము కలిగి 22

మహాపవిత్రమగు వేంకటాచలమునందలి స్వామిపుష్కరిణీ తీరమున వేదవిదుడును 23

విష్ణుభక్తుడును, శాంతస్వరూపుడును, నిర్ధనుడును, అసూయలేనివాడునగు బ్రాహ్మణునకు పదునారు దానములలోనే దానమునొనరించినను నా దానము సకల తీర్థములయందాచరించిన దానఫలితమును కలుగజేయును. 24

ప్రసిద్ధికెక్కిన పదునారు దానములలో ఏ దానమునైనను స్వామిపుష్కరిణీ తీరమున 25

మార్గశిరమాసమున శుక్లపక్షమున ద్వాదశి రోజున ఆచరించెనేని సకలతీర్థములయందును పదునారు దానములనొకే పర్యాయమొనరించిన ఫలితము కలుగుట మహాశ్చర్యము. 26

"ధనుర్మాసమున శుక్లపక్షమున ద్వాదశిరోజున అరుణోదయమున సకలతీర్థములును స్వామిపుష్కరిణిలో వచ్చి చేరున"ను 27

మంత్రమునుచ్చరించుచు స్నానమొనరించిన సకల తీర్థస్నానఫలితమునందును. ఈ రహస్యమును మున్ను శ్రీ మహావిష్ణువు నాకు తెలిపెను. 28

శతానన్దః:-

ఇత్యుక్త్వాఽన్తర్దధే బ్రహ్మా మార్కణ్డేయస్య పశ్యతః ।
మార్కణ్డేయస్తు నృపతే విస్మయావిష్టమానసః ॥ 29

నారాయణగిరిం ప్రాయాత్ తథైవ ప్రీతమానసః ।
గత్వా తస్మిన్గిరౌ పుణ్యే స్వామిపుష్కరిణీం శుభామ్ ॥ 30

దృష్ట్వా స్నాత్వాథ తస్యా వై విపులే విమలే జలే ।
తస్యాస్తీరే మహీపాల! భగవన్తం జనార్దనమ్ ॥ 31

సమభ్యర్చ్య హృషీకేశం ప్రసన్నేనాన్తరాత్మనా ।
వత్సరాణాం త్రయం రాజన్ ఉవాసస మహీధరే ॥ 32

ప్రతివర్షఞ్చ తీర్థానాం ఆగమం ప్రేక్ష్య తత్తిథౌ ।
మార్కణ్డేయో మహీపాల ప్రసాదాత్ శార్ఙ్గధన్వనః ॥
అవాప పరమానన్దం అనన్తం శాశ్వతం మునిః ॥ 33

వామదేవః :-

య ఇదం శ్రావయే న్నిత్యం స్వామితీర్థస్య వైభవమ్।
శృణోతి పరయా భక్త్యా ద్వాదశ్యాం మార్గశీర్షకే ॥ 34

తస్య ప్రసన్నో భగవాన్ సర్వమిష్టం ప్రయచ్ఛతి ।
ఏకాదశ్యాముపోష్యాస్మిన్ పర్వతే వేఙ్కటాహ్వయే ॥ 35

ద్వాదశ్యాం మార్గశీర్షే తు పూర్వపక్షే చ యే నరాః ।
స్నానం కృత్వా యథాన్యాయం స్వామితీర్థే సమాగతాః॥ 36

ప్రణమన్తి జగన్నాథం తత్తీరతలవాసినమ్ ।
తే నరాస్తత్ప్రసాదేన పాపరాశిం విధూయ వై ।
తత్ప్రయాన్తి పరం ధామ శాశ్వతం బ్రహ్మసజ్ఞితమ్ ॥ 37





శతానందుడు:-

మార్కండేయుడుచూచుచుండగనే బ్రహ్మ తిరోహితు డయ్యెను. మార్కండేయు డాశ్చర్య చకితమానసుడై 29

సంతసమున నారాయణాద్రికేగి ఆ పర్వతరాజమునందలి స్వామిపుష్కరిణిని 30

సేవించి దాని పవిత్రజలమున స్నానమాచరించి దాని తీరమున వేంచేసియున్న శ్రీ శ్రీనివాసుని 31

నిర్మలాంతఃకరణుడై పూజించి మూడు సంవత్సరములా పర్వతేంద్రమున నివసించెను. 32

శ్రీమన్నారాయణానుగ్రహముచే మార్కండేయుడు ప్రతి సంవత్సరమున మార్గశిరమాసమున శుక్లపక్ష ద్వాదశి తిథియందన్ని తీర్థములు స్వామిపుష్కరిణిలో వచ్చిచేరుటను సేవించుచు శాశ్వతానందమునందెను. 33

మార్గశిరమాసమున ద్వాదశిరోజున స్వామిపుష్కరిణీ తీర్థవైభవమును భక్తితోవినుపించు వారికిని భక్తితో విను వారికిని 34

శ్రీమన్నారాయణుడనుగ్రహించి యభీష్టములనన్నిటి నొసంగును. ఈ శ్రీవేంకటాచలమున 35

మార్గశిరమున ఏకాదశిరోజున నుపవసించి, ద్వాదశి యందు శుక్ల పక్షమున శాస్త్రానుసారముగా స్వామి తీర్థమున స్నానమొనరించి 36

స్వామిపుష్కరిణి తీరమున నివసించు శ్రీమన్నారాయణుని సేవింతురో వారాతని యనుగ్రహముచే పాపరాశిని పోగొట్టుకొని మోక్షసామ్రాజ్యమునలంకరింతురు. 37

## స్వామిపుష్కరిణీతీర్థస్నానార్థం శ్రీవేఙ్కటాచలం ప్రతి జనకనృపాగమనమ్

శాస్త్రాణాం పరమో వేదో దేవానాం పరమో హరిః ।
తీర్థానాం పరమం తీర్థం స్వామిపుష్కరిణీ నృప ॥ **38**

తస్మా త్త్వమపి రాజేన్ద్ర గత్వా నారాయణాచలమ్ ।
స్వామిపుష్కరిణీతోయే స్నాత్వా నియతమానసః ॥ **39**

తత్తీరవాసినం దేవం శరణ్యం సర్వదేహినామ్ ।
నారాయణం సమారాధ్య సర్వాన్కామానవాప్స్యసి॥ **40**

శ్రీవేదవ్యాసః :-
ఏతచ్ఛ్రుత్వా తు జనకః శతానన్దోదితం తదా ।
ప్రహర్షమతులం లబ్ధ్వా మన్త్రిభిస్సహితో నృపః ॥ **41**

గత్వా వృషాచలం తీవ్రం స్వామిపుష్కరిణీజలే ।
స్నాత్వా దృష్ట్వాఽథ దేవేశం శ్రీభూమిసహితం తతః॥ **42**

తత్ర స్థిత్వా చిరం కాలం సర్వాన్కామా నవాప్య చ ।
ఆగత్య మిథిలాం రాజా శశాస పృథివీమిమామ్ ॥ **43**

*ఇతి శ్రీవామన పురాణే క్షేత్రఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే స్వామిపుష్కరిణీం ప్రతి సార్ధత్రికోటితీర్థాగమన తత్కాలకృతదానఫలాదివర్ణనం నామ చతుశ్చత్వారింశోఽధ్యాయః*

*ఇత్థం శ్రీవామన పురాణే వింశతి ప్రభృతి చతుశ్చత్వారింశ పర్యన్తం పంచవింశాధ్యాయాత్మకః శ్రీవేఙ్కటాచలమాహాత్మ్య పరోభాగః*

సమాప్తి మగమత్

శ్రీవేఙ్కటాద్రినిలయః కమలాకాముకః పుమాన్ ।
అభఙ్గురవిభూతిర్నః తరఙ్గయతు మఙ్గలమ్ ॥







## స్వామిపుష్కరిణీ తీర్థస్నానమునకై జనక చక్రవర్తి శ్రీవేంకటాచలమునకు వచ్చుట

శాస్త్రములలో వేదశాస్త్రము గొప్పది. దేవతలలో శ్రీమన్నారా యణుడు గొప్పవాడు.
తీర్థములలో స్వామిపుష్కరిణి శ్రేష్ఠమైనది. 38

కావున రాజా! నీవు నారాయణాద్రికేగి నిర్మలాంతఃకరణుడవై స్వామిపుష్కరిణిలో
స్నానమాచరించి 39

ఆ తీరమున వసించువాడును సకల ప్రాణులచేతను శరణు పొందదగిన వాడును
అగు శ్రీమన్నారాయణుని పూజించి సకలాభీష్టములను పొందగలవ'ని శతానందుడు
పలికెను. 40

మునీంద్రులారా! శతానందుడిట్లు తెలుపగా జనక చక్రవర్తియు మిక్కిలిసంతసించి
మంత్రులతోగూడ 41

వెంటనే వృషాద్రికేగి స్వామిపుష్కరిణీ జలమున స్నాన మాచరించి శ్రీభూదేవులతో
గూడిన శ్రీనివాసుని సేవించి 42

అచ్చటనే చాలాకాలము నివసించి సకలాభీష్టములను పొంది మరల మిథిలా
పట్టణమునకు తిరిగివచ్చి ఈ భూమిని పాలించెను. 43

*ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున స్వామిపుష్కరిణిలో మూడున్నరకోట్ల తీర్థరాజములువచ్చి చేరుకాలమున నొనరించినదాన ఫలితమును వర్ణించుటయనెడి నలుబదినాల్గవ అధ్యాయము.*

*ఇట్లు శ్రీ వామన పురాణమున నిరువది మొదలు నలుబది నాల్గవ అధ్యాయము వరకు నిరువది అయిదు అధ్యాయములలోని శ్రీ వేంకటాచలమాహాత్మ్యముతో గూడిన శ్రేష్ఠమగు భాగము సంపూర్ణము.*

లక్ష్మీదేవి యందత్యంతానురాగము కలవాడును శ్రీవెంకటాచలమున నివసించువాడును అగు శ్రీనివాసుడు మన కవిచ్ఛిన్నమగు సంపత్తిని శుభపరంపరల నొసంగుగాక!